# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

ఆదివారం, డిసెంబర్ 4, 2011

13 వ శా. స. VIII సమావేశం, వాల్యూం -- VII నంబరు -- 4

శక సంవత్సరం – 1933, అగ్రహాయణ్ –13

**SUNDAY, THE 4th DECEMBER, 2011**

**13 L.A. VIII SESSION, VOL— VII No. - 4**

**13 - Agrahayan , 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(8వ సమావేశం : నాల్గవ రోజు)**

**ఆదివారం, డిసెంబర్ 4, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమం

   వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు (అనుబంధం –1)

3. ప్రకటనలు

   1. జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల – నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు సభలో పెట్టడం గురించి

   2. శాఖల నుండి జవాబులు రాని నక్షత్రపు గుర్తు గల – నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నల గురించి

4. సభలో ఉంచిన పత్రాలు

5. సభలో పెట్టిన పత్రాలు

6. ప్రభుత్వ బిల్లులు

   1. 2011, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛనుల చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు

(సవరణ) బిల్లు

   2. 2011, ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆడిటును ప్రోత్సహించు మరియు అవినీతి చర్యలను నిరోధించు బిల్లు

   3. 2011, ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు

   (ప్రవేశపెట్టబడినవి)

7. సంతాప ప్రతిపాదనలు

8. జీరో అవర్

9. కరవు పై చర్చ


-------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఆదివారం, డిసెంబర్ 4, 2011

ౙౙౙ

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

....

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. SPEAKER: I am in receipt of Adjournment Motions.

Adjournment Motion given notice of by Sri E. Rajender garu and others regarding the need to lift cases registered against Telangana employees in connection with the strike is disallowed.

Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi garu and others regarding the alleged involvement of police persons in the encounter death in the context of observations of Supreme Court is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the need to regularize the employees working on out-sourcing and contract basis by abolishing the out-sourcing system is disallowed.

Adjournment Motion given notice of by Sri E. Lakshminarayana garu regarding the fees reimbursement and scholarships to the students is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Rangareddy garu regarding the need to regularize the employees working on out-sourcing and contract basis by abolishing the out-sourcing system is disallowed.

All the Adjournment Motions are disallowed. I request all the Members to please raise their respective issues during the Debate on the No Confidence Motion. Please co-operate. Let us go ahead with the Agenda of the day. After Question Hour, Zero Hour we will take up. The first elected Members will be given chance to participate in the Zero Hour today.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్) (మైక్ లేకుండా)ః సకల జనుల సమ్మె సందర్భంగా ఉద్యోగుల మీద పెట్టిన కేసులను ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది, కానీ ఇంతవరకు హామీ అమలు కాలేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీ సార్.

SRI MOHD.VIRASAT RASOOL KHAN: Sir, the Hon'ble Supreme Court has clearly remarked that the A.P.Police Officers are also involved in Sohrabuddin fake encounter case. Why no action is being taken against the guilty police personnel?

శ్రీ ఈటెల రాజేందర్ (మైక్ లేకుండా)ః తెలంగాణ ఉద్యోగులను వేధిస్తున్నారు సార్.

SRI AHMED BIN ABDULLAH BALALA (Malakpet): Sir, why the guilty Police Officers of our State who are involved in fake encounter case have not been placed under suspension?

MR.SPEAKER: You have brought the importance of the issue raised by you to the notice of the Government. The Adjournment motion is disallowed. Once the Adjournment Motion is disallowed, you have expressed your feelings.

SRI MOHD.VIRASAT RASOOL KHAN (Nampalli): Sir, our Government is supporting the Modi Government of Gujarat.

శ్రీ ఈటెల రాజేందర్(మైక్ లేకుండా)ః అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో ప్రభుత్వాన్ని ఒక మాట చెప్పమనండి.

(అంతరాయం)

SRI AHMED BIN ABDULLAH BALALA: Sir, action is required to be taken against the accused Police Officers of our State, as they have killed an innocent person.

MR.SPEAKER: Please take your seats. We have to run the House. You can take part in the debate on No Confidence Motion.

SRI VIRASAT RASOOL KHAN: Sir, you should also listen to our version.

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్(మైక్ లేకుండా)ః మా బాధ వినండి సార్. ప్రభుత్వం నుంచి ఒక్క మాట చెప్పమనండి. ఈ అంశం ఉద్యోగులకు సంబంధించినది.

శ్రీ దాస్యం వినయ భాస్కర్ (వరంగల్ ఈస్ట్)ః వారికి జీతాలు రావడం లేదు. ఉద్యోగుల మీద రాజద్రోహం కేసులు, రైల్వే కేసులు పెడతారా సార్?

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్ః మీరు పట్టించుకోండి సార్.

MR.SPEAKER: Rajender garu, you will have an opportunity to talk. డిబేట్‌లో పాల్గొని ప్రభుత్వ దృష్టికి మరొకసారి తీసుకురండి. ప్రభుత్వం నుంచి తగిన సమాధానం మీకు తప్పకుండా వస్తుంది.

శ్రీ ఈటెల రాజేందర్‌: గత 11 సంవత్సరాల నుంచి చూస్తున్నారు. మేమేమైనా హింసకు పాల్పడ్డామా? మా మీద వేధింపులా సార్‌?

(అంతరాయం)

MR.SPEAKER: Please co-operate.

ఈటెల రాజేందర్‌: ఒక్క మాట చెప్పించండి.

మిస్టర్‌ స్పీకర్‌: మీరు వాయిదా తీర్మానం ద్వారా సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అవిశ్వాస తీర్మానంపై చర్చలో మీరు కూడా పాల్గొని మరొకసారి ప్రభుత్వ దృష్టికి తీసుకురండి. ప్రభుత్వం నుంచి ఆ సమయంలో సమాధానం వస్తుంది. Adjournment motions are disallowed. This is very unfortunate.

('తెరాస' సభ్యులు స్పీకర్‌ పోడియం వద్దకు వచ్చిన గౌరవ స్పీకర్‌ను అభ్యర్థించ సాగారు)

Please go back to your seats. We all have agreed in the BAC yesterday. Please co-operate. Let us run the House smoothly today. Let us have Question Hour.

(ఎఐఎంఐఎం పార్టీ సభ్యులు కూడా స్పీకర్‌ పోడియాన్ని చుట్టుముట్టి అంతరాయం కలిగించసాగారు)

(అంతరాయం)

("ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి" అని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: You can take up the issue in Zero Hour today. I will definitely give you an opportunity.

("ఉద్యోగుల పట్ల ప్రభుత్వం స్పందించాలి", "తెలంగాణ ఉద్యోగులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి", "తెలంగాణ మంత్రులు స్పందించాలి", "తెలంగాణ ఎమ్మెల్యేలు స్పందించాలి" అని తెరాస సభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

("ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి" అని నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తండి. Bring it to the notice of the Government...........

(అంతరాయం)

SRI MOHD.VIRASAT RASOOL KHAN: Sir, we had also taken up this issue in the Assembly on an earlier occasion, but no action has been taken on our demand.

(INTERRUPTIONS)

MR. SPEAKER: The house is adjourned for 15 minutes.

(The house then adjourned at 9-10 AM.)

ఉ.10.00

(సభ తిరిగి ఉదయం 10.05 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు (అనుబంధం –1)

MR.SPEAKER: All the questions are deemed to have been answered. I have announcements to make.

## ప్రకటనలు

### 1. జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల – నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు సభలో పెట్టడం గురించి

I am to announce to the House that as per proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 38 starred questions and 12 unstarred questions which were not included in the list until 4-12-2011 are placed on the Table of the House, they shall form part of the proceedings of the House.

### 2. శాఖల నుండి జవాబులు రాని నక్షత్రపు గుర్తు గల – నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నల గురించి

I am also to announce to the House that in respect of starred and unstarred questions which were admitted and communicated to the departments for which answers have not yet been received, the Ministers concerned are directed to furnish the replies immediately to the concerned Members directly.

All the papers included in the agenda are deemed to have been laid.

## సభలో ఉంచిన పత్రాలు

PAPERS LAID:

1. "A copy of the 35th Annual Report of the Andhra Pradesh Forest Development Corporation Limited for the year 2009-2010, as required under Section 619-A of the Companies Act, 1956."
2. "A copy of the 37th Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2009-10, as required under Section 619-A (3) of the Companies Act, 1956.
3. "A copy of the 73rd Annual Report of the Nizam Sugars Limited for the year 2010-2011, as required under Section 619-A of the Companies Act, 1956.
4. "A copy in each of the Audit Reports of the Vijayawada-Guntur-Tenali-Mangalagiri Urban Development Authority for the years 2003-2004 to 2005-

2006 and 2006-2007 to 2008-2009, as required under Section 24 (4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975, along with reasons for delay.

5. "A copy of the 32nd Annual Report & Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the year 2004-2005, as required under Section 619-A (3) of the Companies Act, 1956, along with reasons for delay".

All the papers included in the agenda are deemed to have been placed.

## సభలో పెట్టిన పత్రాలు

1. A copy of the Report on the decision of the Business Advisory Committee taken at its meeting held on 3rd December, 2011.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2011, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛనుల చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

(Deputizing the Chief Minister) MINISTER FOR LABOUR (SRI D.NAGENDER): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2011.

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2011.

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2011, ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆడిటును ప్రోత్సహించు మరియు అవినీతి చర్యలను నిరోధించు బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

MINISTER FOR RURAL DEVELOPMENT (SRI D.MANIKYA VARAPRASAD RAO): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Bill, 2011.

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Bill, 2011.

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

### 3. 2011, ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు

**(ప్రవేశపెట్టబడినది)**

MINISTER FOR LAW AND COURTS (SRI E.PRATAP REDDY): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh University of Law (Amendment) Bill, 2011.

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh University of Law (Amendment) Bill, 2011.

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## సంతాప ప్రతిపాదతనలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ నిమ్మగడ్డ శివరామకృష్ణ ప్రసాద్ మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియచేస్తున్నది. శ్రీ నిమ్మగడ్డ శివరామకృష్ణ ప్రసాద్ గారు 1989 నుంచి 1994 సంవత్సరాల కాలంలో గుంటూరు జిల్లా మాచెర్ల నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఆయన తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. 2011 వ సంవత్సరం జూలై 10 వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఆకారపు సుదర్శన్ మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియచేస్తున్నది. శ్రీ ఆకారపు సుదర్శన్ గారు 1989 –1994 మరియు 1994 –1999 సంవత్సరాల కాలంలో నల్గొండ జిల్లా సూర్యాపేట నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. వీరు 1997 నుంచి 1999 సంవత్సరాల్లో ఏపిఎస్ఆర్టిసికి ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. వీరు 2002 నుంచి 2008 సంవత్సరం వరకూ రాజ్యసభ సభ్యులుగా కూడా పని చేశారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం జూలై 20వ తేదీన మరణించారు.

ఉ.10.10

ఆంధప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వడితెల రాజేశ్వర రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ వడితెల రాజేశ్వర రావు గారు 1972 నుంచి 1978 సంవత్సరాల కాలంలో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. వీరు పలు విద్యా సంస్థలను స్థాపించి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరు తమ నియోజక వర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం జూలై 24వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పి.రవీంద్రారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ పి.రవీంద్రారెడ్డి గారు 1972 నుంచి 1978, 1989 నుంచి 1994 మరియు 2004 నుంచి 2009 సంవత్సరాల కాలంలో అనంతపురం జిల్లా కోరుట్ల శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం ఆగష్టు 25వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు డా. ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. డా. ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ గారు 1955 నుండి 1962 మరియు 1962 నుంచి 1967 సంవత్సరాల కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా తణుకు శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో పలు పరిశ్రమలను స్థాపించి రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధికి అవిరళ కృషి చేశారు. రాష్ట్రంలో పలు ధార్మిక సంస్థలకు అధ్యక్షునిగా పని చేసి, ఈ సంస్థల ద్వారా పలు ధార్మిక కార్యక్రమాలను చేపట్టారు. ఇస్రో నుంచి ప్రశంసాపత్రం, వృక్ష మిత్ర, హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జీవిత సాఫల్యా పురస్కారం, నాగార్జున యూనివర్శిటీ గౌరవ డాక్టరేటు పొందారు. వీరు తమ నియోజక వర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం సెప్టెంబర్ 3వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కొత్త రమాకాంత్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ కొత్త రమాకాంత్ గారు 1989 నుంచి 1994 సంవత్సరాల కాలంలో నిజామాబాద్ జిల్లా బోధన్ శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, కొద్దిసేపు మౌనం పాటిద్దాం.

( కొన్ని నిమిషాల పాటు సభ మౌనం పాటించింది)

## జీరో అవర్

MR.SPEAKER: As discussed in the Floor Leaders' Meeting, we will take up Zero Hour. May I request all the parties to give opportunity to first time elected Members to represent their views of their constituencies.

శ్రీ చిన్నం రామకోటయ్య (నూజివీడు): అధ్యక్షా, మా నియోకవర్గం ముఖ్యంగా మెట్ట ప్రాంతమైనందు వలన, వ్యవసాయానికి ఇచ్చే ఏడు గంటల విద్యుత్తు సక్రమంగా రాకపోవడం వలన, అది పగలు నాలుగు గంటలు – మధ్య రాత్రి మూడు గంటలు సరఫరా చేయడం వలన, అనేక రకాలైన కమర్షియల్ క్రాప్స్ దెబ్బతినే పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా సరఫరా చేసే నాలుగైదు గంటలు కూడా, ఎప్పుడంటే అప్పుడు సరఫరాను నిలిపివేయడం వలన, రైతులు నీళ్లు పెట్టుకోవడానికి కూలీలను తీసుకువెళ్లి ఒక్కొక్కసారి నీళ్లు పెట్టకుండానే కూలీ చెల్లించాల్సి వస్తోంది. దీని మీద అనేక చోట్ల సబ్–స్టేషన్ల ముట్టడి, రైతుల ఆందోళన జరుగుతోంది. రైతులు కోరేది ఒక్కటే, మీరు సరఫరా చేసే నాలుగైదు గంటలైన కరెక్ట్ టైం చెప్పండి. దాని ప్రకారం మేము వ్యవసాయం ప్లాన్ చేసుకుంటాము. అంతేగానీ ఇరవైనాలుగు గంటలు పడిగాపులు కాయాలంటే కష్టంగా ఉందని, రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. కాబట్టి, విద్యుత్ సరఫరా వేళలు రైతులకు ఖచ్చితంగా తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే మొన్న మొదటి పంటలో నష్టపోయిన రైతులు ఇప్పుడు రెండవ పంటలైన కమర్షియల్ క్రాప్స్‌లో కూడా పూర్తిగా నష్టపోయి, అప్పులపాలయ్యే అవకాశం ఉంది. మీరెన్ని సబ్సిడీలిచ్చినా, ఏమిచ్చినా, రైతుకు పంట పండితేనే గానీ ఉపయోగం ఉండదు. కాబట్టి, విద్యుత్ సరఫరా మీద శ్రద్ధ తీసుకొని, జనరేషన్ ప్రాబ్లం ఉందా లేక మరొక సమస్య ఉందా, ఎన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తారో సక్రమంగా చెబితే తప్ప, వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. దీని మీద ప్రభుత్వం నిర్దిష్టమైన సమాచారాన్నివ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ అధికారులకు పంపించి సమాచారాన్ని వారికి పంపించే ఏర్పాట్లు చేస్తాం.

శ్రీ షేక్ మస్తాన్‌వలి (గుంటూరు ఈస్ట్): అధ్యక్షా, గుంటూరు తూర్పు నియోజక వర్గంలో ఉన్న సమస్యను తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. గుంటూరు తూర్పు నియోజకవర్గం బేసికల్‌గా ముస్లిం మైనారిటీలు ఎక్కువగా నివసించే ప్రాంతం. అక్కడ మాయాబజార్ పేరు మీద ఎల్.బీ మార్కెట్‌లో చిన్నాచితక ముస్లిం సోదరులంతా మోటర్ ఫీల్డ్ మీద ఆధారపడి జీవించే పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని గౌరవ మంత్రి గారి దృష్టికి కూడా అనేకసార్లు తీసుకువెళ్లడం జరిగింది. ఆ వ్యాపారం మీద రమారమి ముప్పైనలభై వేల మంది అక్కడ బ్రతికే పరిస్థితి ఉంది. అయితే గుంటూరు ఆటో నగర్‌ను ఆనుకొని ఆరున్నర ఎకరాల స్థలం ఉంది. ఆ స్థలంలో చిన్న చిన్న షాపులను నిర్మించి ప్రభుత్వమే నేరుగా వారికి కేటాయించినట్లయితే, ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. ఆ చిన్నాచితక వ్యాపారస్తులు కూడా బ్రతికేటటువంటి ఆవకాశం ఉంటుంది. కాబట్టి, దయచేసి ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా ఆలోచన చేసి సహాయం చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ అహ్మదుల్లా మహమ్మద్ సయ్యద్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ అధికారులకు పంపించి సమాచారాన్ని వారికి చేర్చే ఏర్పాటు చేస్తాం.

శ్రీ కె.మధుసూదన్ (గుంతకల్): అధ్యక్షా, ఈరోజు కొన్ని గోల్డ్ ఫైనాన్షియల్ కంపెనీలు తక్కువ వడ్డీ రేటుతో డబ్బులిస్తున్నామని చెబుతూ, ప్రజల దగ్గర ఉన్న బంగారాన్నంతా తీసుకొని, మొదట రూపాయి వడ్డీ అంటూ, రెండు రోజులు ఆలస్యమైతే ఆ వడ్డీ కాస్తా రూపాయిన్నర అంటూ, ఆ తరువాత రెండు రూపాయలు, ఆ తరువాత మూడు రూపాయల వడ్డీని ఛార్జ్ చేసే పరిస్థితి ఉంది. ఆ విధంగా ఒక పథకం ప్రకారం ప్రజల దగ్గర

ఉన్న బంగారాన్నంతా ఫైనానియల్ కంపెనీల వారు చేజిక్కించుకుంటున్నారు. అందుచేత, గతంలో ఏ రకంగానైతే మైక్రోఫైనాన్స్ కంపెనీల విషయంలో ప్రభుత్వం యాక్ట్ చేసిందో, అదేవిధంగా ఈ విషయంలో కూడా ప్రభుత్వం యాక్ట్ చేయాలని కోరుతున్నాను. మరీ ముఖ్యంగా ఈ కరువు రోజుల్లో తక్కువ వడ్డీని ఎరగా చూపి, ప్రజల దగ్గర ఉన్న బంగారాన్నంతా ఈ కంపెనీలు తీసుకుంటున్నాయి. ముఖ్యంగా బ్యాంకుల ద్వారా గోల్డ్ ఋణాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని కోరుతున్నాను. ఈ బంగారం విషయంలో కంపెనీలు వేలంగానీ, నోటీసు గానీ ఏమీ ఇవ్వకుండా పైన ప్రింట్‌లో ఏదో రాసేసి దానిని మా కంపెనీ ప్రకారం చేసేసుకున్నాము, మా హెడ్ ఆఫీసుకు పంపించేశామని చెప్పి, ముఖ్యంగా కరువు ప్రాంతాలైన మా జిల్లాలో పెద్దఎత్తున బంగారాన్ని ప్రజల చేతుల్లో నుండి ఈ ఫైనాన్షియల్ కంపెనీల చేతిలోకి వెళుతుంది. దీనిని ప్రభుత్వం నిశితంగా పరిశీలించాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి పి.సబిత : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. చర్యలు తీసుకొని సమాచారాన్ని ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్): అధ్యక్షా, కరీంనగర్ కార్పోరేషన్‌లో గతంలో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల వలన కరీంనగర్ టౌన్ మొత్తం – అక్కడి రోడ్లన్నీ ఒక చిన్న గ్రామ పంచాయితీ రోడ్లుగా మారిపోయాయి. అయిదు సంవత్సరాలైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పూర్తికాలేదు. కానీ, అక్కడి రోడ్లు మాత్రం గ్రామీణ ప్రాంతాలను తలపిస్తున్నాయి. కాబట్టి, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. కనీసం రూ.50 కోట్లు మంజూరు చేసినట్లయితే కరీంనగర్‌లో క్రొత్త రోడ్లను నిర్మించుకుంటాము. గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని ఆ క్రొత్త రోడ్ల ప్రతిపాదనకు సంబంధించిన హామీని ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రి గారికి చెప్పి సమాచారాన్ని పంపించడం జరుగుతుంది.

ఉ.10.20

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల) : అధ్యక్షా, కరీంనగర్ జిల్లా సిరిసిల్ల డివిజన్‌కు సంబంధించిన ఒక ప్రాముఖ్యత గల అంశాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 2009 సంవత్సరం నుండి ఈ రోజు వరకు ముగ్గురు ముఖ్యమంత్రులైన రాజశేఖర్ రెడ్డి గార్కి, రోశయ్య గార్కి, కిరణ్ కుమార్ రెడ్డి గార్కి ఈ విషయంలో పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రభుత్వం చాలా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా కరీంనగర్ జిల్లాకు ఒక లక్షా డెబ్బై ఒక్క వేల ఎకరాలకు కొత్తగా ఆయకట్టుకు నీరందిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. ఒక లక్షా డెబ్బై ఒక్క వేల ఎకరాలలో ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టులోని తొమ్మిదవ ప్యాకేజీలోనే 85 వేల ఎకరాలకు కొత్తగా నీళ్లిస్తామని చెబుతున్నారు. దీన్ని గురించి ముగ్గురు ముఖ్యమంత్రులకు ముప్పై సార్లైనా నివేదించడం జరిగింది. తొమ్మిదవ ప్యాకేజీ కింద మిడ్ మానేరు నుంచి ఎగువ మానేరు వరకు సిరిసిల్ల డివిజన్ ప్రాంతంలో 85 వేల ఎకరాలకు నీళ్లందించే ఉద్దేశం ఒక వేళ ప్రభుత్వానికి గనుక ఉంటే నేను ప్రభుత్వానికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నదేమిటంటే ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు మొదటి దశలోనే తొమ్మిదవ ప్యాకేజీని కూడా టేకప్ చేయాలని లేని పక్షంలో తొమ్మిదవ ప్యాకేజీను ప్రాణహిత - చేవెళ్ల నుంచి ఒక సెపరేట్ ప్రాజెక్టుగా టేకప్ చేయాలి.

ఎందుకంటే, కరీంనగర్ జిల్లాకు ఒక లక్షా డెబ్బై ఒక్క వేల ఎకరాలకు నీళ్లు వస్తుంటే అందులో సగానికి పైగా ఈ తొమ్మిదవ ప్యాకేజీలోనే ఉన్నది కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఒక స్పష్టమైన జవాబు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టులోని తొమ్మిదవ ప్యాకేజీ విషయం ప్రస్తావన చేశారు. ఈ విషయం సంబంధిత శాఖ మంత్రి గార్కి తెలియజేసి వెంటనే సంబంధిత సమాచారాన్ని సభ్యులకు పంపించడం జరుగుతుంది.

శ్రీమతి పి.ఎం.కమలమ్మ (బద్వేల్)ః అధ్యక్షా, మా బద్వేల్ నియోజక వర్గం పూర్తిగా వర్షాధారం మీద ఆధారపడిన ప్రాంతం. అయితే ఈ మధ్య కాలంలో బ్రహ్మసాగర్ ప్రాజెక్ట్ సంపూర్తి అయి, ఈ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా బ్రహ్మసాగర్ ప్రాజెక్ట్ కింద ఒక లక్షా యాభై వేల ఎకరాలకు సాగు నీరు అందించవలసి ఉంటే అందులో ఒక లక్షా ఇరవై నాలుగు వేల ఎకరాలు మా బద్వేల్ నియోజక వర్గానికి సంబంధించినదే. బ్రహ్మసాగర్ ప్రాజెక్ట్ కేవలం రెండు సంవత్సరాలలో పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికి నాలుగు సంవత్సరాలైనా పూర్తి కానందున ఒక లక్షా ఇరవై నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించవలసి ఉంటే కేవలం పదమూడు వేల ఎకరాలకు మాత్రమే నీరందించడం జరిగింది. ఈ విషయం గురించి రీసెంట్‌గా జరిగిన రెవ్యూ మీటింగ్‌లో నేను కారణం అడిగితే ఫీల్డ్ ఛానల్స్ ఇంకా పూర్తి కాలేదని అధికారులు చెప్పారు. ఈ విషయంలో సంబంధిత మంత్రి గారు సంబంధిత అధికారులతో రెవ్యూ మీటింగ్ పెట్టి రెండు సంవత్సరాలలోనే పూర్తి కావలసిన ప్రాజెక్ట్ నాలుగు సంవత్సరాలైనా పూర్తి చేయలేదని ప్రశ్నించారు. బ్రహ్మసాగర్ కెపాసిటీ 17 టి.ఎం.సిలైతే ప్రస్తుతం సుమారు 11 టి.ఎం.సిల నీళ్లున్నాయి. అయినప్పటికీ మా నియోజక వర్గంలోని పొలాలన్నీ నీళ్లు లేక పంటలు ఎండిపోయాయి. ఫీల్డ్ ఛానల్స్ కంప్లీట్ చేసి ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తే మా నియోజక వర్గం కూడా సస్యశ్యామలం అవుతుంది కనుక వీలైనంత త్వరగా బ్రహ్మసాగర్ ప్రాజెక్ట్ ఫీల్డ్ ఛానల్స్‌ను పూర్తి చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, సభ్యురాలు బ్రహ్మసాగర్ ప్రాజెక్ట్ ఫీల్డ్ ఛానల్స్ విషయం ప్రస్తావించారు. సంబంధిత విషయాన్ని ఇరిగేషన్ శాఖ మంత్రి గార్కి తెలియజేసి వెంటనే సంబంధిత సమాచారాన్ని సభ్యురాలికి పంపించడం జరుగుతుంది.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): جناب اسپیکر صاحب! میرے ملک پیٹ حلقۂ اسمبلی میں دو چار چھوٹے چھوٹے problems ہیں، جن میں سے main problem یہ ہے کہ چیف منسٹر صاحب کے گزشتہ 100 Days Programme میں چند کام شامل کئے گئے تھے، جن میں سے بہت سے کام آج تک مکمل نہیں ہوئے۔ اب پھر چیف منسٹر صاحب کا ایک اور 100 Days Programme شروع کیا جارہا ہے۔ تو میرا آپ کے ذریعہ متعلقہ لوگوں سے مطالبہ ہے کہ جو بھی کام چیف منسٹر صاحب کے گزشتہ 100 Days Programme میں شروع کئے گئے تھے، ان تمام کاموں کو مکمل کیا جائے۔ Musi Corridor Road کے بارے میں میں نے اس سے پہلے بھی یہاں اسمبلی میں کہا تھا کہ اگر اس روڈ کے کام کو مکمل کردیا جائے تو نلگنڈہ چوراستہ پر جو ٹرافک کا مسئلہ ہے، وہ حل ہوجائے گا تو یہ کام بھی ادھورا ہے۔ اسی طرح سیوریج لائنس کے کام ادھورے ہیں۔ کئی سڑکوں کی منظوری GHMC سے حاصل ہوکر دو سال سے زیادہ کا عرصہ ہوچکا ہے، لیکن آج تک ان سڑکوں کا کام مکمل نہیں ہوا۔ میں آپ سے یہی درخواست کروں گا کہ آپ متعلقہ افراد کو ہدایت دیں کہ جو بھی کام pending ہیں، وہ کام فوراً شروع کرواکر مکمل کروائیں۔ اسپیکر صاحب! اس کے علاوہ Excise Department اور Law and Order Department تو اتنا خراب ہوگیا ہے کہ کھلے عام ہمارے علاقوں میں گڑمبا بیچا جارہا ہے۔ وہاں پولیس اور اکسائز والے نہ جانے کی وجہ سے مجھے خود جاکر ان کے خلاف کاروائی کرنا پڑرہا ہے۔

جناب اسپیکر (Mr.Speaker): میں آپ کو دوبارہ موقع دوں گا، آپ اس وقت پھر بات کیجئے۔ اب صرف ایک ہی subject جو چیف منسٹر صاحب کا 100 Days Programme ہے، اسی پر بات کیجئے۔

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు ముఖ్యమంత్రి గారి 100 రోజుల ప్రోగ్రాం గురించి అందులో మూసీ ప్రాజెక్ట్ గురించి ప్రస్తావన చేశారు. దానిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని సంబంధిత సమాచారాన్ని గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది.

శ్రీమతి సత్యవతి రాథోడ్(డోర్నకల్)ః అధ్యక్షా, శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ రెండవ దశకు సంబంధించి డి.వి.ఎం. 60 ద్వారా డోర్నకల్ నియోజక వర్గంలోని నర్సింహులుపేట, మరిపేడ మండలాలకు నీళ్లు అందించే అవకాశమున్నది. ఇది 2005 సంవత్సరంలో అగ్రిమెంట్ ఎంటరై 2007 సంవత్సరానికి పూర్తి చేయాల్సిన పనులు ఈ రోజు వరకు కూడా పూర్తి చేయలేదు. కనీసం ఈ సంవత్సరమైనా నీళ్లు వస్తాయనే ఆశతో రైతులు వేసుకున్న పంటలు కూడా ఎండిపోయాయి. ఒకవైపు సకల జనుల సమ్మె వల్ల కరెంట్ లేక, ఇటు శ్రీరాం సాగర్ నీళ్లు రాక నా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కాలువ చివరి భాగంలో ఉన్నాయి. డి.వి.ఎం.48 మొదటి దశ ద్వారా కొరివి మరియు డోర్నకల్ మండలాలకు నీళ్లు వస్తాయి. ప్రస్తుతం అవి కూడా రాక నా నియోజక వర్గంలోని నాలుగు మండలాలో పూర్తిగా పంటలు ఎండిపోయి కరవు మండలాలుగా ప్రకటించడం జరిగింది. కాబట్టి శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ మొదటి దశ రెండవ దశ పనులు ఎప్పటిలోగా పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తారనేది తెలియజేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అడిగిన శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ మొదటి దశ, రెండవ దశ పనుల గురించి సంబంధిత శాఖ మంత్రి గార్కి విషయం తెలియజేసి సంబంధిత సమాచారాన్ని గౌరవ సభ్యురాలికి పంపించడం జరుగుతుంది.

శ్రీమతి బి. చంద్రావతి (వైరా)ః అధ్యక్షా, కనీసం జీరో అవర్‌లోనైనా మా బాధను అర్థం చేసుకుని మాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎక్కడైనా ఇండస్ట్రీస్ ఉన్నప్పుడు అక్కడ ఇండస్ట్రీస్ తరఫున కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ తరఫున లోకల్ ఏరియాలో ఒక పది కిలో మీటర్ల రేడియస్‌లో కొంత డబ్బును లోకల్ ఏరియా డెవలప్‌మెంట్‌కి వెచ్చించాల్సిన అవసరమున్నది. మా ఖమ్మం జిల్లా ప్రజలు గర్వంగా చెప్పుకునే సింగరేణి కాలరీస్‌కు సంబంధించి మా వైరా నియోజక వర్గంలోని సింగరేణి మండలానికి గల పేరుతో వచ్చింది. అయితే దురదృష్టమేమిటంటే దాదాపు పదిహేను సంవత్సరాల నుంచి సి.ఎస్.ఆర్ నుంచి రావలసిన ఫండ్ ఇప్పటి వరకు రాలేదు. స్వయంగా సంబంధిత డిపార్ట్‌మెంటు వారు శిలాఫలకాలు కూడా వేయడం జరిగింది. ఇప్పటివరకు ఎటువంటి డెవలప్‌మెంట్ కార్యక్రమాలు జరగలేదు. సంబంధిత విషయం గురించి మేం అధికారులతో మాట్లాడుతుంటే వారు మంథని ఇంజనీరింగ్ కాలేజీకి డబ్బులిచ్చామని చెబుతున్నారు. నా నియోజక వర్గ పరిధిలో రోడ్లు పాడైపోయి దానితోపాటు ఎన్నో రకాలైన జబ్బులొచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా బ్లాస్టింగ్స్ వలన చాలా ఇండ్లు పాడవుతున్నాయి. ప్రజలు ఇన్ని రకాలైన ఇబ్బందులు పడుతున్నప్పుడు కూడా సి.ఎస్.ఆర్ తరఫున ఇవ్వాల్సిన డబ్బులు మాకింత వరకు అందడం లేదు. దీని గురించి మేం పలుమార్లు అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. మాకు కొన్ని కోట్ల రూపాయలు రావల్సిన అవసరమున్నది కాబట్టి సింగరేణి మండలం తరఫున వైరా నియోజక వర్గం తరఫున నేనిక్కడ ఉన్నాను కాబట్టి సంబంధిత అధికారులను మంత్రి గారు ఆదేశించాలని, సింగరేణి యాజమాన్యం మీద చర్యలు కూడా తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అడిగిన చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి నుంచి వారికి పూర్తి సమాచారాన్ని అందించే ఏర్పాటు చేస్తాం.

ఉ. 10.30

శ్రీ ఎం. విజయ ప్రసాద్ (విశాఖపట్నం వెస్ట్): థ్యాంక్యు అధ్యక్షా, ఈ మధ్య వృద్ధాప్య పెన్షన్లు ఏవైతే ఉన్నాయో, వాటిని వయో వ్యత్యాసం ఉందనే నెపంతో వాళ్లకు వృద్ధాప్య పెన్షన్లు నిలిపివేయడం జరిగింది. అయితే అర్హులైనటువంటి వృద్ధులు, వయస్సు పైబడిన వాళ్లు పెన్షన్ అందకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే వయో వ్యత్యాసం ఉందని ప్రభుత్వం పెన్షన్లు నిలిపివేయడం వల్ల నిరుపేదలు చాలా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గతంలో ఈ విషయం సంబంధిత మంత్రి గారి దృష్టికి, అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. అయితే A.P.Online Websiteలో Age difference విషయాన్ని కార్డులో మార్పు చేసుకుంటే, తిరిగి వారికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అయితే A.P.Online Website Server పనిచేయడం లేదు. విషయాన్ని మంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది.

MR. SPEAKER: No, No, it is working now.

శ్రీ ఎం. విజయ ప్రసాద్: ఆ A.P.Online Website Server పనిచేసే విధంగా చేసినట్లైతే, రాష్ట్ర వ్యాప్తంగా ఎవరైతే పెన్షన్లు అందక ఇబ్బందులు పడుతున్నారో వారికి నిలిచిపోయిన వృద్ధాప్య పెన్షన్లు వెంటనే ఇచ్చే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వపరంగా చేస్తున్నటువంటి కార్యక్రమానికి మంచి పేరు ఉన్నప్పటికీ కూడా, ఈ చిన్న లోపం కారణంగా వార్డులో గానీ, మండలంలో గానీ తగ్గిపోయిన పది, పదిహేను మంది ఎవరైతే తగ్గిపోయారో, వాళ్ల వల్ల పెన్షన్లను ప్రభుత్వం తీసివేసిందనే చెడ్డ పేరు వస్తుంది కాబట్టి, దయచేసి ఆ విషయం మీద దృష్టి సారించాలని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా......

MR. SPEAKER: Single issue only.

అధ్యక్షా, సింగిల్ ఇష్యూనే. నేను పెన్షన్ల మీదనే మాట్లాడుతున్నాను. వేరే అంశాలను ప్రస్తావించడం లేదు. వితంతు పెన్షన్లు ఏవైతే ప్రభుత్వం అర్హులైన వారికి అందిస్తుందో, కొత్తగా వచ్చినటువంటి విధానం ప్రకారం భర్త చనిపోయినట్టుగా సర్టిఫికేట్ కావాలని అడుగుతున్నారు. ఆ సర్టిఫికేట్‌ను ఇచ్చే పరిస్థితి ప్రస్తుతం లేదు. ఆ సర్టిఫికేట్‌ను లోకల్‌గా ఉండే వి.ఏ.వో. ద్వారా గానీ, ఎం.ఆర్వో ద్వారా గానీ ఇచ్చే ఏర్పాటు విషయమై ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే వితంతు పెన్షన్లు అందక చాలా మంది నిరుపేదలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దయచేసి ఆ విషయంపై దృష్టి సారించి కొత్త విధానాన్ని తీసుకుని అర్హులైన వారందరికి పెన్షన్లు మంజూరు చేసి న్యాయం చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. విచారణ చేసి గౌరవ సభ్యులకు సమాచారాన్ని పంపించడం జరుగుతుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, నల్లగొండ జిల్లా మొత్తం కూడా కరువుకు గురైనటువంటి జిల్లా. మా జిల్లాలో నాన్ ఆయకట్టు ఏరియాలో పూర్తిగా వేసిన పంటలు ఎండిపోయినాయి. సాగర్ ఆయకట్టు ఏరియాలో ఉన్నటువంటి పొలాలు కూడా దోమ కాటు వచ్చి పూర్తిగా పంటలు దెబ్బతినడం జరిగింది. పూర్తిగా జిల్లా మొత్తం అంతా కూడా కరువుకు గురై ఉంది. తరువాత రైతులు పంట నష్టపోయి ఉన్నారు కాబట్టి నల్లగొండ జిల్లా పరిధిలో ఉన్నటువంటి మొదటి జోన్ వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువకు రెండో పంటను వేసుకునేందుకు కావాల్సిన నీరును అందించాలని, ఆ విషయాన్ని ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి, అదే విధంగా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. నాగార్జున సాగర్‌లో నీరు కూడా పుష్కలంగా ఉంది. ఫిబ్రవరి మాసాంతం వరకు కూడా మూడవ జోన్‌కు నీరు పోవడమనేది జరుగుతున్నది. ఇప్పుడున్నటువంటి ప్రత్యేకమైన పరిస్థితుల్లో కరువు తీవ్రంగా ఉంది కాబట్టి, రైతులకు పంట నష్టం జరిగింది కాబట్టి, జిల్లా ప్రజానీకం కరువు వల్ల ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉండాలంటే, రెండవ పంటకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా నీరు అందించాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించి, ఎందుకంటే, రైతులు ఆందోళన చెందుతున్నారు కాబట్టి సత్వరమే నిర్ణయం తీసుకుని ప్రకటించాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: కరువుపై జరిగే చర్చలో మీరు పాల్గొని చర్చించండి రంగారెడ్డి గారు. I am giving you an opportunity.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, ఇవాళ కరువుపై సభలో చర్చ జరుగుతుంది. గౌరవ సభ్యులు కూడా మాట్లాడతారు. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌కు నీటి విడుదల గురించి వారు ప్రస్తావన చేశారు. నేను సంబంధిత శాఖా మంత్రి గారికి ఈ విషయాన్ని తెలియజేసి, వారికి సమాచారాన్ని పంపిస్తాను.

శ్రీ డి. వినయ భాస్కర్: అధ్యక్షా, మీ ద్వారా ఈ ప్రభుత్వ దృష్టికి వరంగల్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకురాదలచాను. వరంగల్ పట్టణంలో నిజాం ప్రభుత్వంలో స్థాపించినటువంటి ఆజాంజాహి మిల్స్‌లో గతంలో పది వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో ముప్పై వేల మందికి ఉపాధి కల్పించే ఆ మిల్‌ను సిక్ యూనిట్ పేరిట ప్రభుత్వం రద్దు చేసి, ప్రభుత్వమే ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారిగా అక్కడ అవతారమెత్తి, ఈ రోజు పరోక్షంగా ఆ మిల్‌లో పనిచేస్తున్నటువంటి వారికి ఉపాధి కోల్పోయేవిధంగా చేసింది. మొత్తం ఆ మిల్‌కు సంబంధించిన భూములన్నింటిని అమ్మి, తద్వారా వచ్చే ఆదాయంతో వరంగల్ పట్టణ అభివృద్ధికి కాకుండా, కేవలం కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతికి అందే విధంగా చేయడం జరిగింది. అదే విధంగా ఆ స్థలంలోనే వచ్చిన డబ్బుతో అప్రెల్ పార్కు, టెక్స్‌టైల్ పార్కును నిర్మిస్తున్నట్టుగా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడం జరిగింది. ఇంతవరకు అక్కడ అప్రెల్ పార్కు గానీ, టెక్స్‌టైల్ పార్కును గానీ, గతంలో ఆజాంజాహి మిల్స్ నందు ఉపాధి కోల్పోయినటువంటి వారికి ప్రత్యక్షంగా ఉపాధి లేకుండా చేసినటువంటి ప్రభుత్వ చర్యలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, అక్కడ ఉన్నటువంటి వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు గైకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారి ద్వారా సమాచారాన్ని తెప్పించి, వారికి పంపిస్తాను.

శ్రీమతి డి.అనసూయ (ములుగు): థ్యాంక్యు సార్. వరంగల్ జిల్లా ములుగు నియోజకవర్గంలో ఏడు మండలాలకు గాను, ఇప్పుడు రాష్ట్రంలో నెలకొన్నటువంటి కరువు నేపథ్యంలో మా దగ్గరే గోదావరి నది ప్రవహిస్తోంది.

మిస్టర్ స్పీకర్: మీరు కరువుపై ప్రస్తావించండి అనసూయ గారు.

అధ్యక్షా, అదే మాట్లాడుతున్నాను. మా దగ్గర గోదావరి నది ప్రహిస్తోంది. దేవాదుల ప్రాజెక్టు ఉంది. లక్నవరం చెరువు ఉంది. రామప్ప కాలువ ఉంది. అదే విధంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ కూడా ఉంది. అయినప్పటికీ ఏడు మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. అయితే అక్కడ ప్రత్యామ్నాయం చూపించలేనటువంటి పరిస్థితి దాపురించింది. ఇన్ని చెరువులు, కాలువలు, ప్రాజెక్టులు అక్కడ ఉన్నప్పటికీ కూడా ప్రజలు వర్షాల పైనే ఆధారపడడం జరుగుతోంది. అయితే, ముఖ్యంగా ములుగు మండలానికి సంబంధించి చూస్తే, శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ కూడా అక్కడ ప్రవహిస్తోంది. ఆ కాలువ ద్వారా పది వేల ఎకరాలకు నీరు అందించాలనే ఉద్దేశం పెట్టుకుని, ఆరు సంవత్సరాల క్రితమే ఈ కాలువ నిర్మాణం పూర్తి చేసినప్పటికీ కూడా 38 D.B.M. ద్వారా నీటిని విడుదల చేయకపోవడం వల్ల వరి పంటకు ఇప్పటికే నష్టం జరిగింది. మాకు మిగిలిన పంటలు మిర్చి, పత్తి పంటలు మాత్రమే ఉన్నాయి. కనీసం వాటినైనా రక్షించుకుందామనుకుంటే,

అధికారుల నిర్లక్ష్యం కారణంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టులో 11 T.M.C. ల నీరు ఉన్నప్పటికీ కూడా, సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం మూలాన పంటలు ఎండిపోతున్నాయి. నిన్నటి నుండి సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకుని వచ్చేందుకు నేను రెండు లెటర్స్‌ను పట్టుకుని నిరీక్షిస్తున్నాను. ఇప్పటికైనా సరే నీటిని విడుదల చేసినట్లైతే, మిగిలిన ఆ పంటలనైనా రక్షించుకోవడానికి అవకాశం ఉంది. కావున సంబంధిత మంత్రి గారు తక్షణమే నీటి విడుదలకు చర్యలు గైకొనవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ములుగు మండలంలో ఉన్నటువంటి ఆయకట్టుకు నీరు అందించే విషయాన్ని వారు ప్రస్తావించారు. వారి దగ్గర ప్రభుత్వానికి పంపవలసినటువంటి లేఖ కూడా ఉందని వారు చెప్పడం జరిగింది. సంబంధిత మంత్రులు కౌన్సిల్‌లో వారికి సంబంధించిన బిజినెస్ ఉండడం వల్ల అక్కడ ఉన్నారు. గౌరవ సభ్యురాలు ఆ లేఖను నాకు పంపించినట్లైతే, నేను తప్పకుండా సంబంధిత మంత్రులకు దాన్ని అందించి, ఆ మండలానికి నీరు ఇచ్చేటటువంటి కార్యక్రమంలో ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియజేయడం జరుగుతుంది.

MR. SPEAKER: Yes. On behalf of all the back benches, Venkata Rami Reddy Garu.

శ్రీ కె. వెంకట్రామి రెడ్డి (ధర్మవరం): అధ్యక్షా, 1985 చేనేత యాక్ట్ ప్రకారం పవర్‌లూమ్స్ వారు ఆ యాక్ట్‌లో ఉన్న నిబంధనలను ఉల్లంఘించి, అనంతపురం జిల్లాలో ఇప్పటికే దొంగ చీరలు నేయడం వల్ల హ్యాండ్‌లూమ్ వీవర్స్ చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. మీరు ఈ మధ్య అనంతపురం జిల్లా ధర్మవరం పట్టణానికి రావడం జరిగింది. అక్కడ కూడా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఆ విషయంలో ప్రభుత్వం ఒక అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసి ఆ యాక్ట్‌ను బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి విషయం గురించి నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారి ద్వారా వారికి సమాచారాన్ని అందిస్తాను.

ఉ.10.40

جناب محمد معظم خاں (Mr.Mohd.Moazam Khan): اسپیکر صاحب! پرانے شہر حیدرآباد اور خصوصاً میرے حلقۂ اسمبلی بہادر پورہ میں آج ڈینگوفیور، ملیریا فیور اور نا ئفائڈ کے زیادہ کیسس سامنے آ رہے ہیں۔ ملیریا ڈپارٹمنٹ، ہیلتھ ڈپارٹمنٹ اور GHMC کو کئی مرتبہ ہم نے نمائندگی کی۔ GHMC کے Sanitation Department کو نمائندگی کی گئی، لیکن آج Health Department کے پاس دوائیں نہیں ہیں۔ اسپیکر صاحب! ڈینگوفیور اور ملیریا فیور انتہائی خطرناک امراض ہیں۔ آج Sanitation Department کی طرف سے کوئی مناسب صفائی نہیں ہو رہی۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ آج پورے دواخانے ڈینگوفیور اور ملیریا فیور سے بھرے ہوئے ہیں۔ آج پانی میں آلودگی کی وجہ سے لوگوں کی صحت متاثر ہو رہی ہے۔ جہاں جہاں پانی کی لائن جا رہی ہے، وہاں آلودگی آ رہی ہے۔ جب واٹر ورکس ڈپارٹمنٹ کو نمائندگی کی جاتی ہے تو وہ ایک لمبا چوڑا estimate بنانے کے لئے کہتے ہیں، جو کہ ایک لمبا procedure ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ جہاں جہاں آلودگی ہے، آپ وہاں first priority basis پر فوری آلودگی دور کرنے کا کام کیجئے، Malaria Section, Health and Sanitation Department کو آپ ہدایت دیں کہ وہ پورے محلوں اور بستیوں میں دوا کا خصوصی چھڑکاؤ کریں۔ شکریہ۔

శ్రీ బసవరాజు సారయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారికి చెప్పి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ కె. వెంకట ప్రసాద్ (కదిరి)ః కరువు ప్రాంతాల్లో రైతులకు ఆత్మస్థైర్యాన్ని నింపే ప్రయత్నంలో మొట్టమొదట ప్రాంతమైన కదిరికి అందరూ వచ్చారు. తమరి దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకురావడం జరిగింది. ఈ గ్రామంలో ఎక్కడయితే కార్యక్రమం పెట్టారో ఆ ప్రాంతం మున్సిపాలిటి పరిధిలోకి వస్తుంది. రైతులు, రైతు కూలీలుగా తయారవుతున్నారు. వీరికి మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేయాలని చెప్పాము. వారు కలెక్టర్ గారికి చెప్పారు. అయితే దాని మీద ఇంతవరకూ ఏ చర్య తీసుకోలేదు.

చేనేత కార్మికులు అనంతపురం జిల్లాలో ఎక్కువగా ఉన్నారు. కులాలు, మతాలకు అతీతంగా ఉన్నారు. ఈ రోజు ప్రభుత్వం నుండి రుణ సదుపాయానికి సంబంధించి ఉన్న ఉత్తర్వులను బ్యాంకర్లు అమలు చేయడం లేదు. ఏ చేనేత కార్మికుడికీ క్రెడిట్ కార్డ్ ఇవ్వలేదు. కావున సంబంధిత మంత్రి గారు ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారికి సమాచారాన్ని అందచేస్తాను.

శ్రీ కె.వి.వి.వి. సత్యనారాయణరెడ్డి (రంపచోడవరం)ః అధ్యక్షా, రంపచోడవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు లేవు. డాక్టర్లు 36 మందికిగాను 18 మంది ఉన్నారు. డాక్టర్లు లేకున్నా కనీసం మందులు అయినా ఉన్నట్లయితే బాగుంటుందని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత ఆరోగ్య శాఖా మంత్రి గారికి సమాచారాన్ని అందచేస్తాను.

శ్రీ టి.వి. రామారావు (కొవ్వూరు)ః అధ్యక్షా, నా నియోజకవర్గంలో చాగల్లు మండలంలో కొవ్వాడ కాలువ ద్వారా వరదలు వచ్చినప్పుడు విద్యార్థులు పాఠశాలలకి వెళ్లడం లేదు. రైతులు, విద్యార్థులు చనిపోయారు. ఇప్పటివరకూ ఎన్నో అర్జీలు, ఎస్టిమేషన్లు ఇచ్చినా కూడా ఏ విధమైన స్పందనా లేదు. చాలా విచారకరమైన విషయం. కాలవల మీద వంతెనలు కడతామని చెప్పారు. కట్టలేదు. చనిపోయిన వారికి లక్ష రూపాయలు ప్రాణం ఖరీదు ఇస్తున్నప్పటికీ కాలువలపై వంతెనలు కట్టకపోవడం విచారకరం. ఆర్ అండ్ బి శాఖ వారికి తెలియచేసేదేమంటే, వంతెనలు చాలా ముఖ్యమైనవి. 40 సంవత్సరాల నుండి ఉన్నవి పూర్తిగా వరదల సమయంలో నీటితో నిండిపోయి వారం రోజులు రైతులకు, ఇతరులకు అటూ, ఇటూ సత్‌సంబంధాలు లేకుండా ఉంది. చింతలపూడి ఎత్తిపోతల పథకానికి వరద నీరు వెళితే బాగుంటుంది. రాజశేఖరరెడ్డి గారు అప్పుడు శంకుస్థాపన చేసిన చోటు ఎత్తిపోతల పథకాన్ని కట్టకుండా ఉన్నారు. తాడిపూడి దగ్గర 8 పథకాలు ఉన్నాయి. అక్కడే మళ్లీ కడుతున్నారు. ఒక రైతు బాగు పడడం కోసం మరో రైతును ఇబ్బంది పెట్టకూడదు.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారికి సమాచారాన్ని అందచేసి వారికి దాని మీద జవాబును పంపించడం జరుగుతుంది.

శ్రీ ఎస్. ఓదేలు (చెన్నూరు)ః అధ్యక్షా, దేశానికి వెలుగునిచ్చే సింగరేణి కార్మికులపై యాజమాన్యం అమానుషంగా ఉంది. గత 10 రోజుల నుండి కార్మికుల కుటుంబాలను చీకట్లో ఉంచుతూ అమానుషంగా ప్రవర్తిస్తోంది. 125 సంవత్సరాల చరిత్ర ఉన్న ఆ యాజమాన్యం ఈ రోజు కార్మికులను పట్టించుకోవడం లేదు. సింగరేణి ప్రజలకు, సింగరేణి కార్మికులకు కరెంటు లేకుండా చేస్తున్నారు. ఎక్కడయినా కొద్ది బొగ్గు గనులు వస్తే ఆ ప్రాంతానికి, పరిసర ప్రాంతాలకు వైద్యం, విద్య, విద్యుచ్ఛక్తి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన తరుణంలో 10 రోజుల నుండి మందమర్రి ప్రాంతంలో 3,000 క్వార్టర్లు ఉంటే, అందులో కొందరు సింగరేణి పరిసర ప్రాంతంలో సొంత ఇళ్లు నిర్మించుకున్న చోట అమానుషంగా కరెంటు లేదు. సింగరేణి యాజమాన్యం ఇవ్వదు. దానికిగాను పూర్తి బాధ్యత అక్కడి కలెక్టర్, ఆర్‌డిఓ, సిఎండి.,వహించి సింగరేణి ప్రాంతంలో డెంగ్యూ మొదలైన విష జ్వరాలు ఉన్నాయి. కావున ఆ కార్మికులను ఆదుకోవాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామంత్రిగారికి సమాచారాన్ని అందచేసి సభ్యులకు జవాబును పంపించడం జరుగుతుంది.

శ్రీ కె. నారాయణరెడ్డి (మార్కాపురం)ః అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మేము కొత్త శాసనసభ్యులం. ఒక గంట సేపు సెపరేట్‌గా కొత్తవారికి కేటాయిస్తే నియోజకవర్గం గురించి మాట్లాడడానికి అవకాశం ఇస్తే బాగుంటుంది. తమరు యువకులు కాబట్టి మాకు అవకాశం ఇప్పించండి. మేము వచ్చి 2 సంవత్సరాల 9 నెలలు అయింది. మా సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. ఈ రోజు నా నియోజకవర్గంలో చాలా దయనీయ పరిస్థితి ఉంది. త్రాగడానికి మంచి నీరు లేదు. ఫ్లోరైడ్ ఎక్కువగా ఉంది. నాగార్జునసాగర్ నీరుకు ఎస్‌ఎస్ ట్యాంకులు కట్టి సప్లై చేస్తామని అన్నారు. అయితే నాలుగు రోజులకు ఒకసారి, వారానికి ఒకసారి నీరు ఇస్తున్నారు. నా నియోజక వర్గంలో హ్యాండ్ బోరులు 26,000 చిల్లర ఉంటే ప్రస్తుతం 1400 మాత్రమే పని చేస్తున్నాయి. నీటి కోసం ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము.

పట్టించుకునే దిక్కు లేదు.  ఉన్నత స్థాయిలో బృందాన్ని వేసి త్రాగే నీటికి సంబంధించి సమస్య ఉందా లేదా అనేది గుర్తించి మాకు న్యాయం చేయాలని, నా నియోజక వర్గ ప్రజల తరఫున  తమరిని చేతులు ఎత్తి దండం పెట్టుకుంటున్నాను.  మా వాళ్లంతా చాలా కష్టాలు పడుతున్నారు.  నీరు అందుబాటులో లేదు.  నానా రకాల ఇబ్బందులు పడుతున్నారు.  దయచేసి సమస్యను పరిష్కరించాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. త్రాగు నీటికి సంబంధించి ఇబ్బంది ఉందన్నారు.  సంబంధిత శాఖా మంత్రి గారికి సమాచారాన్ని అందచేసి సభ్యులకు జవాబును పంపించడం జరుగుతుంది.

ఉ.10.50

جناب محمد وراثت رسول خاں (Sri Mohd.Virasat Rasool Khan): اسپیکر صاحب! بہت بہت شکریہ آپ کا کہ آپ نے آج بہت سارے ممبروں کو زیرو اور میں بولنے کا موقع دیا۔ صاحب! میں صرف اپنی constituency کا ایک ہی problem بول رہا ہوں۔ صاحب میری constituency میں Cancer Hospital, Nilofer Hospital, Sarojini Devi Hospital اور نامپلی ایریا ہاسپٹل ہے۔ صاحب! ان دواخانوں کی آج بہت بری حالت ہے کیونکہ وہاں کوئی Gynacologist نہیں ہے، Radiologist نہیں ہے، Scanning Machines کام نہیں کر رہے ہیں، Ex-Ray Machines کام نہیں کر رہے ہیں، اور آپ کی حکومت کہہ رہی ہے کہ ہم ایک لاکھ لوگوں کا تقرر کر رہے ہیں۔ میں حکومت سے آپ کے ذریعہ گزارش کرتا ہوں کہ آپ ڈاکٹروں کا تقرر کیجئے۔ آج ٹرانسفرس پر پابندی لگی ہوئی ہے جبکہ شہر میں ڈاکٹرس کے کئی vacancies ہیں۔ متعلقہ فائل چیف منسٹر صاحب کے پاس جا کر رک جا رہی ہے۔ کم سے کم ڈاکٹرس کا تو ٹرانسفر ہونا چاہئے۔ صاحب! آج corruption بہت زیادہ ہو چکا ہے۔ میں نے گزشتہ اسمبلی اجلاس میں بھی کہا کہ Class-IV employees تقرر کی تاریخ سے لے کر ریٹائرمنٹ کی تاریخ تک ایک ہی دواخانہ میں رہتے ہیں۔ ہماری حکومت کو پاور ہی نہیں ہے کہ وہ ان کا کہیں تبادلہ کرے۔ عثمانیہ سے گاندھی نہیں، سروجنی سے نیلوفر نہیں، حکومت ان کو ایک دواخانہ سے دوسرے دواخانہ ٹرانسفر نہیں کر سکتی۔ اس لئے Class-IV employees نہ RMO کی بات سنتے ہیں اور نہ Superintendent کی بات سنتے ہیں۔ اگر بچہ پیدا ہو تو Rs.500/- رشوت لی جاتی ہے اور اگر بچی پیدا ہو تو Rs.250/- رشوت لی جاتی ہے، Ex-Ray کروانے جائیں تو پچاس روپے رشوت لی جاتی ہے۔ آج mortality rate بہت بڑھ گیا ہے۔ ساری ریاست سے لوگ نیلوفر ہاسپٹل کو آتے ہیں، لیکن بہت زیادہ تعداد میں بچوں کی موت واقع ہو رہی ہے۔ صاحب! آپ مہربانی کر کے ڈاکٹرس کا تقرر کرنے اور دواؤں کا انتظام کرنے کے لئے کہئے، اور مناسب ہوگا کہ یہ Class-IV employees کے تبادلہ کا ایکٹ آپ کے دور میں amend ہو کیونکہ یہ بہت ہی اہم مسئلہ ہے۔

MR.SPEAKER:  It is a very important issue.  I request the Government to please look into those major hospitals.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను, మీరిచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య శాఖ మంత్రి గారి ద్వారా పూర్తి సమాచారం తెప్పించి తమ ద్వారా గౌరవ సభ్యులకు తప్పకుండా పంపిస్తాము. ప్రభుత్వం కూడా అన్ని రకాలైన చర్యలు తీసుకోడానికి కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

(INTERRUPTIONS)

MR.SPEAKER : We have accommodated lot of people. Please co-operate.

శ్రీ తూర్పు జయప్రకాష్‌రెడ్డి (సంగారెడ్డి): అధ్యక్షా, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే వెనుకబడిన జిల్లాగా మెదక్ జిల్లా ఉందని చెప్పుకోక తప్పదు. ఈ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ తప్ప, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు లేవు. మెదక్ జిల్లా బాగా వెనుకబడిన జిల్లా. కాబట్టి, మైనర్ ఇరిగేషన్ నిమిత్తం రూ.5వేల కోట్లను మంజూరు చేయాలని చాలా సందర్భాలో కోరడం జరిగింది. కేవలం వర్షాధారంపైనే ఉన్న ఏకైక జిల్లా మాది. మంజీరా నీరు మా నెత్తిమేదే ఉన్నా నోట్లో వేసుకోలేని పరిస్థితి ఉంది. మాకు మంజీరా నీరు అందుబాటులో ఉన్నందున ఆర్.డబ్ల్యు.ఎస్. నుండి వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వాలని చాలా సందర్భాల్లో మేము అడగడం జరిగింది. ఈ విషయంలో ఆర్.డబ్ల్యు.ఎస్. శాఖ మంత్రి గారు దృష్టి పెట్టాలి. సాగు, త్రాగు నీరు మెదక్ జిల్లాకు అవసరం. కాబట్టి, వెంటనే సొమ్ము ఇవ్వాలని సంబంధిత మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. సరైన సమాచారాన్ని తెప్పించుకొని వారికి పంపిస్తాను.

డా. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 'మెట్రోరైల్ ప్రాజెక్టు'ని చేపట్టడం జరిగింది. ఇది సుమారు 70 కి.మీ.లను కవర్ చేస్తుంది. ఈ ప్రాజెక్టు రావడం నగరానికి అవసరమే. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం సమయంలో సరైన చర్యలు తీసుకోకపోయినట్లైతే నగరం నరకమౌతుంది. మెట్రోరైల్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో లింక్ రోడ్లను, నేషనల్ హై వేలను, ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా రోడ్డు క్రాసింగ్ సౌకర్యాలను కల్పించాలి. జె.ఎన్.టి.యు. కూకట్‌పల్లిల్లో ఇప్పటికే ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయి. నగరంలో ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా మెట్రో రైల్ ప్రాజక్టు పనులను చేపట్టాలి. సంబంధిత శాఖలన్నింటిని ముఖ్యమంత్రి గారు సమావేశపరచి, ఒక పథకం ద్వారా మెట్రో ప్రాజెక్టు నిర్మాణ పనులను చేపట్టాలని కోరుతున్నాం.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, మెట్రో రైల్ ప్రాజెక్టు వల్ల కలిగే ట్రాఫిక్ అంతరాయాలని తగ్గించడానికి చర్యలు తీసుకొనే విషయాన్ని జయప్రకాష్‌నారాయణ్ గారు ప్రస్తావించారు. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి గారి దృష్టికి తెచ్చి, సభ్యునికి సమాచారాన్ని అందజేస్తాము.

MR.SPEAKER: I do not think Floor Leaders should use this opportunity. If you insist, I will give you an opportunity.

(INTERRUPTIONS)

Zero Hour is now closed. Leave it at that. We had a very eventful zero hour. I have given enough opportunity to the first time elected Members. Yes, now Sambasiva Rao Garu from CPI on drought situation.

## కరువుపై చర్చ

శ్రీ కె.సాంబశివరావు (కొత్తగూడెం) :అధ్యక్షా, కరవు అన్నది చాలా ప్రాధాన్యంతో కూడుకొన్న అంశం. ఆ అంశాన్ని ఇక్కడ చర్చిస్తుంటే సంబంధిత శాఖల మంత్రులు లేరు. ముఖ్యమంత్రి గారు కూడా సభలో లేరు. ఇది చాలా దురదృష్టకరం. అందుకే సభని ఆదివారం పూట పెట్టకుండా ఉంటే బాగుండేది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, తమ ఛేంబర్‌లో జరిగిన బి.ఎ.సి. సమావేశంలో ముఖ్యమంత్రి గారు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు, మరియు ప్రతిపక్షనాయకులతో కలిసి ఈ రోజు ఆదివారం అయినప్పటికీ ఈ చర్చలు కొనసాగించాలని ఒక నిర్ణయం తమ సమక్షంలో తీసుకొన్నారు. ఈ రోజు ఆ నిర్ణయానికి అనుగుణంగా చర్చ జరుగుతోంది. కరవు అంశంపై చర్చ ప్రారంభించుకొని నేడూ చర్చించుకొంటున్నాం. గౌరవ రెవిన్యూ శాఖ మంత్రి గారు, డెప్యూటీ ముఖ్యమంత్రి గారు కౌన్సిల్‌లో వారికి సంబంధించిన ప్రశ్నలు, ఇతర బిజినెస్ ఉన్నందున వాటిని ఆన్సర్ చేయడానికి అక్కడకి వెళ్లారు. అది పూర్తి చేసుకొని ఇక్కడకు వస్తారు. ఈ లోపు నేను, ఇతర సీనియర్ మంత్రులం, గౌరవ సభ్యులు ఇచ్చే సూచనలను కానీ, వారు రెయిజ్ చేసే అంశాలన్నింటినీ కూడా నోట్ చేసుకొని వారికి చెప్పడం జరుగుతుంది. ఈ ప్రభుత్వంలో మేమందరం ఒక సమిష్టి బాధ్యతతో కలిసి పనిచేయడం జరుగుతోంది.

MR.SPEAKER: Yes. The concerned Minister fhas already got the atterntion of the Chair. We will leave it at that.

శ్రీ కె.సాంబశివరావు :అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉంటే బాగుంటుందని నేను భావించాను. గత 2009వ సంవత్సరం నుండి వరస కరవుతోనూ, వరదలతోనో ఈ రాష్ట్రం అల్లాడుతోంది. 2009లో వెయ్యి కరవు మండలాలుగా ప్రకటించారు. దాని తరువాత కృష్ణా నదికి వరదలు వచ్చాయి. తరువాత జల్ తుఫాన్, లైలా తుఫానులు వచ్చాయి. ఆ తరువాత, ఈ సంవత్సరం చిన్న చిన్నగా కుంటుకొంటూ కుంటుకొంటూ 865 మండలాలను ఈ ప్రభుత్వం కరవు మండలాలుగా గుర్తించింది. డ్రై స్పెల్ అనేది అంతా ఒకే విధంగా ఉన్నా కరవు మండలాలను గుర్తించడానికి 700 మండలాలని ఒక దఫా, తరువాత మరో 50 మండలాలు అ తరువాత మరో పాతిక మండలాలను కరవు మండలాలుగా గుర్తించారు. గుర్తించడానికి ఎందుకంత ఆలస్యం చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. అల్టిమేట్‌గా గుర్తించారు. గుర్తించిన తరువాత తక్షణ సహాయం చేయడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా పథకం ఉందా అంటే అది లేదు. నిన్న రెవిన్యూ మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో తక్షణమే రిలీఫ్ నిమిత్తం ఫలానా సహాయం చేస్తామని చెప్పలేదు.

ఉ.11.00

మరల ఈ ప్రభుత్వం గుర్తించినటువంటి కరువు మండలాల జాబితాలను కేంద్రానికి పంపించవలసి వుంటుంది. నాకు తెలిసి మరల వారు పర్యవేక్షణ చేసేందుకు పర్యవేక్షణ బృందాలను యిక్కడకు పంపిస్తారు.

వారు  కరువు మండలాల గురించి మీరు యిచ్చిన రిపోర్టులు పర్యవేక్షణ చేయాలి. తర్వాత వాళ్లు మళ్లీ మీరు యిచ్చిన రిపోర్టులు నిజమా? కాదా?  వాస్తవాలు అవునా కాదా అని  అన్ని మండలాలూ తిరిగి పర్యవేక్షణ చేయాలి.  ఆ విధంగా వారు చూసిన తర్వాత , వారు  ఎస్సెర్టైన్ చేసుకుని, చేసుకున్న తర్వాత మరల మనకు ఎంతో కొంత భిక్షం,  అంటే మనకు భిక్ష విదిల్చినట్లుగా  భిక్ష విదల్చాలి.  అప్పటివరకూ ఈ కరువు వాతపడిన ప్రజల, రైతుల పరిస్థితి ఏమిటి అన్న కనీస ఆలోచన ఈ ప్రభుత్వం చేయనందుకు నేను విచారం వ్యక్తం చేస్తు న్నాను.

ఈ ప్రభుత్వం  ఈ విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడేటువంటి దురవస్థ, దుస్థితికి రావడాన్ని గురించి నేను విచారిస్తున్నానని  తెలియజేస్తున్నాను.  1985 వ సంవత్సరం నుంచి మన రాష్ట్రంలో వివిధ సంద ర్భాలలో  కరువు, వరదల వంటి విపత్తులు  ఏర్పడ్డాయి.  ఈ విపత్తుల నుండి మనం కోలుకునేందుకు నాడు మన రాష్ట్రానికి  దాదాపు రూ. 32 వేల కోట్లు అవసరమని అంచనా వేయబడింది.  అందుచేత  నాడు మన రాష్ట్ర ప్రభుత్వం  కేంద్రానికి రూ.32 వేల కోట్లు అవసరమని  అర్జీ పెట్టుకోవడం జరిగింది.  అయితే, నాడు అడి గిన దానికి నాటి నుంచి  నేటి వరకూ  కేంద్ర ప్రభుత్వం మనకు  యిచ్చింది కేవలం రూ. 1200 కోట్లను  మాత్ర మే. అయితే, యిప్పుడు  మనకు వున్న ఈ విపత్తు వల్ల  మనపై దాదాపు  రూ.3 వేల కోట్లు భారం పడు తుందని ప్రభుత్వం అంటున్నది.

1985 వ సంవత్సరం నుంచి మన రాష్ట్రానికి  రూ. 32 వేల కోట్ల కొరకు  అర్జీ పెట్టుకుంటే కేవలం యిప్పటి వరకూ యిచ్చింది  రూ. 1200 కోట్లు మాత్రమే.  మరి యిప్పుడు మనం మరో  రూ. 3 వేల కోట్లు భారంపడుతుంది అనుకుంటున్న సందర్భంలో మనకు  కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు, ఎంత యిస్తుందో తెలి యదు.   వారి నుండి  మనకు ఎప్పుడు  సహాయం  అందుతుందో తెలియదు.   అలాగే రబీ పంటకు సంబంధించి యింకా లెక్కలు తీయాల్సి వుంది.  రబీ పంట యిప్పుడే మొదలైంది.  రబీలో  యిప్పటి వరకూ 25 శాతం కూడా   నాట్లు  వేయనటువంటి పరిస్థితి మనది.  మరి వీటన్నిటిపై కేంద్రం ఎప్పుడు స్పంది స్తుంది?  ఎప్పటికి సహాయం చేస్తుంది?  అప్పటి వరకూ  యింకా ఎంతమంది రైతులు  చచ్చిపోవాల్సి వుంటుందనే విషయాలను గురించి ఈ ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాల్సిందిగా మీ ద్వారా నేను ప్రభు త్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా నేను మీ ద్వారా  ఒక మౌలిక మైన అంశాన్ని గురించి  ప్రభుత్వ దృష్టికి, ప్రధాన ప్రతిపక్షం దృష్టికి, యావత్ సభ దృష్టికి  తీసుకు రావాలనుకుంటున్నాను.  అదేమంటే  మనకు స్వాతంత్ర్యం వచ్చి  దాదా పు 60 సంవత్సరాలైంది.  అప్పటి నుంచీ ఈ సభ నడుస్తూనే వుంది.  ఈ విధంగా సభ నడుస్తున్న ప్రతి సమావే శంలో  ఏదో ఒకటి  రెండు సంవత్సరాలలో,  ఒకటి రెండు సమావేశాలను మినహాయిస్తే మిగిలిన అన్ని సంవత్స రాలలోనూ, అన్ని సమావేశాలలోనూ  వరదలపైన , కరువుపైనా చర్చ జరగకుండా ఏ సమావేశమైనా  జరిగిందా అని నేను  మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.  ఈ సమావేశమే కాదు, యింకా ఈ పద్ధతి యిలాగే కొన సాగితే 60  సంవత్సరాలే కాదు, మరో వందేళ్లు, లేదా రెండు వందల ఏళ్లయినా గానీ, ఈ మానవ సృష్టి వున్నంత కాలం, వ్యవసాయ రంగం వున్నంత కాలం, రైతాంగం వున్నంత కాలం ఈ పరిస్థితి తలెత్తకుండా వుంటుందా అని నేను తమ ద్వారా  ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.  కారణం  ఈ సమస్య పరిష్కారాన్ని పై పైన కాకుండా, మౌలి కంగా మూలాలలోకి వెళ్లి  సమస్యను ఎలా పరిష్కరించాలో మనం  పరిశీలించాల్సి వుంది.  అలా కాకుండా రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న మనం  రైతులను   వారు దిక్కులేని వారని,  అడగలేని వారని, ఆధారం లేని

వారని భావించి, ఏదో వారు గొడవ చేసినా, ఏదో కొద్ది సేపు వారు గొడవ చేస్తే అంతటితో వారంతట వారే ఊరు కుంటారని, ఆ సమస్య తొలగిపోతుందన్న విధంగా రైతుల పట్ల తేలిక భావంతో వున్నట్లుంది. అలా వ్యవసాయాన్ని తీవ్రంగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది.

ఈ రోజు నేను తమకు మనవి చేసేది ఏమంటే ఎక్కడా, ఏ వర్గంలోనూ లేనంతగా రైతు వర్గంలోనే ఎందుకు యిన్ని ఆత్మహత్యలు జరుగుతున్నాయని. వేరే ఏ వర్గంలో అయినా వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్యలు జరిగాయేమోగానీ , ఉద్యోగస్తులలో గానీ, వ్యాపారస్తులలో గానీ , రాజకీయ నాయకులలో గానీ , ఇంకా యితర వర్గాలలో యిన్ని ఆత్మహత్యలు జరగడం లేదు. మరి రైతులే ఎందుకు దీనికి పాల్పడుతున్నారనే విషయాన్ని మనం పరిశీలించాల్సి వుంది. రైతు సంక్షేమాన్ని మనం తప్పక చూడాలి. రైతే మన దేశానికి, రాష్ట్రానికి వెన్నెముక. రైతు పేరుతోనే భారత మాత, రైతు పేరుతోనే అన్నపూర్ణ గా భారత దేశం, ఆంధ్ర దేశం అంటారు. భారత దేశానికి రైతే వెన్నెముక. ఆ విధంగా రైతు పేరిట మొత్తం దేశం కొలవబడుతూ వుంటే మరి అలాంటి రైతుకు నేడు ఈ దుస్థితి ఎందుకు కలిగింది? ఈ విషయాలను మనం తప్పక పరిశీలించాలి. వారి గురించి మనం ఆలోచించాలి.

ఈ రోజు రైతు తాను కడుపు మాడ్చుకుని, ఈ దేశంలో మీకూ మాకూ, యిక్కడ కూర్చున్న సభ్యులందరికీ, ముఖ్యమంత్రి గారికీ, దేశ ప్రధాన మంత్రి గారికి, రాష్ట్రపతి గారికి అందరికీ తిండి పెడుతున్నాడు. మనందరికీ తిండి పెట్టేది రైతే. కాని ఆ రైతుకు రెండు పూటలా తినడానికి తిండి లేదు.

ప్రత్తి పండించి, మనకు లభించే బట్టలన్నీ తయారు చేస్తున్నాడు రైతు. కాని ఒంటి నిండా బట్ట కట్టుకునే పరిస్థితి ఆ రైతుకు లేదు. నూనె గింజలు పండించేది ఆ రైతే, కాని తాళింపులలో వారికి నూనె వుండటం లేదు. అతను చెరకు పండిస్తాడు. కాని చక్కెర వాడుకునే పరిస్థితి వారికి లేదు. వారు వారి పిల్లల భవిష్యత్తును పణంగా పెట్టి , త్యాగాలు చేసి పంటలు పండించి సంపదను సృష్టిస్తున్నాడు. మనకు సంబంధించి మన పిల్లలు మాత్రం మంచి మంచి చదువులు చదువుతున్నారు. కాని రైతులకు సంబంధించి వారి పిల్లలు చదువుకునే పరిస్థితి ఈ రోజు వారికి లేదు. ఒక వేళ చదువుకున్నా అరకొర చదువులు చదువుతున్నారు. ఇలాంటి దుస్థితి ఈ ఆంధ్ర రాష్ట్రంలో, ఈ దేశంలో వుంది. ఈ విధంగా ఎందుకు వుందన్న ఆలోచన మనం చేయాలి.

ఈ నాడు మనం రైతులుగా వున్న భార్య, భర్త ఇద్దరూ కూడా చెరోవైపూ నాగలి పట్టుకుని ఎద్దుల్లాగా అరక దున్నుకుంటూ పంటలు పండిస్తూ వున్న ఫొటోలను పత్రికలలో చూస్తూనే వున్నాం. మరి ఎందుకు యింత హీనమైన స్థితి వారికి కలుగుతోందని, యింకా ఎంత కాలం వుంటారని, దానికి పరిష్కారం ఏమిటి, ఎలా చేయాలన్న ఆలోచన మనం చేసి, వారి సమస్యల పరిష్కారానికి మనం ప్రయత్నించాలి. ఆ దిశగా మనం ఆలోచన చేయాలని నేను మనవి చేస్తున్నాను. రైతు ప్రభుత్వంగా మనం చెప్పుకుంటున్నాం గానీ, ఏ నాడైనా వారి ముఖంలో చిరునవ్వును మనం చూస్తున్నామా అని నేను అడుగుతున్నాను.

ఈ రోజు రైతు శిలువను మోస్తున్న జీసస్ లాగా తయారయ్యాడు. ఈ రోజు రైతు ముఖాన చిరునవ్వు లేదు. రైతు కళ్లలో కార్చడానికి కన్నీరు కూడా లేదు. చివరకు కేవలం నెత్తురు బొట్లు రైతు రాల్చవలసిన పరిస్థితి వుంది. రైతు ఆ విధంగా బతుకు తున్నాడు. ఈ రోజు రైతు పొలాలలో పైరు గాలి వీచడం లేదు. . రైతు చేలలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు చితి మంటల గాలులు వీస్తున్నాయి.

నేను ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకు చెబుతున్నానంటే. ఇదేదో వినడానికి సామాన్యంగా వున్నప్పటికీ లోతుకి వెళ్లి , అందరం ఈ సభలో అయినా పూర్తిగా ఈ విషయానికి ప్రత్యామ్నాయ ఆలోచన చేసినట్లైతే బాగుంటుందనీ, అన్ని పార్టీల వారూ రైతుల గురించే మాట్లాడుతున్నాం కాబట్టి వారి గురించి మనం ఆలోచన చేసినట్లైతే బాగుంటుందన్న సదభిప్రాయంతో, ఈ రైతుల దుస్థితిని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను అధ్యక్షా.

ఈ రోజు అలాంటి దుస్థితిలో, ఈ భారత దేశంలో మొన్న మన విప్ గారు మురళి గారు తెలుగు దేశం నుంచి మాట్లాడుతున్నటువంటి చంద్ర శేఖర రెడ్డి గారిని మీకు ఈ లెక్కలు ఎవరు చెప్పారని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో సాక్షాత్ మన కేంద్ర వ్యవసాయ మంత్రి గారు ఒక లెక్క చెప్పారు. ఈ 10 సంవత్సరాలలో మొత్తం భారత దేశంలో 2 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అందులో మన ఆంధ్ర ప్రదేశే అగ్రస్థానంలో వుందని, యు.పి.ఎ ప్రభుత్వంతో భాగస్వామి అయినటువంటి శరద్ పవార్ గారే మనవి చేశారు. అదే విధంగా జాతీయ నేర నమోద మండలి చెప్పింది. రెండు లక్షల మంది రైతు బిడ్డలను కోల్పోయిన ఈ భారత మాత తల్లడిల్లుతూ వుంటే, ఈ భారత మాత కన్నీరు తుడవడానికి ఎవరున్నారు? ఈ చట్టముందా? ఈ పార్లమెంట్ వుందా? మనం ఒకసారి ఆలోచించాలి. అన్నపూర్ణగా చెప్పుకుంటున్నాం, 40 వేల మంది బిడ్డలను కోల్పోయి అన్నపూర్ణ గుండె పగిలి పొగిలి పొగిలి ఏడుస్తూ వుంటే భారత మాతకు సమాధానం చెప్పాల్సిన వారు ఎవరు? ఈ ఆత్మహత్యలకు కారణం ఎవరు? ఈ చట్ట సభలలో కూర్చున్న మనమా? లేక మనకు ముందు ఈ చట్ట సభలలో కూర్చున్న వారా? ఇంతకు ముందు పరిపాలనలో వున్న వారా? ఎవరు సమాధానం చెప్పాలి?

ఉ.11.10

మామూలుగా ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటే, abetment of suicide క్రింద ప్రేరేపణ చేసిన వారికి శిక్షలు ఉంటాయి. హత్య చేసిన వారికి ఐపిసి 302 క్రింద ఉరిశిక్షలు ఉంటాయి. కానీ రెండు లక్షల మంది రైతులను ఈ దేశంలో చంపేశారే, ఈ రెండు లక్షల మందిని చంపేసిన ఈ ప్రభుత్వాలకు ఎన్నిసార్లు ఉరిశిక్ష వేస్తే ప్రతిఫలం ఉంటుందో ఆలోచన చేయవలసిన అవసరం వుంది. రెండు లక్షల మంది ఆత్మహత్యలకు కారకులైన పాలకులకు ఎన్ని వందల సంవత్సరాల జైలు శిక్ష వేస్తే దానికి ప్రతిఫలం ఉంటుందో ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

మొత్తం ఈ దేశాన్ని పరిపాలించిందంతా కాంగ్రెస్ పార్టీయే. మధ్యలో వేరే పార్టీలు వచ్చాయి. ఒక మంచి ఆలోచనతో చెబుతున్నాను. ఒక్క కాంగ్రెస్ పార్టీయే కాదు, ఏ పార్టీ ప్రభుత్వంలో వున్నా సరే రైతులకు అన్యాయం జరుగుతోంది. అందుకనే మౌలికంగా మనం revolutionary changes వైపు మనం ఆలోచన చేయకపోతే అది కాంగ్రెస్ పార్టీయా, జనతా పార్టీనా లేక తెలుగుదేశం పార్టీ అయినా, ఏ పార్టీ అయినా సరే ప్రతి సంవత్సరమూ వరదలు వస్తాయి, కరవులు వస్తాయి, చర్చలు జరుపుకుంటాం, రైతుల ముఖాన ఏదో కొంత భిక్ష వేసినట్లుగా వేస్తాం, మళ్లీ వచ్చే సంవత్సరం కథ మామూలే. అందుకునే మౌలిక మార్పులను ఉద్దేశించే నేను ఈ విషయాలను మీ దృష్టికి తీసుకొస్తున్నాను. కాంగ్రెస్ మిత్రులకు కోపం రానవసరం లేదు. లోపల బాధ

రావాలి, వేదన రావాలి, తపన రావాలి. ఇంత మంది చనిపోతుంటే కన్నీళ్లు కార్చే జాలి గుణం మీకు రావాలి తప్పితే కోప తాపాలు అవసరం లేదని మనవి చేస్తున్నాను.

(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సార్, సభలో రెవెన్యూ మినిష్టర్ గారు లేరు, ముఖ్యమంత్రి గారు లేరు. గౌరవనీయులైన ఆర్థికశాఖా మంత్రి గారు సమాధానం చెప్పారు. రైతులు ఎదుర్కొంటున్న ఈ పరిస్థితులకు పరిష్కారం ఆలోచించాలి. దురదృష్టం ఏమంటే అటెండర్‌కైనా పిల్లను ఇవ్వడానికి సిద్ధ పడుతున్నారు గానీ 50 ఎకరాలు, 40 ఎకరాలు, 30 ఎకరాలున్న రైతు కొడుకుకు మాత్రం పిల్లను ఇవ్వడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదు. ఈ దుస్థితి ఎక్కడైనా ఎవరికైనా, ఏ వర్గానికైనా వుందా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇటువంటి అన్ని అంశాలకు సంబంధించి పూర్తి స్థాయి పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఏమీ చర్యలు తీసుకోకుండా కమిషన్లతో కాలం గడుపుతున్నాయి. రైతుల కోపతాపాలను తాత్కాలికంగా తగ్గించడం కోసం కమిషన్ల నియామకం చేస్తోంది. మీ పార్టీ, మీ ప్రభుత్వం వేసినటువంటి, మీ కమిషన్లు చెప్పిన విషయాలను, ఆ కమిషన్లు ఇచ్చిన నివేదికల లోని సిఫారసుల్లో కనీసం పది శాతమైనా పాటిస్తే రైతాంగానికి ఈ దుస్థితి ఉంటుందా? అని మీద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇప్పటి వరకు భారతదేశంలో 18 కమిషన్లు వేశారు. 2005 లో జాతీయ వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ అయిన స్వామినాథన్ గారితో కూడిన కమిషన్ వేశారు. ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్టును మొత్తం బుట్టదాఖలు చేయడం తప్పితే , అసెంబ్లీ సమావేశాలు, పార్లమెంటు సమావేశాల సమయంలో మాత్రమే ఆ రిపోర్టులు గుర్తొస్తాయే తప్ప, ఈ సమావేశాలు అయిపోయిన తర్వాత కమిషన్లు గుర్తుండవు, కమిషన్ల రిపోర్టులు గుర్తుండవు. రైతులూ గుర్తుండరు. తర్వాత కుర్చీలను ఎలా కాపాడుకోవాలి, కుర్చీలకు సంబంధించిన నెంబర్ గేములో ఎలా పాల్గొనాలనే తపన తప్ప రైతాంగాన్ని పట్టించుకునే దిక్కే లేదని చెప్పడానికి నేను సిగ్గు పడుతున్నాను, విచారం వ్యక్తం చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో కూడా నాలుగు కమిషన్లు వేశారు. నిన్న గాక మొన్న మోహన్ కందా కమిషన్‌ను ఈ రాష్ట్రంలో వేయడం జరిగింది. అంతకు ముందు రామచెన్నారెడ్డి కమిషన్‌ను వేశారు. అంతకు ముందు జయతీఘోష్ కమిషన్ వేశారు. మన రాజశేఖర్ రెడ్డి గారు వేసిన కమిషన్లే. రాజశేఖర్ రెడ్డి గారు ఏదైనా మాటంటే ఆ మాటకు కట్టుబడుతానని చెప్పేవారు. కానీ రాజశేఖర్ రెడ్డి గారు తాను వేసిన కమిషన్లు ఇచ్చినటువంటి రిపోర్టుల అమలును పట్టించుకోలేదు. తర్వాత వచ్చిన రోశయ్య గారు పట్టించుకోలేదు . మొత్తం కేంద్రం మీదే ఆధారపడే పరిస్థితికి భిన్నంగా ఈ రాష్ట్రంలో మేము ప్రత్యేకంగా వేస్తామని చెప్పి రాష్ట్ర కమిషన్‌ను వేశారు. కానీ తర్వాత రాష్ట్రం గానీ కేంద్రం గానీ పట్టించుకోలేదు. ఏవైనా ప్రత్యామ్నాయ మార్గాల వైపు ఆలోచన చేసి కొత్త రకమైన పద్ధతులతో భవిష్యత్తులో రైతాంగానికి, వ్యవసాయ రంగానికి ఎటువంటి ఆపద వచ్చినా సరే ఆత్మహత్యలు చేసుకోకుండా, తమ కాళ్లపై తాము నిలబడుతూ తలెత్తుకుని గర్వంగా నిలిచే సమాజాన్ని మనం సాధించాలంటే ఈ చట్టసభే సరైన వేదికని నేను భావిస్తూ కొన్ని ప్రత్యామ్నాయాలను మీదృష్టికి తీసుకొస్తున్నాను. సమయం కూడా ఎక్కువ తీసుకోను. వాటన్నింటినీ మీకు చదివి వినిపించాలని నేను కోరుకుంటున్నాను.

పంట వ్యయంపై 50శాతం అదనంగా ఇవ్వండని స్వామినాథన్ గారు చెప్పారు,. కనీసం దాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేసే విధంగా ఇక్కడ ఒక తీర్మానం చేద్దాం . ఎకరాకు నష్టం జరిగితే రూ.10 వేలను నష్ట పరిహారం ఇవ్వాలని హుడా కమిషన్ వాళ్లు చెప్పారు. తక్షణ సహాయం క్రింద దాన్ని అమలు చేయడానికి ఇక్కడ మనం తీర్మానం చేద్దాం . మనం పండించిన ధాన్యానికి సంబంధించి ఈ రోజు చెప్పుకోవాలంటే చాలా బాధాకరం. ఈ రోజు ప్రభుత్వం నడుస్తోందా లేక దళారీలతో కూడిన ప్రభుత్వం

నడుస్తోందా? మంత్రులు పరిపాలిస్తున్నారా లేక దళారీలు పరిపాలిస్తున్నారా? 2009-10 లో మనం పండించిన వరి ధాన్యానికి సంబంధించి 63 లక్షల టన్నులను మిల్లర్స్ కొనుగోలు చేశారు రాష్ట్రంలో . ప్రభుత్వం, ఐకెపి లు కలిసి కొనుగోలు చేసింది కేవలం రెండు లక్షలు టన్నులు మాత్రమే. మన ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటె క్వింటాలుకు రూ.150లు, రూ.200లు, ఇంకా తక్కువతో కొనుగోలు చేశారు మిల్లర్స్ గానీ, మధ్య దళారీలు గానీ. కేవలం రూ.150లే కదా అని మనం అనుకుంటే దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు దళారీల పాలైన విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రక్కనే వున్న పంజాబును చూసి బుద్ధి తెచ్చుకుందాం . ఇంకా రెండు రాష్ట్రాలను చూసి బుద్ధి తెచ్చుకుందాం. అక్కడ 80 శాతం, 90 శాతం ధాన్యాన్ని గానీ, ఇతర వ్యవసాయోత్పత్తులను గానీ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. మనం అంత తీరిక లేకుండా ఉండవలసిన అవసరం లేదు. మనం కొనుగోలు చేయలేని బలహీన పరిస్థితుల్లో లేము. ఏమి సాకు చెబుతున్నారంటే – మాకు గోడౌన్లు లేవు,గోనె సంచులు లేవు, లేకపోతే రైల్వే కన్వేయన్స్ లేదని అంటున్నారు. ఇటువంటి చేతగాని పలుకులు పక్కన పెట్టి పంజాబును ఆదర్శంగా తీసుకుందాం, మొత్తం ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి. ఏ వ్యవసాయోత్పత్తులైనా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ఈ అసెంబ్లీ నుంచి ఒక ఆదేశం ఇవ్వవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

స్వామినాథన్ గారు చెప్పిన ప్రకారం – అన్ని ఖర్చులు, అదనపు లాభం 50 శాతం కలిపితే క్వింటాలుకు రూ.2300లు ఇవ్వాలి. కానీ మన ప్రభుత్వం ప్రకటించింది రూ.1030లు. ఈ రోజు మన ముఖ్యమంత్రి గారు అంటారు – నేను రోజూ కేంద్రాన్ని అడుగుతున్నాను, ఇంకొక రూ.200లు పెంచమని అడుగుతున్నానని ముఖ్యమంత్రి గారు ప్రకటన చేస్తుంటే, ముఖ్యమంత్రి గారిని చూసి, రాష్ట్ర ప్రభుత్వాన్ని చూసి నాకు జాలి కలుగుతోందని చెప్పడానికి బాధ పడుతున్నాను. ఇంకొక రూ.200లు పెంచమని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వాన్ని దేబిరించే పరిస్థితి ఎందుకు రావాలని అడుగుతున్నాను. కమాండ్ చేయలేరా? డిమాండ్ చేయలేరా? అని అడుగుతున్నాను. రూ.200లైనా పెంచమని అడుగుతుంటే, వాళ్లు రూ.150లకు ఒప్పుకునే అవకాశాలు కనబడుతున్నాయని ముఖ్యమంత్రి గారు సంతోషం వ్యక్తం చేయడం చాలా దురదృష్టకరం . క్వింటాలుకు రూ.2300లు రావలసి వుంటే మనకు రూ.1030లు మాత్రమే వస్తోంది. తౌడు క్వింటాలుకు రూ.1200లుంది. నూకలు క్వింటాలు రూ.950లున్నాయి. ఊక టన్ను రూ.1650లుంది. పశువుల దాణాగా వాడే సన్న నూకలు క్వింటాలు రూ.950లున్నాయి. ఇది పండించే రైతుకున్న పరిస్థితి. అయితే ఆ రైతు పండించే పంట నుంచి ఉత్పత్తి అయ్యే వస్తువులకు సంబంధించిన ధరలు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయి.

ఎరువులకు సంబంధించి నిన్న గౌరవనీయులు చంద్రశేఖర్ రెడ్డి గారు చెప్పారు. ఎరువులు వచ్చాయంటే భయం . పోలీసులు వేరే లా అండ్ ఆర్డర్ చూసే పనే లేదు. ఎరువుల కోసం వచ్చిన రైతులు పోలీసు స్టేషన్‌లో క్యూలో నిలబడాలి. నేరస్తుల్లాగా నిలబెడుతున్నారు. ఆ పోలీసు స్టేషన్ ముందు కూడా లాఠీ ఛార్జ్ లేకుండా ఎరువులు సరఫరా జరగడం లేదు. నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానిపై అసలు ప్రభుత్వానికి నియంత్రణ వుందా? అని అడుగుతున్నాను. ఎరువుల ధరలను పెంచుకునే అవకాశం ఆ ఎరువులు తయారుచేసి యజమానులకు ఎలా ఇచ్చారు అని అడుగుతున్నాను.

ఉ.11.20

ఈ సమన్వయంతో  ఎరువుల ధరలను నియంత్రణ చేయవలసిన అవసరం లేదా? 2010-11లో డిఎపి ధర రు.485లు ఉంటే, ఈ రోజు రు.980లు ఉంది.  20 - 20 - 15 గత సంవత్సరం రు.340లుంటే, ఈ రోజు రు.780లు, గ్రోమోర్  ఎరువు రు.471లు ఉంటే, ఈ సంవత్సరం రు.960 లు ఉంది.  కేజి బిటి పత్తి విత్తనాలు గత సంవత్సరం రు.750 లు ఉంటే, ఈ సంవత్సరం రు.930లు ఉంది.  కిలో మిర్చి  విత్తనాలు రు.26 వేలు ఉంటే, ఈ సంవత్సరం రు.30 వేలు ఉంది.  ఒక సంవత్సరంలోనే ఎరువుల యజమానులు ఎరువుల ధరలను ఐదు రెట్లు పెంచారని మీదృష్టికి తెస్తున్నాను.  ఈ విధమైన పరిస్థితులలో రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటుంటే, వారు బ్రతికే పరిస్థితి ఎలా వస్తుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కంక్లూడ్ చేయండి.

శ్రీ కె. సాంబశివ రావుః కరవు అంశంపై చర్చించేటప్పుడైనా కరవు లేకుండా చేయండి సర్.  మన లెక్కల ప్రకారం రు.1 లక్ష కోట్లు అవసరం ఉంది.  బ్యాంకులు ఇచ్చేది మాత్రం రు.25 వేల కోట్లు మాత్రమే .  మిగిలిన రు.75వేల కోట్లు రైతులు వడ్డీ వ్యాపారుల నుండి తీసుకుంటున్నారు.  రైతులకు సంబంధించిన మొత్తం రుణాలు బ్యాంకుల వద్ద నుండి ఇప్పించాలని కోరుతున్నాను. స్వామినాథన్ కమిటీ ధరల స్థిరీకరణకు సంబంధించి నిధి ఏర్పాటు చేయాలని సూచించింది.  ముఖ్యమంత్రి గారు రు.400కోట్లతో నిధి ఏర్పాటు చేశారు.  అది ఎందుకు ఏర్పాటు చేశారో నాకు తెలియదు.  అది కాంగ్రెస్ పార్టీ ఎమ్.ఎల్.ఎ.ల కోసమో లేక మాకు కూడా ఇస్తారో నాకు తెలియదు.  కాని స్వామినాథన్ కమిటీ చెప్పిన విధంగా రు.500కోట్లతో ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేయమని కోరుతున్నాను.  వ్యవసాయానికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి గారు ఒక నిధి ఏర్పాటు చేయాలి.  రైతులకు ఆపద వస్తే ఆ నిధి నుండి సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది.

పంటల భీమా పథకం అది వారికి అర్థం కాని ఒక బ్రహ్మ పదార్థము.  భీమా పథకం ఎక్కడ నడుస్తుంది? రైతుకు పంట పోతే ఎప్పుడు భీమా వచ్చిందో నాకు తెలియదు.  నేను రైతుల సమస్యలపై అనేక సంవత్సరాలు పోరాడాను.  నాకు తెలిసి ఫలానా రైతుకు ఫలానా పంట నష్టం జరిగింది, బీమా పరిహారం వచ్చిందని, ఇచ్చామని చెప్పడానికి కనీసం సమాధానం  లేదని  మనవి చేస్తున్నాను.  ఒకవేళ ఉంటే అనంతపురం, ఇంకొక జిల్లా పేరు చెబుతారేమో నాకు తెలియదు.  పంటల బీమా అనేది ఒక అర్థం కాని సమస్య అయింది.  వాటిలో రాడికల్ చేంజెస్ రావాలంటే పంటల బీమా ప్రీమియమ్ మొత్తాన్ని  ప్రభుత్వమే చెల్లించాలని కోరుతున్నాను. పరిశ్రమలకు ఎలా బీమా పథకం ఇస్తున్నారో, వ్యవసాయానికి కూడా పంట నష్టం జరిగిన వెంటనే రైతులు బీమా లబ్ధి పొందే విధంగా చేయాలని కోరుతున్నాను.

గిట్టుబాటు ధరకు సంబంధించి ఎరువులకు నష్టం జరిగితే వారే ఎరువుల ధర నిర్ణయిస్తారు.  ఇతర పారిశ్రామికోత్పత్తులకు నష్టం వచ్చినా, లాభం రాకపోయినా వారే ధర నిర్ణయిస్తారు.  నిన్న గాక మొన్న చమురు పరిశ్రమలకు రు.1లక్ష కోట్లు నష్టం వచ్చిందని మన్మోహన్ సింగ్‌గారు ఘనంగా చెప్పారు.  అందుకే పెట్రోల్ రేట్లు పెంచామని అన్నారు.  అయినా రు.50 వేల కోట్లు  నష్ట పరిహారం జరిగింది, ఇంకా రు.50 వేల కోట్లు నష్టం ఉందని, భారం మీ మీద వేయక తప్పడం లేదని సాక్షాత్తు దేశ ప్రధాని చెబుతుంటే తలలు ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కావడం లేదు.  పారిశ్రామిక వేత్తల పైన ఉన్న ప్రేమ, రైతులపై ఎందుకు చూపించడం లేదు? రైతు పండించిన ధాన్యానికి, తన శ్రమకు, భార్యా బిడ్డల శ్రమకు , భూమి విలువను అన్నిటినీ కలిపి  గిట్టుబాటు

ధర ఇంత అవుతుందని నిర్ణయించే అధికారం రైతుకు లేదు. అటువంటి పరిస్థితి భారతదేశంలో రైతుకు ఉన్నందుకు నేను సిగ్గుపడుతున్నాను. మొన్న రాహుల్ గాంధీ గారు ఒక చోట మాట్లాడుతూ భారతీయుడినై పుట్టినందుకు సిగ్గు పడుతున్నానని అన్నారు. నేను భారతీయుడిగా పుట్టినందుకు గర్వ పడుతున్నాను. కాని ఇటువంటి వ్యవస్థలో ఉన్నందుకు సిగ్గు పడుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, సాంబశివ రావు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కరవు పరిస్థితులను ఎలా అధిగమించాలో, ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలు ఇస్తారని ఆశించాను. వారు 26 నిమిషాల నుండి మాట్లాడుతున్నారు. వారు రాష్ట్ర పరిధిలో లేని విషయాలు, మన శాసన సభ పరిధిలో లేని ప్రధాన మంత్రి గారి గురించి, శాసన సభ్యుడు కాని రాహుల్ గాంధీ గారి గురించి అనేక విషయాలు చెప్పారు. అవన్నీ ఒక దానికొకటి పొంతన లేకుండా ఆయన చర్చ సాగుతుంది. ఈ రాష్ట్రంలో ఉన్న కరవు పరిస్థితులను అధిగమించడానికి, రాష్ట్ర ప్రజానీకానికి ఊరట కలిగించడానికి తగిన సూచనలు ఇస్తే , ప్రభుత్వం వాటిని దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజులలో వాటిని మా మంత్రులు, మేము అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. వాటిని వదలి పెట్టి మాట్లాడిన 26 నిమిషాల చర్చలో ఒక్క సూచన అయినా ఇచ్చారా? ప్రతి ఒక్క విషయం రికార్డులలో ఉంది. ఈ విధమైన చర్చ శాసన సభలో సాగితే ఏ విధమైన సంకేతం రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి పంపుతాము? కరవు పరిస్థితులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర రైతాంగానికి ఊరట కలిగించే విధంగా చర్చ చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను ఏదో ఒక విధంగా విమర్శించాలని ఉంటే అనేక రకాల సమావేశాలుంటాయి అక్కడ విమర్శించవచ్చు. వారు చెప్పిన వాటికి సమాధానం చెప్పాలంటే మేము కూడా సమాధానం చెప్పడం మొదలు పెడితే సభా సమయం వృధా అవుతుంది తప్ప ఇంకొకటి కాదు. కరవును నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు సూచిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సాంబశివ రావుః గౌరవ ఆర్థిక మంత్రి గారికి ధన్యవాదాలు. 26 నిమిషాలు మాట్లాడానని అంటున్నారు. మొత్తం రికార్డులను ప్రతిపక్షం, పాలక పక్షం ముందు పెట్టండి. ఒక్క మాటైనా రైతాంగానికి, వ్యవసాయ రంగానికి భిన్నంగా మాట్లాడితే ఈ శాసన సభకు కూడా రానని మీ ద్వారా సవాలు విసురుతున్నాను. మంత్రి గారు కేవలం పై పై చర్చలు కావాలని కోరుకుంటున్నట్టుగా ఉంది. ప్రతి సంవత్సరం కరవు ఇలాగే ఉండాలని అనుకుంటున్నారేమో. చట్ట సభలో .....

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః గౌరవ సభ్యులు సాంబశివ రావు గారిని కించపరచాలని కాదు. మరొక రకంగా వారి ప్రసంగం ఉండాలని నేను కోరుకోవడం లేదు. కరవు పరిస్థితులను అధిగమించడానికి సూచనలు చేయాలని కోరుతున్నాను. ప్రకృతి వైపరీత్యాలను మార్చ గలిగే మెకానిజమ్ ఉంటే చెప్పమనండి. తుపాన్లు, కరవు రాకుండా చూస్తాము. ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే నష్టాలను నివారించడానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి మీరు సూచనలు చేయండి. అటువంటి మెకానిజమ్ చెబితే ఆ విధంగా చర్యలు తీసుకోవడానికి మాకు ఎటువంటి ఇబ్బంది లేదు.

ఉ.11.30

శ్రీ కె. సాంబశివ రావుః అధ్యక్షా, వ్యక్తిగతంగా నా స్వభావం మీకు తెలుసు. విధానాల గురించి, సమస్యల గురించి ప్రస్తావించాను తప్ప ఎవరి గురించి వ్యక్తిగతంగా విమర్శించ లేదు. ప్రధాన మంత్రి గారి గురించి చెప్పాను. స్వామినాథన్ గారి పేరు, జయతీ ఘోష్ పేరు అలాగే సమస్యలు వచ్చినప్పుడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి పేరు ప్రస్తావిస్తాము. విధానాల పరంగా వారి పేర్లు ప్రస్తావించడం జరుగుతుంది. ఒక్క సూచన కూడా మంచిది లేదని అంటున్నారు. వారిని తిడితే తప్పు పట్టండి. పంటల బీమా పథకం అమలు చేయమని చెప్పాను, అది మంచి సూచన కాదా? స్వామి నాథన్ కమిటీ సూచనలు అమలు చేయమని అడిగాను. ఎరువుల ధరల గురించి ఎరువులు తయారు చేసే పరిశ్రమలను నియంత్రణ చేయమని అడిగాను. అది మంచి సూచన కాదా? నేను చెప్పిన ప్రతి అంశం సూచనగానే చెప్పాను. ఆర్థిక మంత్రి గారికి నేను చెప్పింది అర్థం కాలేదేమో నాకు అర్థం కావడం లేదు. నేను చెప్పింది తాత్కాలికంగా సహాయం చేయడానికి మీరు అయినా ఆ ప్రయత్నం చేయమని అడుగుతున్నాను. బోనస్ పేరుతో కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే బదులు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కొంత ఇవ్వమని అడుగుతున్నాను. అందులో తప్పు ఉందని నేను అనుకోవడం లేదు. వ్యవసాయ ధరల నియంత్రణకు ముఖ్యమంత్రి గారి ద్వారా ఒక నిధి ఏర్పాటు చేయమని కోరుతున్నాను. నాకు తెలిసి అన్ పార్లమెంటరీ , సబ్జక్ట్ రిలేటెడ్ కానిది ఏదీ నేను మాట్లాడలేదు.

వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించమని కోరుతున్నాను. దీనికి సంబంధించి తీర్మానం చేద్దామని ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. కరవు అంటే రు.100 లేక రు.200 ఇస్తారని, చట్టాలు చేసే సభ కాబట్టి కొత్తగా మౌలిక పరమైన విప్లవాత్మకమైన చర్యలలో భాగంగా తీర్మానం చేద్దాము. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించే విధంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిద్దాము. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసే విధంగా మనం ఒక తీర్మానం చేద్దాము. రు.1.5 లక్షల కోట్ల బడ్జెట్ అని చెబుతున్నారు. ఈ రాష్ట్రంలో ఒక కోటి మంది రైతు కుటుంబాలు ఉన్నాయి. ప్రతి కుటుంబానికి నేరుగా రు.15వేలు ఇచ్చినా రు.20 వేల కోట్లకు మించదు. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి బడ్జెట్ ప్రవేశ పెట్టి రైతులను ఆదుకునే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇంతకు ముందు మంత్రిగారు చెప్పినట్లుగా పై పైన చర్చలు జరిపి , ఒకరిని ఒకరు విమర్శించుకుంటూ గడిపితే రైతులు మనల్ని శపిస్తారు. రైతు కంట కన్నీరు, ఇంటి ఆలి కంట కన్నీరు ఈ సమాజానికి మంచిది కాదు. పై పై చర్చలు చేస్తే మరొక విప్లవం వస్తుంది. లాల్ బహదూర్ శాస్త్రి చెప్పిన విధంగా జై జవాన్, జై కిసాన్‌ను అమలు చేయడానికి ప్రయత్నం చేద్దాము. ఎముకలు కొరికే చలిలో జవాన్లు దేశాన్ని కాపాడుతున్నారు, కిసాన్లు తమను తాము త్యాగం చేసుకుంటూ సమాజాన్ని కాపాడుతున్నారు . వారిద్దరినీ కాపాడుకునే విధంగా మంచి తీర్మానం చేద్దాము. అలా చేయకపోతే రైతాంగంలో అసంతృప్తి గూడు కట్టుకొని ఉంటుంది. అది మరొక సాయుధ పోరాటానికి దారి తీస్తుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్యః అధ్యక్షా, మా పార్టీ నుండి రఘునాథ రెడ్డిగారు మాట్లాడుతారు. దళితులకు సంబంధించి ఎండోమెంట్ భూములు ఇచ్చారు. ఎకరానికి రు.6 వేలు చొప్పున కౌలు వసూలు చేయడం జరిగింది. ఆ పంటలను వారు నష్టపోయారు. అందుకని దళితులకు సంబంధించి ఎండోమెంట్ శాఖ ద్వారా ఒక స్పష్టమైన విధానం తీసుకు రావాలని కోరుతున్నాను. భారీ వర్షాల వల్ల పోయిన సంవత్సరం పంట నష్టం జరిగింది. కొన్ని జిల్లాలలో ఆదర్శ రైతుల వల్ల నిజమైన రైతుల పేర్లు లిస్టులో లేకుండా పోయాయి. ఖమ్మం జిల్లాలో ఆ డబ్బు మిగిలింది. కాబట్టి గత సంవత్సరం పంట కోల్పోయిన వారికి , ఆ జిల్లాకు కేటాయించిన నిధుల నుండి ఆ రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారికి, వ్యవసాయ శాఖ కమీషనర్ గారిని ఆల్‌రెడీ జిల్లాకు కేటాయించిన నిధుల నుండి రైతులను ఆదుకోవాలని

కోరుతున్నాను. ఆ విధంగా రైతులను ఆదుకోవడానికి ముందుకు వస్తారని , ప్రభుత్వం రెండు సూచనల గురించి ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్. శేషారెడ్డి (అనపర్తి)ః అధ్యక్షా, రైతు ప్రభుత్వం అని చెప్పుకునే మనం, ఏ ప్రభుత్వమైనా సరే రైతు తన కాళ్ల మీద తను నిలబడాలి, రైతు కళ్లలో ఆనందం కనిపించాలని ప్రతి ఒక్క సభ్యుడు ఆలోచించాలి. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల కరవు కాటకాలు అనేవి సహజంగా వస్తాయి. ఈనాడు అన్నపూర్ణగా చెప్పుకునే ఉభయ గోదావరి జిల్లాలలో 1936, 1937, 1938 సంవత్సరాలలో విపరీతమైన కరవు సంభవించింది. ఆ రోజు త్రాగునీరు, సాగునీరు లేక ఆ ప్రాంతంలో ప్రతి ఐదుగురిలో ఇద్దరు చొప్పున చనిపోయారు.

ఉ.11.40

అంటే 40 శాతం ప్రజలకు సాగుకే కాదు కదా, తాగడానికి కూడా నీరు లేక చనిపోయిన సంగతి మనకు తెలుసు. ఈనాడు చాలా గొప్పగా చెప్పుకొంటున్న ఉభయ గోదావరి జిల్లాల్లో 1936లో 40 శాతం మంది చనిపోయారంటే ఆనాడు వర్షాలు లేక, తాగడానికి నీరు లేక చనిపోయారు. ఆ నాడు సర్ ఆర్థర్ కాటన్ భారతదేశానికి రాకపోయినట్లయితే, బ్యారేజ్ కట్టకపోయినట్లయితే ఈనాడూ అదే పరిస్థితి ఉండేది. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కూడా శాశ్వత ప్రాతిపదికన బ్యారేజ్ కట్టడం వల్ల ఈ నాడు మేం చాలా ఆనందంగా ఉన్నాం. ఈ సంవత్సరం అదే బ్యారేజ్‌లో 50 శాతం నీరు లేక పోవడంవల్ల సాగు పనులు చేయడం లేదు. దీనికి శాశ్వత పరిష్కారం కావాలంటే తప్పనిసరిగా పోలవరం ప్రాజెక్టు చాలా ముఖ్యం. అటువంటి పోలవరం ప్రాజెక్టు కట్టనట్లయితే ఈనాడు మనం ఎదుర్కొనబోయే పరిస్థితి హృదయ విదారకంగా ఉంటుంది. ఈనాడు సలహాలు ఇస్తున్న ప్రతిపక్ష నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం గతంలో తొమ్మిది సంవత్సరాలు పరిపాలించినపుడు కరవు కాటకాలు తాండవించినపుడు పోలవరం గురించి ఎపుడైనా ఆలోచించారా అని అడుగుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం గానీ, ప్రతిపక్షం కానివ్వండి, ఏది ఏమైనప్పటికీ కూడా శాశ్వత పరిష్కారం కోసం ఆలోచన చేయాలి. ఆనాడు అంజయ్య గారు ముఖ్యమంత్రిగా ఉండగా పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినప్పుడే కొంచెం స్పీడ్‌గా సాగి ఉంటే తప్పనిసరిగా రైతుల పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ఘనత దక్కుతుందని కిరణ్‌కుమార్ రెడ్డి గారిని కోరుతున్నాను. ఆయన నిన్ననే తప్పనిసరిగా పోలవరం ప్రాజెక్ట్ విషయంలో ముందుకు వెళతామని చెప్పారు. అదే శాశ్వత పరిష్కారం. ఇందాక రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, ఏ శాసన సభ్యుడైనా సరే పరిష్కార మార్గం సూచించాలి, సలహాలు ఇవ్వాలని చెప్పారు. ఎంత సేపు మాట్లాడామని కాదు, ఏ సలహా ఇచ్చారనేది ముఖ్యం. మా ఉభయ గోదావరి జిల్లాలలో మెట్ట ప్రాంతాలున్నాయి. గండేపల్లి, జగ్గంపేట, రంగంపేట తూర్పు గోదావరి జిల్లాలో మెట్ట ప్రాంతాలు . ఈ ప్రాంతాలలోని రైతులు సాగు చేసుకోవాలంటే తప్పనిసరిగా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చాలా ముఖ్యం, అవసరం.

ఆనాడు రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టిన చాగల్నాడు, పుష్కర ఎత్తిపోతల పథకాలు పూర్తయ్యాయి గానీ, చిన్న లోటుపాట్లు ఉన్నాయి. చాగల్నాడు ఎత్తిపోతల పథకంలో ఆరు మోటార్లు పనిచేస్తేనే లిఫ్టు సాధ్యమవుతుంది. కానీ అక్కడ నాలుగు మోటార్లు మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ మోటార్లు కూడా ఫెయిలైతే తప్పనిసరిగా రైతులు నష్టపోతారు. ఇంతవరకు కోటీ తొంభై లక్షల రూపాయలు మంజూరు చేశారు కానీ ఆ మొత్తం విడుదల కాలేదు. తప్పనిసరిగా ఆ నిధులను వెంటనే విడుదల చేసినచో మిగిలిన పనులు పూర్తి

అవుతాయి కాబట్టి ఆ నిధులను వెంటనే విడుదల చేయాలని నేను కిరణ్‌కుమార్ రెడ్డిగారిని కోరుతున్నాను. ఆ మొత్తం విడుదల చేస్తేనే అన్ని మోటార్లు పనిచేస్తాయని చెబుతున్నాను. అంతే కాదు, ఎత్తిపోతల పథకాల కింద సాగులో కేవలం డ్రై క్రాప్స్ సాగు చేయాలి తప్ప వరి పంట సాగు చేయకూడదు. డ్రై క్రాప్స్ కోసం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు వచ్చాయి. ఒక ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటిలో 50 ఎకరాల డ్రై క్రాప్స్ సాగుచేయవచ్చు. కాబట్టి ఎక్కడైతే ఎత్తిపోతల పథకాలున్నాయో, అక్కడ తప్పనిసరిగా ఆరుతడి పంటలు సాగుచేసేలా, వరి సాగు చేయకుండా కేవలం ఆరుతడి పంటలు మాత్రమే పండించేలా నిబంధనలు విధించినట్లయితే తప్పనిసరిగా కరవు నివారణ సాధ్యమవుతుంది. అంతే కాదు, ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో కొత్తగా స్థాపించే ఎత్తిపోతల పథకాల నీటిపారుదల ప్రాంతాలలో ఎక్కడా కూడా నీటి సంఘాలు లేవు కాబట్టి వెంటనే నీటి సంఘాలు ఏర్పాటు చేయాలి. ఎత్తిపోతల పథకాల కాల్వల మీద నీటి సంఘాలు లేవు, లష్కర్లు లేరు, ఇంజనీర్లు లేరు కాబట్టి లష్కర్లు, ఇంజనీర్లను నియమించినట్లయితే మనం పెట్టే ఖర్చు ఆదా అవుతుంది. ఆ విధంగా కరెంట్ కోసం చేసే ఖర్చు కూడా ఆదా అవుతుంది. రైతు నీరు సమర్థవంతంగా వాడుకున్నట్లయితే తప్పనిసరిగా పంట బాగా పండుతుంది, ఆదాయం పెరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం తప్పనిసరిగా ఆరుతడి పంటలు వేయాలి తప్ప వరి పండించకూడదనే విషయం చెప్పినట్లయితే ఖర్చు పెట్టే ప్రతి పైసా కూడా ఉపయోగపడుతుంది. అదే విధంగా మరొక విషయం, మా ప్రాంతంలో వెంకటాద్రి ఎత్తిపోతల పథకం కోసం ఇప్పటివరకు సుమారు 90 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. కేవలం 20 కోట్లు ఖర్చు పెట్టినట్లయితే ఆ పథకం పూర్తవుతుంది. 36 వేల ఎకరాలు నీరు ఇవ్వగలుగుతాం. గత అసెంబ్లీ సమావేశాలలో కూడా నేను ఈ పాయింట్ పైన చెప్పాను. మంత్రి గారిని నేను కోరేదేమంటే, మిగిలిన 20 కోట్ల రూపాయలు విడుదల చేసే సుమారు 36 వేల ఎకరాల భూమికి నీరు అందించవచ్చు. అంతే కాదు, ఈనాడు గోదావరిలో నీరు తక్కువగా ఉంది కాబట్టి 50 శాతం భూమికి కూడా నీరు ఇవ్వలేకపోతున్నాం. కాబట్టి మిగిలిన ప్రాంతాలలో బోర్ల ద్వారా నీరు తోడుకోవచ్చు. ఆ ప్రాంతంలో కాలువలు మూసివేస్తున్నాం కాబట్టి ఆ ప్రాంతంలోని రైతులకు నీరు తోడుకోవడానికి ఆయిల్ ఇంజన్లు ఇవ్వాలి. కరెంట్ మోటార్లు వాడుకోవడానికి విద్యుత్‌ను కేవలం 7,8 గంటలు మాత్రమే ఇస్తున్నాం కాబట్టి మూడెకరాలకు మించి ఆరుతడికి నీరు అందించలేం. అదే ఆయిల్ ఇంజన్లు ఇచ్చినట్లయితే పది నుంచి పదిహేను ఎకరాలకు నీరు ఇవ్వవచ్చు కాబట్టి, మనకు భవిష్యత్తులో ఆహార సమస్య ఎదుర్కోకుండా రైతులకు ఆయిల్ సబ్సిడీ ఇచ్చినట్లయితే కొన్ని వందల, వేల ఎకరాలలో పంటలు పండించవచ్చు. ఆయిల్ ఇంజన్లు కోసం సబ్సిడీ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఆర్థిక మంత్రి రామనారాయణ రెడ్డి గారు చెప్పినట్లుగా ప్రతి శాసన సభ్యుడు వారి నియోజకవర్గ పరిధిలో, జిల్లా పరిధిలో అవసరమైన సలహాలు ఇచ్చినట్లయితే ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ కానివ్వండి, ప్రాణహిత-చేవెళ్ల కానివ్వండి చేపట్టినట్లయితే రైతులు కరవు కాటకాల నుంచి ఇబ్బందులు శాశ్వతంగా తొలగిపోతాయి.

ఈ నాడు చంద్రబాబు నాయుడు గారు రైతు యాత్ర చేపట్టారు. సంతోషం. కానీ ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలు ఏమిటి? ఏ కార్యక్రమాలు చేస్తే రైతుకు బాగుంటుంది స్పష్టం చేయాల్సిన బాధ్యత ఉంది. ఏ ప్రాంతంలో కానివ్వండి, రైతులు ఆనందంగా ఉండాలంటే అటువంటి సూచనలు చేయాలి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా,కరవు నివారణ చర్యలు చేపట్టే విషయంలో పాలకులు మొదటి నుంచి వైఫల్యం చెందడం జరిగింది. గౌరవ మంత్రి గారు ఇంతకు ముందు కరవు నివారణ చేపట్టడానికి అవసరమైన సూచనలు చేయండని చెప్పారు. ఆ సూచనలు మాత్రం ప్రభుత్వానికి మేం చేయడం జరిగింది. ప్రకృతి వైపరీత్యాలు ఒక కారణమైతే, ప్రభుత్వ వైపరీత్యాలు దీనికి మరొక కారణమవుతున్నాయి ఎందుకంటే

ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టికి రైతులు గురవుతున్నారు. వరదలు వచ్చినపుడు నష్టపోతున్నాం, వర్షాలు కురవక కరవుతో నష్టపోతున్నాం. ఇది వాస్తవం కాదా? ఇక్కడ కూర్చున్న మనందరిలో 80 శాతం రైతు కుటుంబాల నుంచి వచ్చిన రైతు బిడ్డలమే. మనం గుండెల మీద చేతులు వేసుకొని ఆలోచించాలి. కొన్ని దేశాలలో వరసగా 5, 10 సంవత్సరాలు వర్షాలు లేకపోయినా, వరదలు వచ్చినా కరవుకు గురి కావడంలేదు. వారు ఒక సమగ్రమైన సంకల్పంతో వారికున్న వనరులు మొత్తం ఉపయోగించుకొని 5, 10 సంవత్సరాలు వర్షాలు కురవకపోయినా, వరదలు వచ్చినా వాటికి రైతులు గురికాకుండా చూస్తున్నారు. మనకు అన్ని వనరులు ఉండీ, మనం ఎందుకు ఆ రకంగా ప్రణాళికలు చేసుకోలేకపోతున్నాం? మనం కూడా ప్లాన్ చేసుకోవడంలో, సరైన సమగ్రమైన ప్రణాళిక తయారు చేసుకోవడంలో, ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవడంలో వైఫల్యమవుతున్నాం. గతం నుంచి ఇప్పటివరకు ఉన్న ఏ ప్రభుత్వమైనా కానివ్వండి, అప్పటినుంచి జరుగుతున్న పరిస్థితి ఏమిటి? దీనిని మనం గమనించనంత కాలం ఈ పరిస్థితి నుంచి బయటపడడానికి శాశ్వత కరవు నివారణ చర్యలు ఏ రకంగా చేపట్టాలనే ఆలోచన పాలకపక్షం చేపట్టకపోతే ప్రతి సంవత్సరం కూడా అతివృష్టి, అనావృష్టికి గురై ప్రతి సంవత్సరం పది వేల కోట్ల రూపాయల పంట నష్టం జరుగుతుంది. దీనిని సీరియస్‌గా పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా ప్రత్యేకంగా కోరుతున్నాను.

ఉ.11.50

అఖిల పక్ష సమావేశాలు ఏర్పాటు చేసి జల విధానం ప్రకటించ వలసిన అవసరం ఉంది. శాస్త్రీయమైన పద్ధతుల్లో నిపుణులను, టెక్నీషియన్లను సంప్రదించి రాష్ట్రంలో వరదలు వచ్చినప్పుడు ఏ రకంగా తట్టుకోవాలి, కరువు వచ్చినప్పుడు ఏ రకంగా తట్టుకోవాలి, దానికి కావలసిన ప్లాన్ ఏమిటనే విషయంలో ఒక జల విధానం కొరకు అఖిల పక్ష సమావేశంలో అందరి సలహాలు, సూచనలు తీసుకుని ఒక ప్రణాళిక తయారు చేసుకుని ముందుకు పోతే ఎన్ని వరదలు వచ్చినా మనం తట్టుకోగలుగుతాం. కొన్ని సంవత్సరాలు వర్షాలు రాకపోయినా మనం తట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ విధంగా ఆలోచన చేయాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. జల విధానంతో 70 శాతం కరువు నివారించడానికి అవకాశం ఉన్నది.

రాష్ట్రంలో ప్రాజెక్టులకు సంబంధం లేని 74 వేల చెరువులు, కుంటలు ఉన్నాయి. ఈ సంవత్సరం ఇంత కరువులో కూడా కృష్ణా, గోదావరి, శ్రీరాంసాగర్ నదుల ద్వారా 4 వేల టిఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయి. ఇంత కరువు వచ్చినా, వర్షాలు లేకపోయినా కృష్ణా నది నుండి, గోదావరి నది నుండి వృథాగా సముద్రానికి నీరు పోకుండా వరదల ద్వారా వచ్చిన నీటిని ఉపయోగించుకుని చెరువులు నింపుకోవడానికి కావలసిన ప్రాజెక్టులు మరమ్మత్తు చేసుకోక పోవడం వలన, కాలువల నిర్మాణం చేసుకోక పోవడం వలన 4 వేల టిఎంసీల నీరు వృథాగా సముద్రం పాలు కావడం జరిగింది. ఈ విధంగా నీరు వృథా కాకుండా ముందే మనం ప్లాన్ చేసుకుని చెరువులు, కుంటలు నింపుకుని, ప్రాజెక్టులు పూర్తి చేసుకుని ఉంటే మనకు వర్షాలు లేకపోయినా, కరువు వచ్చినా తట్టుకోవడానికి అవకాశం ఉంది. దానికి సరియైన జల విధానం లేకపోవడం వల్లనే జలాలన్నీ వృథాగా పోవడమనేది జరుగుతున్నది. అలాగే 25 వేల చెరువులు కూడా నింపడానికి అవకాశం ఉంది. 25 వేల చెరువులు నింపినట్లైతే గ్రౌండ్ వాటర్ పెరిగి త్రాగు నీటికి, సాగునీటికి ఇబ్బంది లేకుండా కరువును తట్టుకోవడానికి అవకాశం ఉండేది. ఆ రకమైన పరిస్థితి లేకపోవడం వల్ల నష్టం జరుగుతున్నది.

వరదలు వచ్చినప్పుడు కూడా డ్రైనేజీ సిస్టమ్ లేక అనేక జిల్లాల్లో పంట నష్టం జరుగుతున్నది. గ్రామాలకు గ్రామాలే కొట్టుకు పోతున్నాయి. ఆ వరదలు వచ్చినప్పుడు వాటిని తట్టుకోవడానికి కావలసిన ఆనకట్టలు గానీ డ్రైనేజీ సిస్టమ్ గానీ కరెక్టుగా ఉంటే ఎన్ని వరదలు ఎంత పెద్ద యెత్తున వచ్చినా మనం నష్టపోవడానికి అవకాశం లేదు. కాబట్టి వరదలు వచ్చినప్పుడు తట్టుకోవడానికి డ్రైనేజీలు, ఆనకట్టలు పకడ్బందీగా ఒక ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేసుకుంటే నష్టమనేది జరగదు. నేను చెప్పేదేమంటే రైతుల ఆత్మహత్యలకు ప్రకృతి వైపరీత్యాలు ఒక కారణమైతే ప్రభుత్వ వైపరీత్యాలే ప్రధాన కారణం. రైతులు అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అవన్నీ ప్రభుత్వ హత్యలు తప్ప వాళ్లంతట వాళ్లు చేసుకున్నవి కావు. ఎందుకంటే రైతులు అప్పులపాలై మానసికంగా అనేక రకాల ఇబ్బందులకు గురై తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దానికి ప్రభుత్వం కారణం కాదా, ప్రభుత్వం వైఫల్యం కాదా? ప్రకృతి వైపరీత్యం వచ్చింది దానికి ఏమి చేస్తామని అంటున్నారు. ప్రకృతి వైపరీత్యం వచ్చినప్పుడు శాస్త్రీయంగా దూరదృష్టితో ఆలోచన ఉంటే మనం దాన్ని తట్టుకోవడానికి అనేక మార్గాలున్నాయి. ఇప్పటికైనా మీరు ఆ మార్గాన్ని ఎంచుకుని రాబోయే కాలంలో ఇటువంటి నష్టం జరగకుండా చూడవలసిన అవసరం ఉంది. అతివృష్టి వల్ల గానీ అనావృష్టి వల్ల గానీ కరువుకు గురైన తరువాత వాటిని కరువు మండలాలుగా ప్రకటిస్తారు, కానీ కేంద్రం నుంచి కరువు నిధులు ఇవ్వడం కొరకు కేంద్రం నుంచి ఒక టీము వస్తుంది వాళ్లు పరిశీలిస్తారు, మరలా ఒకసారి వస్తారు. ఆ విధంగా కరువు మొత్తం పోయిన తరువాత కరువు నిధులు రావడం జరుగుతున్నది. ఆ కరువు నిధులు నష్టపోయిన వాళ్లందరికీ చెందడం లేదు. దాంట్లో కూడా అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి. రైతాంగం కరువుకు గురైనప్పుడు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన వాళ్లకు సహాయక చర్యలు చేపట్టాలి, వారికి వెంటనే సహాయం అందాలి. కానీ కరువుకు గురైన తరువాత ఎప్పుడో మూడు మాసాలకో, ఆరు మాసాలకో కొంత మందికి మాత్రమే సహాయం చేయడం అందులోనూ అనేక అవినీతి, అక్రమాలు చేయడం జరుగుతున్నది. దీన్ని మనం అరికట్టవలసిన అవసరం ఉంది. కరువుకు గురైన ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రమే ఆదుకుంటే వాళ్లకు మేలు చేసిన వాళ్లవుతారు తప్ప ఎప్పుడో మేలు చేస్తే దాని వల్ల ఉపయోగం లేదు. అందుకనే యుద్ధ ప్రాతిపదిక పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువుకు గురైన రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవడానికి తక్షణమే సహాయక చర్యలు చేపట్టడానికి కావలసిన ఏర్పాట్లు చేసినప్పుడే ప్రజలు ప్రభుత్వాన్ని అభినందిస్తారు.

ఎద్దు ఏడిస్తే వ్యవసాయం ముందుకు సాగదు. పశువులకు మేత లేక అవి ఏడ్చుకుంటూ కబేళాలకు వెళ్లిపోతున్నాయి. చనిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గడ్డికి కూడా దోమకాటు వచ్చి, రోగాలు వచ్చి పశువులు తినడానికి కూడా పనికి రాని పరిస్థితి ఏర్పడటం జరుగుతున్నది. అందుకనే మనుషులు ఏడ్చినా పరవాలేదు గానీ పశువులు మాత్రం ఏడ్వకూడదు అని పెద్దలు అంటుంటారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం గానీ, సమాజం గానీ ఉంటే అది మంచిది కాదు. గడ్డి లేక మూగ జీవులను కబేళాలకు తరలించడం జరుగుతున్నది. వాటిని కాపాడటానికి కావలసిన ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఏజెన్సీ ప్రాంతాల్లో, మైదాన ప్రాంతాల్లోని గిరిజన, దళిత ప్రజలు, పేద వర్గాల వాళ్లు, రైతాంగం డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలు వచ్చి వైద్యం అందక చనిపోవడం జరుగుతన్నది. వాళ్లు చనిపోకుండా వాళ్లకు కావలసిన వైద్యం అందించడానికి ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, హాస్పిటళ్లలో సిబ్బంది ఉండేలా చేసి వారికి అవసరమైన మందులు సప్లై చేయాలి. కరువుకు గురై తిండి లేక, పని లేక, త్రాగు నీరు దొరకక, జబ్బులకు గురై అనేక విధాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, అనారోగ్యానికి గురవుతున్నారు,

కొంత మంది చనిపోతున్నారు. వాళ్లందర్నీ కాపాడవలసిన బాధ్యత ఉంది. అటువంటి పరిస్థితి ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతాల్లో, పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వాళ్ల ప్రాణాలు కాపాడటానికి కావలసిన చర్యలు చేపట్టాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

పంట నష్టం తీవ్రంగా జరిగింది. వర్షాలు లేక ఆయకట్టు ఏరియాల్లో పంటలు ఎండి పోయాయి. ప్రాజెక్టుల క్రింద ఉన్న వరి పంటలు దోమకాటు వచ్చి, రోగాలు వచ్చి పూర్తిగా దెబ్బతినడం జరిగింది. పంట నష్టం వచ్చిన రైతాంగాన్ని ఆదుకునే విషయంలో ప్రభుత్వం తగిన విధంగా నష్ట పరిహారం ఇవ్వాలి. ఎకరానికి రూ.12 వేల నుంచి రూ.20 వేల వరకూ పెట్టుబడి పెడుతున్నారు. వాళ్లకు పంటల బీమా పథకం అమలు కావడం లేదు. బ్యాంకుల నుండి అప్పు తీసుకునేటప్పుడు మాత్రం బీమా క్రింద వాళ్లు ముందే కట్ చేసుకోవడం జరుగుతున్నది. కానీ పంటల బీమా పథకం క్రింద రైతుల పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా నష్ట పరిహారం ఇచ్చిన దాఖలాలు లేవు. అనంతపురం, కడప జిల్లాలో అక్కడక్కడా ఇచ్చారు తప్ప మిగతా జిల్లాల్లో ఎక్కడా ఇచ్చిన దాఖలాలు ఇప్పటి వరకూ లేవు. పంటల బీమా పథకం అనేది పేరుకు చెప్పుకోవడం తప్ప పంట నష్టపోయిన రైతాంగాన్ని బీమా పథకం ఆదుకోవడం లేదు. పెంచుకుంటున్న కుక్కలు, పిల్లులు చనిపోతే ఇన్సూరెన్సు వస్తుంది గానీ రైతులు పండించుకున్న పంట నష్టపోతే బీమా రావడం లేదు. కొంత మంది రైతులు తమ పంటకు తామే నిప్పు పెట్టుకుంటున్నారు. రోగాలు వచ్చి పూర్తిగా పంటంతా ఎండి పోతే అది చూడలేక, ఆ గడ్డి పశువులకు కూడా పనికి రాక వాళ్లంతట వాళ్లే నిప్పంటించుకోవడం జరిగింది. పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి పది వేల రూపాయల చొప్పున కనీసం వాళ్లకు నష్ట పరిహారం ఇవ్వాలి. వాళ్లకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు. రైతాంగాన్ని ఆదుకోవడానికి పెద్ద మొత్తంలో నష్ట పరిహారం ఇవ్వవలసిన అవసరం ఉంది. దీని విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఒక మండలంలో 50 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగితే దాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటామన్నారు. కానీ చివరకు ఒక యూనిట్‌గా మండలాన్ని తీసుకోవడం లేదు, గ్రామాన్ని తీసుకోవడం లేదు, పంట వారీగా, రైతు వారీగా కూడా తీసుకోవడం లేదు. ఏ విధంగానూ తీసుకోక పోవడం వలన ఈనాడు రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతున్నది.

మ.12.00

అధ్యక్షా, ఈ పంటల బీమా పథకం కూడా అమలయ్యే పద్ధతిలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసే విధంగా తగు ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. పంట నష్టపోయిన రైతాంగం ధాన్యం రంగు మారిందని, ఎవరూ కొనడం లేదు. మార్కెట్ యార్డ్‌లలో వారం రోజులు, పది రోజులు ధాన్యం రాసులు పోసుకొని అక్కడే పడుకునే పరిస్థితి ఉంది. రంగు మారిన ధాన్యాన్ని సివిల్ సప్లైస్, ఎఫ్‌సిఐ వారు, ట్రేడర్స్ ఎవరూ కొనడం లేదు. రైతులు మొత్తుకుంటున్నారు. దిగుబడి తగ్గింది. వచ్చిన కొద్దిపాటి పంట రంగు మారిందని మద్దతు ధరకు కొనడం లేదు. మేము చావాలా బ్రతకాలా అని రైతులు వాపోతున్నారు. రంగు మారిన ధాన్యం సివిల్ సప్లైస్, ఎఫ్‌సిఐ, ప్రభుత్వ రంగ సంస్థల నుండి ఖరీదు చేసేటట్లుగా అవసరమయితే నార్మ్స్ సడలించే విధంగా ధాన్యాన్ని కొనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇతర ప్రాంతాలకు రైతులంతా వలసలు పోతున్నారు. దానిని నివారించడానికి ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ జాతీయ ఉపాధి హామీ పనులు ఇప్పించాలి. కరువు నిధులు వెంటనే కేటాయించి త్వరలో ఆకలి చావులకు గురి కాకుండా పని కల్పించి వలసలను నివారించవలసిన అవసరం ఉంది జాతీయ ఉపాధి హామీ పనులు చేయడానికి సిద్ధంగా అందరూ ఉన్నారు. చేయించే యంత్రాంగం సరిగ్గా లేదు. నిధులు లేనందువల్ల పనులు జరగడం లేదు. జాతీయ ఉపాధి హామీ పనులు వేగవంతం చేసి ఆకలి చావులను నివారించడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ప్రభుత్వానికి మా తరఫున చేసే డిమాండ్లు ఏమిటంటే, తక్షణమే జల విధానం రూపొందించాలి. అది రూపొందించడానికి అఖిల పక్ష సమావేశాన్ని పిలవమనండి. నిపుణులు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారితో సంప్రదింపులు చేయమనండి. జల విధానాన్ని రూపొందిస్తే అతివృష్టి వచ్చినా, అనావృష్టి వచ్చినా, ఏమి వచ్చినా తట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం సీరియస్‌గా దీనిని పరిగణనలోకి తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

ముఖ్యంగా రబీ పంటకు విత్తనాలను, ఎరువులను పూర్తి సబ్సిడీ మీద ఇవ్వాలి. ఎందుకంటే పంటలు పూర్తిగా నష్ట పోవడం జరిగింది. రైతుల పంటలు ఎవరూ కొనుక్కోలేని పరిస్థితి ఉంది. రైతుల దగ్గర డబ్బు లేదు. రబీ పంటలు వేసుకోవడానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు పూర్తి సబ్సిడీ మీద ఇవ్వాలి. బ్యాంకర్ల స్థాయి కమిటి ప్రకటించి రూ.13,000 కోట్ల రబీ రుణాలను ఇప్పించడానికి కావలసిన ప్రయత్నాలు చేయాలి. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఎకరానికి రూ.10,000 పంట నష్టపోయిన రైతాంగానికి ఇవ్వాలి.

ఆత్మహత్యలు చేసుకొన్న రైతులను కాపాడాలి. కావాలని ఎవరూ ఆత్మహత్యలు చేసుకోరు. అప్పుల బాధలు తట్టుకోలేక, మానసికంగా అనేక రకాల ఇబ్బందులు పడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు చేసుకొన్న రైతులకు నష్టపరిహారము వారి కుటుంబానికి ఇప్పించాలి. ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. పశు గ్రాసం అందించకపోతే రాబోయే కాలంలో పశు సంపద ఉండదు. పశువులకు మేత లేక ఇప్పటికే చాలా పశువులు చనిపోయాయి. కొన్ని పశువులను కబేళాలకు కూడా తరలిస్తున్నారు. ముఖ్యంగా పశు గ్రాసం సరఫరా చేయాలి.

ప్రజలు డెంగ్యూ, మలేరియా మొదలగు విష జ్వరాలకు గురై అనేక రకాలుగా ఇబ్బందుల పాలవుతున్నారు. అటువంటి ప్రాంతాలలో మెడికల్ క్యాంపులను ప్రత్యేకంగా నిర్వహించి ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలి. మన ఆర్థిక శాఖా మంత్రి గారు చెప్పారు. మాకు ఒక మెసేజ్, సూచనలు ఇవ్వమన్నారు. మేము మంచి సూచనలు ఇస్తున్నాము. అతివృష్టి, అనావృష్టి రాకుండా నివారించడానికి దూరదృష్టి , మంచి సమగ్రమైన ఆలోచనతో ప్రణాళికను తీసుకోమనండి. జల విధానాన్ని తీసుకురమ్మనండి. అఖిల పక్ష సమావేశాన్ని పిలవమనండి. నిపుణుల సలహాలను తీసుకోమనండి. ఎటువంటి పరిస్థితులు వచ్చినా తట్టుకోవడానికి కావలసిన శాశ్వత మార్గాలను ఆలోచించి చేయాలి. అతివృష్టి వచ్చినా అనావృష్టి వచ్చినా తట్టుకోవడానికి మార్గం ఉంది కాబట్టి ఆ మార్గాల వైపు ఆలోచన చేసి శాశ్వత పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడానికి అయినా ముందుకు రావాలని కోరుతూ, కరువు ప్రజలను ఆదుకొనే విషయంలో యుద్ధ ప్రాతిపదిక మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా సహాయక చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని అందించాలని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఈశ్వర్ (ధర్మపురి)ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర పరిస్థితి చూస్తే తీవ్రమైన కరువు విలయ తాండవం చేస్తోంది. కరువు బారినపడి రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితి. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించినదాని ప్రకారంగా దాదాపు 53 లక్షల ఎకరాల పంట రైతులు నష్టపోయినట్లుగా ప్రకటన చేశారు. అదే విధంగా 865 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. పంట నష్టపోవడానికి నిజంగా వర్షాభావ పరిస్థితులు ఒక కారణమయినా ప్రభుత్వం చేస్తున్న చర్యలు, తీసుకొన్న నిర్ణయాలు ప్రధానమైనవని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

సరిగ్గా పంట చేతికి వచ్చిన సమయానికి వరి పైరు దాదాపు కోతకు వచ్చే సమయంలో మరొక తడి వస్తే వరి కోసుకొనే పరిస్థితిలో సరైన నీరు అందక బావులలో, బోర్లలో నీరు ఉన్నా కరెంటు ప్రభుత్వం ఇవ్వలేక ఈ రోజు లక్షలాది ఎకరాలలో పంట నష్టపోయిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం 7 గంటలు కరెంటు ఇస్తామని చెప్పిన మాటను ఎక్కడా అమలు చేసిన పాపాన పోలేదు. రెండు విడతలుగా ఇచ్చే కరెంటు ఒకసారి నాలుగు గంటలు, ఒకసారి 3 గంటలు ఇస్తూ మధ్యలో అనేకసార్లు కరెంటు ట్రిప్ అయి ఒకటిన్నర, రెండు గంటలు మాత్రమే రావడం వల్ల ఇబ్బంది అవుతోంది. కరెంటు ద్వారా పారే నీరు మొదటి నాలుగు మళ్లకే పారుతోంది, పంట మొత్తానికి పారే పరిస్థితి లేదు. అన్నీ తెలిసినా సరైన చర్యలు లేవు.

పంట నష్టం కావడానికి కరువు రావడానికి, ముఖ్యమంత్రి మాట్లాడడం కరెక్ట్ కాదు. సకల జనుల సమ్మెను చూపించి పంటలు నష్ట పోవడం జరిగిందని చెప్పడం సరికాదని ఖచ్చితంగా ఈ సందర్భంగా చెప్పదలచుకొన్నాము. రామగుండం పవర్ స్టేషన్, ఇతర పవర్ ప్రాజెక్ట్‌లలో కరెంటు ఉత్పత్తి ఎక్కడా తగ్గిన పరిస్థితి లేదు. సింగరేణి కార్మికుల సమ్మె ఉన్నప్పటికీ నిల్వ ఉన్న బొగ్గుతో కరెంటు ఉత్పత్తి జరిగింది. అదే విధంగా ఇతర రాష్ట్రాల నుండి 1000 మెగా వాట్ల కరెంటును తీసుకొని వచ్చి వాడడం జరిగింది. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, హైడల్ పవర్‌ను ఉత్పత్తి చేయడానికి ఈ ప్రభుత్వం ముందుకు రాలేదు. కరువు పరిస్థితి ఉన్నప్పటికీ కరెంటు ఇంకా కొరత ఉన్నప్పటికి రైతులను ఆదుకోని పద్ధతి చూస్తే తెలుస్తోంది. ప్రభుత్వం ఆలోచన చేస్తే తప్పకుండా ఆ రోజు హైడల్ పవర్ ఉత్పత్తి చేసే విషయం ఉండింది. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో తగినంతగా నీరు ఉన్నప్పటికీ కరెంటు ఉత్పత్తి చేయలేదని ప్రభుత్వానికి తెలుసు. సకల జనుల సమ్మె మీద నెపం నెట్టడం కరెక్ట్ కాదు. ఆ రోజు ప్రభుత్వం ఇవ్వాలనుకుంటే 7 గంటల కరెంట్ అయినా సరిగ్గా ఇస్తే ఈ రోజు ఇంత తీవ్ర పరిస్థితిలో నష్టం జరిగేది కాదని ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటికి రైతుల పరిస్థితి చూస్తే, అమ్మ బోతే అడవి, కొనబోతే కొరివితప్ప మరొకటి కాదు.

మ.12.10

గత సంవత్సరం ఈ సంవత్సరం అనేక వేరియేషన్స్ వచ్చాయి. గత సంవత్సరం పత్తి విలువ రూ.6,700 నుండి రూ.7,000, రూ.8,000 వరకూ అమ్మిన పరిస్థితి ఉంది. ఈ రోజు రూ.3,300 నుండి రూ.3,600 వరకూ అమ్మే పరిస్థితి లేదు. ఇప్పటివరకూ సిసిఐస్ వారు కొనుగోలు ప్రారంభం చేయలేదు. కాంప్లెక్స్ ఎరువులు, యూరియా రేట్లు మూడింతల రెట్లు పెరిగిన పరిస్థితి రైతులను వేధిస్తోంది. ఇప్పటికి రాష్ట్రంలో దాదాపు 175 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వం గమనించాలి. కరువు అంచనాలు తయారు చేస్తామని చెప్పినా అంచనాలు వచ్చిన దాఖలాలు లేవు. ప్రభుత్వం నుండి ఒక ధైర్యాన్ని ఇచ్చిన

స్టేట్‌మెంట్ కూడా లేదు. రైతులను ఆదుకొంటామని ప్రభుత్వం నుండి ఇప్పటి వరకూ ఒక్క స్టేట్‌మెంట్ కూడా లేదు. ఆలోచించాలి.

2011వ సంవత్సరంలో జిల్లాల వారీగా రిజిస్టర్ అయిన కౌలుదారు రైతులకు జారీ చేసిన కార్డులు చాలా వివక్షతతో కూడుకొన్నాయి. మొత్తం కార్డులు 40 లక్షలు జారీ చేయాలని అంచనా ఉంటే పంపిణీ చేసినవి 5,85,000 కార్డులు. అందులో తెలంగాణాకి వచ్చినవి 1,60,000 కార్డులు మాత్రమే. పంటల రుణాలు చూస్తే, మొత్తం రాష్ట్రంలో రూ.270 కోట్లు ఇస్తే, తెలంగాణా ప్రాంతానికి ఇచ్చింది కేవలం రూ.28 కోట్లు మాత్రమే. కౌలుదారు పట్టా పాస్ పుస్తకాలలో, ఈ రుణాలలో కూడా తేడాలున్నాయి. తెలంగాణా ప్రాంతంలోని ప్రత్యేక పరిస్థితులు గమనించాలి. ఇప్పటికీ సఫీషియంట్‌గా కాలువల ద్వారా నీరు వచ్చి వ్యవసాయం చేసే పరిస్థితి అక్కడ లేదు. చివర వరకూ పంట చేతికి వస్తుందనే నమ్మకం లేదు. కరెంటు లేకుండా వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

చివరగా, నష్టపోయిన రైతులకు తప్పకుండా నష్ట పరిహారం ఇవ్వాలని ముఖ్యంగా ఎకరానికి కనీసం రూ.15,000 నష్ట పరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఆత్మహత్యలు చేసుకొన్న రైతులకు కనీసం రూ.5.00 లక్షలయినా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. నష్టపోయిన రైతులు బ్యాంకులలో తీసుకొన్న రుణాలను మాఫీ చేయాలి. ఇప్పుడు రబీ సీజన్‌లో ఇచ్చే రుణాలు త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతోంది. తెలంగాణా ప్రాంతంలో ఉన్న, ఆంధ్ర ప్రాంతంలో ఉన్న రైతులను కాపాడడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి ఒక హామీ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (రెవిన్యూ శాఖ మంత్రి) : అధ్యక్షా, ఈశ్వర్ గారు మొదటి సారి ఎంఎల్‌ఏ కాబట్టి పూర్తి సమాచారం తెలియకుండా ఉండవచ్చు. సాగు రైతులు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరులో ఎక్కువగా ఉంటారు. రాయలసీమలో తక్కువ. తెలంగాణాలో తక్కువగా అని కాదు. ఎక్కడ ఎక్కువగా ఉన్నారో అక్కడే ఎక్కువగా వచ్చి ఉంటుంది. అల్టిమేట్ గోల్ ఇంతవరకూ 24 లక్షలని అనుకున్నాము. నిన్నటి వరకూ 40 లక్షలని అనుకొన్నాము. వచ్చే రెవెన్యూ సదస్సులో రాష్ట్రంలో ఉన్న ప్రతీ సాగు రైతుకు కార్డ్స్ ఇవ్వాలి. వారికి అన్ని రకాల సదుపాయాలను తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నాము. రేపు జరిగే 45 రోజుల రెవెన్యూ సదస్సులో ఈశ్వర్ గారిని కూడా చురుకుగా పాల్గొనమని కోరుతున్నాను. అందరికి అన్నీ ఇచ్చే ప్రయత్నం చేస్తాము. ఒక ప్రాంతానికే అంటగట్టే ప్రయత్నం మంచిది కాదు.

శ్రీ సి. ముత్యం రెడ్డి (దుబ్బాక): అధ్యక్షా, ప్రకృతి వైపరీత్యాలలో కరువు వచ్చినప్పుడు ఏ విధంగా ప్రభుత్వం ఆదుకుంటుందో అనే విషయాల మీద పెద్దలందరూ మాట్లాడినారు. నైరుతీ రుతు పవనాలు సకాలంలో వచ్చాయి. చాలా మంది మాట్లాడారు. ఇప్పటి వరకూ ఎక్కడా కూడా ప్రాజెక్టులు నిండింది ఎప్పుడూ లేదు. కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వంలో ప్రాజెక్టులు అన్ని పూర్తిగా నిండాయి. నేను గొప్పలు చెప్పడం కాదు. ప్రాజెక్టులు అన్నీ కూడా నిండాయి. వర్షాలు లేకున్నా వేరే రాష్ట్రాల్లో పడినా మొత్తం మీద ప్రాజెక్టులు నిండాయి. వర్షాలు కొద్దిగా ఆలస్యం అయ్యాయి. పంటలు వేసినప్పుడు నైరుతి రుతు పవనాలు సెప్టెంబరులో పడక పత్తి, మొక్క జొన్న, వరి ఎండిపోయాయి. వాస్తవం. సకల జనుల సమ్మె వల్ల ఎండిపోయాయని పెద్దలు మాట్లాడడం జరిగింది.

తెలంగాణా ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం. ముఖ్యమంత్రి చేతుల్లో లేదు. మేము తెలంగాణా వాదులమే. తెలంగాణాని కాదనడం లేదు. విద్యుచ్ఛక్తి ఉత్పాదనకి ఉద్యోగులు సహకరించాలి. సకల జనుల సమ్మెలో మానవతా దృష్టితో అధికారులు ఆలోచించాలి. ఒక పవర్‌ని దాని నుండి మినహాయించాలి. దానిని ఆలోచించండి. అది చేయకుండా ఉండడం వల్ల కష్టమయింది. ఆరుగాలం కష్టపడిన రైతులు ఇబ్బంది పడ్డారు. సకల జనుల సమ్మెతో తెలంగాణా రాదు అని కాదు. తెలంగాణా రావద్దని ఎవరూ అనుకోవడం లేదు. ముఖ్యమంత్రి గారి చేతుల్లో లేదు. సోనియా గాంధి గారు ఇస్తే ముఖ్య మంత్రి గారు వద్దు అని అనడానికి వీలు లేదు. ఈ విద్యుచ్ఛక్తిని మినహాయించాలని అంటున్నాను. నిత్యావసర వస్తువులే కాకుండా పాలు, నీరు కన్నా విద్యుచ్ఛక్తి చాలా అవసరమైనది. ఎరువుల ధర పెరిగింది.

( అంతరాయం )

నేను రైతును. పక్కా వ్యవసాయం చేసే రైతును. ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నాను. ముఖ్య మంత్రి, స్పీకర్, డెప్యూటీ స్పీకర్ గార్లు యువకులు. వారికి సలహాలు చెబుతున్నాను.

( అంతరాయం )

నేను రాజకీయం చేసే నాయకుడిని కాను. ఆ పార్టీ నుండి ఈ పార్టీకి వచ్చాను. మూడు సార్లు శాసన సభ్యుడిగా ఇక్కడ ఉన్నాను. రెండు సార్లు ఇక్కడ ఉన్నాను. అక్కడ ఉన్నప్పుడు కూడా కరువు వచ్చింది. అప్పుడు ఎంత మంది రైతులను ఆదుకొన్నారు? నేను పార్టీ మార్చానని అనడం లేదు.

మ.12.20

ఈ కరువు అనేది గతంలో కూడా వచ్చింది. ఆ కరువు వచ్చినప్పుడు గత ప్రభుత్వాలు ఏమి చేసాయనేది కూడా మీరు ఒకసారి అవగాహన చేసుకోవాలి. ఎందుకంటే నేను గత రెండు పర్యాయాలు కూడా సభలో ఉన్నాను. ఇప్పుడు మూడవ పర్యాయం సభలో ఆ పార్టీ నుండి ఈ పార్టీకి వచ్చి ఉన్నాను. నేను ఆ విషయాన్ని కాదనడం లేదు. పార్టీలు మారిన విషయం వాస్తవమే. కాకపోతే, కరువు గురించి మాట్లాడే వాళ్లు ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వమని నేను కోరుతున్నాను. ఆలోచించి మంచి సజెషన్స్‌ను ప్రభుత్వానికి ఇవ్వండి. నేను ప్రసంగించేటప్పుడు దయచేసి గౌరవ సభ్యులను సహకరించవలసిందిగా నేను మరొకసారి కోరుతున్నాను. ఈ సకల జనుల సమ్మె కారణంగా సకాలంలో విద్యుత్ అందక రైతులు వేసుకున్న పంటలు ఎండిన మాట వాస్తవమేనని నేను చెబుతున్నాను. ప్రాజెక్టులు నీటితో నిండుగా ఉన్నాయి. హైడెల్ పవర్‌ను తీసివేయాలని కొంత మంది చెబుతున్నారు. టర్బన్స్ లేకుండా ఎక్కడైనా హైడల్ పవర్ నడుస్తాయా? మీరే చెప్పండి. టర్బన్స్‌ను బట్టే ప్రాజెక్టుల నుంచి పవర్ తయారు అవుతుంది. ఆ విషయాన్ని తెలుసుకోవాల్సిందిగా నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఇప్పటికే భూగర్భ జలాలు రెండు మీటర్ల లోతుకు పోయినాయనే విషయాన్ని మీరే చెబుతున్నారు. ఆ విధంగా భూగర్భ జలాలు అడుగంటిపోయినప్పుడు, ప్రాజెక్టుల్లోని నీటిని ఖాళీ చేసినట్లైతే, రెండవ పంటను ఏ విధంగా వేస్తారనే విషయమై ఒకసారి మీరే ఆలోచన చేయండి. అదే విధంగా ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు ఏ విధంగా వస్తుందనే విషయాన్ని కూడా ఆలోచన చేయాల్సిన అవసరముంది. హైదరాబాద్ నగరానికి కూడా త్రాగు నీటి అవసరము ఎక్కువగా ఉంది. నాగార్జున సాగర్‌లో ఉన్నటువంటి నీటిని ఖాళీ చేస్తే, హైదరాబాద్ నగరానికి అవసరమైన త్రాగు నీరు ఏ విధంగా వస్తుంది?

కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడమే ధ్యేయంగా ప్రతిపక్షాలు పెట్టుకోకూడదని నా మనవి. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఉచిత కరెంటు ఇచ్చే విషయాన్ని ఆనాడు ఎందుకు ఆలోచన చేయలేదని నేను అడుగుతున్నాను. ఉచిత కరెంటు ఇప్పుడు అందించడంలో ఎందుకు ఇబ్బందులు ఎదురౌతున్నాయంటే, ప్రాజెక్టుల్లో ఉన్నటువంటి టర్బన్స్ పనిచేయనప్పుడు, అవి కొంత రికవరీ కావడానికి కొంత సమయం పడుతుంది.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, శ్రీ డి.నరేంద్ర కుమార్, శ్రీమతి డి. అనసూయ, శ్రీమతి సత్యవతి రాథోడ్ తదితరులచే సభకు అంతరాయం).

నరేంద్ర కుమార్ గారు పవర్ మాటలతో తయారు కాదు. హైడల్ పవర్‌ను ఉత్పత్తి చేసే విషయంలో టర్బన్స్ పనిచేయకపోవడం వల్ల సకాలంలో రైతులకు ఉచిత కరెంటును అందించలేకపోవడం జరిగింది. ప్రభుత్వాన్ని నిందించకుండా మంచి సలహాలు, సూచనలు చేయండి. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందడం లేదు. ఆ విషయాన్ని మేము కూడా ఒప్పుకుంటున్నాం. వ్యవసాయదారుల ఇండ్లలో ఉన్న మగపిల్లలకు అమ్మాయిని ఇచ్చి వివాహం చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని చెబుతున్నారు. అది కూడా వాస్తవమే. కానీ, వ్యవసాయదారుడు ఏ విధంగా జీవించాలి, ఏ విధంగా వారిని వలసలకు పోకుండా నివారించాలి, ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండేందుకు రైతులకు ఏ విధంగా దోహదపడాలనే దిశగా అందరం కూడా ఆలోచన చేయాలి. ఇంటి యజమాని చనిపోయిన కుటుంబంలో ఉన్నటువంటి భార్యకు గానీ, పిల్లలకు గానీ ఏ విధంగా సహాయం చేసి ఆదుకోవాలనే ఆలోచన చేయాలనే విషయంలో ప్రభుత్వానికి సజెషన్స్ ఇవ్వమని నేను కోరుతున్నాను.

గతంలో మీరే డ్రిప్ ఇరిగేషన్‌ను మొదలుపెట్టారు. దాని వల్ల ఏ మేరకు అభివృద్ధి జరిగిందనే విషయాన్ని మీరే చెప్పండి. వ్యవసాయపరంగా ఇవాళ ఏ రైతు అధైర్యపడనవసరం లేదు. వ్యవసాయదారుడు రెండు, మూడు సంవత్సరాల తరువాత గానీ, ఐదు సంవత్సరాల లోపల ఏ విధంగా లాభపడతాడనేది, ఏ విధంగా అతనికి ప్రభుత్వం చేయూతనిస్తుందనే విషయాన్ని మీరే భవిష్యతులో చూస్తారనే విషయాన్ని కూడా నేను చెబుతున్నాను. ఆ రోజు త్వరలోనే వస్తుందని, ఎక్స్‌పర్‌మెంటల్‌గా నేను చెబుతున్నాను, ఘంటాపథంగా చెబుతున్నదేమిటంటే, ఈ ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాన్ని ముమ్మరం చేస్తుందని మాత్రం నేను చెబుతున్నాను. ఈ ప్రభుత్వం చేసి చూపిస్తుందని నేను చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుద్దేశించి) మీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు గతంలో అధికారంలో ఉన్నది. ఆనాడు ఎన్ని డ్రిప్ ఇరిగేషన్స్, ఎన్ని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను రైతుల కొరకు ఏర్పాటు చేసిందనే విషయాన్ని ఒకసారి ఆలోచించాలి. ఆనాడు వచ్చిన కరువుపై ఏమి మాట్లాడరనే విషయాన్ని కూడా చెప్పండి.

(అంతరాయం)

చేసిన తప్పును ఒప్పుకోవాలి. ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మనకు లేదు. ఆ విధంగా ఆనాడు ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని అమలు చేస్తే, ఈనాడు, కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ పథకం విషయంలో ఉన్న సబ్సిడీని యాభై వేల రూపాయల నుంచి లక్ష రూపాయలకు పెంచడం జరిగింది. నేను ఉన్నది ఉన్నట్టుగా చెబుతున్నాను. అప్ ల్యాండ్ ఏరియాలో ఒక లక్ష రూపాయల

వరకు వడ్డీ లేని ఋణాన్ని అందిస్తున్నారు. వారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి కేవలం ఒక సంవత్సర కాలం మాత్రమే అయింది. ఉన్న విషయాన్ని చెబుతుంటే మీకు ఉలుకెందుకయ్యా. మీరు ఎందుకు భయపడుతున్నారు. ఒక సంవత్సర కాలంగా పనిచేస్తున్నటువంటి ఈ ముఖ్యమంత్రి గారిని చూడండి. ఆనాడు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు రైతులకు ఉచిత కరెంటు ఇచ్చినప్పుడు, ఆ విషయంలో కేవలం బట్టలు ఆరేసేందుకేనని ఎద్దేవా చేశారు. ఆ ఉచిత కరెంటు వల్ల ఎంతో మంది రైతులు లాభపడినారనే విషయాన్ని గౌరవ ప్రతిపక్ష సభ్యులు అర్థం చేసుకోవాలి.

రైతులకు కరెంటు అందించడంలో కొంత ఇబ్బంది వచ్చిన మాట వాస్తవమే. మేము కాదనడం లేదు. ఈ మధ్య జరిగిన సకల జనుల సమ్మె వల్ల ఆ ఇబ్బందులు ఎదురైనాయని నేను చెబుతున్నాను. ప్రభుత్వం ఈనాడు రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు లక్ష రూపాయల వడ్డీ లేని ఋణాన్ని అందించేందుకు వీలు కల్గిస్తోంది. ఆ విధంగా రైతులకు ధైర్యాన్ని ఈ ప్రభుత్వం ఇస్తోంది. అదే విధంగా "ఇందిరా జల ప్రభ " అనే పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఆ పథకం ద్వారా అపరిమితంగా దళిత, హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు బోర్లు వేయడం జరుగుతోంది. 75% సబ్సిడీతో పెద్ద రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని వర్తింపజేయడం జరిగింది. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం "ఇందిరా క్రాంతి పథకం" క్రింద డ్వాక్రా మహిళలకు ఐదు లక్షల రూపాయలను వడ్డీ లేని ఋణాన్ని అందిస్తోన్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే, వారు కిరణ్ కుమార్ రెడ్డి గారే నని నేను సగౌరవంగా చెబుతున్నాను. ఆ విధంగా ఒక కుటుంబంలో లక్ష యాభై వేల రూపాయల వరకు వడ్డీ లేని ఋణాన్ని తీసుకునే వెసులుబాటును గౌరవ ముఖ్యమంత్రి గారు కల్గించారు. ఆ విధంగా రైతు ఋణాన్ని పొందుతున్నప్పుడు, ప్రయివేట్ వ్యాపారస్తుల దగ్గరకు వెళ్ళి, అధిక వడ్డీకి ఋణాన్ని తీసుకునే అవసరం రైతుకు ఏమి ఉండదని నేను భావిస్తున్నాను.

(అంతరాయం)

సక్రమంగా తీసుకున్న ఋణం తిరిగి చెల్లించినట్లైతే, అర్హులైన ఎవరికైనా ఋణాన్ని బ్యాంకుల ద్వారా ప్రభుత్వం అందిస్తోంది. వ్యవసాయం గురించి పూర్తిగా తెలిసిన వాళ్ళు మాత్రమే వారి కష్ట సుఖాల గురించి మాట్లాడతారు. ప్యాంట్, షర్ట్ వేసుకున్న మీరు వ్యవసాయం ఏమి చేస్తారు, ఇక్కడ ఉన్నటువంటి మంత్రి వర్యులు, శ్రీ వెంకట్ రెడ్డి గారు, గౌరవ సభ్యులు, శ్రీ కిష్టా రెడ్డి గారు వ్యవసాయం గురించి మాట్లాడితే నమ్ముతారు గానీ, మీరు మాట్లాడితే ప్రజలు నమ్మరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని నేను కోరుతున్నాను.

కరువు ఇప్పుడు రాష్ట్రంలో లేదని మేము అనడం లేదు. రైతుల ఆత్మహత్యలు జరగడం లేదని కూడా మేము అనడం లేదు. కానీ ప్రభుత్వానికి నివారణ చర్యలపై సలహాలను, సూచనలను చేయమంటే, ప్రభుత్వాన్ని నిందించడమే ధ్యేయంగా పెట్టుకున్నారు. రైతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో ఉందని, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని ప్రగల్భాలు పలుకుతున్నారు. అవిశ్వాసం పెడితే ఏమి కాదు. ప్రభుత్వం ఇంకా బలపడుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు బలవంతులవుతారు. హనుమంతుడికి ఉన్నంత బలం గౌరవ ముఖ్యమంత్రి గారికి వస్తుంది గానీ అవిశ్వాసం మాత్రం వీగి పోతుందని నేను చెబుతున్నాను.

నేను ప్రతిపక్ష పార్టీ సభ్యులకు చెప్పేదేమిటంటే, ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలను కుంటే ఇవ్వండి గానీ మాట్లాడేటప్పుడు ఆటంకం కల్గించకండి. ఒకవేళ నేను చెప్పే విషయాలను వినకూడదనుకుంటే బయటకు

వెళ్లవచ్చని కూడా తెలియజేసుకుంటున్నాను. సభలో మాత్రం పద్ధతిని మార్చుకోవాలని నేను వారిని కోరుతున్నాను.

ఎరువుల ధరలు పెరిగినాయని గోల చేస్తున్నారు. డి.ఎ.పి. ధర పెరగలేదని నేను కూడా అనడం లేదు. డి.ఎ.పి. లేకుండా డ్రిప్ ఇరిగేషన్ క్రింద వ్యవసాయం చేయడానికిపోతే ఒక ఎకరానికి ఒక బస్తా ఎరువు సరిపోతుంది. నాలుగు బస్తాలు పెట్టి, ఈ రోజున డీజిల్ గానీ, పెట్రోల్ గానీ, డి.ఎ.పి. గానీ బయటి నుండి ఇంపోర్ట్ చేసుకుంటున్నాం. అలా ఇంపోర్ట్ చేసుకోకుండా ఎక్స్‌పోర్ట్ చేసుకునే పరిస్థితికి రావాలి.

(అంతరాయం)

గతంలో తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. ఆనాడు ఆలోచించలేదు. ఆనాడు ఆదర్శ రైతుల పేరుతో చేపట్టిన కార్యక్రమాలన్ని కూడా ఫెయిల్ అయినాయని నేను చెబుతున్నాను. వ్యవసాయ శాఖాధికారులు సరైన శిక్షణను ఆదర్శ రైతులకు ఇవ్వడం లేదని నేను చెబుతున్నాను. ఆ విషయంలో ప్రభుత్వానికి కూడా నేను సలహా ఇస్తున్నాను. ఆదర్శ రైతుల స్థానంలో చదువుకున్నటువంటి వారిని ఏర్పాటు చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి గారైన శ్రీ వి. నాగిరెడ్డి గారిని కోరడం జరిగిందేమిటంటే, ఇంకా రైతులకు శిక్షణను ఇవ్వమని చెబుతున్నాం. మెట్ట సాగుకు రైతులను ప్రోత్సహించమని కోరుతున్నాను. రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, అధైర్యపడాల్సిన అవసరం లేదని నేను మనవి చేస్తున్నాను. రైతు బాగా మంచి పంటలు పండించి, లాభసాటిగా ముందుకువెళ్లి, రైతు కూడా కార్లల్లో తిరగాలి కానీ అధైర్య పడాల్సిన అవసరం లేదు. రైతులు ఆరుతడి పంటలు పండించి అదృష్ట రేఖలను మార్చుకోవాలని నేను కోరుతున్నాను.

మ.12.30

నేను రైతులకు ఆరుగాలం పంటలు పండించండి, అదృష్ట రేఖలు మార్చుకోండని చెబుతున్నాను. నేను ముఖ్యమంత్రి గారిని నా నియోజక వర్గంలో, చేరువాపురం గ్రామాన్ని చూడడానికి రమ్మన్నాను. తీరదని చెప్పారు. స్పీకర్ గారిని చూడడానికి రమ్మన్నాను. వారు అసెంబ్లీ సమావేశాల అనంతరం వస్తానన్నారు. నేను అక్కడి పరిస్థితిని చూపించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఎవరైతే పసుపు తాడు కట్టుకొని ఉన్నారో వారంతా ఇప్పుడు బంగారు పుస్తెల తాడు వేసుకొనే ప్రయత్నంలో ఉన్నారు. పసుపు తాడు కట్టుకోవలసిన అవసరం లేదు. బంగారు పుస్తెల తాడుతో వారంతా సంతోషంగా ఉంటారు. కావాలంటే వచ్చి పరిశీలించమనండి. మరొక సంవత్సరం లోపల దళితుడు లక్షాధికారి అవుతాడు. కావాలంటే చూడమనండి. నేను రాజకీయాలు మాట్లాడే వాడిని కాను. నిజాలు మాట్లాడతాను.

( అంతరాయం )

వారు దాదాపు 16 సంవత్సరాలు పరిపాలించారు. నాకు మాట్లాడడానికి ధైర్యం ఉంది. ప్రభుత్వానికి మంచి సూచనలు ఇస్తున్నాను. ఆదర్శ రైతులను తీయమంటున్నాను. విద్యా శాఖాధికారులను పెట్టి రైతులకు శిక్షణ ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

వ్యవసాయం, డ్రిప్ ఇరిగేషన్ రెండు శాఖలను విడిగా పెట్టకుండా ఒకే మంత్రిత్వ శాఖ క్రిందకు తీసుకు రమ్మంటున్నాను. ఇంతకు ముందు రఘువీరా రెడ్డి గారు ఉండే వారు. సూచనలు ఇచ్చాము.

ఇప్పుడు కూడా సూచనలు ఇస్తున్నాము. మంచి సూచనలు ఇవ్వాలి. క్రాప్ హాలిడేని ఇవ్వకుండా రైతులు ఏ విధంగా పని చేయాలో చూసుకోవాలి. విద్యుత్‌ని ఆదా చేయాలి. ఎరువులను ఆదా చేయాలి. డ్రిప్ ఇరిగేషన్‌కి సంబంధించి 5 సంవత్సరాల వరకూ గ్యారెంటీ అనేది ఉండాలని తమ ద్వారా వెంకటరెడ్డన్నకు తెలియ చేస్తున్నాను. డ్రిప్ ఇరిగేషన్‌ని పెట్టి రైతులకు శిక్షణ ఇవ్వాలి. ఆరుతడి పంటలనుపెట్టాలి. రెండవ పంట మొక్క జొన్న పెట్టాలని ఇది పెడితే లాభమని రైతులకు శిక్షణ ఇవ్వాలి.

( తెలుగు దేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు )

నేను తప్పు చెప్పడం లేదు. ఆంధ్రలో వరి తరువాత మినుములు పండించే వారు. ఇప్పుడు మినుముల బదులు మొక్క జొన్న ఎందుకు వేస్తున్నారు. నరేంద్ర గారు అక్కడి నుండి మాట్లాడుతున్నారు. ఎందుకు మొక్క జొన్న వేస్తున్నారో చెప్పమనండి. నేను కూడా పంట పండిస్తాను. నేను తప్పు చెప్పను. రైతుకు గిట్టుబాటు రావాలి.

( అంతరాయం )

నేను వ్యవసాయం గురించే చెబుతున్నాను. వేరే మాట్లాడడం లేదు. రైతు క్షేమంగా ఉండాలి. ఉద్యోగస్తుడికన్నా ఎక్కువగా క్షేమంగా ఉండాలి. రైతు అన్ని విధాలా అభివృద్ధి చెందాలి. నేను రైతుకు సంబంధించి సూచనలు ఇస్తున్నాను. అక్కడి వారు ఒక్క సూచన కూడా ఇవ్వలేదు. ఒక్క మంచి మాట కూడా చెప్ప లేదు.

ఒక్క సంవత్సరంలో ముఖ్య మంత్రి గారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఒకసారి ఆలోచించాలి. తెలంగాణా గురించి ఆయన అడ్డు పడడం లేదు. సోనియా గాంధి గారు ఇస్తే ఆయన అడ్డు పడరు. ఇప్పుడు కరువు వచ్చింది. రైతులను ఆదుకోవాలి, దాని గురించి పరిశీలించాలి. దానికిగాను మంచి సూచనలు ఇవ్వమనండి. రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఐకెపి సెంటర్లను పెట్టి గిట్టుబాటు ధర ఇస్తున్నారు. మొన్ననే సివిల్ సప్లైస్ మంత్రి గారు ఎక్కడా తక్కువ ధర రావద్దని రూ.80 వరికి గిట్టుబాటు ధర ఇచ్చారు. రైతుకు డైరెక్ట్‌గా సబ్సిడీ ఇవ్వాలి. ధర పెంచితే మార్కెట్‌లో రేటు పెరిగిందని అంటారు. అది కాదు, డైరెక్ట్‌గా సబ్సిడీ రైతుకు ఇవ్వాలి. ఈ విషయాలను ఎవరూ చెప్ప లేదు. రైతుకు డైరెక్ట్ సబ్సిడీ ఇవ్వాలని ఎవరూ చెప్పలేదు. డ్రిప్ ఇరిగేషన్ గురించి చెప్ప లేదు.

ఐకెపి సెంటర్లు కాకుండా సివిల్ సప్లైస్ సెంటర్ల ద్వారా మండల హెడ్ క్వార్టర్స్‌లో చేయాలని అంటున్నాను. ఒక ఎంఎల్ఏ పాయింట్ పెట్టి గోదాము పెట్టమంటే డబ్బులు లేవని అంటున్నారు. గోదాములకు సంబంధించి ఒక సూచన ఇవ్వదలచాను. ఒక్కో జిల్లాకు రూ.20 నుండి రూ.30 లక్షల బిఆర్‌జిఎఫ్ నిధులతో ఒక్క సంవత్సరం గోదాము ఏర్పాటు చేస్తే దేశంలో మన రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది. లేకుంటే ఏదీ కాదు. సరిపోవు. మరొక 60 సంవత్సరాలు అయినా పైకి రాము. ఉన్న డబ్బును సద్వినియోగం చేయమంటున్నాను. ముఖ్యమంత్రి నిధులు, బిఆర్‌జిఎఫ్ అన్ని నిధులు ఒక్క సంవత్సరం గోదాము కట్టాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను. నేను సివిల్ సప్లైస్ మంత్రిగా కూడా పని చేసాను. రూ.750 కోట్లు మిగులుతాయి. ఒక సంవత్సరానికి ఈ ట్రాన్స్‌పోర్ట్‌కి సంబంధించి ఆదా చేసుకోమంటున్నాను. రైతుకు నేరుగా శిక్షణ ఇవ్వమంటున్నాను. వరితో లాభం లేదు, పప్పు ధాన్యాలు పెడితే బాగుంటుందని వారికి చెప్పాలి. మొక్క జొన్న పెడితే లాభం ఉందని చెప్పాలి. పల్సస్ ఇన్‌పుట్ సబ్సిడీ రూ.3,750. ఇది పుస్తకంలో ఉంది. ఇందులో చూసుకుంటూ పోతే తెలుస్తుంది. నేను చెప్పేది కాదు. పుస్తకంలో ఉంది. సబ్సిడీల గురించి ఉంది.

నేను తప్పు మాట్లాడడం లేదు. కరువు గురించి తప్ప మరొకటి మాట్లాడడం లేదు. సివిల్ సప్లైస్ గోదాము ఏర్పాటు చేసి జిల్లాకు ఒక ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌ని ఏర్పాటు చేస్తే ధరలు పెరగవు.

ఇంతకుముందు నూనె ధర రూ.150, రూ.100 ఉండింది. ఇప్పుడు రూ.60, రూ.70కే వస్తోంది.

(అంతరాయం)

చింత పండు, కారం అవేమీ మనం బుక్కం. ఇంతకు ముందు బియ్యం ధర కిలోకి రూ.45 వరకూ ఉండింది. ఇప్పుడు రూ.25కే బిపిటి వస్తోంది. చింత పండు, కారం పెరగ లేదని అనడం లేదు. మనం ముందు తినేది బియ్యం తరువాత నూనె, తరువాత చక్కెర వస్తాయి.

( అంతరాయం )

మీకేమి తెలుసయ్యా, మహిళలకు తెలుసు. వారిని అడగండి చెబుతారు. ముఖ్య మంత్రి గారు ఫెయిల్, ఫెయిల్, ఫెయిలయ్యారని అంటే, మీరు వస్తే పాసవుతారా? ముఖ్య మంత్రి గారు ఎక్కడ ఫెయిల్ అయ్యారు? ఆయన వచ్చి ఒక్క సంవత్సరమే. అన్నీ ధర్నాలే. మీరు అధికారంలోకి వస్తే పాసవుతారా? మంచి ధైర్యంతో, బ్రహ్మాండంగా ముఖ్య మంత్రి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు. ఇంకో రెండు సంవత్సరాల తరువాత చూద్దాము. ప్రజలే తీర్పు ఇస్తారు. ఇప్పుడు ముఖ్య మంత్రి గారికి సపోర్ట్ చేయండి. అవిశ్వాస తీర్మానాన్ని విత్ డ్రా చేయండి. ఓడి పోతారు. మీ పరువు పోకుండా చూడండి. ఇప్పటికయినా విత్‌డ్రా చేసుకోండి.

స్వామినాధన్ కమిటిని నేను విమర్శించడం లేదు. అన్నా హజారేను విమర్శించడం లేదు. అన్నా హజారే గారు రాజకీయాలలోకి వస్తే బాగుంటుందని అంటున్నాను. స్వామి నాధన్ గారు వస్తే బాగుంటుంది. నేరుగా రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని మరొక సారి తమ ద్వారా ముఖ్యమంత్రి గారికి విన్నవించుకుంటున్నాను.

మ.12.40

ఆ గిట్టుబాటు ధరలను నేను రైతులకు ఇవ్వాలని చెపుతున్నాను. నేను కూడా సమస్యల విషయాన్నే ప్రస్తావిస్తున్నాను. నేను అటు తెలుగుదేశం పార్టీలో ఉన్నా, ఇటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నా రైతు అనే వాడు ఒక ఉద్యోగితో సమానం కావాలి. సమానమైనప్పుడే నా జీవితంలో ఒక ఆశయం నెరవేరినట్లౌతుంది. ఇది నా జీవితాశయం. నేను చేసి తీరుతాను. ఈ సంవత్సరం జూన్ మాసం నుండి ఆ కార్యక్రమాలు చేస్తున్నాను. అవసరమనుకొంటే ఒక బస్సుని ఏర్పాటు చేస్తాను. మీరంతా రండి. మీ యొక్క సజెషన్స్ ఇవ్వండని కోరుతున్నాను. నేనేదో పెద్దగా చేశానని గొప్పలు చెప్పు కోవడం కాదు. ప్రభుత్వంలో ఉన్న వారికి మంచి సూచనలు చెప్పండి.

అడవులను పెంచాల్సిందిగా కోరుతున్నాను. ఒక్క సభ్యుడు కూడా అడవుల గురించి మాట్లాడలేదు. అటవీ శాఖను ఇస్తామంటే మంత్రిగా ఎవరూ తీసుకోరు. సెంట్రల్ గవర్నమెంట్ నుండి పర్మిషన్ తీసుకొని తొలుత ఫారెస్ట్‌ని డెవలప్ చేయండి. అడవుల్లో చెక్‌డ్యామ్స్, పర్కొలేషన్ ట్యాంక్స్ కట్టండి. అడవులను అభివృద్ధి చేయకపోతే వాతావరణంలో సమతుల్యత లోపించి వర్షాలు రావు. కాబట్టి ఈ విషయమై ముఖ్యమంత్రి గారు ఆలోచించాలని కోరుతున్నాను. ఒక సంవత్సరం లోపు ఎమ్.పి.లాడ్స్‌తో గోదాములను నిర్మించ వచ్చు.

ఊరూరా ఐ.కె.పి. సెంటర్స్ పెట్టవచ్చు. ఊరూరా ఎమ్.ఎల్.ఎస్. పాయింట్స్ పెట్టవచ్చు. వలసలను మనం నిరోధించాలి. ఊరూరా ఉపాధి కల్పించాలి. గ్రామీణ ప్రాంత వాసులు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కి రాకుండా చూడాలి. ఉపాధి నిమిత్తం హైదరాబాద్ వచ్చిన తరువాత మీరు ఇళ్లు కట్టించి ఇవ్వడం మరో తప్పు. హైదరాబాద్‌కి జనాన్ని రానీయరాదు. ఈనాడు కస్తూరిబా స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగింది, మోడల్ స్కూల్స్ పెట్టడం జరిగింది. ఇది సబ్జక్ట్ కాకపోయినప్పటికి చెపుతున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, విద్య మొదలైన వాటిని కల్పించి రైతులు ఆత్మహత్యలకు పాల్పడకుండా చేసి వారిని కాపాడాలి. రైతుకి పరుగెత్తి పాలు త్రాగే కంటే నిలబడి నీళ్లు త్రాగడం మంచిదనే ధైర్యాన్ని వ్యవసాయ శాఖ చెప్పాలి. వ్యవసాయ శాఖకు చెందిన మా నాగిరెడ్డి గారు ఇక్కడే ఉన్నారు. అలాగే కమీషనర్ గారు కూడా ఉన్నారు. వీరిద్దరూ మంచివారే. ఆదర్శ రైతులను ఇంకా స్ట్రెంథెన్ చేయాలని చెపుతున్నాను.

(అంతరాయం)

నవ్వడం కాదు. రైతులను, రైతు పిల్లలను కాపాడండి. రైతులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నాను. మా చంద్రశేఖరరెడ్డి గారు పార్లమెంట్ సభ్యుడిగా రాజ్యసభకు వెళ్లారు. కానీ అక్కడ 'నాబార్డ్' గురించి ఎన్నడూ మాట్లాడలేదు. నాబార్డ్ గురించి నేను మాట్లాడుతున్నాను. పెద్దలు రామనారాయణరెడ్డి గారు మాట్లాడారు. ఇప్పటి వరకు నాబార్డ్ నుండి రైతులకు ఋణాలు రావడం లేదు. కానీ, మల్టీ మిలియనర్స్‌కి వెళుతున్నాయి. విత్తనాలు తయారుచేసే వారికి వెళుతున్నాయి. హైబ్రీడ్ వెరైటీ ఒక పర్యాయం రైతులకు ఇచ్చిన తరువాత ఇంప్రూవ్డ్ వెరైటీగా అవే విత్తనాలను వాడుకోవాలి. నాబార్డ్ నుండి మనం లోన్ తీసుకొన్న తరువాత తెల్లారే సరికి మనకు అడ్జస్ట్ కావాలి. ఈ నాబార్డ్ గురించి ఆయన ఎన్నడూ పార్లమెంట్‌లో మాట్లాడలేదు. చంద్రశేఖర్ గారు శుక్రవారం ఢిల్లీలో ఎక్కితివి, సోమ వారం దిగితివి. ఒక్కనాడైనా నాబార్డ్ గురించి అక్కడి సభలో మాట్లాడావా?

(అంతరాయం)

నాబార్డ్ వారు గ్రామీణ ప్రాంతాల వారికే లోన్స్ ఇవ్వాలి. కానీ వారికి ఇవ్వలేదు. విత్తన ఉత్పత్తి దారులకు మాత్రం లోన్స్ ఇస్తున్నారు. నాబార్డ్ ద్వారా ఒక బర్రెను తీసుకొన్నా, గొర్రెను తీసుకొన్నా ఆరు మాసాల వరకు యూనిట్స్ సాంక్షన్ కావడం లేదు. రైతులకు ఏ విధంగా సహాయం చేయాలంటే, ఇండస్ట్రీల కంటే తక్కువ వడ్డీకి ఇవ్వాలి.

(అంతరాయం)

నేను మంచి పనులకు సంబంధించిన విషయాలను ప్రస్తావిస్తుంటే ఎందుకు అడ్డుపడుతున్నారు. నేను ప్రాక్టికల్ విషయాలు చెపుతున్నాను. ప్రాక్టికల్‌గా చేసి నా నియోజకవర్గంలో చూపిస్తున్నాను. కావాలంటే నేను బస్సు వేస్తాను. రేపు మీరు వచ్చి చూడండి. మీరు అవిశ్వాస తీర్మానాన్ని తరువాత తీసుకోండి అని చెపుతున్నాను. ఇప్పటికైనా బస్సు ఎక్కి రండి. మా ముద్దు కృష్ణమ నాయుడు నేను ఇద్దరం కలిసే వెళతాము. అన్న కూడా స్లైట్‌లో మాట్లాడుతున్నాడు. నేను కాదనడం లేదు. రాజకీయాలు వద్దని ఆయన, నేనూ కూడా అంటున్నాము. ఏ విధంగా సజషన్స్ ఇస్తే బాగుంటుందా అన్న విషయాన్ని ఆలోచించాలి. రైతులను కాపాడాలి. రైతే రాజు కావాలి. అలా అయినప్పుడే ఈ దేశం బాగుపడుతుంది. మరో రెండు సంవత్సరాలు గడిస్తే ఫుడ్ షార్టేజీ వస్తుంది. అది రావద్దు. ముఖ్యమంత్రి గార్కి, మంత్రులకు చేతులెత్తి దణ్ణం పెడుతున్నాను. మనో ధైర్యంతో ఉండి ఈ కరవుని ఎదుర్కోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (ఖమ్మం): ఆయన రైతు పక్షపాతే. ఇంతకు ముందు శాసనసభలో కూడా ఇదే పద్ధతిలో మాట్లాడి అందర్ని నవ్వించారు. ముత్యంరెడ్డి గారు ఎక్కడుంటే అక్కడ అంత ఇదిగా ఎట్లా మాట్లాడుతున్నారా అన్న అనుమానం వస్తోంది.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి): అధ్యక్షా, ముత్యంరెడ్డి గారు అన్నట్లు నేను శుక్రవారం నాడు ఢిల్లీ నుండి నా నియోజకవర్గ పనుల నిమిత్తం వచ్చేవాడిని. నిజమే. ఆయన మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా ఉండేవారు. ఈ రోజు మనం కరవుపై రూల్ 342 క్రింద చర్చిస్తున్నాం. ఆయన మాట్లాడుతూ, మీరు అవిశ్వాస తీర్మానాన్ని విరమించుకోండని అంటున్నారు. అవిశ్వాస తీర్మానం ఎందుకు విరమించుకోమో అన్న విషయాన్ని మా లీడర్ చెపుతారు. నిర్దిష్టమైన సూచనలు, సలహాలు ఇవ్వకుండా విమర్శలకే పరిమితమైనట్లు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఏమి చేయాలో ఒక్క మాట ముత్యంరెడ్డి గారు చెపితే బాగుంటుందనన్నదే నా సూచన.

శ్రీ సిహెచ్. ముత్యం రెడ్డి : అధ్యక్షా, రికార్డ్సు మీరు తీయండి. నేను వంద సూచనలు చేశాను. మెట్ట రైతులను కాపాడాలని చెప్పాను. రైతు ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా ఉండే విధంగా చేయాలని చెప్పాను. గోదాములను ఎట్లా కట్టాలన్న విషయం చెప్పాను. ప్రతి విషయంలో విత్తనాలు, ఎరువులు ఏ విధంగా తక్కువ వాడాలో చెప్పాను. రైతులను కూడా ఉద్యోగస్థులతో సమానంగా చేయాలని కూడా చెప్పాను. ప్రాక్టికల్‌గా చేసి చూపించడానికి కూడా సిద్ధంగా ఉన్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర యావత్ ప్రజానీకాన్ని కలచివేస్తున్న, కలవరపెడుతున్న అత్యంత ప్రధానమైన సమస్య కరవు. రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభం ఇది. నాకంటే ముందు మాట్లాడిన వివిధ పార్టీల నాయకులంతా చాలా చక్కగా, సూటిగా, స్పష్టంగా రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను, నష్టాలను, బాధలను ప్రభ్వుం దృష్టికి తీసుకురావడం జరిగింది. కరవుకి ఆలవాలము, నిలయము, పుట్టిల్లయింది మా అనంతపురం జిల్లా. యావత్ భారత దేశంలో రాజస్థాన్‌లోని జైసాల్మీర్ తరువాత అత్యల్ప వర్షపాతం, అంటే సాధారణ వర్షపాతం 536.8 మిల్లీ మీటర్లు ఉంది. అనంతపూర్ జిల్లా దక్షిణ భారతదేశంలోనే అభివృద్ధిలో అన్ని రంగాల్లోను అత్యంత వెనుకబడిన ప్రాంతం. ఈ జిల్లా చరిత్రలో కనీ, విని ఎరుగని, రీతిలో ఎన్నడూ లేని విధంగా, అతి భయంకరంగా కరవు విలయతాండవం చేస్తోంది. తినడానికి తిండి లేక, త్రాగడానికి సరైన నీరు లేక, పిల్లలను ఏ విధంగా చదివించుకోవాలా, వారికి పెళ్లిళ్లు ఎలా చేయాలా, కుటుంబాన్ని ఏ విధంగా పోషించుకోవాలో తెలియక అనేక రకాలైన కష్టాలతో, నష్టాలతో, బాధలతో, సమస్యలతో కరవు రక్కసి కోరల్లో చిక్కుకొని కుళ్లి, క్రుంగి, కృశించి నిరాశ నిస్పృహలతో ఆత్మహత్యలు చేసుకొంటున్నారని మీకు తెలియజేసుకొంటున్నాను.

మ. 12.50

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను మామూలుగా లెక్చరర్ని , అర్థం అయ్యేవరకూ విడచి పెట్టను. మళ్లీ మళ్లీ రిపీట్ చేయవలసి వస్తుంది. దయచేసి సహకరించవలసిందిగా కోరుకుంటున్నాను. నేను వాస్తవాలనే మాట్లాడుతానని గుర్తు చేస్తూ, అనంతపురం జిల్లాలో ఈ సంవత్సరం 18 లక్షల ఎకరాలలో వేరుశెనగ పంట వేయడం జరిగింది. ఈ సంవత్సరం కనీసం 10 శాతం కూడా పంట దిగుబడి రాలేదు. దాదాపు రూ. 3 వేల కోట్ల పంట నష్టం వచ్చింది.

గతంలో ఎప్పుడైనా పంట నష్టం వస్తే కనీసం అంతో యింతో ఇ న్స్యూరెన్సు ఊరట వచ్చేది. ఉపశమనం లభించేది. ఈ సంవత్సరం లభించలేదు. ఈ సవంత్సరం దాదాపు జిల్లాలో 63 మండలాలలో 3 వేల 360 గ్రామాలలో 202 గ్రామాలకు అంటే దాదాపు 6 శాతం గ్రామాలకు కూడా ఇన్స్యూరెన్సు రాలేదు. వచ్చిన వాటికి కూడా దాదాపు 10 శాతం బీమా దాటిన దాఖలాలు , సంఘటనలు లేవని ఈ సందర్భంగా గుర్తు చేస్తు న్నాను. రూ. 127.33 కోట్లకు మాత్రమే వచ్చింది. అంటే 5 లక్షల మంది రైతులకు మాత్రమే బీమా వచ్చింది. ఈ ఇన్స్యూరెన్స్ రాకపోవడానికి సంబంధించి ప్రజలలో కొన్ని అపోహలు వున్నాయి. నేను ప్రభు త్వాన్ని సూటిగా అడుగుతున్నాను, ఈ ఇన్స్యూరెన్స్ రాకపోవడానికి సంబంధించి ప్రజలలో కొన్ని అపోహలు వున్నాయి. అవేమిటంటే, అధికారులు పంటలు సరిగా పండకపోయినా, ఈ అధికారులు సరిగా పంట కోత ప్రయోగాలు పంపడం లేదు. తప్పుడు పంట కోత ప్రయోగాలు పంపించారు. ప్రభుత్వంలో వున్న మంత్రులు, అధికార యంత్రాంగం యొక్క అసమర్థత, చేతగానితనం వల్ల ఈ రోజు రైతులకు రావలసిన పంట రాకుండా, దాదాపు 3వేల 360 గ్రామాలకూ పంట నష్టం వచ్చింది. కాబట్టి దీనికి పూర్తి బాధ్యతను అధికార యంత్రాంగం, ఈ ప్రభుత్వమే వహించాలని నేను ఈ సందర్భంగా తమకు గుర్తు చేస్తున్నాను.

ఇకపోతే ముఖ్యమంత్రి గారూ, మంత్రి గారూ ఒక ఎకరానికి రూ.1800 వంతున ,హెక్టారుకు రూ. 4,500 యిస్తామని ప్రకటించారు. అలాగే ఇన్స్యూరెన్సు రాని వారికి , రూ. 9 వేలు వచ్చిన వారికి కూడా ఇన్స్యూరెన్సు యివ్వడం జరుగుతుందని చెప్పారు. దీని ప్రకారం అనంతపురం జిల్లాకు రూ. 549 కోట్లు రావాలి. కాని ప్రపోజల్స్ రూ. 236 కోట్లకు మాత్రమే పంపించడం జరిగింది. మిగిలిన ఈ రూ. 313 కోట్లకు ఏం చేయబోతున్నారో తెలియజేయాలి. మిగిలిన వాటికి కూడా ప్రపోజల్స్ పంపించాల్సిందిగా కోరుతు న్నాను.

ఈ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు చెప్పిన అబద్ధం చెప్పకుండా , ఇచ్చిన హామీ యివ్వకుండా, అనేక రకాల తప్పుడు వాగ్దానాలు చేసి, కల్లబొల్లి కబుర్లు చెప్పి, కపట ప్రేమ నటించి , ప్రజలను మభ్య పెట్టి రైతులకు ఎన్నెన్నో హామీలు యిచ్చారు. ఒక సామెత వుంది అధ్యక్షా, ' ఏరు దాటేదాకా ఏటి మల్లప్ప, ఏరు దాటిన తర్వాత బోడి మల్లప్ప ' అని. ఈ విధంగా ఈ ప్రభుత్వం అధికారంలో రాకముందు ప్రజ లకు, రైతులకు యిచ్చిన అనేక హామీలు యిచ్చారు. తర్వాత ఆ హామీలను అన్నింటినీ తుంగలో త్రొక్కారు. ఇంతవరకూ సభ్యులు చంద్ర శేఖర రావు గారు చెప్పినట్లు నేతి బీరకాయలో నేయి వుండటం ఎంత నిజమో, ఈ కాంగ్రెసు ప్రభుత్వంలో అది అధికారంలోకి రాక ముందు ప్రజలకు, రైతులకు యిచ్చిన హామీలను , రైతు లకు మద్దతు యివ్వడం, వారి సంక్షేమం చూడటం అంత నిజం . మాది రైతు ప్రభుత్వం, రైతుల కోసమే మా ఊపిరి. రైతుల కోసం మేం ఎన్నెన్నో త్యాగాలు చేస్తామని ఆర్భాటంగా, అట్టహాసంగా చెప్పి గెలిచిన ఈ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత భారత దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా , వీళ్లు అధికారంలోకి వచ్చిన ఏడున్నర సంవత్సరాలలో కనీవినీ ఎరుగని రీతిలో 17 వేల 500 మంది రైతులు , అన్నదాతలు ఆత్మహ త్యలు చేసుకున్నారు. అంటే యిది రైతు రక్షక ప్రభుత్వమా లేక రైతు భక్షక ప్రభుత్వమా అని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. అంటే, ఆంధ్ర ప్రదేశ్ అన్నపూర్ణగా వుండేది, దానిని వీరు ఆత్మహత్యల ప్రదేశ్‌గా మార్చిన కీర్తి ఘనత ఈ కాంగ్రెసు ప్రభుత్వానికే దక్కుతుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రత్యేక ప్యాకేజీ అన్నారు. రూ. 1,50,000 యిస్తామని చెప్పారు. ఆ హెల్ప్‌లైన్ అన్నది లేదు. నేను యిప్పుడు ప్రభుత్వాన్ని సూటిగా

అడుగుతున్నాను. మీరు ఆత్మహత్యలు చేసుకున్న వారికి ప్యాకేజీ ప్రకటిస్తామన్నారు. అది ప్రకటిస్తారా లేదా? ఎప్పటిలోగా ప్రకటిస్తారు? ఈ విషయాలను ఈ రాష్ట్ర రైతాంగానికి తెలియజేయవలసిన అగత్యం ఈ ప్రభుత్వానికి వుందని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గతంలో మా పార్టీ నాయకులు ఎప్పుడూ కూడా వ్యవసాయం దండుగ అని చెప్పలేదు. చెప్పిన దాఖలాలు లేవు. చిత్తశుద్ధి ఉంటే దానిని రుజువు చేయాలని కోరుతున్నాను. ఈ నాయకుల ప్రసంగాలలో రైతులను అవమానం చేస్తున్న వ్యాఖ్యలు మాత్రమే ఉన్నాయని అన్నారు. వ్యవసాయ శాఖా మంత్రి రఘువీరా రెడ్డిగారు మాట్లాడుతూ మాది రైతు ప్రభుత్వం అని , అయ్యా, వేరు శెనగ చెట్లకు వేరు శెనగ కాదు డబ్బులు కాయిస్తామని అన్నారు. ఈ రోజు ఆ పంట నశించింది. మీకు ధైర్యం ఉంటే చిత్తశుద్ధి ఉంటే, రైతుకు సహాయం చేయాలని ఆలోచన, తపన ఉంటే వారికి ఆ విధంగా సహాయం చేయాలని లక్ష్యం ఉంటే రైతాంగానికి సహాయ పడే విధంగా ప్రకటన చేయాలి. రైతులు కష్టాలలో, నష్టాలలో ఉన్నారు. వారికి ధైర్యం, స్థైర్యం చేకూరే విధంగా మాట్లాడాలని, గోరు చుట్టు మీద రోకటి పోటులా, పుండు మీద కారం చల్లే విధంగా మాట్లాడవద్దని, రైతులు రెండవ పంట వేసుకునే విధంగా సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 2005 నవంబర్ 4 వ తేదిన ఆంధ్రజ్యోతిలో రైతులు రెండవ వరి పంట వేసుకుంటే, తల్లి రొమ్ము నుండి రక్తం చిందించడమే అవుతుందని తప్ప పాలు త్రాగినట్లు కాదని అన్నారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు, మిగతా వారు రైతుల గురించి మాట్లాడిన మాటలు మాట్లాడ వద్దు. రైతులు కష్టాలలో, నష్టాలలో ఉన్నారు. వారికి ఆత్మస్థైర్యం, ధైర్యం ఇవ్వాలని గుర్తు చేస్తున్నాను. రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. పంటను దగ్ధం చేస్తున్నారు. ప్రతి రోజూ 15 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రోమ్ నగరం తగలపడి పోతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్టుగా ఉందనే సామెత నాకు గుర్తుకు వస్తున్నది. ఈ రోజు రాష్ట్రం అంతా అతలాకుతలం అయిపోతుంటే , రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుంటే, ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా, నిమ్మకు నీరెత్తిన్నట్టుగా కుంభకర్ణుడిలా నిద్ర పోతున్నది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. పంట నష్టాల గురించి పట్టించుకోవడం లేదు. సహాయక చర్యలు లేవు. ప్రత్యామ్నాయ పంట సాగు లేదు. కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం వస్తుందన్న నమ్మకం లేదు. ఆ విషయం ఈ ప్రభుత్వం చేతిలో లేదు.

అనంతపురంలో 15లక్షల పశు సంపద ఉంది, వాటికి 8 వేల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అవసరముంది. ఈ రోజు దానిలో సగం కూడా అందుబాటులో లేదని తెలియ చేస్తున్నాను. 100 కోట్ల బడ్జెట్ అని అంటున్నారు. ఉపాధి పశుగ్రాసం రు. 10 కోట్లు కూడా లేదు. 14 వేల హెక్టార్లలో పశుగ్రాసం పెంచాలన్న లక్ష్మం ఉంటే పది వేల హెక్టార్లలోనే పశుగ్రాసం పెంచుతున్నారని, అనావృష్టి పరిస్థితి కరవు వల్ల పశుగ్రాసం లేకపోవడం వల్ల మూగ జీవులు కబేళాలకు తరలింపబడుతున్నాయి. మానవతా ధృక్పధంతో ఆలోచన చేయాలని కోరుతున్నాను.

తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా నాయకుడు చంద్రబాబు నాయుడు దాదాపు 8 కేంద్రాలలో గడ్డి ఏర్పాటు చేశారు. రోజుకు 11 వేల టన్నుల గడ్డిని సరఫరా చేశారని తెలియ చేస్తున్నాను. ఈ రోజు ఉపాధి హామీ పథకం లాగానే గడ్డి పథకం చేపట్టి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను.

మ.1.00

అధ్యక్షా, 865 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. అయితే ఈ కరువు మండలాలలో ఏమి రాయితీలు ఇస్తున్నారు, రైతులకు ఏమి ప్రయోజనాలు, సౌకర్యాలు కల్పిస్తున్నారు, ఎంత నిధులు విడుదల చేస్తున్నారు, ఎప్పటిలోగా విడుదల చేస్తారు, ఏ నిర్దిష్టమైన కార్యక్రమాలు చేపడుతున్నారో మచ్చుకైనా కనబడడం లేదు. ప్రజలకు ఈ ప్రభుత్వంపై విశ్వాసం లేదు, నమ్మకం లేదు. రైతులకు సహాయం చేయాలనే ఆలోచన వీరికి రాకపోవడం చాలా దురదృష్టకరం, విచారకరం . ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ కరువు మండలాలలో ఏయే కార్యక్రమాలు చేపడతారనే విషయాన్ని చాలా చక్కగా, స్పష్టంగా సభ దృష్టికి తీసుకరావాలని కోరుతున్నాను. ఇంత వరకు మాటలు కోటలు దాటాయి, కాళ్లు మాత్రం గడప దాటలేదనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఉపాధి హామీ పథకం ... ఇది కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల హామీ పథకంగా మారిపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం రూ.8200కోట్లు ఇస్తే ఒక్క నిర్దిష్టమైన కార్యక్రమం కూడా లేదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. అనంతపురం జిల్లాలో ఒక సంవత్సరంలో దాదాపు రూ.621 కోట్లు ఖర్చు పెడితే కనీసం రూ.62కోట్ల విలువైన పథకాలు కూడా అక్కడ లేవు. నిజంగా మీకు నిజాయితీ వుంటే, చిత్తశుద్ధి వుంటే ఉపాధి హామీ పథకంపై సోషల్ ఆడిట్ నిర్వహించండి, విజిలెన్స్ విచారణ జరిపించండి. దుర్వినియోగమైన నిధులను తిరిగి రాబట్టండి. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడండి. అనంతపురం జిల్లాలో 2.5లక్షల మంది రైతులు చెన్నై, ముంబయి నగరాలకు వలస పోతున్నారు. ఊర్లకు ఊర్లే ఖాళీ అవుతున్నాయి. గ్రామాలు నిర్మానుష్యంగా తయారయ్యాయి. ఇళ్లకు తాళాలు వేశారు, కాటికి కాళ్లు జాపిన వృద్ధులు కూడా ఇళ్ల బయట ఆ మంచాల మీద కూర్చుని కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఈ ప్రభుత్వం ఏమి సహాయం చేస్తుందా అని ఎదురు చూస్తుంటే, దీనికంటె దౌర్భాగ్య పరిస్థితి ఎక్కడైనా వుందా అని అడుగుతున్నాను. జిల్లాలో 6.96 లక్షల జాబ్ కార్డులుంటే, సగటున ఐదు వేల మందికే ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్న మాట వాస్తవం కాదా? ఇప్పటికైనా మాటలు పక్కనబెట్టి చేతల రూపంలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక ఆదర్శ రైతుల వ్యవస్థ .. ఈ ఆదర్శ రైతుల ఎంపికను చూసి నిజమైన ఆదర్శ రైతులు గుండెలు బాదుకుంటున్నారు. వాళ్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారు. ఎటువంటి వారిని ఎంపిక చేశారంటే – వాళ్లకు సెంటు భూమి లేదు, చదువు అసలే రాదు, వ్యవసాయ పరిజ్ఞానం లేదు. మోటారు మెకానిక్కులు, డ్రైవర్స్, బ్లాక్ టికెట్లు అమ్ముకునే వాళ్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఆదర్శ రైతులుగా ఎంపిక చేశారు. అనంతపురం జిల్లాలో 2700 మంది, రాష్ట్ర వ్యాప్తంగా 60వేల మంది ఈ రకమైన ఆదర్శ రైతులున్నారంటే పరిస్థితి ఏవిధంగా వుందో అర్థం చేసుకోవాలి. ఇప్పటికే ఆదర్శ రైతు వ్యవస్థ భ్రష్టు పట్టిపోయింది. ఇప్పటికైనా దాన్ని సవరించి, మంచి వాళ్లను, వ్యవసాయ పరిజ్ఞానం వుండి సలహాలు ఇచ్చే వారిని ఆదర్శ రైతులుగా ఎపాయింట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం .

సభ్యులు ముత్యంరెడ్డి గారు మాట్లాడుతూ పశుక్రాంతి పథకం గురించి చెప్పారు. పశుక్రాంతి పథకం కాస్తా పశుభ్రాంతి పథకంగా మారిపోయింది. ఇదెవ్వరికీ ఉపయోగపడడం లేదనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇప్పటికైనా రైతులకు మేలు జాతి పశువులను పంపిణీ చేసి రాష్ట్రంలో పాడిపరిశ్రమను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. అలాగే అసైన్‌మెంట్ ల్యాండ్స్ .. అనంతపురం జిల్లాలో అసైన్‌మెంటు ల్యాండ్స్ వున్నాయి. పచ్చిక బయళ్లు వున్నాయి. ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నారు . వాటికి

సంబంధించి రైతులను తిప్పుకోకుండా, వాళ్ల చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు కాబట్టి దాన్ని కూడా నియంత్రించి తొందరగా అసైన్‌మెంట్ ల్యాండ్స్‌కు సంబంధించి అందరికీ పట్టాలు ఇస్తే వారికి కూడా ఇన్సూరెన్స్ వస్తుంది, ఇన్‌పుట్ సబ్సిడీ వస్తుంది, బ్యాంకు రుణాలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆవైపు మానవత్వ దృక్పథంతో ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించాలని కోరుతున్నాను.

ఇక మేఘ మథనం చూస్తే .. అనంతపురం జిల్లాలో 2004-05లో రూ. 22 కోట్లు ఖర్చు చేశారు. 2005-06లో రూ.23.69కోట్లు, 2006-07లో రూ.19 కోట్లు, 2007-08లో రూ. 27.9 కోట్లు, 2009-10లో రూ.25.40 కోట్లు, మొత్తం రూ.132.96 కోట్లు ఖర్చు చేశారు. దాదాపుగా రూ.133 కోట్లు ఖర్చు చేస్తే కనీసం 133 చినుకులు కూడా పడలేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇంత ప్రజా సొమ్ము దుర్వినియోగం అయింది కాబట్టి ఈ మేఘ మథనం మనీ మథనంగా మారిందే తప్ప కొంచెం కూడా ఉపయోగపడలేదని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఆరు నెలల్లో ఏడు సార్లు ఎరువుల ధరలు పెరిగాయి. అసలు ప్రభుత్వం ఉందా లేదా? రైతులు చస్తున్నారా లేక బతుకుతున్నారా? ఎవరు ఏమాత్రం చూస్తున్నారు? 2010 మార్చిలో బస్తా డిఏపి ధర రూ.486.26లు, 2010 ఏప్రిల్‌లో రూ.517లు, 2011 జనవరిలో రూ.559లు, 2011 సెప్టెంబరులో రూ.800లు, 2011 అక్టోబరులో అంటే దాదాపుగా రెండు నెలల్లోపే అది రూ.924లకు చేరింది. 2011 నవంబరులో రూ.956లు, ప్రస్తుతం రూ.1046లు ఉంది. అంటే దాదాపుగా ఆరు మాసాల్లో ఏడు సార్లు ఎరువుల ధరలు పెంచారంటే అసలు ఈ ప్రభుత్వం పని చేస్తోందా? వారికి రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధి వుందో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. 24సార్లు పెట్రోలు, డీజిల్, గ్యాస్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న ఈ ప్రభుత్వానికి కొనసాగే అర్హత, నైతిక హక్కు వుందా? అని ఒకసారి గుండె మీద చెయ్యి వేసుకుని ఆలోచన చేయమని కోరుతున్నాను. దేశంలో 32 జిల్లాలు దారుణంగా దెబ్బతిన్నాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తే, అందులో 16 జిల్లాలు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే వున్నాయంటే ఇది ఎంత దురదృష్టకరమైన సంఘటనో ఆలోచించాలని మీద్వారా కోరుతున్నాను. జాతీయ శ్యాంపిల్ సర్వే ప్రకారం అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులు దేశ వ్యాప్తంగా 45శాతం వుంటే, మన రాష్ట్రంలో 82శాతం మంది వున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీన్నిబట్టి చూస్తే ఈ ప్రభుత్వం ఏవిధంగా పని చేస్తోందో ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. ఇది పావలా వడ్డీ కాదు, ఇది రూపాయి పావలా దాటుతుందో లేక రెండు రూపాయలు దాటుతుందో తెలియదు. దీంట్లో చిన్న మెలిక పెట్టారు. రైతులు ఖచ్చితంగా సమయం ప్రకారం కడితేనే ఇస్తామంటున్నారు. పంటలు పండలేదు, అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, పంటలు పండితే కదా సరైన సమయంలో కట్టగలిగేది. కాబట్టి అందరికీ పావలా వడ్డీని వర్తింపజేయాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇప్పటి వరకు 40 లక్షల మంది కౌలు రైతులకు గాను 5 లక్షల మందికి కార్డులు ఇచ్చారు. ఇవి కూడా కాగితాల మీదే వున్నాయే తప్ప నిజంగా అందరికీ అందలేదు. కాబట్టి కౌలు రైతులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

విద్యుత్ కొరత - ఈ దేశంలో రైతు ప్రతి దానికీ ఇబ్బంది పడుతున్నాడు . మీరు గానీ, మేము గానీ ప్రతి ఒక్కరు కూడా విద్యుత్ కొరతతో ఇబ్బంది పడ్డవాళ్లమే. ఒక లక్ష తాత్కాలిక కనెక్షన్స్ ఇస్తామన్నారు, 50వేల ఉచిత కనెక్షన్స్ ఇస్తామన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: దయచేసి ముగించండి. మిగతా సభ్యులు కూడా మాట్లాడి వాళ్ల అభిప్రాయాలు చెప్పవలసి వుంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: ట్రాన్స్‌ఫార్మర్స్ లేవు, కేబుల్స్ లేవు, పోల్స్ లేవు. మా నాయకుని పుణ్యాన వచ్చిన సంస్కరణలను ఏమాత్రం అమలు చేయలేదు. కనీసం ఒక మెగా వాట్ విద్యుత్‌ను కూడా జనరేట్ చేయలేక పోయారు, అటు హైడల్ గానీ ఇటు థర్మల్ విద్యుత్ గానీ ఒక మెగావాట్ కూడా కొత్తగా తీసుకొచ్చిన పరిస్థితి లేదు. తాగునీటి పరిస్థితి దారుణంగా వుంది. బోర్లలో నీళ్లు లేవు. భూగర్భ జలాలు ఇంకిపోయాయి. మోటర్లు రిపేర్ కాలేదు, మోటర్లు కాలిపోతే కలెక్టర్ల ద్వారా కనీసం లక్ష రూపాయలు కూడా ఇప్పించలేని పరిస్థితిలో ప్రభుత్వం వుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెనుకబడిన అనంతపురం జిల్లాకు కనీసం రూ.5కోట్ల ఎమర్జన్సీ ఫండ్‌ను ఇవ్వాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం . వేరుశనగ పంట వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు ఇవ్వాలి. మా మంత్రివర్యులు రఘువీరారెడ్డి గారు మాట్లాడుతూ – రూ.500 ల ఇన్‌పుట్ సబ్సిడీ కాన్సెప్ట్ ప్రవేశపెట్టింది మేము, మీ సొమ్మేమి పోయింది, రూ.2500లు ఇవ్వండని అన్నారు ఆ రేట్ల ప్రకారం . ఆయన చెప్పినట్లుగా ఈ రేట్ల ప్రకారం ఎకరాకు రూ.10వేలు ఇవ్వాలి. వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.15వేలు, పండ్ల తోటలకు ఎకరాకు రూ.12500లు ఇవ్వాలి. వ్యవసాయానికి ప్రత్యేకమైన బడ్జెటును ఇవ్వాలి. ఎన్నికలలో చెప్పిన విధంగా రైతులను ఆదుకోవడానికి ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయడానికి ఏమి చేస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. 2006, అక్టోబరులో స్వామినాథన్ కమిటీ రిపోర్టు ఇచ్చింది. వాళ్లు చేసిన సిఫారసులను అమలు చేయాలి. జయతీఘోష్ కమిషన్ చేసిన సిఫారసులను కూడా అమలు చేయాలి. విదర్భ టైప్ ఆఫ్ ప్యాకేజీని ఆంధ్రప్రదేశ్ రైతులకు ఇవ్వాలి. పంజాబు, హర్యానా మాదిరిగా మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వమే పూర్తిగా ధాన్యాన్ని సేకరించాలి. రైతుల ఉత్పత్తులపై వ్యాట్ ఎత్తేయాలి. ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, డ్రిప్ ఇరిగేషన్‌లో యస్‌సి, యస్‌టి, బిసి, ఓసి ఈ విధంగా అన్ని కులాల వారికి 90 శాతం పైబడి సబ్సిడీ ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

మ. 1.10

ఈ రైతును ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యాయి. ఈ రాష్ట్రం నుండి 33 మంది ఎమ్.పి.లు, ఆరుగురు కేంద్ర మంత్రులు ఉన్నారు. జాతీయ సహాయ నిధి క్రింద రు.42,553 కోట్లు అడిగితే రు.1994 కోట్లు అంటే 4 శాతం మాత్రమే ఇచ్చారు. ప్రక్కన ఉన్న కర్ణాటక, తమిళనాడు వాళ్లు వందల కోట్లు తెచ్చుకుంటుంటే, కేంద్ర ప్రభుత్వం మన ఎమ్‌పిల మీద ఆధారపడి ఉన్నా, మన ప్రభుత్వం నిధులు తెచ్చుకోవడంలో విఫలం అయింది. ఈ ప్రభుత్వం ఎంతసేపూ పదవులు ఎలా నిలబెట్టుకోవాలా అని ఆలోచించడమే తప్ప ఈ రాష్ట్రం ఏమి అవుతుందని ఆలోచించడం లేదు. ఇక్కడ ధృతరాష్ట్ర పాలన సాగుతుంది. ఆయన, నా నూరుమంది కొడుకులు బాగుంటే చాలు ప్రజలు ఏమైనా ఫరవాలేదని అనుకునే వాడు. మేము, మా పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాగుంటే చాలు రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది మంది రైతులు ఎక్కడికి కొట్టుకుపోయినా ఫరవాలేదని ఆలోచన చేస్తున్నారు. చివరకు కోట్లాది మంది రైతులకు సంబంధించిన అతి ప్రధానమైన సున్నితమైన, కీలకమైన సమస్య. ఇది రైతులకు జీవన్మరణ సమస్య.

ఏ రైతులు మీకు పట్టం కట్టారో, ఏ రైతులు గద్దెనెక్కించారో, ఆ రైతు కష్టాల్లో, నష్టాల్లో కూరుకుపోయినపుడు వారిని ఆదుకోవలసిన కనీస బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. ఇప్పటికైనా స్పందించండి. రైతుల కోరిక నెరవేర్చండి. పట్టం కట్టిన రైతులే మీకు తగిన గుణ పాఠం చెబుతారని, తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని తెలియ చేస్తున్నాను. ఈ ప్రభుత్వం పతనం కాక తప్పదని, ఈ సందర్భంగా గుర్తు చేస్తూ రైతుల బాధను పరిష్కారం చేయడానికి ఈ ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట)ః అధ్యక్షా, కరవుపై చర్చలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. తెలంగాణా ప్రాంతంలో నిజామాబాద్ మినహా అన్ని జిల్లాల్లో నూటికి నూరు శాతం అన్నీ కరవు మండలాలుగా ప్రకటించారు. తెలంగాణాలో చాలా హృదయ విదారక పరిస్థితి నెలకొంది. ఈ మధ్య కాలంలో రాష్ట్ర స్థాయి పత్రికలు, జిల్లా పత్రికలు ఉదయమే చూడాలంటే భయం వేస్తుంది. ఏదో ఒక ప్రాంతంలో, ఏదో ఒక మండలంలో రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ప్రతి రోజూ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ పిట్టల్లాగ రాలిపోతున్నారు. ప్రభుత్వం రైతులకు ఆత్మ విశ్వాసం కల్పించాలి, వారికి ధైర్యం కల్పించాలి. ప్రభుత్వం నుండి ఇప్పటికే ఆలస్యం అయింది. కరవు మండలాలను ప్రకటించింది కాని రైతాంగాన్ని ఏ విధంగా ఆదుకుంటాము వారి పట్ల ఈ ప్రభుత్వం ఎలా అండగా నిలబడుతుందనేది చెప్పాలి.

ముఖ్యమంత్రి గారు, వ్యవసాయ శాఖా మంత్రి గారు, రెవిన్యూ శాఖా మంత్రి గారు ఇచ్చే సమాధానంలో రైతుల వెనుక ప్రభుత్వం ఉందనే భరోసా కల్పించేలా చెప్పాలి. ఈ ప్రభుత్వం రైతులను కాపాడుతుందని స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. తెలంగాణా రైతుల పరిస్థితి చాలా ఘోరంగా తయారైంది. వారికి విత్తనాలు దొరకవు. వాటి కోసం రైతులు కుస్తీ పట్టాలి. తెలంగాణాలో ఓపెన్ మార్కెట్‌లో మొదటి రోజు ఎప్పుడూ దొరికిన సందర్భాలు లేవు. వాటికోసం రాస్తారోకోలు , లాఠీ దెబ్బలు, రోజుల తరబడి భార్యాభర్తలు లైన్‌లో నిలబడితే ఒక బస్తా ఎరువు దొరుకుతుంది. ఎరువుల కోసం, కరెంటు కోసం తగాదాలాడే పరిస్థితి నెలకొంది. కొద్దోగొప్పో పండితే అది అమ్మడానికి కూడా బాధ పడవలసిన పరిస్థితి. రైతుకు ఏ ఒక్క సందర్భంలో ఎరువులు, విత్తనాలు, కరెంటు, మద్ధతు ధర సరైన సమయంలో దొరికిన పరిస్థితి లేదు. పంటలు ఎక్కడా పండ లేదు. పత్తి పంట ఎకరానికి పది క్వింటాల్స్ కావాలి. కొన్ని చోట్ల పంట మొత్తం పోయింది. కొన్ని చోట్ల రెండు, మూడు క్వింటాల్సు మాత్రమే పత్తి పండింది. దానికి కూడా మద్దతు ధర లేదు. పోయిన సంవత్సరం పత్తి పంటకు రు.6 వేలు వస్తే ఇప్పుడు క్వింటాల్‌కు రు.3,500 కంటే ఎక్కువ ఎక్కడా రావడం లేదు. 75 ఎఫ్‌సిఐ సెంటర్లను ప్రారంభిస్తామని చెప్పారు. ఇంకా ఒక్కటి కూడా ప్రారంభం కాలేదు. పండిన పంటకు మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. తెలంగాణా రైతు పట్ల వివక్ష చూపడం చాలా దురదృష్టకరము. రైతు ఏ ప్రాంతం వాడైనా ఒకే రకంగా ఆదుకోవలసిన అవసరం ఉంది. కోనసీమ ప్రాంతంలో క్రాప్ హాలిడే ప్రకటించారు. వారికి గిట్టుబాటు కావడం లేదని అలా ప్రకటన చేశారు. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. వారికి కొద్దోగొప్పో ఇచ్చారు. మాకు అది కూడా లేదు. అది కోనసీమ రైతులకు సరిపోతుందని అనుకోవడం లేదు. ఆ మాత్రం కూడా తెలంగాణా వారికి ఇవ్వలేదు. ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు 50 శాతం ఎరువులు అందచేయడానికి నిర్ణయం తీసుకుంది. దానికోసం రు.10కోట్లు కేటాయించింది. విత్తనాలు 75 శాతం సబ్సిడీతో ఇవ్వడానికి రు.4.3కోట్లు ఈ ప్రభుత్వం కేటాయించింది. కోనసీమలో క్రాప్ హాలిడే ప్రకటించడం వల్ల , వారు ఒక్క రూపాయి పెట్టుబడి పెట్టకుండా నష్టం జరగగానే వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. తెలంగాణా రైతు పెట్టుబడి పెట్టాడు. విత్తనాలు రు.900లకు దొరకక పోతే రు.1500 లు పెట్టి కొంటున్నారు, లాఠీ దెబ్బలు తిని ఎరువులు తెచ్చి,

అప్పు చేసి ఎరువులు వేస్తున్నాడు. ఆ విధంగా వారు నాట్లు వేసి, కలుపు తీసి, దుక్కి దున్ని పెట్టుబడి పెట్టాడు. ఎండా, వానల్లో కష్టం చేసినా, కోనసీమ రైతుకు ఇచ్చిన విధంగా తెలంగాణా రైతుకు సబ్సిడీ ఎందుకు ఇవ్వడం లేదని అడుగుతున్నాను. తెలంగాణా రైతుకు ఇక్కడ కాలువలు లేవు. బోర్లు వేసుకోవాలి, మోటర్లు పెట్టుకోవాలి. రు.20లు కరెంటు బిల్లు కట్టాలి. మోటరు కాలిపోతే రిపెయిర్ చేయించు కోవాలి. ఎంతో కష్టపడి పంట పండిస్తే పెట్టిన పెట్టుబడి కూడా రాక హృదయ విదారక పరిస్థితిలో తెలంగాణా రైతు ఉన్నాడు. తెలంగాణాలో ఏ రైతును కదిలించినా వారి కంటకన్నీరు వస్తుంది. ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేడు. వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం చిన్నచూపు చూడడం చాలా దురదృష్టకరము. తెలంగాణా రైతుల గురించి తెలంగాణా మంత్రులు క్యాబినెట్‌లో మాట్లాడక పోవడం చాలా దురదృష్టకరము. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారితో మాట్లాడండి. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురండి. 50 శాతం సబ్సిడీతో ఎరువులు కోనసీమ రైతులకు ఇచ్చిన విధంగా , తెలంగాణా రైతులకు ఇవ్వాలని కోరుతున్నాము.

ఈ సంవత్సరం పొటాష్ అనేది తెలంగాణాలో ఎక్కడా దొరకలేదు. పూత, కాతల సమయంలో పొటాష్ వేయాలి. ఈ రాష్ట్రానికి 3.25 లక్షల టన్నులు కావాలని కేంద్రాన్ని అడిగితే, 81వేల టన్నులు మాత్రమే కేంద్రం సరఫరా చేసింది. తెలంగాణాలో పంటలు కొంతమంది వేయడం జరిగింది. ఆ తరువాత కోస్త ఆంధ్రలో కాలువల క్రింద సాగయ్యే దగ్గర 20 నుండి 30 రోజుల ఆలస్యంగా పంటలు వేయడం జరుగుతుంది. ప్రతిసారీ ఏది కావాలన్నా మేము ధర్నాలు చేసి ఆందోళనలు చేసి రోడ్డెక్కిన తరువాత ఇస్తారు. సీమాంధ్ర వాళ్లు పంట వేసే సమాయానికి కరక్టుగా అందుతాయి. మా పంటలు ఎండిపోతాయి. రాయలసీమ ఆల్కైల్స్ అండ్ కెమికల్స్, ఆంధ్ర షుగర్స్‌కు, ప్రయివేటు రంగాలకు పొటాష్ దొరికింది కాని రైతులకు దొరకడం లేదు. వ్యవసాయ శాఖ కమీషనర్ కూడా దానికి సంబంధించి ఆ కంపెనీల మీద ఎందుకు చర్య తీసుకోకూడదని లేఖ వ్రాశారు. పొటాష్ దొరకాలంటే వ్యవసాయ శాఖ కమీషనర్ యొక్క పర్మిషన్‌తో సరఫరా చేయాలి. కంపెనీలకు పొటాష్ ఎలా దొరుకుతుందని ఆయన లేఖ వ్రాశారు.

మ.1.20

రైతులకు ఎంత మొత్తం ఎరువులు కావాలో, వాటిలో పొటాష్ ఎంత కావాలో అవగాహన లేదు. మన రాష్ట్ర రైతులకు 3.25 లక్షల మెట్రిక్ టన్నులు అవసరముంటే, మనకు వచ్చినది 85 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. ఆ విధంగా వచ్చినవి కూడా ప్రైవేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లాయి, వ్యాపారసంస్థలు పొందాయి తప్ప రైతులకు మాత్రం పొటాష్ దొరకలేదు. ప్రభుత్వ పని తీరు ఎలా ఉందో, వ్యవసాయ శాఖ పరిస్థితి ఎలా ఉందో కమీషనర్ గారి నోటీసులో తెలుస్తుంది. నేను స్వయంగా చెప్పడం లేదు. ప్రభుత్వ పనితీరుకు ఇదొక ఉదాహరణ. ఈ కంపెనీల మీద ఏ రకమైన చర్యలు తీసుకొన్నారు. వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతమయ్యే అవకాశముండదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు దయచేసి ఒక్క నిమిషం వినాలి.

ఇందిర జలప్రభ కార్యక్రమం గురించి చాలా గొప్పగా చెబుతున్నారు. కానీ తెలంగాణ ప్రాంతంలో అదెక్కడా కూడా సక్సెస్ అయ్యే పరిస్థితి లేదు. కారణమేమంటే, ఈ రోజు పదెకరాలకు బోర్, మోటార్ ఇస్తామంటున్నారు. తెలంగాణ ప్రాంతంలో 400 అడుగులు వేసినా బోరులో నీరు పడడం లేదు. బోరులో నీరు పడినా రెండు, మూడెకరాలకు మించి ఎక్కువ సాగయ్యే పరిస్థితి లేదు. అది కూడా డ్రిప్ ఇరిగేషన్‌లో

మాత్రమే రెండు మూడెకరాలకు అందుతుంది. లేకపోతే అర ఎకరం, ఎకరం కూడా సాగు కాదు. తెలంగాణ రైతులకు మీరు న్యాయం చేయాలంటే తెలంగాణ ప్రాంతంలో ఇందిర జలప్రభ జయప్రదం కావాలంటే పదెకరాలతో సాధ్యం కాదు. తెలంగాణలో ప్రతి రెండు, మూడెకరాలకు బోర్, మోటార్ ఇచ్చినపుడే దళిత, గిరిజన, బడుగు, బలహీన రైతులకు పథకం ఉపయోగ పడుతుంది తప్ప మీరు చెప్పుకుంటున్నట్లు పత్రికలో, టీవీల్లో ప్రకటనలకు మాత్రమే బాగుంటుంది. తెలంగాణలో పదెకరాలకు బోర్, మోటార్ సాగయ్యే అవకాశం లేదు. ఇందిర జలప్రభ తెలంగాణ ప్రాంతంలో సక్సెస్ కావాలంటే తెలంగాణలోని రైతులకు రెండు, మూడు ఎకరాలకు బోర్, మోటార్ ఇవ్వాలి. అపుడే కొద్దో గొప్పో ఉపయోగపడుతుంది.

కరవు విషయంలో ప్రభుత్వానికి మేం సూటిగా నాలుగైదు డిమాండ్లు పెట్టదలచుకున్నాను. చెరకు పంట విషయానికి వస్తే, రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో గత రెండు మూడు సంవత్సరాల నుంచి సాగు విస్తీర్ణం సగానికి తగ్గింది. చెరకుకు మద్దతు ధర ఎక్కడా కూడా రావడం లేదు. చెరకు టన్నుకు కేవలం 2200 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఆ విధంగా ఇస్తే రైతుకు కనీసం సాగు ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదు. రాష్ట్రంలోని చక్కెర కర్మాగారాలు మూతపడే పరిస్థితి ఉంది. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే మన పొరుగునున్న కర్ణాటక, మహారాష్ట్ర లోని రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి టన్నుకు రూ.300/- సబ్సిడీని భరిస్తున్నాయి. అక్కడ ప్రభుత్వం టన్నుకు రూ.300/- భరిస్తూ రైతుకు టన్నుకు రూ.2500/- ఇస్తున్నది. గౌరవ చక్కెర శాఖ మంత్రి గారు మా జిల్లా నుంచే ఉన్నారు. చెరకు టన్నుకు మద్దతు ధర రూ.2300/- చాలా తక్కువని, అది సరిపోదని వారే స్వయంగా ప్రకటన కూడా చేశారు. కానీ మద్దతు ధర పెంచడానికి చర్యలు మాత్రం తీసుకోలేదు. రైతులకు కావలసినది చర్యలు కానీ మాటలు కాదు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలు ఇస్తున్నట్లుగా మన రాష్ట్రం కూడా ముందుకు వచ్చి రూ.300లను సబ్సిడీ రూపంలో ఇవ్వడం ద్వారా కొంతవరకైనా వారిని ఆదుకొన్నట్లవుతుంది కావున వారిని ఆదుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా తెలంగాణ రైతులు చాలా కష్టాలలో ఉన్నారు. పెట్టిన పెట్టుబడి తిరిగి రాక నష్టపోతున్నారు. వారిని ఆదుకోవాలంటే కనీసం ఎకరానికి రూ.10,000/-లు ఇన్‌పుట్ సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.

రెండోది, నష్టపోయిన రైతుల ఎన్యుమరేషన్‌లో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం ఆదర్శ రైతులు పంపుతున్న నివేదికల్లో ఎన్నో అవకతవకలున్నాయి. ఆదర్శ రైతులు రాజకీయ రంగు పులుముకొన్నారు. ఆదర్శ రైతులు గ్రామాలలో ఉండడం లేదు. హైదరాబాద్‌లో ఉంటారు, లేదో ఎక్కడో ఆటో నడుపుకుంటున్నవారిని ఆదర్శ రైతులుగా అపాయింట్ చేశారు. అధికారులు ఏమి రాస్తారో తెలియదు. వారు రాసిన రిపోర్టుల ఆధారంగా ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేస్తున్నారు. దాంట్లో వాస్తవంగా పంట నష్టపోయిన రైతులు నష్టపోతున్నారు. చాలా జాగ్రత్తగా రెవిన్యూ అధికారులు, ఆదర్శ రైతులు కలిసి క్రాస్ చెక్ చేసి ప్రతి రైతుకు తగు విధంగా ఇన్‌పుట్ సబ్సిడీ అందే విధంగా చూడాలి. ఎవరైనా రైతు రైతే. చిన్న సన్నకారు రైతులే కాకుండా మధ్య తరగతి రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఆ విధంగా వ్యవసాయాన్ని ఆదుకోవాల్సిన అవసరముంది. విస్తీర్ణం, దిగుబడిలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను. ఈ రోజు పశువుల పరిస్థితి, మూగ జీవాల పరిస్థితి దయనీయంగా ఉంది.

మ.1.30

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః హరీశ్ రావు గారూ, మీరు కంక్లూడ్ చేయాలి. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడవలసిన వారున్నారు.

శ్రీ టి.హరీశ్ రావుః అధ్యక్షా, నేను కేవలం రైతులకు సంబంధించి సూచనలు చేస్తూ డిమాండ్ చేస్తున్నాను. రైతులను ఆదుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడవలసిన వారున్నారు. సమయం అందరికీ ఇవ్వాలి కాబట్టి త్వరగా ముగించండి.

శ్రీ టి.హరీశ్ రావుః అధ్యక్షా, పశు సంవర్థక శాఖ గురించి చెప్పాలంటే రాష్ట్రంలోని పశువుల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశుగ్రాసం పెంచుకుంటే ఎకరాకు సంవత్సరానికి రూ.25 వేల చొప్పున మూడు సంవత్సరాలకు రూ.75 వేలు ఇస్తామని ఉత్తర్వులు ఇచ్చారు. చాలా మంచి పథకమని మేం కూడా పెద్ద ఎత్తున గ్రౌండ్ చేశాం. ఇపుడు దానిని ఎకరానికి సంవత్సరానికి పది వేలకు కుదించారు. నిజంగా మూగ జీవాలు కబేళాలకు తరలిపోకుండా ఉండాలంటే, పంటలు ఎండిపోయినా ఒకటి రెండు పాడి పశువులు ఉంటే రైతులు బతకాలంటే వారి పాడి పశువులకు అవసరమైన పశుగ్రాసం కొరకు విత్తనాలు సరఫరా చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశుగ్రాసం పెంపకం కోసం ఇంతకు ముందున్నట్లుగా ఎకరాకు రూ.25 వేల ఎకరాకు రూ.25 వేలు ఉన్న దానిని పునరుద్ధరించాలి, అపుడే కొంచెం రైతులు బతికే పరిస్థితి ఉంటుంది. ఉన్న పశువుల కూడా కబేళాలకు వెళ్లే పరిస్థితిని మార్చాలి. ఆ పథకం కింద ముందు ఉన్న మొత్తాన్ని ఎందుకు తగ్గించారో రెవ్యూ చేసి మరలా పునరుద్ధరించి పశుగ్రాసం పెంపకాన్ని ప్రోత్సహించేందుకు తిరిగి ఎకరాకు రూ.25,000/- లు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

గ్రామాల నుంచి పేదలు పట్టణాలకు, నగరాలకు ఎక్కువగా వలసలు పోతున్నారు. వలసలు పెరగడం ద్వారా రెండు, మూడు సమస్యలు వస్తాయి. వలసపోయిన వారి పిల్లలు పాఠశాలల నుంచి డ్రాపవుట్స్ అవుతున్నారు. మేం పాదయాత్రలో వల్లభాపూర్ తండా, చేగుంట గ్రామంలోని ఒక ఎస్టీ కాలనీలో రాత్రి పండుకున్నాం. అక్కడి ప్రజలతో మాట్లాడినపుడు వారికి మట్టి పని కూడా దొరకడం లేదని, గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనులు ఇవ్వకపోవడంతో పిల్లలను తీసుకొని చెరకు కొట్టడానికి కర్ణాటక, మహారాష్ట్రలకు వెళుతున్నామని చెప్పారు. అటువంటి పరిస్థితుల్లో పాఠశాలలను పిల్లలు మానివేస్తున్నారు. పిల్లలకు చదువు కూడా ముఖ్యం కనుక ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలుచేయడంతో బాటు ఆ పథకం కింద పని దినాలను 200కు పెంచాలని కోరుతున్నాను. వారికి చెల్లిస్తున్న కూలి కూడా సరిపోవడం లేదు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయి. చింతపండు ధర కిలో రూ.120/-లు, చక్కెర రూ.32/-లు ఉంది. ధరలు పెరుగుతున్నాయి కాబట్టి ఈ విధంగా ఇస్తున్న కూలీ ఏమాత్రం సరిపోవడం లేదు. ఉపాధి హామీ పథకం కింద రోజు కూలీని రూ.200/- కు పెంచాలని పని దినాలను కూడా పెంచాలని కోరుతున్నాను. ముఖ్యంగా కరవు పరిస్థితుల్లో పని దొరుకుతుందంటే ఉపాధి హామీ పథకం తప్ప ఇంకొకటి కాదు. చెరువులు, కుంటలు మరమ్మత్తులు చేపట్టండి, ఛానల్స్ క్లియర్ చేయండి. గ్రామాలలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని డిమాండ్ చేస్తున్నాను.

గ్రామాల్లో మంచినీటి సరఫరా విషయమై సమస్యల్ని మీరు కూడా మీ నియోజకవర్గంలో ఎదుర్కొని ఉంటారు. శాసన సభ్యులు గ్రామాలకు వెళ్లినపుడు బోర్ పాడైపోయిందని, కొత్త బోరు కావాలని కోరుతుంటారు. కొత్త బోరు వేయడానికి వీలు లేదు, తాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయండని చెబుతారు. తాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడానికి గ్రామాలలో ట్యాంకర్లు అందుబాటులో ఉండవు. అవసరమైతే, ఎక్కడో దూరంగా ఉన్న ఇంకొక బోరు నుంచి జనావాసాలకు పైప్‌లైన్ ద్వారా నీరు అందించే విధంగా డి.ఆర్.పి కు కొన్ని సవరణలు చేసి కొత్త చోట బోర్లు వేయడానికి, పైప్‌లైన్లు వేయడానికి మార్గదర్శకాలను సవరించి కరవు పరిస్థితుల దృష్ట్యా మంజూరు చేసే అవకాశం కల్పించండి. దానిని సరిచేయమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

కరెంట్ విషయంలో చాలా తీవ్రమైన పరిస్థితి ఉంది. కరెంట్ కోత వలన, లోవోల్టేజి సమస్య వలన ఎక్కడా కూడా ఎకరం, అర ఎకరం కూడా నీరు పారడంలేదు. లోవోల్టేజి సమస్య నివారణ కోసం అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను తెలంగాణ లోని ఒక్కొక్క జిల్లాకు వెయ్యి చొప్పున కేటాయించాలి. ఎలక్ట్రిసిటీ, ఏఈ, డీఈలను అడిగినపుడు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లకు నిధులు లేవని చెబుతున్నారు. అవసరమైన బడ్జెట్‌ను కేటాయించి లోవోల్టేజి నివారించేందుకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను అందజేయాలని డిమాండ్ చేస్తున్నాను. కరెంట్ విషయంలో సకల జనుల సమ్మె జరిగినపుడు కరెంట్ ఉద్యోగులు సమ్మె చేశారు కాబట్టి కరెంట్ లేదన్నారు. ఇపుడు ఏమి సమస్య లేదు కదా, కరెంట్ కోతలు ఎందుకు విధిస్తున్నారు, కరెంట్ నిరంతరంగా ఎందుకు సరఫరా చేయడం లేదు? అపుడు సమ్మె పేరు చెప్పి తప్పించుకున్నారు. ఇపుడు ఆ సమస్య లేదు కదా. గ్రామాలలో పొద్దున కరెంట్ పోతే ఎపుడు వస్తుందో తెలియదు. మున్సిపాలిటీలలో ఆరు గంటలు, హైదరాబాద్ నగరంలో నాలుగు గంటలు కోత ఉంది. తెలంగాణ ఉద్యోగులు, ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారు. ఈ రోజు ఉన్న కరెంట్ కోతలకు ప్రభుత్వం ఇచ్చే సమాధానమేమిటని అడుగుతున్నాను. ఇపుడు కరెంట్ ఎందుకు కట్ అవుతున్నది? సమ్మె పేరు చెప్పి ప్రజల మధ్య చిచ్చు పెట్టడం కాదు. నాగార్జునసాగర్, శ్రీశైలంలలో హైడల్ పవర్ జనరేషన్ చేసినట్లయితే ప్రతి రోజు 42 వేల మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నప్పుడు సమ్మె కాలంలో ప్రభుత్వం 25 వేల మిలియన్ యూనిట్లు మాత్రమే చేయాలని, ఆయా ప్రాజెక్టుల ఆయకట్టు కింద రెండవ, మూడవ పంటలకు నీరు ఇచ్చేందుకు దృష్టిలో పెట్టుకొని ఆ నీటిని కాపాడే ప్రయత్నం చేసింది. రైతాంగానికి చెప్పిన విధంగా కనీసం ఏడు గంటలు కరెంట్ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.మధుసూదన్ : అధ్యక్షా, నిరంతరం కరవుతో అల్లాడుతున్న జిల్లా నుంచి వచ్చిన మాకు ఈ రోజు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈ రోజు కొన్ని పార్టీల పరిస్థితి చూస్తే వారు కళ్లున్న కబోదిలాగా, మంచి చూడకు, మంచి వినకు, మంచి చెప్పకు అనే విధంగా ముఖ్యంగా మన తెలుగుదేశం పార్టీ సభ్యులు రావుల చంద్రశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ ప్రస్తావించిన విషయాలు అలా ఉన్నాయి. అంతే కాకుండా, ఎపుడైతే వారు కూడా బాధ్యత తీసుకోవలసి వస్తుందో, ఆనాడు వారు వారి వారి బాధ్యతల నుంచి తప్పించుకొని, రైతాంగాన్ని కష్టపెట్టి, మొసలి కన్నీరు కారుస్తున్నారు. వారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ విధంగా రైతులను పట్టించుకొన్నారో, వారు ఈ రోజు బలపం కట్టుకొని రాష్ట్రంలో తిరుగుతూ రైతుకు మేలు చేయాలని పచ్చ కండువాపై మరొక ఆకుపచ్చ కండువా వేసుకొని తిరుగుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు సకల జనుల సమ్మె సందర్భంగా అనేక మార్లు

ఉద్యోగులకు, ఉద్యమకారులకు విజ్ఞప్తి చేశారు. 15 రోజులు సమ్మె వాయిదా వేసుకొంటే రాష్ట్ర రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ ఇవ్వగలుగుతామని, పంటలను రక్షించగలుగుతామని అన్నప్పుడు అక్కడ కూర్చున్న మిత్రులు ముందుకు రాకుండా జరగాల్సిన నష్టమంతా జరిగిన తరవాత ప్రభుత్వం చేసిందని చెప్పి, దొంగే దొంగతనం చేసి బయటకు వచ్చి దొంగ, దొంగ అని అరచినట్లుగా తీసుకొచ్చారు. అంతే కాదు, ఈ రాష్ట్రంలో కరవు విలయతాండవం చేస్తున్నది. దేశంలో 32 కరవు జిల్లాలుంటే అందులో మన రాష్ట్రంలోని 16 జిల్లాలున్నాయి. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో అయిదారు సంవత్సరాలకు ఒక సారి గాని వర్షాలు కురిసి పంట రాదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ రోజు రైతాంగానికి మనం అన్ని రకాలుగా చేయూతనిచ్చే బదులు రైతాంగాన్ని ఇబ్బంది పెట్టే పరిస్థితి కనిపిస్తుంది. గతంలో రైతులు అప్పుల ఊబిలో ఉన్నారని తరచూ చెప్పుకుంటున్నాం. 2004 వరకు వారు అధికారంలో ఉన్న కాలంలో ఏడు వేల కోట్ల రూపాయలు రైతాంగానికి అప్పుగా ఇవ్వగలిగితే ఈ రోజు 31 వేల కోట్ల రూపాయలు పంట రుణాలుగా ఇస్తున్నాం. అంతే కాకుండా, ఏ సంవత్సరమైనా 2004 వరకు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో 134 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయితే, 2004 తరవాత ఏడు సంవత్సరాలలో అయిదు సంవత్సరాలలో 200 లక్షల మెట్రిక్ టన్నులు ఆహారధాన్యాల ఉత్పత్తి సాధించడం జరిగింది. గతంలో అనగా 2004కు ముందు దాదాపు తొమ్మిది సంవత్సరాలలో ఏడు సంవత్సరాలు కరవు వచ్చి, ఒక సంవత్సరం వరదలు వచ్చినపుడు కూడా రైతాంగం మాకు వడ్డీ మాఫీ వద్దు, వాయిదా వేయండని మీ ప్రభుత్వాన్ని అడిగినపుడు కూడా ఏమాత్రం పట్టించుకోకుండా ఆ రోజులు బ్యాంకులన్నీ రైతాంగం పంపుసెట్లు తీసుకొచ్చి లోపల వేసినపుడు, మెడలో పుస్తెలు అమ్మి విడిపించుకున్న రోజులున్నాయి. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ముఖ్యమంత్రి గారు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా లక్ష రూపాయల వరకు పంట రుణాలపై వడ్డీ మాఫీ చేసిన ఘనత మాదని గుర్తు చేస్తున్నాను. అంతేకాకుండా, ఈ రోజు బి.టి కాటన్ విషయంలో ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో గతంలో కేవలం రూ.1500/-లు ఉంటే ఇపుడు హెక్టారుకు ఆరు వేల రూపాయలకు పెంచడం జరిగింది. బిటి కాటన్‌కు 2004కు ముందు రూ.1850/- ఉంటే దానిని మా ప్రభుత్వం వచ్చిన తరువాత 930 రూ.లకు అంటే రూ.750/-ల నుంచి రూ.930/-లకు తీసుకురావడం జరిగింది. 2004కు ముందు మన రాష్ట్ర జిడిపి 2.3 శాతం ఉంటే ఈ రోజు ఆరు శాతం ఉంది. నేషనల్ యావరేజ్ 3.9 శాతం ఉందని గమనించాలి. ఈ రోజు మనమందరం ఉచిత కరెంట్ గురించి మాట్లాడుతున్నాం. ఆనాడు కరెంట్ తీగల మీద బట్టలు వేసుకొనే పరిస్థితి వస్తుందని వారు చెప్పారు.

(అంతరాయం)

కానీ, గత ఏడు సంవత్సరాలుగా ఉచిత కరెంటు ఇస్తున్నాం. ఉచిత కరెంట్ ఇస్తున్న సంస్థలన్నీ అప్పులు పెరిగిపోయి బకాయిలు పెరిగిపోయాయని చెప్పారు. మా పార్టీ తరఫున ప్రభుత్వానికి గానీ, అధికారులకు మేం ఇచ్చే సూచన ఏమిటంటే, దాదాపు 8 వేల మెగావాట్ల పవర్ జనరేషన్ స్టేట్ ఓన్డ్‌గా ఉంది. అంత విద్యుత్ జనరేట్ చేసిన తరవాత, చిన్న పరిశ్రమలకు, కాటేజ్ పరిశ్రమలకు, మేజర్ పరిశ్రమలకు కామన్ పూల్ ఉంది అదే కాస్ట్‌కు పవర్ ఇచ్చామంటే వారికి నాణ్యమైన విద్యుత్ ఇస్తూ హైడల్ పవర్ ఎంత విద్యుదుత్పత్తి అవుతుందో ఆ విద్యుత్‌ను రైతాంగానికి ఉచితంగా ఇవ్వడానికి, వారిపై ఏ మాత్రం అదనపు భారం పడకుండా మంచి అవకాశంగా ఉంటుంది కాబట్టి పరిశీలించాలని మా తరపున ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. మీ ప్రభుత్వ కాలంలో హార్స్‌పవర్‌కు రూ.350 చొప్పున బిల్లు చెల్లించకపోతే మోటార్లు తీసుకెళ్లిన సందర్భాలు గ్రామాల్లో ఉన్నాయి. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత దాదాపు రూ.1600/- కోట్లు మాఫీ చేసి ఉచిత విద్యుత్

ప్రవేశపెట్టి రైతాంగానికి అన్ని రకాల చేయూత నిస్తుందని చేసి చూపించారు. మంచి మాట చూడకు, మంచి మాట వినకు, మంచి చెప్పకు అనే భావనలో వారున్నారు కాబట్టి వారికి ఇవన్నీ కనిపించే పరిస్థితి. ఆ రోజు అనగా 2004కు ముందు మన రాష్ట్రంలో 12 లక్షల పంపుసెట్లు ఉంటే ప్రస్తుతం 35 లక్షల పంపుసెట్లు ఉన్నాయి, వాటికి ఉచిత కరెంటు ఇస్తున్నాం. ఆనాడు మైక్రో ఇరిగేషన్‌కు దాదాపు 50 శాతం సబ్సిడీ వారి పాలనా కాలంలో లక్ష రూపాయల వరకు ఇస్తే ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరవాత ఈ ఏడు సంవత్సరాలలో తొంబై శాతం, నూరు శాతం సబ్సిడీతో ఇవ్వడం జరిగింది. ఇందిర జలప్రభ కింద ఎస్సీ, ఎస్టీ రైతాంగానికి బోర్లతో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తున్నాం. గతంలో హార్టీకల్చర్‌కు 50 శాతం సబ్సిడీతో డెవలప్ చేస్తే, ప్రస్తుతం మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత అందించిన సబ్సిడీ వల్ల గతంలో జిడిపిలో మా జిల్లా 23 వ స్థానంలో ఉంటే ప్రస్తుతం 5వ స్థానానికి తీసుకురాగలిగామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. క్రాప్ ఇన్సూరెన్స్ విషయానికొస్తే, చాలా మంది చాలా రకాలుగా చెప్పారు. వారిని ఇన్సూరెన్స్ రావడం లేదని చెప్పారు. వారి పాలనా కాలంలో 9 సంవత్సరాలలో పంటల బీమా పథకం కింద 599 కోట్ల రూపాయలు వస్తే, గత ఆరు సంవత్సరాలలో 3500 కోట్ల రూపాయలు బీమా కింద రావడం జరిగింది. అంతే కాకుండా న్యాచురల్ కలామిటీస్ వచ్చినపుడు అక్కడ ఎవరో చెప్పారు. అనాడు కేంద్రంలో ప్రభుత్వాలను, ప్రధాన మంత్రులను మార్చగలిగిన రోజుల్లో కేవలం వారు కేంద్రం నుంచి తెచ్చినది 2691 కోట్ల రూపాయలు మాత్రమే. తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎనిమిది సంవత్సరాలు దుర్భిక్షమైన కరవు ఉన్నపుడు కేవలం 2691 కోట్ల రూపాయలు తీసుకురాగలిగితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు సంవత్సరాలలో అయిదు సంవత్సరాలు అలాంటి నష్టాలు వచ్చినపుడు 6527 కోట్ల రూపాయలు తీసుకురావడం ఈ ప్రభుత్వం ఘనతని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మ.1.40

అధ్యక్షా, అనంతపురం జిల్లా విషయానికొస్తే ఉపాధి హామీ పథకం ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. గతంలో కరువు వచ్చినప్పుడు ప్రజానీకానికి ఉన్న పరిస్థితులు, ఈ రోజు కరువు వచ్చినప్పుడు ప్రజానీకానికి ఉన్న చేయూతను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. ఆనాడు గంజి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. పారిశ్రామిక వేత్తలు, డబ్బున్న వాళ్లు గంజి కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదని అందరూ గుర్తించాలి. ఈనాడు కరువు వచ్చినప్పుడు గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకం ద్వారా చేయూత నివ్వడం జరుగుతున్నది. మంత్రులు గ్రామాలు తిరగడం లేదని వారంటున్నారు. ప్రతి మంత్రీ గ్రామాలు తిరుగుతున్నారు. పవర్ మినిస్టర్ లేరని వారంటున్నారు. కానీ ఆనాటి ప్రభుత్వంలో పవర్ మినిస్టర్ ఎందుకున్నారంటే కేవలం పవర్ రేట్లు పెంచడానికే. అంతే గాకుండా ఎక్కడెక్కడ రైతులు డబ్బులు కట్టలేదో ఆ రైతులను బంధించి వారి నుంచి డబ్బులు వసూలు చేయడమే ఆనాటి పవర్ మంత్రి ఉద్దేశం తప్ప వేరే ఏమీ లేదు. రైతులు ఒకవేళ ఆత్మహత్య చేసుకుంటే తిన్నది అరగక చనిపోతున్నారు అని చెప్పిన ఆనాటి పాలకులు ఈ రోజు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటే లక్షా యాభై వేల రూపాయలను ప్రభుత్వం భరించి వారి అప్పులకు లేదా వారు కోలుకుని తిరిగి వ్యవసాయం చేసుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

ఈ రోజు క్రాప్ హాలిడే గురించి మాట్లాడుతున్నారు. అవును, ఈ రోజు రైతాంగానికి మరలా సమస్యలు వచ్చాయి. కాదనడం లేదు. కానీ ఈ ప్రభుత్వం తీసుకోవలసిన అన్ని చర్యలను తీసుకుంటున్నది. గత ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం క్రాప్ హాలిడే ప్రకటించింది. కానీ ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఉన్న క్రాప్ హాలిడేను ప్రభుత్వం ఎఫెక్టివ్‌గా డీల్ చేస్తుందనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీకి ఈ దేశంలోనే ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. అలాంటి తమిళనాడు యూనివర్సిటీని కూడా కించపరచే విధంగా పెద్దలు రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడారు. మనం అందరం సంతోషించవలసిన అంశం ఏమిటంటే మన మధ్యలో ఉన్న సభ్యులు, ఒక మంత్రి గారికి ఈ రోజు డాక్టరేట్ ప్రదానం చేస్తే దాన్ని అభినందించాల్సింది పోయి, ఈ రోజు ఆయన రైతాంగానికి చేసిన సేవకు వారు గుర్తించి డాక్టరేట్ ఇస్తే దాన్ని కూడా కించ పరచే విధంగా ఉన్నారంటే తెలుగు దేశం పార్టీకి గానీ, తెలుగు దేశం ప్రభుత్వానికి గానీ, తెలుగు దేశం పాలకులకు గానీ రైతాంగం అన్నా, అగ్రికల్చర్ యూనివర్సిటీలు అన్నా, డాక్టర్లన్నా, సమాజం అన్నా వారికి ఎంత హీన స్థితి ఉందో నిన్న రావుల చంద్రశేఖర్ రెడ్డి గారి మాటల్లో మనకు స్పష్టంగా అర్థమైంది.

డాక్టరేట్ ఇచ్చారంటే డాక్టర్లు చంపుతారు కాబట్టి, ఆయన రైతులను చంపారు కాబట్టి డాక్టరే ట్ ఇచ్చారని చెప్పడం వారికి సిగ్గుచేటు. డాక్టర్ ప్రాణాలను పోస్తాడు అనే విషయాన్ని వాళ్లు మరచి పోయారనే విషయం అర్థమవుతున్నది. దీన్ని నేను పూర్తిగా ఖండిస్తున్నాను. రైతాంగానికి ఎన్నో రకాలుగా మేలు చేసిన తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీని కూడా కించపరచే విధంగా చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడటం, దానికి తెలుగుదేశం పార్టీ సభ్యులు సమర్థించటం వారి యొక్క నిరంకుశ విధానాలకు పరాకాష్ట అనే విషయాన్ని మీకు సవినయంగా మనవి చేసుకుంటున్నాను. అధ్యక్షా, వాస్తవంగా ఈ రోజు గత 30 సంవత్సరాలుగా లేని అత్యల్ప వర్షపాతం నమోదైంది. దీని నుంచి బయట పడటానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. NREGS పథకాన్ని రైతాంగానికి కూడా లింకప్ చేయాలని, రైతాంగాన్ని, ప్రజలను కరువు నుంచి బయట పడేయడానికి, ఏదో ఒక రకంగా వారికి చేయూతనిచ్చి అన్ని సమస్యలు తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, ఇవాళ అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధిగా ఉంటూ అనంతపురం జిల్లాలో ఉన్న కరువు గురించో, మా రైతుల కన్నీళ్ల గురించో, కష్టాల గురించో మాట్లాడతారని అనుకుంటే ఒక్క మాట కూడా మాట్లాడకుండా అరగంట సేపు మమ్మల్ని తిట్టడానికి ఉపయోగించుకున్నారు. అది వారి విజ్ఞతకు వదిలేస్తున్నాను. దాన్ని గురించి నేను మాట్లాడటం లేదు. అనంతపురం జిల్లాకు చెందిన రెవెన్యూ శాఖా మంత్రి గారు రెండున్నర సంవత్సరాల క్రితం రావలసిన ఇన్‌పుట్ సబ్సిడీ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపిణీ అయినా సొంత జిల్లాలో ఇంత వరకూ పంపిణీ చేయలేదు. అది కూడా గొప్పగా చెప్పుకునే పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ వచ్చింది. వీళ్లు తెలుగు దేశం పార్టీ గురించి, రైతుల గురించి మాట్లాడుతున్నారు. అక్కడ కరువుతో కడుపు మండుతున్న రైతులు, కేంద్ర మంత్రులను గూబ గుయ్‌మనిపించారు. రేపు రాష్ట్ర మంత్రులను, ఇట్లాగే మాట్లాడితే శాసన సభ్యులను కూడా గూబ గుయ్‌మనిపిస్తారు. రఘువీరా రెడ్డి గారికి డాక్టరేట్ వచ్చింది. సంతోషం. ఇచ్చింది పొరుగు రాష్ట్రం. ఈ రాష్ట్రం వాళ్లు ఇవ్వలేదు ఎందుకంటే వారికి నిజాలు తెలుసు. ఇక్కడ రైతులు ఎంత మంది చచ్చిపోయారు, ఎవరి పాలనలో రైతులు సుఖంగా ఉన్నారని తెలుసు. రోశయ్య గారు తమిళనాడుకు వెళ్లిన తరువాత అక్కడ వీరు చేసిన సేవలకు గుర్తింపు రావడమంటే చాలా గొప్ప విషయం. ఈ రాష్ట్రంలో రఘువీరారెడ్డి గారు వ్యవసాయానికి, వ్యవసాయ రంగానికి, రైతులకు ఏమి సేవ చేశారో ఈ రాష్ట్రంలో యూనివర్సిటీలు గుర్తించ లేదు కాబట్టే పొరుగు రాష్ట్రం వారు డాక్టరేట్ ఇచ్చారు. దానికి మాకు సంతోషం. బాధ ఏమీ లేదు. అయితే రైతుల గురించి అప్పుడప్పుడన్నా మాట్లాడమని కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులకు చెబుతున్నాను.

శ్రీ జి.రామానాయుడు : అధ్యక్షా, రైతు బిడ్డగా రైతుల కరువు గురించి మాట్లాడే అవకాశం ఇచ్చిన డిప్యూటీ స్పీకర్ గారికి నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రామానాయుడు గారూ ఒక్క నిమిషం.

శ్రీ కె. మధసూదన్ : అధ్యక్షా, ఈ రోజు రైతాంగానికి, అనంతపురం జిల్లాకు చేసిన సేవకు కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు గానీ గతంలో వారున్నప్పుడు తీసుకున్న నిర్ణయాలు గానీ ఒక ఓపెన్ డిబేట్‌కు we are prepared. అధ్యక్షా, మొదటగా.....

శ్రీ పి.కేశవ్ (మైకు లేకుండా) : నేను కూడా ఛాలెంజ్ చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీ ఇద్దరూ మాట్లాడుకుని ఛాలెంజ్‌లు చేసుకోవడానికి కాదు గదా సభ ఉన్నది.

శ్రీ కె. మధసూధన్ : ఎందుకంటే వారు పాలనలో ఉన్నప్పుడు అనంతపురం జిల్లాలో 2002-2003 లో కరువు వచ్చినప్పుడు గంజి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆ రోజు అక్కడ రైతులకు ప్రభుత్వం నుంచి ఏ మాత్రం చేయూత లేదు. మా ఊళ్ల నుంచి వలసలు పోయిన వారి తల్లిదండ్రులకు నీళ్లు పోయడానికి కూడా దిక్కు లేకపోతే అక్కడున్న పారిశ్రామిక వేత్తలతో గంజి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాదు ఇంకొక విషయం ఏమిటంటే మా జిల్లాలో రైతాంగం అప్పు కట్టలేము, వడ్డీ మాఫీ చేయండని అడిగినా కూడా ఆనాడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జిల్లాకు 50, 60 సార్లు వచ్చినా ఏనాడూ వేరుశెనగ పంటను ఏ పొలంలో కూడా దిగి చూడలేదు. కానీ ఈనాడు ఆరు నెలలకు ఒకసారి వస్తున్నారు, రాలే నాలుగు చినుకులు కూడా రాలడం లేదు. ఎక్కడెక్కడకు వెళుతున్నారో అక్కడ కరువు విలయ తాండవమాడుతున్నది. 9 సంవత్సరాలు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 50, 60 సార్లు ఆయన జిల్లాకు వచ్చి ఉంటారు అయినా ఏనాడూ ఒక వేరుశెనగ రైతు కష్టాలను విన్న సందర్భం గానీ, ఒక పొలం చూసిన దాఖలాలు గానీ లేవు.

మ.1.50

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రామానాయుడు గారూ..

(ఈ సందర్భంలో తమకు అవకాశమివ్వాల్సిందిగా సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్, శ్రీ కె.మధుసుదన్ మరియు శ్రీ జి.కిషన్ రెడ్డి గౌరవ ఉప సభాపతిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మధుసుదన్ గారూ.. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, ఇంత వరకు బీజేపీ మరియు మరికొన్ని పార్టీలు మాట్లాడాల్సి ఉంది. ఒక రౌండ్ అయిపోయిన తరువాత అదనపు సమయం ఉంటే వారికి కేటాయించండి. ఒక దఫా అన్ని

పార్టీలు, జయప్రకాష్ నారాయణ్ గారు మాట్లాడిన తరువాత వారికి అవకాశం ఇవ్వండి. ఎందుకంటే, ఇది అనంతపురం జిల్లాకు సంబంధించిన విషయం కాదు. వాళ్ల సవాళ్లను అనంతపురం జిల్లాలో పెట్టుకోమనండి. ఇక్కడ మాత్రం రైతులు – కరువు విషయం గురించి చర్చిస్తే బాగుంటుంది.

(సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ తనకు అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు)

శ్రీ పయ్యావుల కేశవ్ ః బాధేస్తోంది సార్. ఎందుకంటే ఒకవైపు రైతులు విలవిలలాడుతుంటే.. వాళ్లకు తిట్టాలనుకుంటే ఇంకొక రోజు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ రోజు మొత్తం తిట్టమనండి మాకు బాధ లేదు. అయితే, కరువుతో కడుపు మండుతున్న రైతుని.. ముఖ్యమంత్రి గారు రెండు సార్లు వచ్చి కనీసం పరామర్శించకుండా వెళ్లిపోతే ఆ విషయాన్ని గుర్తు చేస్తే.. వాళ్లకు బాధేస్తోంది. ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వయా అనంతపురం రోడ్డు కనుక్కొని వారు హెలీక్యాప్టర్‌లో దిగుతారు, మీటింగు వేదికనెక్కి ప్రసంగించి వెళ్లిపోతారు. మా రైతుల్ని పట్టించుకోరు, పలకరించరు. మా కష్టాలను కన్నీళ్లను బాధలను ఎవరికి చెప్పుకోవాలి? వాటిని ఎత్తి చూపితే వీళ్లకు బాధేస్తోంది. వీళ్లు రూ.280 కోట్ల రిలీఫ్‌ను రెండు సంవత్సరాలుగా ఇవ్వలేదని చెబితే.. వీళ్లకు బాధేస్తోంది. ఈ సంవత్సరం మాకు పంట రాలేదు – మా పరిస్థితి ఏమిటి దేవుడా? అనే పరిస్థితుల్లో మేము బాధను పంచుకుంటే వీళ్లకది కష్టంగా కనిపిస్తుంది. మేము ఇక్కడ కాంగ్రెస్ పార్టీని పొగడటానికి రాలేదు.

(అంతరాయం)

వాళ్లు మమ్మల్ని ఎన్ని తిట్టినా పడటానికి మేము సిద్ధంగా ఉన్నాం. మా రైతుల కోసం ఈ ప్రభుత్వం చేస్తున్న లోపాలను అడుగడుగునా ఎత్తి చూపిస్తాం. అనంతపురం జిల్లా మీద చర్చ పెట్టమని మధుసుదన్ గారు చెప్పారు. నేను ఈ వేదిక నుండి వారికి సవాలును ప్రతి సవాలును కూడా విసురుతున్నాను. దమ్ముంటే, మీరు కాదు మీ క్యాబినెట్ మొత్తం కూర్చోండి. అనంతపురం జిల్లాకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చింది మేము – ఇన్సూరెన్సు తెచ్చింది మేము. మీకు కలలో కూడా రాని ఆలోచనలను ఇంప్లిమెంట్ చేసి చూపించింది చంద్రబాబు నాయుడు గారు. 16 సంవత్సరాల కాలంలో రెండు సంవత్సరాలు మినహా 14 సంవత్సరాలు కరువుతో అల్లాడితే రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో ఏడు సంవత్సరాలు, చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఏడు సంవత్సరాలు కరువు వస్తే.. దానికి చంద్రబాబు నాయుడు గారి గురించి వ్యక్తిగతంగా మాట్లాడే హీన సంస్కృతి మీకు ఉంది. మీరు అడుగు పెడితే నేల పచ్చగా మారుతుందన్నారు. ఇవ్వాళ ఏడు సంవత్సరాల కరువు మీ హయాంలో వచ్చింది. (మైక్ కట్ అయ్యింది)

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మధుసుదన్ గారూ.. దయచేసి కూర్చోండి. కిషన్ రెడ్డి గారు మాట్లాడండి.

(అంతరాయం)

డా. జయప్రకాష్ నారాయణ్ ః అధ్యక్షా, మీరు సభను కొంచెం ఆర్డర్‌లో ఉంచినట్లయితే నేను మాట్లాడతాను.

(సభలో తీవ్ర అంతరాయం కొనసాగింది)

శ్రీ సి.దామోదర్ రాజ నర్సింహ్మ (ఉప ముఖ్యమంత్రి): అధ్యక్షా, రాష్ట్రంలో కరువు ఉంది. సుమారు 865 కరువు మండలాలను ప్రకటించాం. మనం ఏ రకంగా ఉన్నాం, ఏమి మాట్లాడుకొంటున్నాం అనేది రైతాంగం గమనిస్తున్నది. అటుగానీ, ఇటుగానీ ఎటుగానీ, రైతు సమస్యల మీద మనం చర్చించుకోవాలి తప్ప, వ్యక్తి గత దూషణలకు పోవడం సబబు కాదని నేను సభకు తెలియజేస్తున్నాను. ఏ వర్గం వారైనా గానీ, let us have a very serious debate on this.

డా. జయప్రకాష్ నారాయణ్ : అధ్యక్షా, ఈ సంవత్సరం మంత్రి గారి ప్రకటనలో చెప్పినట్లుగా ఖరీఫ్‌లో 15 శాతం, రబీలో ఇంత వరకు 50 శాతం వర్షాభావం ఉన్నది. 865 మండలాలను దుర్భిక్ష ప్రాంతాలుగా గుర్తించారు. అయితే, ప్రకృతి వైపరిత్యాలకు మనం ప్రభుత్వాలను నిందించలేము. వర్షాలు లేకపోతే ప్రభుత్వాలను తప్పుపట్టాల్సిన అవసరం లేదు. కానీ, ఋతుపవనాలు ఉన్న దేశంలో వర్షపాతంలో హెచ్చుతగ్గులు సహజం. దానిని తట్టుకునే శక్తిని సమాజంలో తీసుకురాకపోవడం ఖచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమే. మన రాష్ట్రంలో 495 మిల్లీమీటర్ల నుంచి 1200 మిల్లీమీటర్ల వరకు ఆయా ప్రాంతాలను బట్టి సగటు వర్షపాతం ఉన్నది. రాష్ట్రమంతా సగటున 925 మిల్లీమీటర్లు ఉన్నది. ఈ దేశంలో మనకంటే తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాలు కూడా ఉన్నాయి. కానీ ఆ రాష్ట్రాలలో మనకంటే వేగంగా వ్యవసాయాభివృద్ధి జరుగుతోంది. గుజరాత్‌ను ఉదాహరణగా తీసుకుంటే, మార్కెటింగ్ సపోర్ట్ ఉండటం చేత భూమిని గూర్చి, భూజలాన్ని గూర్చి సరైన విధానాలు ఉండటం చేత, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగుండటం చేత, అక్కడ ఉత్పత్తి బాగుంది. మన దగ్గర కొంచెం వర్షపాతం పెరిగినా, తగ్గినా విలవిలలాడిపోతున్నాం. ఇది కేవలం ప్రకృతి శాపం కాదు – ప్రభుత్వాల విధానాల లోపం. ఇది ప్రభుత్వాలు చేస్తున్న పాపం.

గతంలో 25 ఏళ్ల క్రితం మాకు జిల్లాలో రూ.10 కోట్లు ఉంటే, దుర్భిక్షం వచ్చినప్పుడు ఎగిరి గంతేసేవాళ్లం. ఈ రోజు ఉపాధి హామీ చట్టం పుణ్యమా అని రూ.8,200 కోట్లు మంజూరయ్యిందంటున్నారు. నిరుడు రూ.7 వేల కోట్లు ఖర్చు పెట్టామంటున్నారు. అంటే జిల్లాకు నాలుగైదు వందల కోట్ల రూపాయలు ఉన్నాయి. దుర్భిక్షానికి గురయ్యే అనంతపురం, మహబూబ్ నగర్ వంటి జిల్లాల్లో ఆరేడు వందల కోట్లు ఖర్చు పెట్టవచ్చు. ఈ డబ్బును ఊరికే ప్రతి జిల్లాకు సమానంగా పంపిణీ చేయడం కోసం కాదు. ఎక్కడ దుర్భిక్షం ఉన్నదో.. ఎక్కడ మెట్ట ప్రాంతాలు ఉన్నాయో.. అక్కడ భూసార పరిరక్షణకి వినియోగించాలి.

అధ్యక్షా, ఈ చట్టం తీసుకువచ్చినప్పుడు జాతీయ సలహా మండలిలో నేను కూడా సభ్యుడిగా ఉన్నాను. ఆ నాడు మన రాష్ట్రానికి చెందిన పెద్దలు సిహెచ్.హనుమంతరావు గారు నేను ప్లానింగ్ కమీషన్ దగ్గరకు వెళ్లాము. ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షుడు అహ్లువాలియా గారినీ ఆ నాటి ప్లానింగ్ కమీషన్ సభ్యుడు మన రాష్ట్రానికి చెందిన యుగంధర్ గారిని ప్రధానంగా ఈ అంశం గురించి కలిశాము. రాష్ట్రాలలో ఉన్న మెట్ట ప్రాంతాలలో భూసార పరిరక్షణ కోసం ప్రధానంగా ఈ డబ్బుని వినియోగించండి అని. ఏడాదికి రూ.8,200 కోట్లను ఖర్చు పెడుతుంటే – ఇప్పటిదాకా ఈ రాష్ట్రంలో ఇరవై వేల కోట్ల రూపాయల పై చిలుకు ఈ పథకం క్రింద ఖర్చు పెడితే, కేవలం ఓటు బ్యాంకు కోసం వాడుకున్నారు తప్ప, రైతును దీర్ఘకాలంగా ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షించడం కోసం గానీ భూసార పరిరక్షణ కోసం గానీ భూగర్భ జలాల పరిరక్షణ కోసం గానీ వాడలేదు.

మ.2.00

ఈ చొప్పున సద్వినియోగం చేస్తే మన రాష్ట్రంలో సుమారుగా కోటిన్నర నుంచి రెండు కోట్ల ఎకరాల భూమి వర్షం మీద ఆధారపడి ఉన్నది. వర్షాభావం వల్ల నష్టపోయే ప్రాంతమున్నది. ఎకరాకు కనీసం సంవత్సరానికి నాలుగు వేల రూపాయలుండి, మూడు సంవత్సరాలు సరిగా ఆ డబ్బును సద్వినియోగం చేసినట్లైతే ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వతంగా కరవు బారిన పడకుండా, దుర్భిక్షం బారిన పడకుండా మన భూములను రక్షించుకునే ప్రయత్నం చేయొచ్చు. ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని అసలు దుర్భిక్ష నివారణ కోసం ఉపయోగించి శాశ్వతంగా కరవు బారిన పడకుండా ఉండటం కోసం ప్రయత్నం చేయకుండా వృథాగా ఖర్చు చేస్తున్నారు.

భూగర్భ జలాల గురించి చెప్పాలంటే ప్రభుత్వం ఇచ్చిన నివేదికలో భూగర్భ జలం ఒక్క సంవత్సర కాలంలో మూడు, నాలుగు మీటర్లు అడుగంటిందన్నారు. ముప్పై లక్షలకు పైగా మనకు బావులు, మోటర్లు ఉన్నా మీరు జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రతి ఏడాది సగటున ఒక్కొక్క బావి కింద సాగులోకి వచ్చే భూమి తగ్గి పోతున్నది. ఒకప్పుడు డగ్వెల్ కింద 1.2 హెక్టార్ల పైన ఉంటే ఇప్పుడు రెండెకరాలు మాత్రమే ఉన్నది. ఒకప్పుడు సాలో సిబియల్ కింద అయిదెకరాలుంటే ఇప్పుడు మూడున్నర, మూడు ముప్పాతిక ఎకరాలున్నది. ఒకప్పుడు డీప్ సీబిల్ డెప్త్ అయిదు మీటర్ల లోతుది నాలుగు హెక్టార్లు పది ఎకరాలవరకుంటే ఇప్పుడది నాలుగు ఎకరాలకు వచ్చింది. అంటే మనం సంఖ్య చెప్పుకుంటున్నాం కానీ వాస్తవానికి భూగర్భ జలం అడుగంటి పోతున్నది. అసలు దీన్ని గురించి ఏమైనా దీర్ఘకాలిక ప్రణాళిక ఉన్నదా? 2002 సంవత్సరంలో వాటర్ ల్యాండ్ అండ్ ట్రీటింగ్ యాక్ట్ అని ఈ రాష్ట్రంలో పెట్టుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ మేరకు అమలు చేశారు? ఎందుకని బోర్‌వెల్స్‌లో భూగర్భ జలాన్ని వృథాగా పోనిస్తుంటే, ఇష్టం వచ్చినట్లుగా పక్క రైతుకు నష్టం వచ్చే విధంగా మళ్లీ మళ్లీ బోర్‌వెల్స్ వేస్తుంటే ప్రోత్సహిస్తున్నాం.

ఇందాక ఒక సభ్యుడు మాట్లాడుతూ, మెట్ట ప్రాంతాలలో నీరు చాలా పొదుపుగా వాడాల్సిన ప్రాంతాలలో బాగా నీరు లాగేసే పంటలను ఎందుకు ప్రోత్సహిస్తున్నాం. దానికి బదులుగా ఇతర పంటలను వేసినట్లైతే మెట్ట ప్రాంతాలలోని రైతులకందరికీ న్యాయం జరుగుతుంది. ఈ రకంగా భూగర్భ జలం కూడా అడుగంటదు. రాష్ట్రంలో క్రాప్ ప్లానింగ్ లేదు, వాల్టో యాక్ట్ అమలు సరిగా లేదు. హైదరాబాదు నగరంలో ఇవ్వాళ ఇళ్లు కట్టుకున్నా, అపార్ట్‌మెంటు ఉన్నా కూడా ప్రతి చదరపు గజంలోని నీటిని సద్వినియోగం చేయాలి. ఇటువంటి చట్టాన్ని హైదరాబాదు నగరంలో ఒక్కింటికైనా అమలు చేశారా అనేది నాకు చూపెట్టండి. వర్షాభావం అనేది మనకు ప్రకృతి సహజంగా ఒక్కో సంవత్సరం కల్గిస్తుంది. ఒక సంవత్సరం వర్షాలు ఎక్కువుంటాయి, ఒక సంవత్సరం వర్షాలు తక్కువుంటాయి. ప్రకృతిని నిందించలేం. దానికి సిద్ధపడి ముందుగా చర్యలు తీసుకోలేక పోయినట్లైతే, కనీసం చట్టాన్నైనా ఉపయోగించకపోతే పరిస్థితి ఏమవుతుంది? ఇది పూర్తిగా ప్రభుత్వం మరియు పాలకుల వైఫల్యం కాదా అని అడుగుతున్నాను.

పదిహేను రోజుల క్రితం అనంతపూర్ జిల్లాకు నేను వెళ్లినప్పుడు అక్కడి పంటలకు ముడి తెగులు వచ్చింది. ఈ ముడి తెగులు ఒక్క రోజున కొద్దిగా ప్రారంభమైనా కూడా మొత్తం మండలమంతా విస్తరిస్తుంది. దీనిని పట్టించుకునే నాథుడే లేడు. దానిని నూటికి నూరు పాళ్లు నివారించవచ్చు. నూటికి నూరు పాళ్లు దానికి మందులు వేసి ఆపొచ్చు. రాష్ట్రంలో అసలు వ్యవసాయ విస్తరణ యంత్రాంగమనేది లేకుండా పోయింది. ఇప్పటికైనా సరే ప్రతి మండలానికి అగ్రిక్విక్ పీపుల్‌ను పెట్టి, అంటే ఇవ్వాళ మనకు ఆధునిక సాంకేతిక

విజ్ఞానమున్నది. ప్రతి మండంలో 104 వైద్య సేవలం కోసం కొంత కాలం ప్రయత్నం చేసి ప్రస్తుతం మూత పడ్డా కూడా ఆ రీతిన ప్రతి మండాలానికో కంప్యూటర్ కేంద్రాన్ని పెట్టి ఇన్‌పుట్ సరఫరా కోసమని, మార్కెటింగ్ సపోర్ట్ కోసమని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలను సాధించవచ్చును.

ప్రస్తుతం వ్యవసాయ విస్తరణ రంగం దాదాపుగా లోపించింది. ఊరికే మనను మనం మోసం చేసుకుంటే లాభం లేదని అందరికీ తెలుసు. మంచి రైతులెవరైనా ఈ సంగతి చెబితే నేర్చుకోవడం తప్పితే లేకపోతే ఆశకొద్ది తప్పో రైటో ఒక పని చేసి లాభం వస్తే సంతోషించడం, నష్టం వస్తే బాధ పడటం తప్పితే రైతు వ్యవసాయంలో బాగు పడటం జరగడం లేదు. అందుకే ప్రతి మండలం ఒక కేంద్రంగా అంటే దయచేసి పదకొండు వందల మండలాలలో కూడా కంప్యూటర్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఇరవై నాలుగు గంటలు సహాయ సహకారాలు అందే విధంగా చూసినట్లైతే తక్కువ ఖర్చుతో రాష్ట్రంలో వ్యవసాయం లాభం చేకూరుతుంది.

ఎక్కడ ఏ పార్టీ ఉపన్యాసం ఇచ్చినా కూడా వారు ఉపయోగించే కొన్ని కనికట్టు పదాలు నలభై సంవత్సరాల నుంచి వినిపిస్తున్నాయి. అవి ఏమిటంటే " రైతే రాజు ", "పల్లె సీమలే పట్టుగొమ్మలు ", "రైతే దేశానికి వెన్నెముక ". పాపం బోలా రైతు బోల్తా పడతాడు కాబట్టి మాటల గారడీ చేసి రైతులను అన్యాయం చేస్తున్నాం. వర్షం లేక పంట పండకపోతే రైతు కన్నీళ్లు కారుస్తాడు, సహజమే. పంట పండినా దండగే అనే విధంగా చేయడం పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే.

పత్తి పంటను గురించి తీసుకుంటే గత సంవత్సరం బాగా ఎగుమతులున్నప్పుడు రూ.7 వేలు క్వింటాలుకుండేది. ఎగుమతులు ఊరికే రాలేదు. రైతులు, మేము కలిసి సంఘటితంగా పోరాడితే ఎగుమతులు కొనసాగించారే తప్ప లేదంటే ఎగుమతులను ఆపాలని కూడా ప్రయత్నం చేశారు. ఇప్పుడు గుంటూరు, వరంగల్ మార్కెట్లలో పత్తి క్వింటాలుకు రూ.3,500/- నుంచి రూ.4,000/- అంటే ధర సగం పడిపోయింది. మనకు జీత భత్యాలు ఒక్క రోజున సగం తగ్గిస్తే ఏ విధంగా ఉంటుందనేది ఆలోచించాలి. ఉద్యోగుల జీతం ఒక్క రోజులో సగం తగ్గించమనండి. రైతులు పత్తి పంటను పండించడానికి అధిక మొత్తంలో ఖర్చు పెడుతుంటే క్వింటాలుకు రూ.3,500/- వస్తుంటే అంతర్జాతీయ మార్కెట్లో రేటున్నా కూడా అమ్మే ఏర్పాటు చేయలేకపోతే, పంట పండినప్పుడు కూడా బొత్తిగా రేటు లేకుండా ఉంటే ఎవరిని నిందించాలి? నూటికి నూరు పాళ్లు ఇది ప్రభుత్వాల వైఫల్యం.

ఇక షుగర్ కేన్‌కి సంబంధించి మహరాష్ట్రలో రూ.2, 100/- నుంచి రూ.2,200/- వరకు రేటిస్తూ ఆపైన కటింగ్ మరియు ట్రాన్స్‌పోర్ట్ పూర్తిగా ఫ్యాక్టరీలు భరిస్తున్నాయి. ఇవ్వాళ ఒక టన్ను షుగర్ కేన్ కోతకు, రవాణాకు సగటు ఖర్చు రూ.700/- అవుతున్నది. గత సంవత్సరం రూ.1900/- నుండి రూ.2050/- వరకిచ్చారు. ఈ సంవత్సరం ప్రభుత్వం బోలెడంత యుద్ధం చేసి రూ.2,200/- చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీంట్లో రూ.700/- కటింగ్ మరియు ట్రాన్స్‌పోర్ట్‌కి పోతే టన్నుకు మిగిలేది కేవలం రూ.1500/-. అసలు ఆంధ్ర ప్రదేశ్‌లో చెరకును ఎవరు ఉత్పత్తి చేస్తున్నారు? అందుకే వచ్చే సంవత్సరానికల్లా ఉన్న ఫ్యాక్టరీలన్నీ కూడా మూతబడతాయి. అప్పుడు కూడా మనకు సిగ్గు రాదు. ఇప్పటికే ఉన్న ఫ్యాక్టరీల పరిధిలో చెరకు ఉత్పత్తి పడిపోయింది. క్రషింగ్ ఆగిపోయినా మనకు అభ్యంతరం లేదు. అంటే ఈ రాష్ట్రంలో చెరకు రైతు

బతకకూడదన్నది మనం నేర్చుకున్నాం. ఇది పూర్తిగా ప్రభుత్వం పాపం. స్టేట్ అడ్వైజరీ కమిషన్‌తో సహకరించే బాధ్యత, అధికారం ప్రభుత్వానికున్నది. దయచేసి వ్యవసాయ మంత్రి గారు అలాగే చెరకు చూసే శాఖ మంత్రి గారు చెరకు చట్టంలోని సెక్షన్ - 19 లో షుగర్ కేన్ కమిషనర్‌కు చెరకు ధర నిర్ణయించే అధికారమున్నది. చట్టాన్ని మరింత బలోపేతం చేయండి. ఈ అయిదు రోజుల సభలో ఎన్నో చట్టాలను తీసుకొస్తుంటే, చెరకు రైతులకు రేటునివ్వడం కోసమని ఆ చట్టాన్ని బలోపేతం చేయడం కోసమేమైనా చట్టాన్ని తీసుకొస్తారేమోనని ఆశించాను. అబ్బే అలాంటి వాటికి మన ఈ శాసన సభ పనికి రాదు. పూర్తిగా స్టేట్ అడ్వైజరీని నియమించే అధికారం మీకున్నది.

సుప్రీం కోర్టు కూడా ఆ మాట స్పష్టంగా చెప్పింది. ఆ కేసును హైకోర్టుకు కూడా పంపించింది. హైకోర్టుకు పంపించి మూడు సంవత్సరాలైతే ఇంత వరకు హైకోర్టు దగ్గరికెళ్లి మేం చూసుకుంటాం, ఇదిగో మా చట్టంలో అధికారమున్నదని చెప్పే సాహసం ప్రభుత్వం చేయదు. లేదంటే చట్టంలో అధికారమున్నదో లేదో అనే అనుమానం ఉన్నట్లైతే చట్టాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేయదా? ఈ సభకు పూర్తి హక్కులుంటే మూడు సంవత్సరాల పాటు షుగర్ కేన్ రైతాంగం కోసమని స్టేట్ అడ్వైజరీ కమిషన్‌తో కో ఆపరేట్ చేసి చట్టాన్ని తీసుకొచ్చే బాధ్యత మనకు లేదా? అంత అసమర్థులమైపోయామా? ఇది ప్రభుత్వం పాపం కాదా? పంట పండినప్పుడు రేటు రాకపోతే రేప్పొద్దున కావలసినంత వర్షం కురిసినా కన్నీళ్లు కాకపోతే ఇంకేమిటి?

పామాయిల్ గురించి తీసుకుంటే డెబ్భై కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం పామాయిల్‌కు బకాయి పడింది. మార్కెట్ లేకపోతే ఆపరేషన్స్‌లో ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. నేను స్వయంగా దీని గురించి గత ముఖ్యమంత్రి గార్కి, ప్రస్తుత ముఖ్యమంత్రి గార్కి యాభై సార్లు చెప్పుంటాను. డెబ్భై కోట్ల రూపాయలు ఇవ్వాళ పామాయిల్ గురించి బకాయిలున్నాయి. పామాయిల్ ఆయిల్‌తో ఉత్పత్తి అవుతున్న సీజన్‌లోనేమో టన్నుకు రూ.4,000/-, ఇవ్వాళ క్రమంగా అది రూ.5,800/-. ఇంకొక రెండు నెలలు పోతే రూ.6, 300/-. పంట లేనప్పుడు ధర ఫ్యాక్టరీల వారు పెంచుతారు. పంట వచ్చినప్పుడేమో ధర ఉండదు. ప్రభుత్వమేమో ఇచ్చే సపోర్ట్ ఇవ్వదు. ఆయిల్ పామ్ రైతులకేమో రేట్లు రావు. పదిహేను లక్షల ఎకరాలు ఒక్క అనంతపూర్ జిల్లాలో గ్రౌండ్‌నట్ నష్టపోయింది. ఈ సంవత్సరమేమో వర్షం లేక నష్టపోయింది. గత సంవత్సరం వర్షం ఎక్కువ వచ్చి పోయింది. ఎప్పుడో ఒకప్పుడు పంట పండుతుంది. పంట పండినప్పుడు రేటు సంగతేంటి? ఇప్పటి వరకు తొంభై లక్షల టన్నుల పామాయిల్ మరియు ఇతర వంట నూనెలను ఈ దేశం దిగుమతి చేసుకుంటున్నది.

మ.2.10

ప్రపంచం మొత్తంలో ఎక్కువ దిగుమతి ఈ దేశం చేసుకుంటున్నది. ఒక్కో టన్ను మీద పది శాతం పన్నును మీరు వేస్తే, వినియోగదారులకు ధర ఎక్కువగా పెరగకుండా, పది రూపాయలకు మించి ఒక రూపాయి పన్ను వేస్తే, ఆ డబ్బే అనంతపురం జిల్లాలోని పామాయిల్ రైతులకు పంచినట్లైతే పంట పండిననాడు ఆ రైతులకు ఆ మూట ధాన్యానికి 1,000/-, 1,200/- రూపాయలకు బదులు 1.800/-, 2,000/- రూపాయలో అందితే, రేపటి దినమున పంట నష్టపోయిన నాడు రైతు ధీమాగా తట్టుకోగలడు. మనం రైతును బిచ్చగాడిగా మార్చేస్తున్నాం. చివరికి మన దేశం దిగుమతుల మీద సుంకం వేయకపోతే, ప్రపంచం అంతా దిగుమతుల మీద సుంకం వేస్తారు. ప్రపంచంలోని ఏ దేశాన్నైనా మీరు చూడండి. వ్యవసాయోత్పత్తి

demurrage చేస్తే ఖచ్చితంగా సుంకం వేసి, ఆ దేశంలో రైతులకు సబ్సిడీలు ఇచ్చి, ఉత్పత్తిని దేశంలోనే సాధించి, స్వయం సమృద్ధిగా దిగుమతుల్ని ఆపాలని వారంతా పోరాడుతుంటే, మనం దిగుమతులు వేయకుండా మనమే రైతులను నాశనం చేస్తుంటే, చివరకు చాలా విచిత్రంగా ఎగుమతి చేసే దేశాలు సుంకం వేసినాయి. మీరు వరి పంట మీద 1,800 కోట్ల రూపాయల పన్ను వసూలు చేస్తున్నారు. వరి మీద 5% Rural Development Cess, 4% VAT, 1% మీకు Paddy స్థాయిలో, మరో శాతం ఈ rice స్థాయిలో పన్నులు వసూలు చేస్తూ, 1,800 కోట్ల రూపాయలు పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారు. ఉత్పత్తి చేసినటువంటి వస్తువుల మీద కూడా market cessను ఈ రాష్ట్రంలో వసూలు చేస్తున్నారు. విదేశాల్లో ఉత్పత్తి చేసి, ఇక్కడ అమ్ముతుంటే, మనం రైతును ఆదుకోవడం కోసం కొద్దిపాటి సుంకాన్ని వేసి, సబ్సిడీలు ఇచ్చి, ఇక్కడ ఉత్పత్తిని పెంచి రైతుకు ధైర్యమిచ్చే ప్రయత్నం చేయమంటే, పొరపాటున కూడా ఆ ప్రయత్నం చేయడం లేదు. అదేమంటే, ఢిల్లీ అంటారు. ఢిల్లీ ఎవరి చేతిలో ఉంది. ఢిల్లీలో మీ పార్టీ ప్రభుత్వం కాదా? మీరు పాలిస్తున్న రాష్ట్రం కాదా? ఢిల్లీ స్థాయి వరకు మీరు చెప్పలేరా? ఎప్పుడు చెప్పారో చెప్పండి? ఎన్నిసార్లు ఈ ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకుపోయిందో, ఆ వివరాలను మాకు ఇవ్వండి. మేము కేంద్ర ప్రభుత్వాన్ని నిర్దిష్టంగా కోరాం. ఆయిల్ సీడ్స్ రైతులకు సబ్సిడీ ఇవ్వమని కోరినట్టుగా, దిగుమతి చేస్తున్న దానిలో సుంకం పెట్టమని కోరినట్టుగా ఏదైనా ఆధారం ఉంటే చూపండి. ఎగుమతులు చేస్తున్న దేశాలు సుంకం వేస్తుంటే, దిగుమతి చేసుకుంటున్న దేశం దాన్ని వదిలేసింది.

అధ్యక్షా, Paddy, ఎంతో కాలం పోరాడితే చివరకు ఎక్స్‌పోర్ట్స్‌కు అనుమతినిచ్చారు. మన కాకినాడ పోర్ట్ నుంచి ఏ ఎక్స్‌పోర్ట్ జరుగుతుంది? దాంట్లో నిబంధనలు పెట్టి, ప్రతి లారీ లోడ్‌కు సర్టిఫికేట్లు కావాలని, దానిలో లంచాలు మింగుతు, ఆలస్యం చేస్తూ, ఆ ఓడల మీద demurrage charges పెంచి ఎక్స్‌పోర్ట్స్ లేకుండా చేసేసరికి, ఇవాళ Export Market ఉపయోగం లేకుండా పోతుంది.

అధ్యక్షా, చివరకు ఖరీదైనా వాళ్లు కొనేటటువంటి సిల్క్ లాంటి వస్తువుల మీద కూడా దిగుమతి సుంకం లేకుండా, గౌరవ సభ్యులు, దేవినేని ఉమా మహేశ్వర రావు గారు చెప్పినట్టుగా రేటు ఖచ్చితంగా పెరగవల్సింది పెరగకుండా ఆగి పోయింది. ఖరీదైన వస్తువు సిల్క్. అనంతపురం జిల్లాలో mulberry cultivation ఉంది. చిత్తూరు జిల్లాలో కూడా ఉంది. చాలా పేద ప్రాంతాల్లో, మెట్ట ప్రాంతాల్లో సిల్క్ ఉంటుంటే, ఖరీదైన సిల్క్ దిగుమతి మీద ఒక శాతం కూడా సుంకం లేకుండా కనిపించేది మన భారత దేశంలోనే. ఎంత విచిత్రమైన దేశం ఇది. ఆహార వస్తువుల దిగుమతుల మీద సుంకం ఒక పైసా కూడా లేకుండా, ఎగుమతులు రాకుండా చేసి, ఇక్కడ ఉత్పత్తి మీద మాత్రం రేట్లు పెంచి, పన్నులు పెంచి, వీటికి గిరాకీ లేకుండా చేసింది కేవలం మన భారత దేశం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమే.

అధ్యక్షా, మొన్న VATను పెంచారు. సరే ఖర్చులు పెరుగుతున్నాయి. పన్నులు వసూలు చేయకపోతే పరిపాలన సాగదు. నేను అన్యాయంగా విమర్శించను. కానీ, పన్నులు పెంచినప్పుడు కనీసం వ్యవసాయోత్పత్తుల మీద వ్యాట్ పెంచకుండా ఆగుదామనే ఆలోచన ప్రభుత్వం చేయలేదు. ఇప్పటికే 1,800 కోట్ల రూపాయలు పన్ను మనం వసూలు చేసుకుంటున్నాం. వ్యవసాయోత్పత్తుల మీద వేలాది కోట్ల రూపాయల పన్నులు వస్తున్నాయి. రైతులు కష్టాల్లో ఉన్నారు. కనీసం వ్యవసాయం మీద పన్నుల మీదనైనా రాయితీ ఇద్దామనే ఆలోచన చేసినట్లైతే, మీకు పెద్దగా నష్టం ఉండదు. మిగతా పన్నులతో పోలిస్తే, వ్యాట్‌లో, అమ్మకపు పన్నులో వ్యవసాయం మీద వచ్చేది తక్కువే. కొంచెం ఆ మాత్రం జాలి చూపించినట్లైతే, మీకు 40 వేల

కోట్ల రూపాయలు సేల్స్ ట్యాక్స్ రూపంలో వస్తుంటే, దీనిలో 300, 400 కోట్ల రూపాయల రాయితీ ఇస్తే, ఒక శాతం, రెండు శాతం రాయితీ ఇస్తే, మాలాంటి వాళ్లకు కనీసం ప్రభుత్వం గురించి, దీని గురించి పట్టించుకునే ఆలోచన ఉండదు. ఏమి లేదు Accross the board ఒక్కసారిగా పెంచి పారేశారు. అంటే మనమేమైనా వ్యవసాయంలో రైతుకు న్యాయం జరగాలనే ఆలోచన చేస్తున్నామా? ఎక్కడ ఆధారాలున్నాయి. ఏ రకంగా ఉన్నాయో చెప్పండి. ప్రకృతి శాపానికి నేను బాధపడడం లేదు. ప్రభుత్వ వైఫల్యానికి బాధ పడుతున్నాను. ఇది పూర్తిగా నూటికి నూరు పాళ్లు అవకాశం ఉండి, చట్టబద్ధమైన అధికారాలు ఉన్నాయి. వనరులు పుష్కలంగా ఉన్నాయి. విధానాల లోపం వల్ల, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల జరుగుతున్న అన్యాయం.

అధ్యక్షా, Employment Guarantee Act పుణ్యమా అని, అదేమో పేదలకు డబ్బులిచ్చినట్టుగా ఇచ్చి, ప్రక్కనే సారా షాపులు పెట్టి, వారి జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నాం. సారా ఆదాయం బ్రహ్మాండంగా పెరిగిపోతుంది. 20 వేల కోట్ల రూపాయల ఆదాయం ఈ సంవత్సరం అన్నింటి మీద కలిపి లెక్క వేయండి. పోని ఆ విషయాన్ని ప్రక్కన పెడదాం.

అధ్యక్షా, కనీసం రైతుకు ఖర్చు పెరగకుండా ఉండేటటువంటి మెకానిజమ్ కావాలి మొర్రో అంటే ఎవరు పట్టించుకోవడం లేదు. అసలు కూలీలు దొరకడం లేదు. మన రాష్ట్రంలో జనాభా తగ్గిపోతున్నది. నిన్న కూడా నేను చూశాను. 1.8 మన fertility రేటు. అంటే రాష్ట్ర జనాభా ఇలా కొనసాగినట్లైతే, కొంత కాలానికి అది తగ్గుముఖంలో పడుతుంది. అది మంచి పరిణామమే. కాబట్టి సహజంగానే తక్కువ విలువ వచ్చేటటువంటి ఆ కూలీ పనికి మనుషులు దొరకరు. అలాంటి మెకానిజమ్ చేయకపోతే రైతు ఏమౌతాడో సభ్యులంతా కూడా ఒకసారి ఆలోచించాలి. ఇవాళ చెరుకు రైతును, వరి పండించే రైతును అడగండి. కూలీలు లేక, డబ్బిచ్చినా కూలీలు లేక, కూలీ ఇవ్వాల్సి వస్తే, కొన్ని సందర్భాల్లో ఆరు వందల రూపాయల వరకు కూలీ కూడా ఉంటోంది. ఆయిల్ ఫామ్ రైతులను కూడా అడగండి. దయచేసి మంత్రులు ఒకసారి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని ఆయిల్ ఫామ్ రైతులను అడిగితే వాస్తవ పరిస్థితి తెలుస్తుంది. నేను గమనించింది ఏమిటంటే, ఆ జిల్లాల్లోని ఆయిల్ ఫామ్ రైతులను అడిగినప్పుడు ఒక కిలోకు నాలుగున్నర రూపాయలు వాళ్లకు రేట్ వస్తుంటే, కిలోకు కనీసం ఒక రూపాయి వాళ్లకు పంట పై నుంచి కోయడానికి ఖర్చు అవుతున్నది. కొన్ని సందర్భాల్లో కూలీకి బాగా గిరాకీ ఉన్నప్పుడు 300/- నుండి 600/- రూపాయల వరకు రోజుకు కూలీకి ఖర్చు అవుతోంది. కూలీలు దొరకక రైతులు బాధపడుతున్నారు. రాజధాని ప్రక్కనే ఉన్న మెదక్ జిల్లాలో ఒక రైతు కూలీలు దొరక్కా, చేతికి వచ్చిన పంటను కోసుకోలేక పండిన పంటనే గత సంవత్సరం తగులబెట్టాడు. రెండు ఎకరాల పంటను ఆ రైతు తగులబెట్టేసిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటప్పుడు మెకానిజమ్ కోసమని, ఇన్ని వేల కోట్ల రూపాయలు మనం ఖర్చు పెడుతున్నాం. రైతు ప్రయోజనం కొరకు నాలుగైదు వేల కోట్ల రూపాయలను మనం కేటాయిస్తే, మూడేళ్లలో ఈ రాష్ట్రంలో కూలీల కొరత లేకుండా, కూలీల ఖర్చు ఎక్కువ గాకుండా మీకు కల్టివేషన్ కాస్ట్ తగ్గించవచ్చు. ఇప్పటికైనా సరే దయచేసి ఆ విషయం చెప్పండి.

అధ్యక్షా, వ్యవసాయం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, పంట పొలాలు దుర్భిక్షమై దెబ్బతిన్నప్పుడు రైతులను ఎప్పుడు పాడి పరిశ్రమ ఆదుకుంటుంది.రాష్ట్రంలో ప్రభుత్వం ఎక్కడ పాడి పరిశ్రమ మీద హస్తం పెడితే అక్కడ భస్మాసుర హస్తం అయిపోయింది. జిల్లాల్లో ప్రభుత్వం చేతుల్లో ఉన్న సహకార పాడి పరిశ్రమకు సంబంధించిన డెయిరీలు పూర్తిగా నాశనమై పోయాయి. ఒక లీటర్ పాలు కూడా డెయిరీలు రైతుల నుండి సేకరించడం లేదు. చిత్తురు మరియు వై.ఎస్.ఆర్. కడప జిల్లాలు అందుకు ఉదాహరణ. మిగతా జిల్లాల్లో రైతులు కష్టపడి పాల

ఉత్పత్తి చేస్తుంటే, రైతులు, సంస్థలు  పాలను సేకరించినందుకు వాళ్లకు 30/- రూపాయల దాక లీటరుకు పాల రేటు  ఇస్తుంటే, ఆ జిల్లాల్లో సహకార సంఘాలను అర్ధరాత్రి రద్దు చేస్తూ, ఒక చట్టం చేసి, అందులో గుమాస్తాలకు, చిన్న చిన్న ఉద్యోగస్తులకు అది ఒకవేళ ఫెడరేషన్ అయితే, జిల్లా స్థాయి యూనియన్ అయితే జిల్లా కలెక్టర్లకు వాటిని అప్పజెప్పారు. ఆ విషయమై రైతు సంఘాలన్నీ కూడా పోరాడి,  రాష్ట్ర హైకోర్టుకు వెళ్లగా, హైకోర్టు చివాట్లు వేస్తే, కేసులో గెలిస్తే కూడా ప్రభుత్వం ఏ మాత్రం లజ్జ లేకుండా మళ్లీ సుప్రీమ్ కోర్టుకు వెళ్లింది. ఆ విషయమై కొన్ని లక్షల రూపాయలు ఖర్చు  పెట్టాల్సి వచ్చింది. సుప్రీమ్ కోర్టులో  మళ్లీ ప్రభుత్వం వేసిన కేసు వీగిపోయింది.  సుప్రీమ్ కోర్టు తీర్పులో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం తప్పని, రాజ్యాంగ విరుద్ధమని చెప్పింది.  రైతుల పట్ల మీకు నిజంగా ప్రేమ ఉన్నట్లైతే, పాడి రైతులకు, పాడి పరిశ్రమ బాగా అభివృద్ధి పడాలని, ప్రభుత్వం చేతుల్లో ఉన్న సంస్థలు నాశనమై పోయినాయనే విషయాన్ని గమనించి, బాగుపడే దిశగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.  అదే విధంగా రైతుల దుర్భిక్షాన్ని ఆదుకోవాలని,  పాల ఉత్పత్తి బాగా ఉండాలని,  రేటు బాగా ఉండాలని, రైతులను ప్రోత్సహించాలనేటటువంటి  ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? అలాగాకుండా, ఇప్పుడు కూడా ఏ రకంగా చట్టాన్ని మారుద్దాం, ఏ రకంగా కోర్టు నియమాలను మారుద్దాం, ఏ రకంగా వాళ్ల ఆస్తులన్నీ వీళ్లందరి జేబుల్లో నుంచి వచ్చినట్టుగా ఆలోచన చేసే దిశలో పయనిస్తారా? ఇప్పటికైనా సరే  మన దేశంలో, మన రాష్ట్రంలో, మన రైతులకు,  మన ప్రభుత్వం నుంచి, మన పన్ను డబ్బులో నుంచి మనం కొన్ని రాయితీలిస్తే తద్వారా కొంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను వారికి ఏర్పాటు చేసిన వాళ్లమౌతాం. అలాగాకుండా వాళ్లేదో చైనాలో, పాకిస్తాన్‌లో ఉన్నట్టుగా మీ ఆస్తులన్ని మాకిచ్చేయండి, ఇది మా సామ్రాజ్యం, మీది కాదని, వాళ్లను రోజు హింసించే పరిస్థితి వచ్చింది.  ఇది రైతుల కోసం చేసే ప్రభుత్వమా? ప్రకృతి వల్ల వచ్చింనటువంటి శాపమా? రైతులకు ప్రభుత్వం చేస్తున్న పాపమా? అధ్యక్షా, మీరే సమాధానం చెప్పండి.

అధ్యక్షా, దుర్భిక్షమంటే కేవలం గ్రామ ప్రాంతాలకే కాదు. ఇవాళ హైదరాబాద్ నగరంలో గానీ, పట్టణ ప్రాంతాల్లో గానీ మంచినీటికి కట కట ఉంది. ఎంతో కాలం నుంచి, ఈ వేదిక నుంచే, నేను శాసన సభ్యుడిగా వచ్చిన కాలం నుంచి దాదాపుగా ప్రతి సమావేశంలో ఈ అంశాన్ని  ప్రస్తావించాను. హైదరాబాద్ నగరానికి వెంటనే నీరు కావాలంటే కృష్ణా ఫేజ్ 3 క్రింద పనులు చేపట్టే విధంగా కార్యాచరణను  తీసుకురండని చాలా సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఒక సంవత్సర  కాలంలో నగరానికి నీరు తీసుకువచ్చే శక్తి మనకుంది.  ఇప్పటికే రెండు ఫేజ్‌లు ప్రభుత్వం పూర్తి చేసింది. మూడవ ఫేజ్‌ను వెంటనే చేపట్టమని చెబితే రెండేళ్ల పాటు నిమ్మకు నీరెత్తినట్టుగా, అదేదో గోదావరి నుంచి పథకమని చెప్పి లేని నీళ్లు చూపించారు. అధ్యక్షా, అక్కడ నీళ్లు లేవు.  23 టి.ఎం.సి. నీళ్లు బాగా ఉంటే ఉండేవి.  100% గ్యారెంటీ లేదు.  ఎందుకంటే ఆ గోదావరి నది శ్రీరాం సాగర్ ప్రాజెక్టు క్రింది భాగాన ఉన్నది. బాబ్లీ ప్రాజెక్టు గురించి పెద్ద గొడవ జరుగుతున్నది. శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌కు నీరు నిండి బయటకు పంపితే క్రింద భాగాన నీళ్లు వచ్చినట్టు.  కొన్ని సంవత్సరాలు అసలు ఒక టి.ఎం.సి. నీరు కూడా రానటువంటి  పరిస్థితి. అలాంటప్పుడు ఆ ప్రాజెక్టు మీద ఆధారపడడం కంటే పొరపాటు ఇంకొకటి లేదు.  కృష్ణా జలాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నికరంగా ఉన్నప్పుడు వెంటనే నగరానికి సంబంధించిన కృష్ణా మూడవ ఫేజ్ పనులను చేపట్టి,  ఒక సంవత్సరంలో పూర్తి చేయండి. ఈ నగర ప్రాంతంలో నీటి దాహార్తిని తీర్చండి.

అధ్యక్షా, ఈ సంవత్సరం నగరంలో నీటికి ఇటువంటి పరిస్థితి ఉంటే, కృష్ణా ట్రిబ్యునల్ తీర్పు ఖరారై పోతే దాన్ని మనం మార్చుకోలేకపోతే చాలా ఇబ్బందులను ఎదుర్కొవలసి వస్తుంది. మనం ప్రయత్నం చేసినా కూడా మార్చుకుంటామనే నమ్మకం నాకు లేదు. ఎందుకంటే ఇప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. చేతులు కాలినాక ఆకులు పట్టుకుంటే ప్రయోజనం ఉండదు. కానీ, మనం ఇలాగే కొనసాగితే, ప్రభుత్వ విధానాలు మనంలో ఈ నిర్లక్ష్యం, వైఫల్యం, తాత్సారం ఇలాగే కొనసాగినట్లైతే, భవిష్యతులో కనుక ఇలాంటి వర్షా భావం వస్తే, ఈ రాష్ట్రాన్ని మరింత ప్రమాదంలోకి నెట్టడం జరుగుతుంది.

మ.2.20

ఇప్పటికే యుద్ధప్రాతిపదికన రెండు పనులు చేపట్టండి. ఖచ్చితంగా గోదావరి నుండి కృష్ణా నదికి దిగువ ప్రాంతంలో నీరును మళ్లించాలి. అది పోలవరం కావచ్చు, మరొకటి కావచ్చు. వెంటనే పూర్తి అయ్యే పథకాలు ఏర్పాటు కావాలి. ఆ విధంగా ఆదా చేసిన జలాలను పైన కృష్ణా జలాలను ఇక్కడి తెలంగాణా, రాయలసీమ దుర్భిక్ష ప్రాంతాలకు కేటాయించే ఏర్పాటు చేయాలి. రెండు కోట్ల ఎకరాలు కూడా వర్షాభావం వల్ల ఇబ్బంది పడే ఈ కరువు ప్రాంతాలకి యుద్ధప్రాతిపదికన తరచు గురయ్యే వాటర్ షెడ్ పథకాలను, భూసార పరి రక్షణ, భూగర్భ పరిరక్షణకు మొత్తం డబ్బు పనికి వచ్చేటట్లు వినియోగించమనండి. గతంలో ఇంకుడు గుంతలకు డబ్బు దుర్వినియోగం అయిందని అన్నాము. పొరపాట్లు ఉంటే శిక్షించదగ్గదే. ఆ పథకం తప్పు కాదు. వర్షం ప్రతి చుక్క భూమిలోకి వెళ్లే ఏర్పాటు చేయకపోతే భూసారం రక్షించకపోతే, ప్రతీ దానికి పెద్ద ప్రాజెక్ట్ అంటే గోదావరి మీద ప్రాజెక్ట్‌లు కావాలంటే కావు. పక్క రాష్ట్రాలు ఒప్పుకోవడం లేదు. ఎప్పటికప్పుడు నీటిని రక్షించకపోతే మెట్ట ప్రాంతాలకు శాశ్వత ప్రమాదం ఉంటుంది. దయచేసి రెండు విషయాలను చేపట్టే పరిస్థితి ఉంది.

క్రాప్ ఇన్సూరెన్స్ గురించి 30 సంవత్సరాల నుండి వింటున్నాము. అది సులభమైన పరిష్కారం కాదు. ఖచ్చితంగా వీరి చేతుల్లో లేకుంటే ఢిల్లీ నుండైనా ప్రారంభం చేయమనండి. తాలుకా నుండి మండలానికి, కొన్ని ప్రాంతాల్లో గ్రామాల్లోకి వచ్చాము. చాలా సందర్భాలలో ఈ లా ఆఫ్ యావరేజెస్ వల్ల కొన్ని పొరపాట్ల వల్ల చాలా మంది రైతులకు న్యాయం జరగడం లేదు. వాణిజ్య పంటల విషయంలో హెచ్చు పెట్టుబడి విషయాల్లో వర్షాలు బాగా కురిస్తే 10 ఎకరాలకు నష్టం జరగవచ్చు. పల్లంగా ఉంది కాబట్టి, మిగతా 10 ఎకరాలకు బాగానే ఉండవచ్చు. ఇన్సూరెన్స్ ఉన్నా ఉపయోగం ఉండకపోవచ్చు. కనీసం వాణిజ్య పంటల విషయంలో చెఱకు, పత్తి, హార్టీకల్చర్ విషయంలో ప్రారంభం చేద్దాము. పైలెట్ బేసిస్ మీద ఈ మూడు పంటలకు దీని తరువాత మిగతా పంటలకు వెళతాము. రైతుకు ఒక పొలాన్ని యూనిట్‌గా తీసుకుంటే 1 కోటి 20 లక్షల కమతాలు ఉన్నప్పుడు ఇన్సూరెన్స్ కవరేజ్ ఇళ్లు, మొదలైనవాటికి కవరేజ్ ఉంది. లోన్ తీసుకున్న వారికి కవరేజ్ ఉంది. రైతును యూనిట్‌గా తీసుకుని ప్రయత్నం చేయమనండి. వెంటనే జరగదు, ఖచ్చితంగా అవసరం ఉంది.

దుర్భిక్షం అంటే వ్యవసాయం చేసే రైతులకే కాదు. ఆర్టిజన్స్ కూడా ఉన్నారు. దుర్భర పరిస్థితులు ఉన్నప్పుడు చేనేత కార్మికులు మిగతావారు నష్టపోతున్నారు. అనంతపురం జిల్లాలో బుక్కరాయ సముద్రం, ఒడియం పేట గ్రామానికి వెళ్లాను. అక్కడ చేనేత కార్మికుల పరిస్థితులు పరిశీలించాను. ఒక వార్పు మీద దాదాపు 6,7 చీరలు నేస్తారు. రూ.600కు తక్కువగా సబ్సిడి ఉంది. అది కూడా ఇంత వరకూ ఇవ్వలేదు.

వెంటనే బకాయిలతోసహా వారి అకౌంట్‌లోకి ఇచ్చే ఏర్పాటు చేయమనండి. వారందరికి క్రెడిట్ సపోర్ట్ లేదు. సహకార సంఘాలు నాశనం అయ్యాయి. ఆప్కో మూత పడింది. స్థానికంగా ఉన్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (పొదుపు సంఘాల )ద్వారా పెద్ద ఎత్తున ఉచితంగా ఇస్తామంటున్నారో, జీరో పర్సంట్ వడ్డీతో లక్ష రూపాయల వరకూ ఇస్తామంటున్నారో అలా చేస్తే చేనేత కార్మికులకు ఆ లూమ్స్ ఉన్న వారికి ఇస్తే వారు బాగా తిరిగి చెల్లిస్తారు. అది సపోర్ట్‌గా ఉంటుంది.

ఇప్పుడు ఒక చీరకు ఉత్పత్తి ఖర్చు రూ.2,000 అయితే మార్కెట్‌లో రూ.3,000 వరకూ వస్తుంది. రోజుకు 10 గంటలు, 12 గంటలు పని చేస్తే వారానికి, రోజుకు కూలీ రూ.100 ఒక చీరకు వారికి పడుతోంది. వారం మీద రోజుకు 12 గంటలు పని చేస్తే రూ.800, రూ.900 అంటే వారు ఎలా బ్రతికేది? మార్కెట్‌లో రూ.1500 , రూ.1200 మార్జిన్ ఉంటుంది. సగమైనా వీరికి ఇవ్వాలంటే మార్కెటింగ్ సపోర్ట్ కావాలి. ఆప్కోని నాశనం చేస్తోంది.మార్కెటింగ్ సపోర్ట్ ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి అంత కష్టమా? మూడు పనులు చేస్తే గ్రామానికో, జిల్లాకో వర్తించేది కాదు. చేనేత పరిశ్రమ అంతటికి వస్తుంది. దుర్భిక్షంలో బాధ పడుతున్న రంగం అది. ఇందులో ఖచ్చితంగా ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనబడుతోంది. వనరులు ఎప్పుడూ లేనంతగా పుష్కలంగా ఉన్నాయి, ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటే బాగుంటుంది. కేవలం ఓట్లు వస్తే అధికారంలో వస్తామని అనుకుంటే రావచ్చు. ప్రజలకు ఏమీ ఉండదు. రూ.20,000 కోట్లు ఖర్చు పెడితే రాష్ట్రంలో, వ్యవసాయ రంగాన్ని దీర్ఘకాలంగా బాగు చేయడం కోసం ఖర్చు పెట్టామని ఫలితం చెప్పమనండి. మంత్రి గారిని ఆ లిస్ట్ ఇవ్వమనండి. అటువంటిది ఏమీ లేదు. పనికి వచ్చే రీతిలో చేయమంటున్నాను. చేతులు కాలాక అయినా ఆకులు పట్టుకోమనండి. వ్యవసాయంలో రైతుకు రేటు వచ్చే ఏర్పాటు చేయమనండి. వ్యవసాయాన్ని గౌరవ ప్రదమైన వృత్తిగా మార్చగలము. అందుకు ప్రయత్నం చేయవలసిందిగా ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః యువకులైన సభ్యులకు రెండు, రెండు నిమిషాలు కరువు గురించి మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

శ్రీ జి. రామానాయుడు (మాడుగుల)ః ఈ రాష్ట్ర రైతాంగం గురించి మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. కరువు బాధ పడిన, నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలమయిందని ప్రభుత్వానికి మరొకసారి ఈ సభ ద్వారా విన్నవిస్తున్నాను. గత సంవత్సరంలో జరిగిన జల తుఫాను, అకాల వర్షానికి పూర్తిగా ఈ రాష్ట్రంలో ఉన్న అనేక జిల్లాల్లో రైతాంగం పూర్తిగా నష్టపోతే ఆ నష్టపోయిన రైతాంగానికి ఇచ్చిన క్రాప్ డ్యామేజ్‌లో అనేకమయిన అవకతవకలు చూపించే కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందనేది మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకుంటామని, రైతుల మీద గుర్రపుస్వారీ చేసిన రౌతుగా వ్యవహరిస్తోంది తప్ప రైతును ఆదుకొనే పరిస్థితి ప్రభుత్వం దగ్గర లేదు.

ఆదర్శ రైతుల ఎంపిక విధానం ఏ విధంగా చేశారు? క్రిందటి సంవత్సరం నష్టపోయిన రైతాంగం పెట్టుబడి రాక ఈ సంవత్సరం కూడా పూర్తిగా నష్టపోయారు. పూర్తిగా రెండు సార్లు నష్టపోయారు. తెచ్చిన అప్పులు తీర్చలేక రెండవ సారి అప్పు కూడా తీర్చలేని పరిస్థితికి రైతాంగం ఉంది. అటువంటి రైతాంగాన్ని ఈ

ప్రభుత్వం ఏ పరిస్థితిలోనూ ఆదుకోలేదు. ఉచిత కరెంటుఅని చెప్పి 7 గంటలు ఇస్తామని పగలు 4 గంటలు, రాత్రి 3 గంటలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు.

జాతీయ ఉపాధి హామీ పథకంలో వారు ఇచ్చే ఒక్క రూపాయి కూడా వినియోగం కాలేదు. చెఱువులు త్రవ్వారు, అక్కడ ఉన్న స్లూయిస్ స్లూయిస్‌గానే ఉన్నాయి. అవన్నీ పూర్తిగా పాడైపోయాయి. మరమ్మత్తు చేయలేదు. దాని వల్ల రైతాంగం నష్టపోయింది. నీరు వచ్చినట్లే వచ్చి పోతోంది తప్ప రైతు ఆ చెఱువులో ఆ నీటిని ఏ పరిస్థితిలో కూడా వినియోగించుకునే పరిస్థితి లేదు.

జల తుఫాను,అకాల వర్షానికి పంట చేతికి రాక ఇబ్బందిగా ఉంది. విశాఖపట్టణం, విజయనగం జిల్లాల్లో ఏ రైతు అయినా వారు వచ్చే సంవత్సరానికి కూడా ప్రత్యేకించి విత్తనాలను తయారుచేసుకొనేవారు. గతంలో రెండు సార్లు తుఫాను రావడం వల్ల తయారుచేసుకోలేక మళ్లీ ప్రభుత్వం మీద ఆధారపడవలసి వచ్చింది.

మ. 2.30

ఆ ప్రభుత్వం పై ఆధారపడితే, ఆ ఇచ్చిన విత్తనాలు కూడా నాశిరకంవే ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన నివేదికను చూస్తే, ప్రభుత్వం తాలుక ఉద్యోగస్థులు కూడా మొలకెత్తే విత్తనాలను ఇవ్వలేదనే నిర్ధారించారు. ఈ పరిస్థితుల్లో రైతాంగం ఉంటే, ఎరువులు ఫాస్పేట్ కానీ, డి.ఏ.పి. గానీ ఇచ్చే పరిస్థితులు లేవు. ఎరువుల్లో కూడా కల్తీ జరిగిన పరిస్థితిని ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విధంగా ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బంది పెడుతోంది. ఈ విధంగా ఉంటే రైతు ఏ విధంగా తేరుకొంటాడని అడుగుతున్నాను. మమూలుగా, ఉద్యోగాలకు ఏదో రికమండేషన్ నిమిత్తం అడుగుతాం. అలా కాకుండా, ప్రభుత్వం రైతాంగానికి సప్లై చేసే స్ప్రింక్లర్స్ కి కూడా రికమండ్ చేయమని అడిగే పరిస్థితులు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : రైతుల సమస్యలపై చెపితే బాగుంటుంది. మీకు ఇచ్చిన అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకోండి.

శ్రీ జి. రామానాయుడు : ప్రభుత్వం సబ్సిడీపై దమ్ము నాగలిని కూడా ఇస్తుంది. దాని కోసం కూడా రైతులు మాకు ఇప్పించండి మహాప్రభో అంటూ రికమండ్ చేయమని అడిగే పరిస్థ్థితి ఉంటే ఎట్లా? ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతుల కోసం పనిచేస్తుందని చెప్పుకొంటారు. మరి ఈ రైతులను ఏ విధంగా ఆదుకొంటోందని అడుగుతున్నాను. మా ప్రాంతంలో ఉన్న ఏకైక పంట చెరకు పంట. చెరకు పంట వాణిజ్య పంట. ఈ పంట రైతాంగం వేసి ఈ ప్రభుత్వం బారిన పడి మోసపోయింది. మేము ఎందుకంటున్నామంటే 2009-10కి రూ.2002 టన్ను ఒక్కంటికి ఇచ్చి 2010-11 కి కేవలం రూ. 18 ఇచ్చి ఆ 18 రూపాయలు కూడా రైతులు చెరకును క్రషింగ్ చేసే ముందు అనౌన్స్ చేయకుండా రైతులను మోసం చేసింది. ఈ సంవత్సరం కూడా చెరకు ధరను నిర్ధారించకుండా చెరకు క్రషింగ్‌కి పూనుకొన్న ప్రభుత్వం రైతాంగానికి ఏ విధంగా మేలు చేస్తుందని అడుగుతున్నాం. ఈ రోజు 869 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది. రచ్చ బండ కార్యక్రమంలో ప్రభుత్వం గ్రామాలకు వెళ్లి ఉంటే ఏ ఏ గ్రామాల్లో కరవు ఉందో తెలిసేది. కానీ మీరు మండల కేంద్రంలోనే రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి కరవు మండలాలను ప్రకటిస్తే అర్ధమేంటని అడుగుతున్నాను. మండలాన్ని యూనిట్‌గా కాకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని కరవు గ్రామాలుగా ప్రకటిస్తే ఆ రైతాంగానికి

మేలు జరుగుతుందని ఈ ప్రభుత్వానికి సూచిస్తున్నాను. నేను వ్యవసాయం చేస్తున్న రైతుని. ఎరువులు, ఇస్తున్న సబ్సిడీల్లో అనేక రకాలైన అవకతవకలు జరుగుతున్నాయి. ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించింది. అన్ని గ్రామాల్లో ఉన్న విఆర్.ఓ.లను ఆర్.ఐ.లను, మండలాల్లో ఉన్న అగ్రికల్చర్ ఆఫీసర్స్‌తో కరవు సర్వే చేయించాలే తప్ప ఆదర్శ రైతులతో చేయిస్తే ప్రయోజనం లేదు. ఆ ఆదర్శ రైతులు వారి చెప్పుచేతల్లో ఎవరైతే ఉంటారో వారికి మాత్రమే నష్ట పరిహారం అందించే విధంగా చేస్తున్నారు. ప్రభుత్వం ఒక పర్యాయం అర్థం చేసుకొని..... (మైక్ కట్ చేయబడింది.)

శ్రీ హనుమంత్ షిండే (జుక్కల్) : అధ్యక్షా, నమస్కారం. నిజామాబాద్ జిల్లా జుక్కల్ నియోజకవర్గం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. మా నియోజికవర్గంలో జుక్కల్ మరియు బిచ్‌కుంద మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం జరిగింది. మద్నూర్, పిట్లంగూడా కూడా పంటల్లో గానీ, వాతావరణంలో కాని అంతా సేమ్‌గా ఉంటాయి. నష్టం నాలుగు మండలాల్లో సమానంగా జరిగింది. కాబట్టి, మద్నూర్, పిట్లంగూడా లను కూడా కరవు మండలాలుగా ప్రకటించాలని కోరుతున్నాను. నిజాంసాగర్‌లో 17 గ్రామ పంచాయితీలు ఉంటే, 10 గ్రామ పంచాయితీలు కమాండ్‌లో వస్తాయి. 7 గ్రామ పంచాయితీలు నాన్ కమాండ్‌లో ఉన్నాయి. నాన్ కమాండ్‌లో ఉన్న 7 పంచాయితీల్లో పంటనష్టం పూర్తిగా జరిగింది. కాబట్టి, ఈ ప్రాంతాన్ని కూడా కరవు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతున్నాను.

SMT.SUMAN RATHOD: Sir, today we are taking up the issue of Drought and the losses suffered by the farmers. Sir, the farmers of Khanapur Assembly Constituency in Adilabad District have also suffered major losses in the recent drought. On our demand, a portion of the compensation was paid to the affected farmers, but still much more has to be done in this regard as the compensation paid was not sufficient. I demand that adequate subsidy should be given to the said farmers, especially the cotton growers. Sir, I would like to recall that three Ministers have been changed as incharge Ministers for Adilabad District in the recent past. The Hon'ble Chief Minister has also paid a visit to Adilabad District during the recent Rachchabanda Programme and promised a lot of measures for the welfare of the farmers, for which I thank the Hon'ble Chief Minister. Lastly, I would like to give suggestion to the Government to enhance the rate of compensation being paid to all the affected farmers. Thank you.

శ్రీ ఎమ్. రాజేష్ కుమార్ (చింతలపూడి) : అధ్యక్షా , రాష్ట్రంలో ఉన్న వర్షాభావ పరిస్థితులు, కరవు పరిస్థితులు రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులన్నింటిపైన అన్ని పార్టీల వారు వారి వారి అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది. వాటితోబాటు గతంలో ఉన్న పరిస్థితులు, ఇప్పుడున్న పరిస్థితులు, భవిష్యత్తులో రైతాంగానికి ఏ ఏ సూచనలు చేయాలి, వారి భవిష్యత్తు బాగుండాలంటే ఏ ఏ రకమైన నూతన వ్యవసాయ విధానాలను తీసుకురావాలన్న విషయాలను కూడా ప్రస్తావించి ఉంటే బాగుండేదన్నది నా అభిప్రాయం. కరవు గురించి మాట్లాడండి అంటే, రాజకీయ కరవు గురించి, అధికార కరవు గురించి చాలా మంది మాట్లాడడం జరిగింది. ఇది బాధాకరం. ఇప్పుడున్న పరిస్థితుల్లో వ్యవసాయ రంగం, రైతులు కూడా పూర్తి స్థాయిలో నష్టపోయిన మాట వాస్తవం. తరతరాలుగా సేద్యం చేసే వారు ఏవరైతే ఉన్నారో వారికి నష్టం జరుగుతున్న మాట వాస్తవం. పండించిన పంటకు రైతుకి గిట్టుబాటు ధర లేక, వేసినటువంటి పంట దిగుబడి సరిగా లేక రైతు అసంతృప్తితో ఉన్న మాట వాస్తవం. భవిష్యత్తులో కూడా ఇదేరకమైన పరిస్థితి కొనసాగకుండా ఉండాలంటే, ఇటు రైతు బాగుండాలన్నా, అటు రైతు పండించిన పంట బాగుండాలన్నా, వినియోగదారుడు కూడా

బాగుండాలంటే, దళారీ వ్యవస్థను, మధ్యదారీ వ్యవస్థను పూర్తిగా తప్పించి, రైతాంగాన్ని వినియోగదారుణ్ణి ఒక గాటన కట్టే ఒక విధానాన్ని తీసుకురావాలని చెప్పి చెపుతున్నాను. ఈ విషయమై ఈ సభ మొత్తం ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

మ.2.40

ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా కూడా రైతుల గురించి పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి కొత్త కొత్త వంగడాలను ఈ రాష్ట్రంలో తీసుకురావలసిన అవసరం ఎంతో ఉంది. వ్యవసాయ శాఖతోబాటు పశు సంవర్ధక శాఖను చూసినట్లయితే ఇక్కడున్న పరిస్థితుల్లో భవిష్యత్తులో యువతరం ఎవరూ కూడా వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. యువతరం అంతా విదేశాలకు ఉద్యోగాల కోసం వెళుతున్నారు. ఇక్కడున్న ఉద్యోగాలు చేయాలన్న ఆలోచన లేదు. ఇక్కడ వందెకరాల పొలం ఉన్న ఆసామి తాను వ్యవసాయం చేస్తున్నా తన కొడుకును మాత్రం రైతుగా మార్చాలని అనుకోవడం లేదు. కారణమేమిటంటే, ఒకప్పుడు రైతు ఆరు నెలల సమయంలో ఒక పంట పండిస్తే, దానితో పొందే ఆదాయాన్ని ఈ రోజు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఒక రోజులో సంపాదిస్తున్నారు. కాబట్టి రైతు తను కొడుకొను వ్యవసాయంలోకి దించడానికి ప్రయత్నించడం లేదు. వంద ఎకరాల ఆసామి అయినా, వేయి ఎకరాల ఆసామి అయినా తన కొడుకుతో వ్యవసాయం చేయించే పరిస్థితి లేదు. ఇపుడున్న పరిస్థితుల్లో పెరుగుతున్న ఎరువులు, పురుగు మందులు, కీటక నాశనుల ధరలు ఎక్కువగా ఉండడమే అందుకు కారణం. కావున వాటిని తగ్గించవలసన అవసరం ఎంతైనా ఉంది. ఈ పరిస్థితులను దృ ష్టిలో పెట్టుకొని భారతదేశంలో ఏ రకంగా వీటిని తగ్గిస్తే ఏ మేరకు రైతులకు మేలు చేయగలుగుతామో ప్రభుత్వం ఆలోచించాలి. అంతే కాకుండా, ఎప్పటి నుంచో వస్తున్న సనాతన వ్యవసాయ విధానాలు కాకుండా కొత్త విధానాలు, ఇతర రాష్ట్రాలు, దేశాలలో అనుసరిస్తున్న విధానాలను మనం అధ్యయనం చేసి మనం వాటిని కూడా అమలుచేయగలిగితే తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేసే పరిస్థితి వారు ఏ విధంగా సాధిస్తున్నారో, ఆ విధానాలను మనం అధ్యయనం చేయడానికి ఏయే విధానాలను అవలంబించాలనే దాని గురించి నాలుగైదు రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా తీసుకొన్న నిర్ణయాన్ని మేం పూర్తి స్థాయిలో స్వాగతిస్తున్నాం.

చైనాలో జనాభా 1.34 మిలియన్ల హెక్టార్లు ఉంటే పండించేది 500 మిలియన్ మెట్రిక్ టన్నులు. మన దేశ జనాభా 1.24 బిలియన్లు ఉంది. 2050 సంవత్సరానికి ప్రపంచంలో అన్ని దేశాల కంటె మన దేశ జనాభా ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే, పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని చైనాలో 1.3 మిలియన్ల హెక్టార్ల భూమి ఉంటే వారు పండించేది 540 మిలియన్ మెట్రిక్ టన్నులు కనుక మనం 1.8 మిలియన్ హెక్టార్లు ఉంటే పండించేది కేవలం చాలా తక్కువ మాత్రమే. వారితో పోల్చుకుంటే మనం ప్రపంచ వ్యవసాయోత్పత్తిలో కేవలం 7 శాతం మాత్రమే పండిస్తున్నాం. మనకన్నా తక్కువ భూమి ఉన్న చైనా 18 శాతం ఆహా రోత్పత్తిని ఏ విధంగా సాధిస్తున్నదని పరిశీలిస్తే ఆ దేశంలో వారు కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. మరి మనం కొత్త టెక్నాలజీని ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నాం? మనకున్నటువంటి అవకాశాలతో ఎక్కువ ఉత్పత్తిని సాధించగలిగే టెక్నాలజీ గురించి అధ్యయనం పూర్తి స్థాయిలో చేయలేదు. చైనా, ఇతర దేశాలు ఉపయోగిస్తున్న టెక్నాలజీని, వ్యవసాయ విధానాలను, కొత్త వంగడాలను ఏ విధంగా సృష్టిస్తున్నారో, వాటిని మనం కూడా అనుసరించి తక్కువ

రసాయనిక ఎరువులను ఉపయోగించే విధంగా ఇక్కడున్నటువంటి పరిస్థితులకు తగినట్లుగా వాటిని మార్చుకోవలసిన అవసరం ఉందని మన సభ్యులందరం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతే కాకుండా సాధారణంగా ప్రతిపక్షం, ఇతర రాజకీయ పక్షాలు మాట్లాడుతూ ప్రభుత్వం మీద నిందలు వేయడం పరిపాటిగా మారింది. సభ సమావేశమైనది అందుకోసం కాదని ప్రతి ఒక్క రాజకీయ పార్టీ గుర్తించాలి. రైతులందరూ ఏ రాజకీయ పార్టీ గానీ, ఏ శాసన సభ్యుడు గానీ తమ గురించి ఆలోచిస్తున్నారా, లేదా అనే ఆలోచిస్తున్నారు, చూస్తున్నారు. కనీసం పది నిమిషాల పాటైనా ఆ విషయాల గురించి ఇక్కడ ఈ సభలో చర్చించే విధంగా మనం ఆ రకమైన టెక్నాలజీ అవలంబించి ఏవిధమైన ఎరువులు వేయాలి, సబ్సిడీలు ఇవ్వాలి అన్న విషయాలను గురించి మాట్లాడితే బాగుంటుందని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అంతేకాకుండా ప్రపంచం మొత్తం మీద ఈ రోజు ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. వాటిని మనం గుర్తించాలి. భారతదేశంలో గతంలో అత్యధిక శాతం శాకాహారులు ఉన్నారు. ఈనాడు చాలా మంది శాకాహారం నుంచి మాంసాహారానికి మారుతున్నారు.

(అంతరాయం)

నేను వ్యవసాయం గురించే మాట్లాడుతున్నాను. మీరు అధికార కరవులో ఉన్నారు కాబట్టి దాని గురించి మాట్లాడుతున్నానని అనుకుంటున్నారు. చిన్నవాడినైనా కొత్తగా వచ్చిన నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందువలన రాష్ట్రంలో ఇపుడున్న పరిస్థితుల గురించి నేను మాట్లాడుతున్నాను. ఇంకొకటి, మనం వ్యవసాయ రంగానికి ఇస్తున్న సబ్సిడీలను ఇంకా పెంచాల్సిన అవసరముంది. 2004కు ముందున్న వ్యవసాయ పరిస్థితుల వలన అప్పుడు పాశ్చాత్య దేశాల నుంచి వచ్చిన వారు ఇక్కడ ఫోటోలు తీసుకొనేవారు. ఇపుడు మనం ఇచ్చే సబ్సిడీల వలన పాశ్చాత్య దేశాల వారు ఇక్కడకు వచ్చి ఫోటోలు తీసుకొనేటువంటి పరిస్థితి లేదు. ఈ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చే సదుపాయాలు, మెట్ట ప్రాంత రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడం వలన కొన్ని లక్షల ఎకరాల భూమిని సాగులోకి తెచ్చిన ఘనత మా ప్రభుత్వానికి వచ్చిందని తెలియజేస్తున్నాను.

ఇందిర జలప్రభ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూమిలో లక్షల బోర్లు వేసి, వాటి ద్వారా పది లక్షల ఎకరాలకు నీరందించి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు వారికి శాశ్వత ప్రాతిపదికన ఆదుకొంటున్నారని తెలియజేసున్నాను. ఈ పథకానికి సంబంధించి మీ మీ నియోజకవర్గాలలోని ఎస్సీ, ఎస్టీ రైతులకు శాసనసభ్యుల ద్వారా ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ, మీ మీ నియోజకవర్గాలలో ఎస్సీ, ఎస్టీ రైతులకు ఈ పథకం అమలుచేసేందుకు అవకాశముంది. లక్ష బోర్లు మాత్రమే కాదు, అవసరమైతే పది లక్షల బోర్లు అయినా వేసేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

జలయజ్ఞం ద్వారా చైనాలో కొత్త డ్యామ్‌లు కడుతున్నారు. వాటికి సంబంధించి అధ్యయనం చేసేందుకు మనమందరం కలిసి అక్కడకు వెళ్లి చూద్దామని మీద్వారా తెలియజేస్తున్నాను. వారు అనుసరిస్తున్న మెకనైజేషన్ విధానాన్ని, పాశ్చాత్య దేశాలు, ఇతర దేశాలు అనుసరించే విధానాన్ని మనం అనుసరించే అవకాశం లేదు. అక్కడి పరిస్థితులు, ఇక్కడి పరిస్థితులు వేరు. అక్కడ ఒక్కో రైతుకు వందల, వేల ఎకరాల భూమి ఉంటుంది. మన దేశంలో చిన్న కమతాలు ఉన్నాయి. మన దేశంలో కుటుంబానికి అరెకరం, ఎకరం, రెండెకరాలు భూమి మాత్రమే ఉంటుంది. ఈ రాష్ట్రంలో పాశ్చాత్య దేశాల మెకనైజేషన్‌ను అమలుచేసే విధంగా

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. చిన్న చిన్న లోపాలున్న మాట నిజమే. యువ శాసన సభ్యునిగా నాకు మాట్లాడేందుకు అవకాశం ఉంది కాబట్టి చెబుతున్నాను. మార్కెట్‌లో తైవాన్ స్ప్రేయర్ రూ.9,000/-లు ఉంది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీని ఇస్తుంది. రైతులు రూ.7500/-లు చెల్లించి, ప్రభుత్వం రూ.7500/-లు కలిపి కంపెనీకి ఇస్తుంది. ఏదైనా సదుపాయం కల్పించినపుడు దానిని నేరుగా రైతులకే అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. మధ్య దళారీలను ప్రోత్సహించకూడదు.

(అంతరాయం)

వ్యవసాయం గురించి వారు మాట్లాడడం కాదు. వారి హయాంలో నా నియోజకవర్గంలో తాటి చెట్లు ఎండిపోయాయి. ఆ రోజులు గుర్తొచ్చి మేం కూడా బాధ పడ్డాం. భవిష్యత్తులో కూడా రైతులు ఏ విధమైన ఇబ్బంది పడకుండా ఉండాలంటే మనమేం చేయాలో ఆలోచించాలి.

(అంతరాయం)

తక్కువ రసాయనిక ఎరువులు వాడాలంటే, దానికి ప్రతిగా వర్మీకల్చర్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. రసాయనిక ఎరువులు విరివిగా వినియోగించడం వలన రైతులకు ఉత్పాదక ఖర్చు పెరుగుతున్నది, దిగుబడి తగ్గుతున్నది. ఆ విధంగా పండించిన ఆహారధాన్యాలు తినడం వలన ప్రజలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి వర్మీ కల్చర్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రీన్ హౌస్ ఎఫెక్ట్‌ను మన రాష్ట్రానికి తీసుకొచ్చి డ్రిప్ మరియు స్ప్రింకర్ల విధానాన్ని ఎక్కువగా అమలుచేసినట్లయితే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని సాధించడానికి వీలుంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేస్తూ, చిన్నవాడినైనా నాకు ఇంత చక్కటి అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.2.50

శ్రీ ఇ. లక్ష్మీనారాయణః అధ్యక్షా, చిట్టచివరికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు . పొలాలన్నీ హలాల దున్ని హేమం పండించే శ్రామికుడు, రైతే రాజు అని అంటాం, రైతే దేశానికి వెన్నెముక అంటాం, ఆ రైతు వెన్ను విరిగే పరిస్థితి ఈ రోజు నెలకొని వుంది. రైతే రాజు, మరి ఆ రాజు పంటలు వేసిన తర్వాత ఎరువుల కోసం బజారున పడిన పరిస్థితి వుంది. ఒకవైపు అప్పులు తీసుకొచ్చి పెట్టుబడులు పెట్టి పంటలు వేసి ప్రకృతి వైపు చూస్తే, ఆ ప్రకృతి కరుణించక ఒకవైపు ఇబ్బంది పడుతూ, అరకొరగా వున్న భూగర్భ జలాలను తీసుకొచ్చి పంటలకు అందించడానికి కరెంటు కోసం చూస్తే – ఎన్నికలపుడు ఇచ్చిన 9గంటల కరెంటు వాగ్దానం పక్కకు వెళ్లిపోయింది. కనీసం ఏడు గంటల పాటు కూడా కరెంటు కూడా లేక రైతు దారుణమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాడు. 16 జిల్లాలలో 17 రోజుల పాటు మేము బృందాలుగా బయలుదేరి పత్తి చేళ్లలోకి పోతే అక్కడ దారుణమైన పరిస్థితుల్లో రైతు వున్నాడు. ఎకరాకు రూ.25వేలు పెట్టుబడి పెట్టి, రూ.10వేలు కౌలు కట్టి పత్తి పంట నష్టపోయి దారుణమైన పరిస్థితుల్లో రైతు కొట్టుమిట్టాడుతున్నాడు.

అధ్యక్షా, నిజామాబాదు, గుంటూరు మరియు ఇతర జిల్లాలలో కొంత పసుపు పంట వేస్తారు. గతంలో పసుపుకు రూ.19వేల ధర వుందనే ఆశతో పంట వేస్తే, ఈ రోజు పసుపు ధర రూ.3500లకు పడిపోయింది. పసుపుకు ఎకరాకు లక్ష రూపాయల పెట్టుబడి పెట్టవలసి వుంటుంది. గతంలో ఉన్న ధరను దృష్టిలో పెట్టుకుని ఈ వాణిజ్య పంటను వేసుకున్న రైతు దారుణమైన పరిస్థితిలో వున్నాడు. అధ్యక్షా, గతంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆసియాలోనే పేరెన్నికగన్న ఫ్యాక్టరీ . దాన్ని ప్రైవేటుపరం చేశారు. ఒక టన్ను చెరకు పండించడానికి రూ.2500లు ఖర్చు చేస్తే ఈ రోజు రైతుకు రూ. 2100 నుండి రూ.2200లు ఇస్తున్నారు. ఇది ఏమాత్రం గిట్టుబాటు కాదనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. క్వింటాలు వరిని పండించడానికి రూ.1400లు ఖర్చు అయితే రూ.1110ల మద్దతు ధర ఇస్తున్నారు, ఇది ఏమాత్రం గిట్టుబాటు కాదు. ఈ రూ.1110లు కూడా ఇవ్వని పరిస్థితి నేడు నెలకొంది. ఛత్తీస్‌ఘడ్‌లో ఈ ధరకు రూ.200లు బోనస్‌గా కలిపి ఇస్తున్నారు. మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో కూడా ఆ ప్రభుత్వాలు వరికి ఈ విధంగా ఇస్తున్నాయి. కానీ ఇక్కడ ఆ పరిస్థితి లేదు. ఈ రోజున్న పరిస్థితుల్లో రైతన్న కరువుతో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ రోజు ఒకవైపు కరువుపై చర్చ జరుగుతోంది. గతంలో లైలా తుఫాను, జల్ తుఫాను, వరదలు వచ్చిన పరిస్థితులున్నాయి. వారిని ఏ విధంగా ఆదుకుంటారని అడుగుతున్నాను. వరదలు వచ్చినపుడు ప్రధాన మంత్రి గారు వచ్చారు. ప్రధాన మంత్రి గారు వచ్చి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇస్తే, ఆ వెయ్యి కోట్ల రూపాయలను ఈ రాష్ట్రానికి వచ్చే వివిధ పథకాలకు సంబంధించి సర్దుబాటు చేసి బాధ్యత తీర్చుకున్నారు. క్రాప్ హాలిడే తీవ్రతను ప్రభుత్వం గమనించినటువంటి పరిస్థితిలో లేకుండె. మోహన్ కందా కమిటీ నివేదిక తర్వాతే దాని తీవ్రతను అర్థం చేసుకునే పరిస్థితి వచ్చింది. రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అంటూనే ఆ రైతు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రైతును ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

ఈ రోజు మంత్రి గారు మాట్లాడుతూ శాశ్వత పరిష్కారాన్ని సూచించమని అడగడం జరిగింది. నా పరిధిలోనిది కాకపోయినా ఇక్కడ ప్రస్తావించక తప్పదు. ఈ నదుల అనుసంధానం అన్నది శాశ్వత పరిష్కారం . ప్రాణహిత-చేవెళ్ల, పోలవరం ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా పరిగణించి యుద్ధ ప్రాతిపదిక మీద పూర్తి చేయడమన్నది దీనికి శాశ్వత పరిష్కారం . గతంలో మనకు 50లక్షల టన్నుల కెపాసిటీ గల గోడౌన్లు అందుబాటులో వుండె, గిట్టుబాటు ధర లేని పరిస్థితుల్లో, మంచి ధర వచ్చేంత వరకు నిలువ వుంచుకునే పరిస్థితి రైతుకు వుండేది. ఆ విషయంలో మనం చొరవ తీసుకోవలసిన అవసరం వుంది. 50 లక్షల హెక్టార్లలో పంటలు నష్టపోయి కరువు బారిన పడిన రైతులకు తక్షణ సహాయం క్రింద కనీసం వంద కేజీల బియ్యం ఇవ్వాలి. రెండున్నర ఎకరాలున్న సన్న, చిన్నకారు రైతులు కరువు బారిన పడ్డారు. ఆ మళ్లల్లో పని చేస్తున్న రైతు కూలీలు కరువు బారిన పడిన పరిస్థితి వుంది. వారికి కూడా తక్షణ సహాయం క్రింద వంద కేజీల బియ్యం వెంటనే కేటాయించ వలసిన అవసరం వుంది. ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద వరి, పత్తికి సంబంధించి హెక్టారుకు ఇస్తున్న రూ.6వేలు సరిపోదు, రూ.10వేలు ఇవ్వవలసిన అవసరం వుంది. రుణాల మీద వడ్డీని మాఫీ చేసి, రుణాలను రీషెడ్యూల్ చేసి, వడ్డీలేని రుణాలను మళ్లీ రైతులకు ఇవ్వవలసిన అవసరం వుంది. ఆ విధమైన ప్రయత్నం మన వైపు నుంచి కొనసాగాలి. రైతులను ఆదుకోవలసిన మనం – గతంలో ఆ రైతుల మీద కాల్పులు జరిపే వరకు దారి తీసిన ఎర్ర జొన్నలకు సంబంధించిన వివాదం, దాని ప్రభావం ఎంత వుందో ప్రత్యక్షంగా మీకు తెలుసనే నేను భావిస్తున్నాను. ఆ రోజు అంత పోరాటం జరిగినా ఇప్పటికి కూడా ఆ బకాయిలు చెల్లించలేదనే విషయాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

రాష్ట్రంలో 865 కరువు మండలాలను గుర్తించారు. ఇంకా కొన్ని గుర్తించాలంటున్నారు, మొత్తం 876 మండలాలని చెబుతున్నారు. ఇవి నోటిఫై చేసే విషయంలోనే చాలా ఆలస్యం జరిగింది. ఐదు రోజుల క్రిందట మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో కరువుకు సంబంధించిన విషయంపై నిర్ణయాలు తీసుకుంటారని ఆశించాం . రైతుల పట్ల ఆలోచన చేయకుండానే, ఆ విషయంపై ఏ విధమైన నిర్ణయాలు తీసుకోకుండానే మంత్రివర్గ సమావేశం ముగిసింది. కేంద్రానికి ఇప్పటి వరకు నివేదిక పంపిన పరిస్థితి లేదు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన సహాయాన్ని రాబట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. నివేదికలను పంపడం లోనే తాత్సారం చేస్తే అక్కడి నుంచి సహాయం రావడంలో మరింత ఆలస్యం అయ్యే అవకాశం వుంది. మావైపు నుంచి వెంకయ్యనాయుడు గారు పార్లమెంటులో కరువు పరిస్థితిని ప్రస్తావించారు. ఈ విషయంలో మా ప్రయత్నం కొనసాగుతోంది. కరువుకు సంబంధించి తక్షణ సహాయం క్రింద ప్రతి మండలానికి రూ.2కోట్లు విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతులను ఆదుకునే విషయంలో సంపూర్ణంగా ప్రభుత్వం ముందుకు రావలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ ఎ.సురేష్ (ఎర్రగొండపాలెం)ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితిపై స్వల్ప వ్యవధి చర్చలో పాల్గొనేందుకు నాకు అవకాశం కల్పించినందుకు మీకు, మన సభా నాయకులు గౌరవ ముఖ్యమంత్రిగారికి, మా విప్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. కరువు మీద చర్చకు ఎన్నిసార్లు ఈ సభ సాక్షిగా నిలబడిందో మనందరికీ తెలిసిన విషయమే. కరువు వచ్చిందంటే ప్రభుత్వాన్నో, లేకపోతే ఒక పార్టీనో నిందించడం, లేకపోతే ఆయా ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో ఏమైనా లోపాలుంటే వాటి మీద చర్చించడమో జరుగుతోంది. అయితే ఏది చేయాలన్నది ఇక్కడ ఉన్న సీనియర్ సభ్యులకు బాగా తెలిసిందే.(కం)

మ.3.00

ఇది కేవలం ప్రకృతి వైపరీత్యం తప్ప దీనికి కారణం ఎవరి మీద ఆపాదించ లేము, ఎవరిని నిందించలేము. ఆంధ్రప్రదేశ్ రైతాంగం, రైతు కూలీలు, కాయకష్టం చేసే వారు, చేతి వృత్తుల వారందరూ ఎన్నో కష్టాలలో ఉన్నారు. వారికి పని లేకుండా పోయింది. తింటానికి తిండి లేదు. నిరాశ నిస్పృహలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారి కుటుంబ పోషణకు, వారి జీవనం గౌరవప్రదంగా జీవించడానికి, వారిలో ధైర్యం నింపి బాసటగా నిలబడవలసిన అవసరం ప్రజా ప్రతినిధులమైన మనపై ఉంది. వారికి చక్కటి సందేశాన్ని సభ ద్వారా పంపించవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ఈ రోజు కరవు గురించి చాలామంది మాట్లాడారు. కొంతమంది నిర్మాణాత్మకమైన సజెషన్సు ఇచ్చారు. కొంతమంది ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోశారు. కొంతమంది సమాసాలకు, ప్రాసలకు ప్రాధాన్యతనిచ్చి, రక్తి కట్టించాలనే ప్రయత్నం చేశారు. నాకిచ్చిన సమయం తక్కువ కాబట్టి గణాంకాల జోలికి పోను. కరవు మీద చర్చకు మొదటిసారిగా శాసన సభలో అవకాశం ఇచ్చినప్పుడు నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వాలని, నేను లైబ్రరీకి వెళ్లి సీనియర్ శాసన సభ్యుల ఉపన్యాసాలు చదివాను. ప్రతిసారీ ప్రతిపక్షంలో వాళ్లు సీనియర్ శాసన సభ్యులు దీని మీద చర్చించినప్పుడు ఒకే అంశాన్ని గురించి చెప్పిందే చెప్పినట్టుగా ఒక ఆవు కథలాగా చెప్పారు. ఒక ఇంగ్లీషు సామెత ఉంది. అది అన్ పార్లమెంటరీ అవుతుందేమో తెలియదు కాని Old wine in new bottle. కొంతమంది మొదలు పెట్టింది ఒక చోట తిరిగి తీసుకు వచ్చింది వేరొక చోట అని గమనించడం జరిగింది. కొంతమంది పుంఖాను పుంఖాలుగా స్టాటిస్టిక్స్ చెప్పారు. సభా కాలం చాలా విలువైంది. ఈ కాలాన్ని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఏవో ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. కరవు వల్ల జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో ఎలా

జరిగాయి? సహాయ చర్యలు , పరిష్కార మార్గాలు ఎలా ఉన్నాయి? దీర్ఘకాలిక పారిష్కార మార్గాలు ఏమిటి? శాశ్వత పరిష్కార మార్గాలు కనుక్కోవలసిన అవసరం ఉంది. ఈ కరవును కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే డబ్బుతో నష్టాన్ని పూడ్చలేమని మనందరికీ తెలుసు. కాని కొంతవరకు నిలదొక్కడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఎన్నో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఒక్క సెంటీ మీటరు వర్షాన్ని కురిపించడానికి ఎంతో ప్రయాస పడ్డామని అందరికీ తెలుసు. కరవుకు సంబంధించి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించడం జరిగింది. కొంతమంది వాటిని పదే పదే ప్రస్తావించారు. ఆ ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఏమి చర్యలు తీసుకున్నారో అందరికీ తెలుసు. 865 మండలాల్లో కరవును ప్రకటించడం జరిగింది. 12 జిల్లాల్లో నూటికి నూరు శాతం మండలాలను ప్రకటించడం జరిగింది. వాటిలో కూడా తప్పులు వెతుకుతున్నారు. కొంతమంది విడతల వారీగా కరవు మండలాలను ప్రకటిస్తారా అని హేళన చేయడం జరిగింది. ఏ ప్రాంతం అయినా వర్షపాతం ఆధారంగానే కాకుండా కరవు మండలాన్ని ప్రకటించకూడదని, ఇతర అంశాలైన పంట నష్టం ఏ మేరకు జరిగింది, పంట ఎంత పండింది, డ్రై స్పెల్స్ ఆధారంగా తీసుకొని ప్రకటించాలని సభకు తెలియ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో చాలా లిబరల్‌గా వెళ్లాలి. ఇబ్బందులున్న చోట దృష్టిలో పెట్టుకొని కరవు మండలాలను ప్రకటిస్తే సహాయక చర్యల వల్ల వారికి కూడా లాభం చేకూరుతుందని ఇన్ని మండలాలను కరవు మండలాలుగా ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది. యువకులు, ఉత్సాహవంతులైన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు ఒక సంవత్సర కాలంలోనే రైతాంగానికి మేలు చేసిన కార్యక్రమాలను నేను కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. అందరూ స్పష్టంగా చెప్పారు. మీకు నచ్చినా నచ్చక పోయినా అవన్నీ వాస్తవాలు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వమని తెలియ చేస్తున్నాను. మీకు నచ్చక పోతే మొన్న జరిగిన రచ్చబండ కార్యక్రమం గురించి చెప్పవలసిన అవసరం లేదు. ఎన్నో లక్షల మందికి లబ్ది చేకూరిందని అందరికీ తెలిసిందే.. ప్రజలు పార్టీలకు అతీతంగా స్పందించారని అందరూ గమనించే ఉంటారు. కొంతమంది సభలో పార్టిసిపేట్ చేయకుండా బాయ్‌కాట్ చేయాలని ప్రయత్నం చేశారని, వారంతా ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. కరవు నివారణ చర్యల్లో భాగంగానే ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీలకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ మొదలైన స్కీములన్నీ తెలిసిన విషయాలే. ఇన్‌పుట్ సబ్సిడీ నేరుగా రైతుల అకౌంట్‌లోకి జమ అయ్యే విధంగా చేసిన సంగతి కూడా గుర్తు చేస్తున్నాను. ఎక్స్‌టెంట్ ఆఫ్ డ్యామేజి గురించి కూడా కామెంట్ చేశారు. ఎర్రగొండపాలెం నియోజక వర్గంలో 5 కరవు మండలాలను ప్రకటించడం జరిగింది. ఎక్స్‌టెంట్ ఆఫ్ డ్యామేజ్ ఏరియాను డిసైడ్ చేయడంలో ఆదర్శ రైతుల పాత్ర గురించి కామెంట్ చేశారు. చెప్పారు. కాని వారి అసెస్‌మెంట్ ద్వారానే కాకుండా రెవిన్యూ అధికారులు కూడా అసెస్ చేసి నిర్ధారిస్తున్నారు. ఆదర్శ రైతులకు ఎక్స్‌టెంట్ ఆఫ్ డ్యామేజ్ విషయం నిర్ధారించే అవకాశం వారికి కూడా కల్పించాలని కోరుతున్నాను.ఈ రోజు శాశ్వత పరిష్కారంలో భాగంగా జలయజ్ఞం కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ఇన్ని ప్రాజెక్టు ద్వారా సాగునీరు, త్రాగునీరు కల్పించాలని ప్రభుత్వం ప్రయారిటీ లిస్టులో పెట్టి గ్రీన్ ఛానెల్‌లో భాగంగా వాటికి నిధులు కేటాయించడంలో చొరవ తీసుకుంటుందని గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా ఎన్‌ఆర్‌జిఎస్, ఇందిర జలప్రభ కార్యక్రమాల ద్వారా కరవు నివారణకు శాశ్వత పరిష్కారాలు చేసింది. వాటి వల్ల ప్రజలకు ఉపయోగం జరుగుసతుందనే మాట వాస్తవమని తెలియ చేస్తుంది.

మ.3.10

కాబట్టి వాటి అమలుకు నిర్మాణాత్మకమైన సూచనలిస్తే, తప్పకుండా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవిచేస్తున్నాను. మన రైతులకే కాదు, సామాన్య మానవునికి తాగునీటి ఇబ్బంది ఉందని తెలియజేస్తున్నాను. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. పోయిన సంవత్సరం నుండి ఇప్పటివరకూ ఒక సారి స్టేటస్‌ను గమనించాలి. రూరల్ వాటర్ సప్లై స్కీమ్‌కి సంబంధించి మాట్లాడుతున్నాను. ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ వాటర్ అనే ఐటమ్ చాలా ముఖ్యమైనది. నేను వచ్చి రెండు సంవత్సరాలు అయ్యింది. ఇంతవరకూ ఈ కరవు ప్రాంతంలో నీటి ఎద్దడి ఉన్నప్పటికీ ట్రాన్స్‌పోర్టేషన్ జరగలేదు, ఇప్పుడు జరిగిందని నా నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారు. కాబట్టి ట్రాన్స్‌పోర్టేషన్ విషయంలో రేట్ రివిజన్‌కి సంబంధించి ప్రభుత్వం కృషి చేసిందని తెలు పుతున్నాను. సాగునీరు, పశువులకు కావలసిన గ్రాసం, నీటి అవసరాలకు సంబంధించి వారిచ్చిన సలహా లను ప్రభుత్వం ఆల్‌రెడీ ఇంప్లిమెంట్ చేస్తుందని తెలుపుతున్నాను. ఒక చిన్న మాట చెబుతున్నాను. పారద ర్శకంగా, అవినీతిరహితంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్య మని, ముందుంది మరింత మంచి కాలమని భరోసా ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఏ. ప్రవీణ్ రెడ్డి (హుస్నాబాద్): అధ్యక్షా, కరవు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో దాదాపు అన్ని జిల్లాలలో కరవు వచ్చింది. 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపట్టింది. చర్యలు చేపట్టినప్పుడు, పూర్తి స్థాయిలో వారికి సహాయం అందడంలో జాప్యం జరుగుతోందని, అవసరాల దృష్ట్యా సహాయాన్ని పెంచడం జరిగింది. ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ, ప్రతిపక్షం వారు విమర్శించాలనే ఉద్దే శ్యంతో విమర్శించడం జరుగుతోంది. మనం ఒకసారి గమనించినట్లయితే , అంతకు ముందు ధాన్యానికిచ్చే మద్దతు ధరని రూ. 520/- నుండి రూ. 590 రూపాయల వరకూ పెంచడం జరిగింది. 2004 సంవత్సరం తరువాత దాదాపు 1110/- రూపాయల వరకూ పెంచడం జరిగింది. ఏ విధంగా పెంచడం జరిగిందో ప్రతిపక్షం గమనించాలి. ఇదివరకూ క్వింటాల్ పత్తికి రెండు వేల రూపాయల మద్దతుధర ఇచ్చేవారు, దానిని ఆరు వేల రూపాయలకు పెంచడం జరిగింది. ఇది కాకుండా బి.టి పత్తి వంగడాలు వచ్చాయి. దానికి మార్కెట్‌లో 1850 రూపాయలిస్తే, దానిని 750 రూపాయలకు తగ్గించడానికి రఘువీరారెడ్డి గారు ప్రయత్నించారు. కోర్టులో కేసు వేశారు. బి.జె.పి ప్రభుత్వం మరియు ఇతర ప్రభుత్వాలు దానికి సాహసం చేయలేదు, ఆ రోజు రఘువీరా రెడ్డి గారు ప్రయత్నం చేసి దానిని తగ్గించడం జరిగింది. రైతాంగానికి మేలుచేశారని చెప్పడం జరిగింది. గత సంవత్సరం క్వింటాల్ పత్తి ధర ఆరు వేల రూపాయలుండగా ఈ సంవత్సరం మూడు వేల అయిదు వందల రూపాయలకు కొనడం జరుగుతోంది. ఎక్స్‌పోర్ట్ పర్మిషన్స్ ఇచ్చినప్పటికీ లాభం లేకపోయింది. సి.సి.ఐ వారు కొనవలసి ఉన్నప్పటికీ కొనడం లేదు. వారు కొనేవిధంగా ఒత్తిడి తీసుకొచ్చి కొనిపించేటట్లు చేయాలని కోరుతున్నాను. వారికి తిరిగి అయిదు వేల రూపాయలు వచ్చేటట్లు చేయాలి, అదే విధంగా పత్తికిచ్చే మద్దతు ధరను పెంచే విధంగా కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావాలి. వడ్ల మీద ఇప్పుడు పెంచిన ధర కంటే ఇంకా 120 రూపాయలు పెంచాలని, దానికి సంబంధించిన శాంక్షన్ రాలేదని, ఆ విధంగా పెంచేటట్లు కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలి. ఆలస్యం చేస్తే రైతాంగానికి చెందదు, అది మిల్లర్లకు చెందుతోంది. రాష్ట్రప్రభుత్వం ఫ్రీ కరెంట్ ఇచ్చింది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో చాలా బావులున్నాయి. కరెంట్ వాడకం ఎక్కువగా జరుగుతోంది. చిన్న, సన్నకారు రైతులకు లాభం చేకూరుతోంది. అయిదు వేల కోట్ల రూపాయలు లాభం చేకూరింది. రబీలో చేసిన ప్రొక్యూర్‌మెంట్‌ని చూస్తే, ఐ.కె.పిల ద్వారా 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రొక్యూర్ చేయడం జరిగింది. హిస్టరీలోనే మొట్టమొదటి సారిగా ఈ ప్రభుత్వం చేపట్టింది. యాభై కోట్ల రూపాయలు ఐ.కె.పి సెంటర్ల ద్వారా, మహిళా గ్రూపులకు కమీషన్ల ద్వారా ఖర్చు చేయడం జరిగింది. కేంద్ర

స్థాయిలో ప్రొక్యూర్‌మెంట్ చేసినప్పటికీ గోదాములు లేక ఇబ్బంది జరుగుతుంది కాబట్టి గోదాములు కట్టించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. హెక్టార్‌కి ఆరు వేల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీని ఇస్తున్నారు, దానిని రెట్టింపు చేయాలని కోరుతున్నాను. డ్రిప్ ఇరిగేషన్‌కి సంబంధించి అంతకు ముందు యాభై వేల రూపాయలిస్తే ఇప్పుడు లక్ష రూపాయల వరకూ ఇవ్వడం జరుగుతోంది. కరవు ఉంది కనుక దరఖాస్తు పెట్టుకునే వారందరికీ ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరడం జరుగుతోంది. ఎరువులకి సంబంధించి కేంద్రప్రభుత్వం సబ్సిడీ అనౌన్స్ చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరుగుతున్న దృష్ట్యా ఈరోజు ధరలన్నీ పెరుగుతున్నాయి. కేంద్రప్రభుత్వం ఇది వరకూ అనౌన్స్ చేసిన సబ్సిడీ కంటే ఎక్కువ సబ్సిడీని అనౌన్స్ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కోరాలని మనవి చేస్తున్నాను. వెజిటబుల్స్‌కి సంబంధించి కూడా ఎక్కువ సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను. చాలా మంది రైతులకు పని లేదు. ఇ.జి.ఎస్ పథకంలో చేరే విధంగా ఉన్నారు కనుక వారికి జాబ్ కార్డ్స్‌ని ఇప్పించాలని కోరుతున్నాను. శాసన సభ్యుల సిఫారసు మేరకు కొత్తగా పనులను గ్రామాలలో చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాని కోరుతున్నాను. డెయిరీ సెక్టార్‌కి సంబంధించి పాల ఉత్పత్తి తగ్గింది. వారు ఎక్కువ సంఖ్యలో పెట్టుబడి పెడుతున్నప్పటికీ వారికి గిట్టుబాటు అవ్వడం లేదు. వారికి వంద శాతం ఫాడర్ సబ్సిడీ ఇవ్వాలని, ఫీడ్ ఇవ్వాలని కోరుతున్నాను. రైతాంగానికి పావలా వడ్డీ ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. రబీ సీజన్‌లో వారికి లాభసాటిగా ఉండాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతానికి స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చి తెలంగాణా ప్రాంత రైతులను ఆదుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటు న్నాను.

మ.3-20

MR.SPEAKER: Demands from the main opposition party.

(తెదేపా సభ్యులు శ్రీ పి.రాములు తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

రాములు గారూ, మీరు చెంచుల సమస్యలు రాసి నాకు పంపించండి.

(అంతరాయం)

(తెదేపా సభ్యులు శ్రీ పి.రాములు తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా పదే పదే కోరసాగారు)

MR.SPEAKER: I will personally give it to the Minister. రాములు గారూ, మీకు నాకు పంపించండి. చెంచుల సమస్య నాకు రాసి పంపించండి. నేను మాట్లాడి పంపిస్తాను.

శ్రీ పి.రాములు(అచ్చంపేట)ః అధ్యక్షా, నేను ఇపుడు కొత్తగా శాసన సభ్యునిగా గెలిచినట్లయింది. గౌరవసభ్యులు ఎవరూ చెప్పని విషయాన్ని చెబుతున్నాను. ఎవరైనా గౌరవ సభ్యులు చెప్పిన విషయం నేను చెబితే నాకు మైక్ కట్ చేయండి. ముఖ్యంగా గమనించవలసినదేమంటే, మా మహబూబ్‌నగర్ జిల్లాతో బాటు, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించిన వందలాది మైళ్లలో విస్తరించి ఉన్న నల్లమల ప్రాంతంలో చెంచులతోబాటు ఇతర గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతం. ఈ సంవత్సరం వర్షాలు లేక అక్కడ నీరు అందుబాటులో లేవు. నల్లమల ప్రకృతి అందాలు వర్షాలు ఉన్నప్పుడు చాలా రమణీయగా ఉండేది. ఈ సంవత్సరం వర్షాలు లేక అక్కడ ఉన్నటువంటి చెట్లన్నీ వాడిపోయాయి, ఎండిపోయాయి. అక్కడ కనీసం మంచి

నీరు లేక, అటవీ ప్రాంతాలలోని గిరిజనులు, చెంచులు వ్యవసాయం చేసుకోలేకపోతున్నారని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. దయచేసి ఆ ప్రాంతంలో ఉన్న చెంచులకు అక్కడ తాగడానికి కూడా నీరు లేదు. వందలాది గొర్రెలు, మేకలు, పశువులను ఆ ప్రాంతం నుంచి దిగువకు తెస్తున్నారు. కావున ఈ విషయమై రెవిన్యూ మంత్రిగారు దృష్టి పెట్టాలని కోరుతున్నాను. అడవులలో నీటి వసతి లేదు. సెలయేర్లు, వాగులు, వంకలు ప్రవాహం లేక ఆగిపోయాయి. దయచేసి అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన నల్లమల ప్రాంతంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా మనవి చేసేదేమంటే, రాష్ట్ర ప్రజలందరూ రాష్ట్ర అసెంబ్లీ వైపు చూస్తున్నారు. కరవులో రైతులను ప్రభుత్వం ఏ విధంగా ఆదుకొంటుందా అని చూస్తున్నారు. అందుకొరకు ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేసేదేమంటే మీరు యువకిరణాల పేరుతో 18 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని యువతకు ఆశ పెట్టారు. ఈ రోజు రాష్ట్ర ప్రజానీకం రైతాంగానికి ముఖ్యంగా రైతు కిరణాలు అనే పథకాన్ని ప్రవేశపెట్టి రైతు కిరణాల ద్వారా రైతాంగానికి కావాల్సిన ప్రయోజనం కలిగించాలని, అపుడే ఈ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉంటుందని చెబుతున్నాను.

శ్రీ ఇ.దయాకర్ రావు (పాలకుర్తి): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు, రెవిన్యూ మంత్రిగారు దయచేసి ప్రెస్టీజ్‌కు పోకుండా........ ఎందుకంటే రఘువీరారెడ్డిగారు చాలా మాటలు చెబుతున్నారు. రఘువీరా రెడ్డిగారు మాటలు, కూతలు బాగా కూస్తారు, అవి బంద్ పెట్టి రైతుల కష్టాలు శ్రద్ధగా వినాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: దయాకర్ రావు గారూ,............

శ్రీ ఇ.దయాకర్ రావు: అధ్యక్షా, కరవుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దేవుని దయలేక వర్షాలు పడక కొంత కరవు వచ్చింది, ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం కొంత కరవు వచ్చింది. కల్తీ విత్తనాలతో, ఎరువుల కొరతతో, పంటలు సరిగా పండక, పండిన పంటకు సరైన ధర రాక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి గారు తెలంగాణ ప్రాంతంపై కక్ష కట్టి కరెంట్ కట్ చేశారు కాబట్టే కొంత కరవు వచ్చింది. ఏదో ఒక రూపంగా అన్ని విధాల ప్రభుత్వం వల్ల, దేవుడు కనికరించక ఇబ్బందులు పడుతున్నారు. ధరలు పెరిగాయి, దీనికి తగ్గట్లు పేరుకు మాత్రమే కరవుకు సహాయం అందించకుండా పెరిగిన ధరలకు తగినట్లుగా సహాయం కూడా ప్రకటించాలని మేం డిమాండ్ చేస్తున్నాం. మా వరంగల్ జిల్లాకు ఎస్సారెస్పీ నీరు ఒకసారి విడుదల చేశారు. రెండో సారి కూడా నీరు వస్తాయనే ఆశతో పంటలు వేశారు. శ్రీధర్ బాబు అడ్డుకున్నారో, సుదర్శన్ రెడ్డి గారు అడ్డుకున్నారో తెలియదు కానీ, నీరు రాక వేల ఎకరాలలో పంట ఎండిపోయింది.

MR.SPEAKER: Do not name member. Do not go in for accusations.

శ్రీ ఇ.దయాకర్ రావు: అధ్యక్షా, కరవుతో బాటు నీరివ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాజెక్టులలోకి నీరు వచ్చింది.

శ్రీ డి.శ్రీధర్ బాబు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, దయాకర్ రావుగారు ఎస్సారెస్పీ నీటిని ఏ విధంగా విడుదల చేస్తారో, ప్రతి సంవత్సరం ఎంత ఆయకట్టుకు నీరు పారుతుందో తెలుసా. వారు గత 20 సంవత్సరాల నుంచి శాసన సభ్యులుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో వారి జిల్లాకు సంబంధించి ఎంత ఆయకట్టు పారింది? లెక్కలు తీయమనండి సార్. ఈ రోజు ఖరీఫ్ పంటకు ఎంత నీరు

పారిందో కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలో ఎంత నీరు పారిందో చూడండి. రైతు ఎక్కడున్నా రైతే. రైతులకు నీరు అందించాలని ప్రభుత్వ ఉద్దేశం. అందరికీ నీరు అందించాలనే ఉద్దేశంతో ఇరిగేషన్ మంత్రి గారి వద్దకు నల్గొండ జిల్లాకు సంబంధించిన శాసన సభ్యులు వారి జిల్లాకు నీటి విడుదల విషయంలో కూడా అన్ని జాగ్రత్తలు వహించి నీరందించే ప్రయత్నం చేశారు. దయాకరరావు గారు మాట్లాడిన మాటలు ఉపసంహరించుకోవాలని నేను ఈ రోజు చెబుతున్నాను. కరీంనగర్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించిన రైతు సోదరులూ మా రైతు సోదరులే. ప్రభుత్వానికి సంబంధించి రైతులందరి సంక్షేమం చూడాల్సిన బాధ్యత మాకు ఉందని మనివి చేస్తున్నాను.

శ్రీ ఇ.దయాకర రావుః అధ్యక్షా, నాకు వేరే ఉద్దేశం లేదు. రైతులు వర్షాలు పడకపోతే అదొక విధమైన బాధ. ప్రభుత్వమే కక్ష కట్టి రైతులను ఇబ్బంది పెట్టిన సంఘటనలు చెబితే శ్రీధర్ బాబుకు కోపం వస్తుంది. సుదర్శన్ రెడ్డి గారు, నర్సింహులు గారు, సత్యవతి రాథోడ్ గారు ఉన్నారు. నల్గొండ, వరంగల్ జిల్లాలకు చెందిన శాసన సభ్యులం ఉన్నాం. సుదర్శన్ రెడ్డి గారి దగ్గరకు, ముఖ్యమంత్రి గారి దగ్గరకు ఎస్సారెస్పీ నీటి విడుదల గురించి వెళ్లి కలిసి మొదటిసారి విడుదల చేశారు, రెండో సారి విడుదల చేయలేదని తెలియజేశాం. మొదటిసారి నీరు విడుదల చేయకపోతే పంటలు వేసేవారు కాదు, అందువలన రెండోసారి నీటి విడుదల చేయాలని కోరితే, సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ, మమ్మల్ని ఏమి చేయమంటారు, నిజామాబాద్‌వారు నీరు రానివ్వడంలేదని చెప్పారు.

MR.SPEAKER: Dayakar Rao garu, you go in for your demands. You concentrate on your demands. Do not focus on other issues. Let us not go into controversy. Concentrate on demands. డిమాండ్ల మీద కాన్సెన్‌ట్రేట్ చేయండి.

శ్రీ ఇ.దయాకర రావుః అధ్యక్షా, నీరు విడుదల చేయనందువల్ల రైతాంగం పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. పంటలు, విత్తనాల గురించి చెప్పడానికి ఉప ముఖ్యమంత్రి గారు ఉన్నారు. పత్తి రైతులు విత్తనాల కోసం మహారాష్ట్రకు వెళ్లి బ్లాక్ మార్కెట్‌లో కొన్నారు. అలా కొనడానికి మన రాష్ట్రానికి కర్మ. ఎంతో ఇబ్బందులు పడి బ్లాక్ మార్కెట్‌లో డూప్లికేట్ పత్తి విత్తనాలు కొన్నారు. మంచి విత్తనాలు దొరక్క డూప్లికేట్ విత్తనాలు కొనడంతో ఆ విధంగా రైతులు నష్టపోయారు. మన దగ్గర విత్తనాలు లేవని కాదు, వాటిని సక్రమంగా సరఫరా చేయకుండా బ్లాక్ మార్కెట్‌లో అమ్మించే ఏర్పాటు చేశారు. ఇవన్నీ ప్రభుత్వ వైఫల్యాలు కావా? అదే విధంగా ఎరువులు ఉన్నా కూడా రైతులు ఇబ్బందులు పడ్డారు.

మ.3.30

ఎరువులు కూడా బ్లాక్ మార్కెట్‌లో అమ్మారు. లాఠీఛార్జ్‌లు జరిగాయి. పొటాషియం దొరకలేదు. తెలుగు దేశం పార్టీ ఎంఎల్‌ఏలే కాదు, కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏలు కూడా చెప్పారు, రైతులు ఎరువుల దగ్గర ఎంత ఇబ్బంది పడ్డారో ఒకసారి ఆలోచించాలి. ఇవన్నీ ప్రభుత్వం వైఫల్యాలే. కరెంటు విషయం ఒక్కసారి ఆలోచించండి. ముఖ్యమంత్రి గారిని, రెవెన్యూ మంత్రి గారిని, ఇంఛార్జ్ అగ్రికల్చర్ మంత్రి గారిని నేను అడిగేది ఒక్కటే. అందరికీ తెలిసే ఉంటుంది. తెలంగాణా ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే ఆ రైతే ట్రాక్టర్ మీద వెళ్లి డి.ఇ. ఆఫీసు ముందర, ఎస్.ఇ. ఆఫీసు ముందర 15, 20 రోజులు ట్రాన్స్‌ఫార్మర్ పెట్టుకుని కూర్చున్నాడు. 15 రోజులు వాళ్ల ఆఫీసుల ముందు కూర్చుని ఉంటే ఆ రైతుకు పంట వస్తుందా? రఘువీరారెడ్డి గారు ఇంత పెద్ద ఉపన్యాసం

చెబుతున్నారు. రైతులకు ఏ డివిజన్ లోనూ ఇంప్రూవ్‌మెంటు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వలేదు, రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వలేదు. రైతులు కరువులో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు ప్రతి జిల్లాకు 500 రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చారు. లెక్కలు చూసుకోండి. మీరు (శ్రీ ఎన్.రఘువీరారెడ్డి నుద్దేశించి) ఒక్క ఇంప్రూవ్‌మెంటు ట్రాన్స్‌ఫార్మర్ ఇచ్చారా? ప్రభుత్వ ఫెయిల్యూర్ వల్లనే, ప్రభుత్వ అసమర్థత వల్లనే ఈ రోజు కరువు వచ్చింది. భగవంతుడు రైతులను కొంత దెబ్బ తీస్తే ఈ ముఖ్యమంత్రి పరిపాలనలో ఈ మంత్రుల అసమర్థత వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు.

రఘువీరారెడ్డి గారూ, ఇవాళ పొటాష్ దొరుకుతున్నదా, డిఎపి దొరుకుతున్నదా? మీరు వడ్ల రేటు రూ.80/-లు పెంచారు. కానీ పెట్టుబడి ఎంత పెంచారు? మీరు పెంచిన ధరలే నాలుగు వేల రూపాయలు పెరిగాయి. కానీ మీరు క్వింటాలుకు రూ.80/-లు పెంచామని చెప్పుకుంటున్నారు. శ్రీధర్‌బాబు గారూ, ఒక్కసారన్నా కరీంనగర్ మార్కెట్‌కో, వరంగల్ మార్కెట్‌కో వచ్చి ఉపన్యాసం చెప్పండి. నాకు కాదు మీరు చెప్పేది. ముత్యంరెడ్డి గారు రైతులకు ఉన్న పసుపుతాడును ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు బంగారు తాడు చేస్తారని చెబుతుంటే మీరు చప్పట్లు కొడతారు. కానీ మీరు పసుపు తాడును తెంపకుంటే చాలు, బంగారు తాడు అవసరం లేదు. పసుపు తాడును కాపాడండి, దయచేసి పసుపు తాడును తెంపే ప్రయత్నం చేయకండి.

MR.SPEAKER: Dayakara Rao garu, let us send a positive message. Let us encourage. సభలో మనం అట్లా మాట్లాడుకుంటే ఎట్లా? Go into demands.

శ్రీ ఇ. దయాకరరావు : వాళ్లు చెప్పిన విషయం మీదే నేను చెబుతున్నాను. క్వింటాలుకు ఆరు వేలు, ఏడు వేల రూపాయల ధర వస్తున్న పత్తి ఇవాళ రైతులు మార్కెట్‌లోకి వచ్చిన తరువాత మూడు వేల నాలుగు వందల రూపాయలు, మూడున్నర వేయి వస్తున్నది. ముఖ్యమంత్రి గారు ఒక్కసారన్నా సిసిఐ ఎండీ గారిని పిలిచి మాట్లాడారా? మీటింగు పెట్టారా? వరంగల్ మార్కెట్‌లో రైతులు మర్లబడి కాంటాలు తగులబెట్టారు, కాంటాలన్నీ పడగొట్టారు. మార్కెట్ ఆఫీసు తగులబెట్టారు. మీరు వారి మీద కేసులు పెట్టారు. రైతుల ఎరువుల బస్తాల దగ్గర కేసులైనాయి, విత్తనాల దగ్గర కేసులైనాయి, వడ్లు అమ్ముకునే దగ్గర కేసులైనాయి. ఆ కేసులన్నీ ఎత్తేయండి. రైతులు ఆ కేసుల చుట్టూ తిరగలేక పోతున్నారు. మా బాధలన్నీ చెప్పుకుంటున్నాం. తెలంగాణా ప్రాంతంలో మీరు జిల్లాలు తిరగలేకపోతున్నారు. తెలంగాణా ఉద్యమం దృష్ట్యా మీరు జిల్లాలు తిరగలేకపోయినా పరవాలేదు. కనీసం మార్కెట్ యార్డుల్లో తిరగండి, మీ మీద ఒక్క దెబ్బ కూడా పడకుండా తీసుకు వెళతాం. దయచేసి మార్కెట్‌కు వచ్చి రైతుల పరిస్థితి ఆలోచించమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆదర్శ రైతులంటున్నారు. ఆదర్శ రైతులు ఎందుకండీ? ఎకరాకు ఇంత అని మీవాళ్లు ఇప్పటికే వసూలు చేయడం మొదలు పెట్టారు. నేను చాలా సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చాను. వాస్తవాలు వినండి. కరువు వల్ల మీకు ఇంత నష్టం జరిగింది, మీకు నష్ట పరిహారం ఇప్పిస్తామని మీ ఆదర్శ రైతులు ఊరూరా తిరిగి పైసలు వసూలు చేసుకుంటున్నారు. గతంలో వసూలు చేసారు, ఇప్పుడు కూడా వసూలు చేస్తున్నారు. ఇంతకు ముందే హరీష్‌రావు గారు కూడా చెప్పారు. వాళ్లు రైతులు కాదు ట్రాక్టర్ డ్రైవర్లు, ఇంకెవరెవరో ఉన్నారు అని చెప్పారు. మీరు ఆదర్శ రైతుగా డిక్లేర్ చేయాలంటే ఎక్కువ పంట పండించిన వ్యక్తిని అగ్రికల్చర్ ఆఫీసర్ల చేత ఎంక్వైరీ చేయించి వాళ్లను ఆదర్శ రైతులుగా పెట్టండి. మీ కాంగ్రెస్ కార్యకర్త, అతనికి భూమి లేదు, మన్ను లేదు, రోడ్ల వెంబడి తిరిగే వాడు, ఇటువంటి వాళ్లను ఆదర్శ రైతుగా పెట్టుకుంటే ఎట్లా?

సార్, నేను మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాను. పంట నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు, ఉపాధి కోల్పోయిన రైతు కూలీలందరికీ ఏదో ఒక రూపంలో ఉపాధి కల్పించాలి. స్వామినాథన్ కమిటీ నివేదిక ప్రకారం రైతులందరికీ లాభసాటి ధర వచ్చేలా చేయండి. ఆ ధరల లిస్టును సమయాభావం వల్ల చదవ లేకపోతున్నాను. నేను పంపిస్తాను. ఉడా కమిటీ సిఫారసు మేరకు ఎకరాకు పదివేల రూపాయల విపత్తు సాయాన్ని అందించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. వర్షాభావం, విద్యుత్ కోత వల్ల పంటలు ఎండిపోయిన రైతులకు, క్రాప్ హాలిడే ప్రకటించిన వారికి నష్ట పరిహారం ఇవ్వడంతోబాటు సబ్సిడీ ఎరువులను అందివ్వాలని డిమాండ్ చేస్తున్నాను. రబీ పంటలకు ఉచితంగా ధృవీకరించిన విత్తనం పంపిణీ చేయాలని, ఎరువులను సరఫరా చేయాలని, బ్లాక్ మార్కెట్‌లో అమ్మే ఎరువుల వ్యాపారులను పూర్తిగా నియంత్రించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. పంజాబ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాల మాదిరిగానే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ధాన్యాన్ని సేకరించాలి. ఆ రాష్ట ప్రభుత్వాలు చొరవ చూపించిన మాదిరిగానే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ చూపించాలి.

ఎన్నికలప్పుడు ఏడు గంటలు కాదు, తొమ్మిది గంటలు రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని మీరు హామీ ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకోమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పంటల భీమా పథకంలో లోపాలను సవరించి, రైతు ప్రయోజనకరంగా మార్చాలని మా విజ్ఞప్తి. కౌలు రైతులందరికీ రుణార్హత గుర్తింపు కార్డులివ్వాలి. సకాలంలో వారికి రుణాలు అందజేయాలని, వ్యవసాయ ఉత్పత్తులపై వ్యాట్ రద్దు చేయాలని, అదనంగా 40 లక్షల టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మించాలని కోరుతున్నాను. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తప్పనిసరిగా ఉండాలి. కేంద్రంలో రైల్వేకు ఏ విధంగా అయితే ప్రత్యేక బడ్జెట్ ఉందో, కర్ణాటకలో వ్యవసాయానికి ఏ విధంగా అయితే ప్రత్యేక బడ్జెట్ పెట్టారో, అదే విధంగా మన రాష్ట్రంలో కూడా వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టి దాని మీద చర్చ చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వలసలు నిరోధించాలని, వ్యవసాయ ఉపాధి హామీ పథకాన్ని వంద రోజుల నుంచి రెండు వందల రోజులకు పెంచాలని డిమాండ్ చేస్తున్నాను. వ్యవసాయం చేసే రైతులకు కూలీల రేట్లు పెరిగాయి, రైతులు భరించే పరిస్థితిలో లేరు. ఉదాహరణకు పత్తి పంట విషయానికొస్తే కూలీలు కూడా దొరికే పరిస్థితి లేదు. అటువంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీ ఖర్చును భరించే ఏర్పాట్లు చేయాలని, రైతులకు, కూలీలకు EGS వర్తించే విధంగా లాభం చేకూర్చాలని, రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని, ప్రతి ఎలక్ట్రిసిటీ డివిజన్ ఆఫీసులో 500 ట్రాన్స్‌ఫార్మర్లను పెట్టాలని, క్వింటాలు పత్తికి ఆరు వేల రూపాయలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పత్తి రైతుల పరిస్థితి ఘోరంగా ఉన్నది. వరికి కూడా కనీస మద్దతు ధర అనుకున్న స్థాయిలో పెరగలేదు. కనీస మద్దతు ధరను పదహారు వందల రూపాయలకు పెంచాలని కోరుతున్నాను.

"ఆదర్శ రైతు " ఎత్తేయండి. నేను కిరణ్ కుమార్ రెడ్డి గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను, ఆదర్శ రైతు వల్ల చాలా చెడ్డ పేరు వస్తున్నది. పసుపు ధర కూడా పడిపోయింది. ప్రభుత్వం చొరవ తీసుకుని గిట్టుబాటు ధర కల్పించాలి. మిర్చి ధర కూడా పడిపోయింది. కాబట్టి దయచేసి పై డిమాండ్స్ అన్ని ప్రభుత్వం నెరవేరుస్తామని హామీ ఇవ్వాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, మొత్తం 18 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. చంద్రశేఖర్ రెడ్డి గారు, సాంబశివరావు గారు, శేషారెడ్డి గారు, రంగారెడ్డి గారు, ఈశ్వర్ గారు, ముత్యం రెడ్డి గారు, పల్లె రఘునాథ రెడ్డి గారు, హరీష్‌రావు గారు, మధుసూదన్ గారు, రామానాయుడు గారు, జయప్రకాశ్ నారాయణ్ గారు, హనుమంత్ షిండే గారు, రాథోడ్ గారు, రాజేష్ గారు, లక్ష్మీ నారాయణ గారు, సురేష్ గారు, ప్రవీణ్ రెడ్డి గారు, రాములు గారు, దయాకరరావు గారు మొత్తం 18 మంది గౌరవ సభ్యులు రాష్ట్రంలో నెలకొన్న కరువు, వ్యవసాయానికి సంబంధించి కూడా చర్చలో పాల్గొన్నారు. వారందరికీ నా ధన్యవాదాలు.

మ.3.40

ఈ రోజు రాష్ట్రంలో నెలకొన్న కరువు గురించి అదే విధంగా వ్యవసాయానికి సంబంధించి చర్చలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు. వ్యవసాయం గురించి వ్యవసాయశాఖా మాత్యులైన డెప్యూటీ సీఎం గారు మాట్లాడతారు. నేను కరువుకు సంబంధించి మాత్రమే మాట్లాడతాను. ఆ తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఇంటర్వీన్ అవుతారు.

అధ్యక్షా, 876 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఉన్నాము. ఇంకా కలెక్టర్ల నుండి వచ్చే రిపోర్టులను బట్టి, మరికొన్ని మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలి. ఈ విషయాన్ని కొందరు సభ్యులు కూడా ప్రస్తావించారు. కలెక్టర్ల నుండి వచ్చే రిపోర్టులను బట్టి, ఆ రిపోర్టులు వచ్చిన ఇరవై నాలుగు గంటల్లో ఆయా మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించడం జరుగుతుంది. ప్రధానంగా కరువు వచ్చినప్పుడు, మూడు నాలుగు అంశాల పైన వెంటనే మనం దృష్టి సారించాల్సిన అవసరం ఉంటుంది. ఒకటి మరలా వర్షా కాలం వచ్చేంత వరకు కూలీలు వలస వెళ్లకుండా చూడటం, అంటే జూన్ జులై మాసాల వరకు వాళ్లకు వారి గ్రామాలలోనే పని కల్పించడం. రెండవది, భూగర్భ జలాలు అడుగంటి పోతున్న నేపథ్యంలో త్రాగు నీటికి ఏ విధమైన ఇబ్బంది రాకుండా చూడటం. మూడవది, పశువులు కళేబరాలకు వెళ్లకుండా, రాబోయే ఫాడర్ షార్టేజ్ గురించి ఇప్పటి నుంచే మనం సిద్ధంగా ఉండటం. అదేవిధంగా ఎవరైతే రైతులు పంట వేసి నష్టపోయారో వారికి ఇన్సూరెన్సు గానీ లేక ఇన్‌పుట్ సబ్సిడీని గానీ ఇప్పించడం. కూలీల విషయంలో – నాకు మా ఊరిలోనే పని కల్పించండి అని అడిగేవారికి, రూ.7 వేల కోట్లతో ఇప్పటికే 54 కోట్ల పని దినాలను మంజూరు చేసి సిద్ధంగా ఉంచాం. ఇప్పటికే రూ.18 కోట్ల 16 లక్షల పని దినాలను ఈ సంవత్సరంలో ఇప్పుడే మనం కల్పించడం జరిగింది. I am assuring on behalf of the Government. ఏ ఒక్కరు కూడా వలస వెళ్లే అవసరం లేకుండా అక్కడే పని కల్పించడం జరుగుతుంది.

త్రాగునీటికి సంబంధించి ఇప్పటికే 316 గ్రామాలలో ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాము. 147 ప్రైవేటు బోర్ వెల్స్ ద్వారా దానికి సంబంధించిన రైతులకు డబ్బిచ్చి త్రాగు నీటిని ఆ గ్రామాలలో అందిస్తున్నాం. త్రాగునీటి సమస్య ఉన్న గ్రామీణ ప్రాంతాల కొరకు ముప్పయి మూడున్నర కోట్ల రూపాయల నిధులను సంబంధిత కలెక్టర్ల దగ్గర ఉంచాం. గత కరువులతో పోల్చుకుంటే త్రాగు నీటి సమస్య తీవ్రత కొంత తగ్గడానికి గల కారణం, గత ఆరు ఏడు సంవత్సరాలలో శాశ్వత పరిష్కార మార్గాన్ని మేము ఎంచుకోవడమేనని తెలియజేస్తున్నాను. మేము అధికారంలోకి వచ్చే నాటికి 142 సిపిడబ్లుఎస్ స్కీములు ద్వారా 56 లక్షల మంది జనాభాకు మాత్రమే అంటే కేవలం 10 శాతం మంది ప్రజలకు మాత్రమే శాశ్వత పరిష్కారం

ఉండేది. ఈ నాడు 496 పీపీడబ్ల్యుఎస్ స్కీముల ద్వారా దాదాపు రెండు కోట్ల జనాభాకు అంటే 35 శాతం మంది ప్రజలకు సర్ఫేజ్ వాటర్‌ను అందించడం ద్వారా శాశ్వత త్రాగునీటి సమస్యను పరిష్కరించాం. కాబట్టి, ఇంత దుర్భిక్ష పరిస్థితి ఉన్నా కూడా అంత తీవ్రత లేదు. కానీ, దుర్భిక్షం ఉన్న గ్రామాల కొరకు కావాల్సినంత డబ్బును, అది గ్రామీణ ప్రాంతాలు గానీ, పట్టణ ప్రాంతాలు గానీ, ఎంత డబ్బైనైనా వెచ్చించి త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

పశువులకు ఇప్పటికిప్పుడు ఇబ్బంది లేకపోయినా, మార్చి, ఏప్రిల్, మే మాసాలలో సమస్య తప్పకుండా వస్తుంది. ఎందుకంటే పంటలు ఎండిపోవడం ద్వారా పశుగ్రాసం కొరత తలెత్తుతుంది. We have already initiated. ఇప్పటికే 2500 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలను 75 శాతం రాయితీతో రైతులకు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే వాళ్లు సాగు కూడా చేసుకున్నారు. మరో మూడున్నర వేల మెట్రిక్ టన్నుల విత్తనాలను కూడా 70 శాతం రాయితీతో రైతాంగానికి అందుబాటులోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాము. పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖల వారు కూడా కలిసి సమన్వయంగా పని చేస్తున్నారు. ఇదే కాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రూ.213 కోట్లతో ఇప్పటికే రూరల్ డెవలప్‌మెంటు, పశుసంవర్ధక శాఖల అధికారుల సమన్వయంతో కలిసి ఒక్క లక్షా 8 వేల మంది రైతులను గుర్తించడం జరిగింది.

ఇంతకు ముందు నేను చెప్పిన పశుగ్రాస విత్తనాలు కాకుండా పెరీనియల్ గ్రాస్‌ను పెంచడానికి లక్షా ఎనిమిది వేల మంది రైతులను ఎంపిక చేయడం జరిగింది. నేను గౌరవ సభ్యులందరినీ కోరేదేమంటే, మనం కూడా గ్రామాలకు వెళ్లినప్పుడు ఎక్కడైతే నీటి సౌకర్యం ఉందో, బావుల క్రింద గానీ, బోర్ల క్రింద గానీ లేక చెరువుల క్రింద గానీ ఎక్కడైతే నీటి సౌకర్యం ఉందో, ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలలో చెరువుల క్రింద తేమ ఉన్నప్పుడు గడ్డిని పెంచే కార్యక్రమాన్ని కూడా మనం గతంలో చేస్తున్నాం. దానిని మరింత పెద్ద ఎత్తున చేయాల్సిన అవసరం ఉంది. రాబోయే రోజుల్లో తలెత్తె పశుగ్రాసానికి సంబంధించిన కొరత గురించి ఇప్పటి నుంచే మనందరం సమాయత్తం కావాలి. విత్తనాలు గానీ లేక నిధుల కొరత గానీ ఏ విధమైన ఇబ్బంది లేకుండా దానిని అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుంది. మనం కూడా కొంచెం శిబిరాలను పెట్టుకున్నాం. అది గడ్డి ధర కంటే ట్రాన్స్‌పోర్టేషన్‌కే మోర్ దేన్ ట్వయిస్ ఖర్చు అవుతుంది. అట్లా కాకుండా, ఏ ఊళ్లో ఏ ప్రాంతాలలో కొరత ఏర్పడుతుందనే విషయాలను డిపార్ట్‌మెంటల్ అధికారులు ఇప్పటికే గుర్తించారు. దయచేసి మనందరం కూడా బాధ్యతగా తీసుకుందాం. ఆయా ప్రాంతాలలో పశుగ్రాసాన్ని పెంచే విధంగా మనం చర్యలు తీసుకుందాం దానికి డబ్బు కొరత లేదు.

అదేవిధంగా, విద్యుత్‌కు సంబంధించి కూడా సభ్యులు ప్రస్తావించారు. ఈసారి రబీ సీజన్ చాలా భయంకరంగా ఉంటుంది. ఎందుకంటే, భూగర్భ జలాల పరిస్థితి చాలా కష్టంగా ఉంది. కనీసం గోదావరి నది లాంటి ప్రాంతాలలో కూడా నీళ్లు చాలా తక్కువగా ఉన్నాయి. ఈసారి పరిస్థితి ఏ మాత్రం బాగుండదు. ఇంత వరకు నాకున్న అవగాహనను బట్టి కరీఫ్ కంటే ఇంకా బ్యాడ్‌గా ఉంటుంది. అందుకోసం ఉన్న నీటితో రైతులను ఆదుకోవడానికి విద్యుత్‌కు సంబంధించి గౌరవ సభ్యులు చూచించిన విధంగా, వాటికి కావలసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో ఉంచడం గానీ లేక ఏడు గంటల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయడం గానీ తప్పకుండా జరుగుతుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, రైతులకు కూడా ఈ సభ ద్వారా అష్యూరెన్స్ ఇస్తున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయకర్ రావు : ట్రాన్స్‌ఫార్మర్ల గురించి చెప్పండి సార్..

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ట్రాన్స్‌ఫార్మర్లను కూడా తప్పకుండా రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఎన్ని అవసరమో అన్నింటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అలాగే, ప్రకృతి వైపరీత్యాలు తలెత్తినప్పుడు వెంటనే మనం చేయాల్సింది ఏమంటే, అన్ని రకాల రిలీఫ్ యాక్టివిటీలను చేపట్టాల్సిన అవసరం ఉంది. మరీ ముఖ్యంగా పంట నష్టపోయిన రైతుకు మంచి ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. మా ప్రభుత్వానికి ఉన్నటువంటి కమిట్‌మెంట్ ఏమిటీ అనే దానికి కేవలం కొన్ని అంకెలు మాత్రం ఇక్కడ ఉదహరిస్తాను.

మ.3.50

అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ వారి తొమ్మిది సంవత్సరాల పాలనలో ఏడు సంవత్సరాల కరవు ఒక సంవత్సరం వరదలలో పోయింది. ఆనాడు భారత ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి తెచ్చుకున్న డబ్బు ప్రకృతి వైపరీత్యాల వలన అంటే NCCF కింద కాని SDRF కింద గాని రూ.2,691 కోట్లు. గడచిన ఏడు సంవత్సరాలలో ఒకటి రెండు జిల్లాలు మినహాయిస్తే దాదాపు రాష్ట్రమంతా సుభిక్షంగా ఉన్నది. కొన్ని చోట్ల అధిక వర్షాల వల్ల కూడా దెబ్బ తిన్న పరిస్థితులున్నాయి. ఇటువంటి పరిస్థితులున్నా కూడా ఇప్పటికే మేం కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చుకున్న డబ్బు రూ.6,527 కోట్లు. తెలుగు దేశం ప్రభుత్వంలో రూ.2,691 కోట్లు అయితే మా ప్రభుత్వంలో రూ.6,527 కోట్లు . ఒకవేళ కేంద్ర ప్రభుత్వం నుంచి తక్కువ డబ్బు వచ్చినా మనం రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచైనా ఇవ్వాలి. ఆనాడు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిందే తక్కువ. అందులో తెలుగు దేశం ప్రభుత్వంగా ఇక్కడ ఈ రాష్ట్రం నుంచి అడిషనల్‌గా ఇచ్చిన డబ్బు కేవలం రూ.561 కోట్లు. మా ప్రభుత్వం రూ.6,500 కోట్లు తెచ్చుకున్నా రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి అదనంగా ఇంత వరకు ఇచ్చింది రూ.1676 కోట్లు.

క్రాప్ ఇన్సూరెన్స్‌కి సంబంధించి తెలుగు దేశం ప్రభుత్వంలో ఇన్సూరెన్స్ కింద వచ్చిన మొత్తం డబ్బు రూ.599 కోట్లు. మా ప్రభుత్వంలో ప్రస్తుత సంవత్సరం కలపకుండానే గత సంవత్సరం వరకు వచ్చింది రూ.3,514 కోట్లు ఇన్సూరెన్స్ ద్వారా రైతులకు నష్ట పరిహారాన్ని ఈ రాష్ట్రంలో ఇప్పించడం జరిగింది. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఏ విధంగా ప్రభుత్వాలు స్పందిస్తున్నాయి? గతంలో ఏ విధంగా స్పందించాయి? తెలుగు దేశం ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో ఇన్సూరెన్స్ ద్వారా రూ.599 కోట్లు మాత్రమే వస్తే గడచిన ఏడు సంవత్సరాల మా హయాంలో రూ.3,541 కోట్లు ఇన్సూరెన్స్ ద్వారా రైతులకు అందింది. వారి తొమ్మిది సంవత్సరాల పాలనలో 15 లక్షల మంది రైతులకు మాత్రమే ఇన్సూరెన్స్ వస్తే మా ప్రభుత్వంలో 45 లక్షల మంది రైతులకు ఇన్సూరెన్స్ ద్వారా నష్ట పరిహారాన్ని ఇప్పించడం జరిగింది.

ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి తెలుగు దేశం పార్టీ పరిపాలనలో ఉన్నంత వరకు కేవలం సన్నకారు, చిన్నకారు రైతులకు అరకొర సబ్సిడీలు ఇచ్చారు. పెద్ద రైతులకైతే అసలే ఇవ్వలేదు. పెద్ద రైతులకు కూడా అయిదు ఎకరాల వరకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమనే విషయాన్ని మనవి

చేస్తూ వారికి కూడా రూ.250 కోట్లు ఇప్పటి వరకు ఇప్పించడం జరిగింది. తెలుగు దేశం ప్రభుత్వం వారు అధికారంలోకి వచ్చినప్పుడు రూ.1250/- ఎకరానికిస్తే తొమ్మిది సంవత్సరాల తర్వాత వారి ప్రభుత్వం దిగిపోయేటప్పుడు రూ.1250/-నుంచి కేవలం రూ.1500/- అంటే ఇన్‌పుట్ సబ్సిడీ ఎకరానికి వారు పెంచింది కేవలం రూ.250/- మాత్రమే. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇన్‌పుట్ సబ్సిడీ రూ.1500/- నుంచి ప్రారంభం చేసి ఈ రోజు దానిని హెక్టారుకు రూ.6,000/- కు పెంచడం జరిగింది.

ఈ స్లాబ్‌ను ఇంకా పెంచాల్సిన అవసరమున్నదని గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది రూ.4,000/- అయితే మనం ఇస్తున్నది రూ.6,000/- ఇస్తున్నాం. నేను నెలన్నర క్రితం ఢిల్లీకి వెళ్లినప్పుడు హోం మినిస్టర్ గార్కి ముఖ్యమంత్రి గారి లెటర్‌తోపాటు నా రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది.

ఈ రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి సభ ద్వారా తెలియజేసేదేమిటంటే ఇప్పటికి 23 లక్షల హెక్టార్లు యాభై శాతం కంటే ఎక్కువ నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాలు. మిగిలినవన్నీ ఎన్యూమరేషన్ జరుగుతున్నది. ఎన్యూమరేషన్ పదకొండు జిల్లాలలో పూర్తయింది. మిగిలిన జిల్లాలన్ని కూడా ఈ మొదటి వారానికల్లా పూర్తి చేయమని ఆదేశాలిచ్చాం. ఎన్యూమరేషన్ ఆలస్యం కావడానికి కారణం సకల జనుల సమ్మె వలన ఎన్యూమరేషన్ చేసే సిబ్బంది లేకపోవడం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్ చేయడానికి సిబ్బంది లేకపోవడమన్నది ప్రధానమైన కారణం. ఆలస్యమైనా ఎన్యూమరేషన్ జరుగుతున్నది, ఈ మొదటి వారానికల్లా పూర్తవుతుంది. రెండవ వారానికల్లా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం నుంచి హెచ్చు మొత్తంలో సహాయం తీసుకరావడానికి ప్రయత్నం చేస్తాం. అక్కడ ఎంత వచ్చినా రాకపోయినా ఈ రాష్ట్రంలో ఉండే రైతాంగం ఎవరైతే పంట పెట్టి నష్టపోయారో అటువంటి రైతుకు ఇన్సూరెన్స్ ద్వారానైనా డబ్బు ఇప్పిస్తాం. ఒకవేళ ఇన్సూరెన్స్ ద్వారా న్యాయం జరగకపోతే మేం పెంచిన రేటు హెక్టారుకు రూ.6,000/- ప్రకారం ఎంత డబ్బైనా ఈ రోజు రైతాంగానికి ఇవ్వడానికి మా ప్రభుత్వం తయారుగా ఉన్నది.

దీనికి సంబంధించి కొన్ని అవకతవకలు జరుగుతున్న మాట వాస్తవం. మీ ప్రభుత్వ హయాంలో రూ.500/- క్యాష్ ఇచ్చేవారు. దానిని మేం రూ.2,400/- చేశాం. మేం వచ్చిన తర్వాత చెక్కులిచ్చే ప్రక్రియ పెట్టాం. దాంట్లో కూడా కొన్ని అవకతవకలున్నాయని గమనిస్తున్నాం. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు మరియు నేను మా అధికారులతో దీన్ని గురించి మాట్లాడటం జరిగింది. ఈ సంవత్సరం వీలున్నంత వరకు ఇచ్చే ప్రతి పైసా కూడా ఇన్‌పుట్ సబ్సిడీని ఆన్‌లైన్ ద్వారానే ఇవ్వడం వలన ఒక పారదర్శకత ఇవ్వడానికి ఆస్కారం ఉంటుందని మేం ప్రయత్నం చేస్తున్నాం. దయచేసి మీ అందరి సహకారం కూడా కావాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను

సా.4.00

శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి: అగ్రికల్చర్ అండ్ అలైడ్ యాక్టివిటీస్ అంతా కూడా రైతుకు సంబంధించి కేవలం 4,320 కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్‌లో కేటాయిస్తే, ఈ రోజున మేము బడ్జెట్ ద్వారా ఖర్చు పెడుతున్నది, వీళ్లేదో ప్రత్యేక బడ్జెట్ అంటున్నారు. ప్రత్యేక బడ్జెట్ కేవలం ఫ్యాషన్ల కోసం, ప్రజలను

మోసగించడానికి కాదు. ఎంత ఖర్చు పెడుతున్నామనేదే ముఖ్యం. ఈ రోజు మన రాష్ట్ర బడ్జెట్ నుంచి ఆనాడు కేవలం 4,320 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, ఈ రోజు 32 వేల కోట్ల రూపాయలు రైతు కోసం ఈ ప్రభుత్వం ఖర్చుపెడుతోంది.

అధ్యక్షా, మా ప్రయత్నాలన్నీ చేసినాం కాబట్టే, ఆనాడు జి.డి.పి. అగ్రికల్చర్ కంట్రిబ్యూషన్ ఆ గ్రోత్ కేవలం రెండు శాతం ఈ రాష్ట్రంలో ఉంటే, ఈ రోజున ఆ గ్రోత్‌ను ఆరు శాతం ఎదుగుదలకు తీసుకురావడం జరిగింది. ఇదంతా ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాల వల్ల వచ్చిందే. ఆ రోజు సంవత్సరానికి 134 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ఉత్పత్తిని సాధిస్తే, గత సంవత్సరం రాష్ట్రంలో పెద్ద యెత్తున తుఫానులు వచ్చినా, నష్టం జరిగినప్పటికీ కూడా 200 లక్షల మెట్రిక్ టన్నులు సాధించినటువంటి ఘనత ఈ రోజున ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి రైతన్నలది, దానికి చేయూత నిచ్చినటువంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలది, మా ప్రభుత్వ విధానాలదేననేటటువంటి విషయాన్ని దయచేసి అందరూ గమనించాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, వాళ్లు కొన్ని uncharitable remarks చేసినారు. ఎందుకంటే పచ్చ కామెర్లవానికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందంట. ముఖ్యమంత్రి గారు కరువు పరిస్థితులను చూడడానికే పోలేదంట. ముఖ్యమంత్రి గారు అనంతపురానికి వచ్చినా, ఖమ్మం వెళ్లినా, ఎక్కడకు పోయినా, వారు రైతులను పరామర్శించినారు, అక్కడ ఎండినటువంటి పంటలను చూసినారు. గౌరవ ముఖ్యమంత్రి గారు అనంతపురం జిల్లా రాయదుర్గానికి వచ్చి "ఇందిరా జల ప్రభ'' కార్యక్రమానికి వచ్చినప్పుడు గానీ, లేకపోతే ఖమ్మం జిల్లా కొండాయ్య గూడెం పోయినప్పుడు గానీ, లేకపోతే రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు పోయినప్పుడు, అక్కడ ఎండిన పంటలను చూసి, రైతులు పడుతున్న బాధలను చూసి, అక్కడ బహిరంగ సభల్లో కూడా రైతులను ధైర్యంగా ఉండమని, ఎంతటి కరువు వచ్చినప్పటికీ కూడా మీకు ఆ కరువు ప్రభావం వీలు ఉన్నంత వరకు మీ మీద పడకుండా ఈ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందనేటటువంటి ధైర్యాన్ని రైతన్నలకు అక్కడ ఇచ్చి వచ్చినటువంటి విషయాన్ని దయచేసి సభ్యులు గుర్తు తెచ్చుకోమని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, suicides గురించి మాట్లాడారు. ఊరికే స్టాటిస్టిక్స్ కోసం మాత్రమే చెబుతాను. 2004 వ సంవత్సరంలో ఈ రాష్ట్రంలో అధికారికంగా రైతు సమస్యల వల్ల ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్య 1,036 మంది. 2005 వ సంవత్సరంలో 655 మంది, 2006 వ సంవత్సరంలో 556 మంది, 2007 వ సంవత్సరంలో 493 మంది, 2008 వ సంవత్సర ంలో 469 మంది, 2009 వ సంవత్సరంలో 297 మంది, 2010 వ సంవత్సరంలో 181 మంది, ఈ సంవత్సరం ఇంత వరకు మాకు అధికారికంగా వచ్చిన లెక్కల సంఖ్య 71 మంది.

అధ్యక్షా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కాదు, 1998 వ సంవత్సరం నుంచి ఇంత వరకు 5,261 మంది రైతులు సమస్యలతో ఆత్మహత్యలు చేసుకుంటే, ఆ ప్రతి కుటుంబానికి తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన రైతుల ఆత్మహత్యలతో కూడా కలిపి లక్ష యాభై వేల రూపాయల ఆ కుటుంబాలకు ఇంతవరకు ఇవ్వడం జరిగింది. లక్ష యాభై వేల రూపాయలు రైతన్నకు ఇస్తే, ఆ లక్ష రూపాయల కోసం ఆత్మహత్య చేసుకుంటారనే అంతటి సాహసం మేము చేసే వాళ్లం కాదు. మేము చాలా చిన్న వాళ్లం. చాలా అణిగి మణిగి ఉండేటటువంటి వాళ్లం. అందుకోసమే ఒదిగి ఉండే వాళ్లం కాబట్టే ఆ లక్షన్నర రూపాయలు ఆ కుటుంబాలకు ఇస్తున్నామనే సంతోషం ఉంది. ఈ రోజు నాకు ఒక సంతోష కరమైన విషయమేమిటంటే, ఎవరైతే లక్ష రూపాయలిస్తే, రైతు ఆత్మహత్యలు ఎక్కువౌతున్నాయని అన్నారో వారు ఈ రోజు ఆ కుటుంబాలకు ఐదు

లక్షల రూపాయలు ఇవ్వాలని అడగడమేదైతే ఉందో, నిజంగా నేను హర్షిస్తున్నాను. ఆలస్యంగానైనా ఆ తప్పును వారు గమనించినందుకు నేను సంతోషిస్తున్నాను, వాళ్లకు నేను అభినందనలు కూడా తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, సర్వ శ్రీ డి. నరేంద్ర కుమార్, దేవినేని ఉమామహేశ్వర రావు, యం. లింగారెడ్డి, ఇ.దయాకర్ రావు తదితరులచేత అంతరాయం).

MR. SPEAKER: He is responding to your demand. Please listen to him carefully.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో ఈ రోజున ఇంత తీవ్రంగా కరువు ఉంటే, రైతు సమస్యలుంటే ............

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల చేత అంతరాయం)

అది వాళ్ల సంస్కారం అధ్యక్షా. వాళ్లు 18 మంది మాట్లాడినా నేను ఎదురు మాట్లాడ లేదు. అది వాళ్ల సంస్కారం. అది కుసంస్కారమది. మీ హీన సంస్కారం. నేను ఇక్కడ నా కాళ్ల మీద నిలబడితే, అడ్డం మాట్లాడితే అది మీకాకా • ..

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, సర్వ శ్రీ ఇ. దయాకర్ రావు, డి. నరేంద్ర కుమార్, యం. లింగా రెడ్డి తదితరులు మంత్రి ప్రస్తావించిన మాటలను వ్యతిరేకిస్తూ, మంత్రి గారు వాడిన పదాలను పరిశీలించి రికార్డుల నుంచి తొలగించవలసిందిగా కోరుతూ, గౌరవ స్పీకర్ పోడియం చుట్టుముట్టారు).

(అంతరాయం)

MR. SPEAKER: Dayakar Rao garu, You are in the front row. You should be more responsible.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: మీ వాళ్లు 18 మంది మాట్లాడినప్పుడు నేను ఏమీ ఎదురు మాట్లాడలేదు. ఇప్పుడు నేను మాట్లాడుతున్నప్పుడు మీరు అడ్డు తగులుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అందరం కలిసి రైతుల సమస్యల పైన మనం చక్కగా మాట్లాడుకుని, ఒక బాధ్యత గల సభగా మనం ప్రజలకు సమాధానం చెప్పుకుంటున్నాం. దయచేసి కూర్చోండి దయాకర్ రావు గారు. Please sit down. Let him complete. I will give you an opportunity.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: ఎప్పుడైనా గానీ సభలో వాళ్లు మాట్లాడుతున్నప్పుడు నేను పొరపాటున కూడా వాళ్లను అబ్జెక్ట్ చేయలేదు. 18 మంది సభ్యులు మాట్లాడినప్పుడు కూడా నేను వారు చెప్పిన విషయాలను ఓపికగా విన్నాను. వారు చెప్పిన విషయాలన్నింటినీ కూడా నోట్ చేసుకున్నాను. ఈ రోజు ఈ కరువును ఏ విధంగా ప్రభుత్వం ఆదుకోవాలి, దానికి ప్రభుత్వం ఏ విధంగా తయారైనటువంటి విషయాన్ని నేను

• Expunged as ordered by the Chair.

చెబుతున్నాను. వాళ్లు చేసిన ఆరోపణలకు కూడా నేను ఇక్కడ రిప్లై ఇవ్వక పోతే అది తప్పు అవుతుంది. నేను చెబుతున్నప్పుడు వినడానికే అంత భయం వాళ్లకు ఎందుకు అని నేను అడుగుతున్నాను. ఎందుకు అంత భయం వాళ్లకు. నేను మాట్లాడి కూర్చున్న తరువాత నీవు మాట్లాడు దయాకర్ రావు గారు. నీవు మాట్లాడు. మీ అందరికి సమాధానం ఇస్తాను నేను. మీలాంటి అయ్యలకు వెయ్యి మందికి సమాధానం నేను ఇస్తాను.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు మీ డిమాండ్స్‌కు మంత్రి గారు సమాధానం చెబుతున్నారు. మీరు విన్నాక దానిపై మీకు మాట్లాడ డానికి అవకాశాన్ని నేను ఇస్తానని చెబుతున్నాను కదా!

(తెలుగు దేశం సభ్యులచేత సభకు అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: చూడండి. ఇది సంస్కారమేమో చూడండి. దయచేసి గమనించండి. ఎందుకు ఆ భయం. ఎందుకు ఆ ఉలుకు. నేను చెప్పినటువంటి వాటిలో ఏమైనా తప్పులుంటే దయచేసి మళ్లీ మీరు మాట్లాడండి. Again మీకు క్లారిఫికేషన్‌కు మళ్లీ అవకాశం వస్తుంది. నేను ఇంకా ఏదో పల్లెటూరి వాడిని. అంతో, ఇంతో పెద్దగా తెలిసిన వాడిని కాదు. నేను మాట్లాడితేనే నీవు ఇంత ఉలికి పడితే, ఇంక వాళ్లు మాట్లాడితే నీ పరిస్థితి ఏమో.

MR. SPEAKER: Please sit down. I will give you an opportunity, Dayakar Rao garu.

సా.4.10

నేను చెప్పిన దానిలో ఏమైనా తప్పులు ఉంటే చెప్పమనండి.

( అంతరాయం )

వారిని క్లారిఫికేషన్‌లో మాట్లాడమనండి. నేను ఏదో పల్లెటూరివాడిని, తెలియని వాడిని, నేను మాట్లాడితే ఇంత ఉలిక్కిపడితే వారు మాట్లాడితే పరిస్థితి ఏమిటో?

( అంతరాయం )

ఇప్పుడున్న తీవ్రమైన ఈ దుర్భిక్ష పరిస్థితిలో రైతులకు ఉన్న సమస్యల పట్ల వారు ఏదైనా తప్పులను చూపించి నిర్మాణాత్మకమైన సూచనలు ఏమైనా ఇస్తారేమో అని నేను ఆశించాను. కానీ నేను అలా ఆశించడం చాలా పొరపాటు. కారణం ఏమంటే, వ్యవసాయమే శుద్ధ దండగ అని ప్రబోధించే వారి నుండి నేను అలా ఆశించడం అత్యాశే అవుతుంది. ఈ రోజు వారు కొన్ని ఆరోపణలు చేశారు. మేఘ మథనం గురించి చాలా ఆరోపణలు చేశారు. కొన్ని వందల సార్లు ఆరోపణలు చేశారు. అసెంబ్లీలో, బయట చేశారు. చివరకు న్యాయ స్థానాలకు వెళ్లారు.

( పోడియం వద్ద ఉన్న గౌరవ సభ్యులు ఫైల్ చూపించమనండి అని కోరసాగారు )

న్యాయస్థానాల వారు నాకు నోటీసు ఇవ్వకపోయినా  నోటీసు ఇచ్చినట్లు వారు పత్రికా ప్రకటనలు ఇస్తూ వచ్చారు. వారికి న్యాయ స్థానం నుండి ఏ విధమైన చివాట్లు వచ్చాయో అందరికి తెలిసినదే. ఈ రోజు కేవలం ఈ ఆరోపణల ద్వారా మా నోర్లు మూయించాలంటే అది వారి భ్రమే అవుతుంది. మేఘ మథనంలో ఏ విధమైన పొరపాట్లు జరగలేదు. ఇప్పటికే కోర్ట్‌కు వెళ్లారు. మళ్లీ ఆ కోర్ట్ కాకుంటే సుప్రీం కోర్ట్ అని అంటున్నారు.

నాకు ఈ న్యాయ స్థానాల మీద, ఎంక్వైరీ సంస్థల మీద  సంపూర్ణమైన నమ్మకం, విశ్వాసం ఉంది. వారు ఎటువంటి ఎంక్వైరీకి ఆదేశించినా నేను వినమ్రతతో వారికి సహకరించడానికి తయారుగా ఉన్నాను. ఎటువంటి విచారణల మీద కూడా నేను కోర్టుల చుట్టూ తిరిగిన వాడిని కాను, కాను, కాను.  ఎటువంటి విచారణ అయినా వేయమనండి, తప్పకుండా నేను పూర్తిగా సహకరిస్తాను. మేఘ మథనం కార్యక్రమంలో ఏ విధమైన తప్పులు జరగలేదు, జరగ లేదు, జరగ లేదు. వారికి రాజ్యాంగ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, సిబిఐ, ఎటువంటి వ్యవస్థ మీద అయినా నమ్మకం లేదు.

గౌరవ సభాపతి గారు కరువు ప్రాంతాలను అధ్యయనం చేసే  నిమిత్తం రెండు జిల్లాలలో పర్యటిస్తే, ఎంత వ్యంగ్యంగా మాట్లాడారో తెలిసిందే. నేను నిన్నటి రోజున చాలా గౌరవంగా చెబుతూ స్టేట్‌మెంట్ ఇచ్చాను. మనందరం వెళ్లాము.  ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు, అన్ని రాజకీయ పార్టీల వారు రచ్చబండ కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో పరిస్థితులను చూశారు. దానికి అనుగుణంగానే మాట్లాడదామని నేను గౌరవంగా చెబితే,  స్పీకర్‌గారి మీద అంత వ్యంగ్యంగా మాట్లాడడం సబబా, న్యాయమా? గవర్నర్ గారు కానీ, ముఖ్యమంత్రి గారు కానీ, మంత్రులు కానీ ఫీల్డ్‌లో వెళితే దానిని తప్పు పడతారు. మరి  వారి నాయకుడికి తలకు పాగా చుట్టడానికి రాకపోతే సినిమా వారు వచ్చి, పిన్నులు పెట్టి తలపాగా చుట్టే పరిస్థితి ఈ రాష్ట్రానికి వచ్చింది, ఏమి చేద్దాము?

( పోడియం వద్దకు మరి కొంత మంది తెలుగు దేశం పార్టీ గౌరవ సభ్యులు చేరుకొని మేఘ మథనం ఫైల్స్ పెట్టవలసిందిగా కోరారు )

మిస్టర్ స్పీకర్ః  మీకు క్లారిఫికేషన్‌కి అవకాశం ఇస్తాను.  అప్పుడు మాట్లాడండి.

( పోడియం వద్ద ఉన్న సభ్యులు పెట్టాలి, పెట్టాలి,  మేఘ మథనం ఫైల్స్ సభలో పెట్టాలని నినాదాలు చేయసాగారు )

కరువు మీద చర్చ జరుగుతోంది.  సమాధానం చెబుతున్నారు.  మీరంతా వెళ్లి కూర్చోండి.   క్లారిఫికేషన్‌లో అడగండి.  మీరు మరొక ఫార్మ్‌లో రండి.  కరువు మీద చర్చించుకోవాలి.

( పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని అడిగితే కూడా ఇవ్వరా అని పోడియం వద్ద ఉన్న సభ్యులు అనసాగారు )

సా. 4.20

(అంతరాయం )

( 'మేఘ మథనం ఫైల్స్‌ని వెంటనే సభ లో పెట్టాలి' అంటూ కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు నినాదాలు చేశారు)

MR.SPEAKER: I will give you an opportunity.

(అంతరాయం)

(ఀఀ • అంటూ కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పదే పదే నినాదాలు చేశారు)

(అంతరాయం)

Please sit down. I will give you opportunity. నరేంద్ర కుమార్ గారు మాట్లాడ్డానికి నేను అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

Please go back to your seats. Whoever wants to talk, please take the mike. Please resume your seats.

(మేఘ మథనం ఫైల్స్‌ని వెంటనే సభ లో పెట్టాలి అంటూ కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పదే పదే నినాదాలు చేశారు)

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : అధ్యక్షా, మంత్రి గార్కి ఇంత ఆవేశం పనికిరాదు. ఆయన మాట్లాడుతూ ఀఀ అన్నారు. మీకు నచ్చితే రికార్డ్స్‌లో పెట్టండి. నేను కూడా మంత్రికి ఀఀ అని అనగలను. కానీ విజ్ఞత అడ్డువస్తోంది. నేననాలంటే ఇంతకంటే దారుణంగా అనగలను. మీకు నచ్చితే రికార్డ్స్‌లో పెట్టండి. లేదంటే ఇద్దరి మాటలను రికార్డ్ నుండి తీసేయండి. మమ్మల్ని ఉద్దేశించిఀఀ అనే పదం మంత్రి అనడానికి ఀఀ ఉందా? అని నేనడుగుతున్నాను. కానీ సభ్యత అడ్డు వచ్చి ఆగాను. ఇందుకేనా మీకు డాక్టరేట్ వచ్చింది?

MR. SPEAKER : Anything unparliamentary will be expunged.

SRI RAVULA CHANDRASEKHAR REDDY: It is on record, he said. You see the record. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెండు అంశాలపై రెయిజ్ చేశాను. ఒకటి చంద్రబాబునాయుడు గారు 'వ్యవసాయం దండగ' అని అన్నాడని వారుంటున్నారు. ఈ రోజు నేను ఈ సభలో ఛాలెంజ్ చేస్తున్నాను. అయన అన్నట్లు చూపిస్తే మేమందరం రాజీనామా చేసె వెళ్లిపోతాము. We are prepared to resign. We are prepared for any punishment. రెండవది. ఆయన ధరల గురించి, నేచురల్ కలామెటీస్ గురించి చెప్పారు. ఎప్పుడైనా తెలుగుదేశం హయాంలో పోలీస్‌స్టేషన్స్‌లో యూరియా అమ్మించిన సందర్భం ఉందేమో చెప్పమనండి.

(అంతరాయం)

---

• Expunged as ordered by the Chair.

విత్తనాలు, ఎరువుల కోసం చెప్పులను క్యూలో పెట్టించి అమ్మించిన సందర్భం తెలుగుదేశం హయాంలో ఉందా? ఈ హౌజ్‌లో తెలుగుదేశం పార్టీ పేరును మా కంటే కూడా ఆయనే ఎక్కువ సార్లు ఉచ్చరిస్తున్నారు. అంటే, ఆయన ఎంత భయపడుతున్నాడో తెలుస్తోంది. అదే విధంగా, క్రాప్ ఇన్స్యూరెన్స్ గురించి ఐదు వందల కోట్లో, ఐదు వేల కోట్లో ఎంతో చెప్పారు. అసలు క్రాప్ ఇన్స్యూరెన్స్‌ని ఈ రాష్ట్రంలోకి తెచ్చింది చంద్రబాబునాయుడు గారు. అవునో, కాదో చెప్పండి. We are prepared to resign. రైతుల ఆత్మహత్యలు చేసుకొన్న లిస్ట్ మేం ఇస్తామని చెప్పాం. ఆయన్ని ఇవ్వమనండి. కాదంటే, we are prepared for any punishment.

MR.SPEAKER : None of us will be happy if we see that list. Leave it at that. You are the lead speaker. You will get the opportunity during clarifications.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : నేను ప్రభుత్వానికి చేసే సూచనేమంటే, మేము అధికారంలో ఉన్నప్పుడు కూడా ఈ విధంగానే స్లిప్స్‌ని అధికారులు మాకు అందించేవారు. మా కంటే ముందున్న ప్రభుత్వం కంటే బాగా చేశామని చెప్పేవారు. మీరు కూడా అదే థియరీ ఫాలో అవుతున్నారు. 'రైతుల ఆత్మహత్యలు జాతికి అవమాన కరం' వాటిని ఆపాలని మేము సూచనలు చేశాం. ఆయన (చంద్రబాబునాయుడు) తలపాగ పెట్టుకొంటే మీకు పిన్నులెందుకు గుచ్చుకొన్నాయి? ఈ రోజు ఏ.సి. రూముల్లోంచి బయటకు వెళ్లని మీరు ముఖ్యమంత్రి గార్ని కనీసం తిరగనిస్తున్నారా? మిమ్మల్ని కరెక్ట్ చేయడానికే ఆయనకు సమయం అయిపోయింది. ఆయన వీధుల్లోకి ఎప్పుడు వెళ్లాడు సార్.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మా సంస్కారం చూడండి. వారు మాట్లాడేప్పుడు మేం వింటున్నాం. అది మా సంస్కారం. ఆ విధంగా గొడవ చేయడం అది వాళ్ల సంస్కారం. నేను మాట్లాడినంత సేపూ అల్లరి చేస్తుంటే, there is a limit. గతంలో కంటే బాగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. మేము గొప్పలు చెప్పుకోడానికి కాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతాంగానికి ధైర్యాన్ని ఊరటను ఇవ్వడానికి ఇక్కడ చర్చ జరగాలి. పదే పదే మాట్లాడుతుంటే అడ్డు తగులుతుంటే నా మాటలు వినపడకూడదని చేసిన ప్రయత్నంలో నేను చెప్పిన మాట ఎవరికైనా బాధ కలిగించి ఉంటే నేను ఆ పదాన్ని తప్పకుండా ఉపసంహరించుకొంటాను. ఇబ్బంది లేదు.

శ్రీ ఇ.దయాకరరావు (మైక్ లేకుండా): అది నోరా? తాటి మట్టా? నాలికా ఇంకేమైనానా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : చూడండి మళ్లీ. అదే సార్.

MR.SPEAKER: Have some patience.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, is it the way? వారు మాట్లాడినప్పుడు మేము జాగ్రత్తగా వింటున్నాం. వినాలి. వారు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పాలి. చంద్రశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ, మా హయాంలో ఎరువుల కోసం ఇబ్బందే లేదని చెప్పారు. మీ హయంలో 40లక్షల మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువగా రాష్ట్రంలో ఇచ్చిన సందర్భాలు ఉన్నాయా?

సా.4.30

ఈ రోజు అదే 70 లక్షల మెట్రిక్ టన్నులకు పైబడి ఇస్తున్నాము అధ్యక్షా. దీనిని ఏమంటారు అధ్యక్షా?

(అంతరాయం)

అధ్యక్షా, అప్పుడు 134 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు మాత్రమే ఈ రాష్ట్రంలో పండిస్తుంటే, వరుసగా ఇప్పుడు 200 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను ఈ ఆంధ్ర రాష్ట్ర రైతులు పండిస్తున్నారంటే గర్వ కారణం కాదా? ఎరువులు ఎక్కువ ఇస్తున్నాము కాబట్టి రైతులు ఎక్కువ పంట పండిస్తున్నారు. ఇంకా ఎరువులు ఎక్కువ కావాలని రైతులు అంటున్నారు. ఎరువుల ధరలు పెరిగాయి. దాని మీద ఒక రైతుగా నాకు కూడా సీరియస్ కన్‌సర్న్ ఉంది. ఈ విషయం గురించి మొన్న ముఖ్యమంత్రిగారితో కూడా మాట్లాడడం జరిగింది. That is totally different.

మేఘ మధనం మీద చాలా సార్లు ఇదే సభలో ఆరోపణలు చేశారు. బయట కూడా చాలా సార్లు ఆరోపణలు చేశారు. ఈ రోజు న్యాయ వ్యవస్థ వద్దకు వెళ్లారు. ఏ విధంగా మిస్‌లీడ్ చేశారో చూశారు. ఈ రోజు డిఫరెంట్ ఫైల్స్ పెట్టమని అడుగుతున్నారు. గతంలో కూడా జలయజ్ఞం విషయం జరుగుతున్నప్పుడు వివరాలన్నీ సీల్డు కవర్‌లో ఇవ్వమని, స్పీకర్‌గారి దగ్గర పెట్టిన తరువాత అది ఒక స్ట్రేటజీగా తప్పుడు రికార్డ్సు ఇచ్చామని ఎవరన్నారో నేను చెప్పవలసిన అవసరం లేదు. సిబిఐ ఎంక్వైరీలో మా సహచర మంత్రికి క్లీన్‌చిట్ వస్తే అది కాదని అంటున్నారు. వీళ్లకు న్యాయ వ్యవస్థ మీద నమ్మకం లేదు. సిబిఐ మీద నమ్మకం లేదు. వాళ్ల మీద ఏదైనా వస్తే వెంటనే స్టే తెచ్చుకుంటారు. ఇప్పుడు కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. తప్పు చేయని వాళ్లు స్టే కోసం ఎందుకు వెళ్లాలి అధ్యక్షా? ఈ రోజు పాపం చంద్రశేఖర్ రెడ్డి గారు వారి పేరు చెప్పారు. వ్యవసాయమే శుద్ధ దండగ అన్న వాళ్ల దగ్గర ఈ రోజు ఎక్స్‌పెక్ట్ చేయడం సరైంది కాదు. అతనేమో పేరు కూడా చెప్పాడు. అతని మీద ఇతనికి ఎంత మమకారం ఉందో చూడండి. వీళ్లలాగ మనసులో ఒక మాట, బయట ఒక మాట, అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో లేనప్పుడు ఒక మాట, డబుల్ స్టాండర్డ్‌గా మాట్లాడే పార్టీ కాదు అధ్యక్షా ఈ కాంగ్రెసు పార్టీ. ఈ రోజు వాళ్లు అంటున్నారు ఇన్స్యూరెన్సు .............

(తెలుగు దేశం సభ్యుల నుండి అంతరాయం)

ఇదేంటయ్యా , ఏమయ్యా నన్ను మాట్లాడనివ్వరా? వీళ్లనేమనాలి సర్? చంద్రశేఖర్ రెడ్డిగారూ పెద్దమనిషి కదా మీరు చెప్పండి. నేను మాట్లాడుతుంటే ఇంతమంది మాట్లాడడం ఏమిటి చెప్పండి సర్. దీనిని సంస్కారం అంటారా? నీతులు చెప్పడం కాదు.

ఈ రాష్ట్రంలో ఇన్స్యూరెన్స్ తెచ్చింది తెలుగు దేశం పార్టీ వాళ్లంట. ఇన్స్యూరెన్స్ అనేది కేంద్ర ప్రభుత్వానిదా, రాష్ట్ర ప్రభుత్వానిదా అని అడుగుతున్నాను. ఇన్స్యూరెన్సు విధానం అనేది గత ఇరవై, ముప్పై సంవత్సరాల నుండి ఉంది అధ్యక్షా. ఈ రోజు భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది తెలుగు దేశం పార్టీ వల్లనే అంటే మేము చేతులు కట్టుకొని వినవలసిన పరిస్థితి ఉంది అధ్యక్షా.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అన్యాయం అధ్యక్షా, వారు ఈ విధంగా నన్ను మాట్లాడనివ్వకుండా అంతరాయం కలిగించడం సరైంది కాదు. అంతేకాదు, తెలుగు మాట్లాడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీసుకు వచ్చింది కూడా తెలుగు దేశం పార్టీ అని అంటే కూడా మేము వినవలసిన పరిస్థితి వచ్చింది అధ్యక్షా. మాట్లాడే ముందు జాగ్రత్తగా ఉండాలి. మన వ్యవస్థలను బలహీన పరచవద్దు. సభ నుండి గవర్నరు గారు వెళుతున్నా, స్పీకరు గారు వెళుతున్నా తప్పు పట్టడం మంచిది కాదు. ఈ శాసన వ్యవస్థ, కార్య నిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, మీడియా గురించి కూడా తప్పు పడుతున్నారు. మీడియా మీద ఎంత చులకనగా మాట్లాడారంటే, నేను ఇచ్చిన స్టేట్‌మెంట్ చూసి ఇదేదో న్యూస్ పేపర్‌లో ఉన్న న్యూస్ మాదిరి ఉందని అంటే మీడియా మీద వారికి అంత తక్కువ భావన ఉంది వారికి. న్యూస్ పేపర్సు అన్నీ పనికి మాలిన రాతలు రాస్తారని చులకనగా మాట్లాడడం భావ్యమా? ఆ విషయాన్ని నాలుగుసార్లు ఉచ్ఛరించారు. మన వ్యవస్థలను మనమే నిర్వీర్యం చేయడం ఏ మాత్రం భావ్యం కాదు, సరైంది కాదని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను.

ఈ దేశంలో ఉన్న ఉత్తమమైన యూనివర్సిటీలలో తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ మూడవదని నేను తెలుసుకున్నాను, నాకు కూడా తెలుసు. మా పెద్దనాన్న శ్రీరామారెడ్డిగారు స్వాతంత్ర్య సమర యోధులు 1932లో అదే యూనివర్సిటీలో బిఎస్‌సి చదివారు. ఆయన గోల్డ్ మెడలిస్టు. అటువంటి యూనివర్సిటీ వారు నాకు డాక్టరేట్ ఇచ్చారు. దాని గురించి వారు ఎంత అవహేళనగా మాట్లాడారు అధ్యక్షా. నాకు డాక్టరేట్ ప్రకటించిన తరువాత వాళ్ల పార్టీ వాళ్లు ప్రెస్‌లో మాట్లాడింది ఏమిటి? మీ పార్టీ వాళ్లు సభలో లేరు కాబట్టి చెప్పకూడదు. కోయంబత్తూరులో దొంగనోట్సు ప్రింట్ చేయడానికి స్థావరమట, నాకిచ్చిన డాక్టరేట్ కూడా అటువంటి నకిలీదే అయి ఉంటుందని ఆ పార్టీ వాళ్లు అన్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, నాకు అంత ప్రజ్ఞ లేదు. దొంగనోట్లు ప్రింట్ చేసే వాళ్లతో సఖ్యత నాకు లేదు. వాళ్లతో సఖ్యత కూడ కట్టుకొని, వాళ్ల పార్టీ వాళ్లకు అన్ని రకాలుగా సహాయం చేయమని, రామకృష్ణ అనే దొంగనోట్సు, ఇంకొకతను నకిలీ స్టాంపులాంటివి చేయడం వారికే అలవాటు. ఆ పాడు అలవాట్లు వారికే చెల్లు. ఆ యూనివర్సిటీ మీద ఎందుకు చేస్తారు? నా మీద కోపం ఉంటే నన్ను అనండి. మీకిష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయండి. వినే ఓపిక నాకు ఉంది. మీలాగ మిడి మిడిగా ఈ రోజే రాజకీయాలలోకి రాలేదు, నేను ఫ్రీడమ్ ఫైటర్సు ఫ్యామిలీ నుండి వచ్చాను. ఇటువంటి తాటాకు చప్పుళ్లకు నేను భయపడే వాడిని కాదు. డాక్టరేట్ ఇచ్చిన రోజు అణకువగా చెప్పాను. ఈ డాక్టరేట్ నాకు కాదు, ఈ రాష్ట్రంలో ఒక రైతుకు లభించిన గౌరవం, ఈ రాష్ట్ర రైతన్నకు పురస్కారమనే మాట చెప్పాను. నేను మిమ్మల్ని డాక్టర్ రఘువీరారెడ్డి అని పిలవమని మిమ్మల్ని అడిగానా? నన్ను అలా పిలవమని మీకు దరఖాస్తు ఏమైనా పెట్టుకున్నానా? ఎందుకు మీకంత బాధ అని అడుగుతున్నాను. వాళ్లు చేసేవి నకిలీ పనులు, ప్రోత్సహించేవి కూడా అటువంటివే. ఒక యూనివర్సిటీ మీద రైతులకు, ప్రజలకు, వ్యవస్థకు అవమానం జరిగే విధంగా మాట్లాడితే ఏ మాత్రం సరైంది కాదు.

ఏదేమైనా సభ్యులు కొన్ని సూచనలు చేశారు. ఆ సూచనలను నేను తప్పు పట్టను. ఆ రోజు ఎకరానికి రు.10 వేలు ఇవ్వాలి, మరింత ఎక్కువ సాయం చేయాలి, ఇన్స్యూరెన్స్ విధానంలో మార్పులు తేవాలి,

కరవును సమర్థ వంతంగా ఎదుర్కోవడానికి మరింత బాగా పని చేయాలని అన్నారు. అందులో ఎటువంటి సందేహం లేదు. ఖరీఫ్ ప్రారంభం అయింది. జూన్, జూలై వరకు పంట చేతికి వస్తుంది. దానికి ఏమైనా సమస్యలు వస్తే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కోవాలి. అన్‌ఫార్చునేట్లీ మనకు లోకల్ బాడీస్ కూడా లేవు. మన మీద రెస్పాన్సిబిలిటీ మరింత ఎక్కువగా ఉంది. మనందరం దీనిని సమర్థ వంతంగా ఎదుర్కోవాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నిజాయితీగా పని చేస్తుంది. కరవు ప్రభావం రైతు మీద, సామాన్యుడి మీద కాని వీలైనంత తగ్గించే విధంగా నిజాయితీగా ప్రయత్నం చేద్దాము. దానికి మీరందరూ సహకరించడని ఈ సందర్భంగా అందరినీ కోరుతున్నాను.

సా.4.40

శ్రీ డి. నరేంద్రకుమార్: (మైకు లేదు): అధ్యక్షా, మంత్రి గారు మామీద ఆరోపణలు చేశారు, మాకు అవకాశం ఇవ్వండి చెప్పుకోవడానికి. ఆయన ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడారు. కరువు మీద చర్చ జరుగుతున్నపుడు కరువు మీద మాట్లాడుతారా లేక కేసుల గురించి చెబుతారా?

మిస్టర్ స్పీకర్: మీరు లేవనెత్తిన అంశాల మీద అగ్రికల్చర్ మినిస్టర్ గారు కూడా సమాధానం చెబుతారు. దాని తర్వాత క్లారిఫికేషన్స్‌కు సమయం తీసుకోండి. I will give you an opportunity.

శ్రీ ఇ. దయాకర్ రావు: (మైకు లేదు) ఆయన డాక్టరేటు విషయం ఇక్కడ ఎందుకు సార్? నాకు తెలిసినంత వరకు ఏదైనా మంచి పని చేస్తే డాక్టరేటు ఇస్తారు . ఈయనకు ఎందుకు ఇచ్చారో నాకు అర్థం కావడం లేదు. డాక్టరేటు తీసుకున్న వారికి చరిత్ర ఉంటుంది. ఈయనకు ఏమి చరిత్ర ఉందని డాక్టరేటు ఇచ్చారు?

MR. SPEAKER: Let us not get personal. రాష్ట్ర వ్యాప్తంగా అందరూ ఎదుర్కొంటున్న సమస్య కరువు సమస్య. దానిపై మనం జాగ్రత్తగా చర్చించుకుందాం . We will leave it at that.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ: స్పీకర్ సార్, వ్యవసాయ రంగానికి సంబంధించి గౌరవ సభ్యులందరూ కూడా వారి ఆవేదనను, గత అనుభవాలను చెప్పారు. వ్యవసాయం సంక్షోభంలో వుంది, రైతును ఆదుకోవాలి, అన్ని హంగులతో రైతుకు బాసటగా వుండాలన్నారు. రెవెన్యూ శాఖా మంత్రి రఘువీరారెడ్డి గారు గతంలో సుమారు ఆరున్నర సంవత్సరాల పాటు వ్యవసాయ శాఖామంత్రిగా పని చేసి ఉన్నారు. నేను చెప్పవలసిన వాటిల్లో చాలా వరకు వారు కవర్ చేశారు. దానికి తోడు రేప్పొద్దున దీనిపై మళ్లీ చర్చ ఉన్నది.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు: (మైకు లేకుండా) రేపు కరువుపై చర్చా? What will be the agenda tomorrow?

MR. SPEAKER: We have listed agenda. Please, sit down.

SRI C. DAMODARA RAJA NARASIMHA: I will tell him. In " No Confidence Motion" we can discuss every thing on any thing.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Minister is misleading.

SRI C. DAMODARA RAJA NARASIMHA: I am not misleading Sir. I do not have the habit of misleading. Whatever I said I said very frankly. ఈ శాఖలో నాకున్న చిన్న అనుభవం ప్రకారం వ్యవసాయ శాఖకు సంబంధించి 8, 9 పేరామీటర్స్ వున్నాయి. ప్రతి ఒక్క పేరామీటరును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఏ రకంగా పని చేయాలి, ఏమి అవసరాలు వున్నవనే వాటిని బేరీజు వేసుకుని, విశ్లేషణ చేసుకోవాలి. ప్రధానంగా మొట్టమొదటిది బడ్జెటు. గత పది సంవత్సరాలలో బడ్జెటు కేటాయింపులు ఏ రకంగా వున్నాయి, ఈ శాఖను ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలన్నది మొదటి అంశం . రెండు – రైతులకు సంబంధించిన ప్రధానాంశం – భూసార పరీక్ష . మూడు–విత్తన సరఫరా(ఇన్‌పుట్), నాలుగు–ఎరువుల సరఫరా, ఐదు–పంట రుణాలు(క్రెడిట్), ఆరు–ఇన్‌పుట్ సబ్సిడీ, ఏడు–ఫార్మ్ మెకనైజేషన్, ఎనిమిది– కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పథకాలు . అధ్యక్షా, ప్రకృతి వైపరీత్యాలు ఎవరి చేతిలో లేవు. కానీ రంగారెడ్డి గారు అన్నట్లు ఒక నిర్దిష్టమైన పాలసీ అవసరం . కాలువల నిర్మాణానికి గానీ, కృష్ణా బేసిన్, గోదావరి బేసిన్ల లోని నీటి వాడకం ఏ రకంగా చేయాలన్న దాన్ని వారు ప్రస్తావించారు. డ్రౌట్స్ గానీ, ఫ్లడ్స్ గానీ సహజం . డ్రౌట్స్ వచ్చినా, ఫ్లడ్స్ వచ్చినా ఏ రకంగా రైతుకు బాసటగా ఉండాలి, రైతుకు ఏమి అవసరాలున్నాయి, ఆ అవసరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ రకంగా తీర్చాలన్నది ప్రధానాంశం .

ముఖ్యంగా ఈరోజు 876 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. దీనికి సంబంధించి 12 జిల్లాల్లో ఎన్యూమరేషన్ కంప్లీట్ అవుతున్నది. అది కంప్లీట్ అయిన తర్వాత డిసెంబర్ రెండో వారంలో ఒక కంటింజెన్సీ ప్లాన్ సిద్ధం చేసి ఆల్టర్‌నేట్ క్రాప్స్ వేయించాలి. దానికి సంబంధించి విత్తన సబ్సిడీ ఏర్పాటు చేసి, ఒక కంట్రోల్ రూమును ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఓపెన్ చేసి, తద్వారా రైతులకు అందించే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపడుతుందని సభకు తెలియజేస్తున్నాను. ఆ తర్వాత ఇన్‌పుట్ సబ్సిడీ గానీ, బ్యాంకు రుణాల రీషెడ్యూల్‌మెంటు గానీ ప్రభుత్వం చేపడుతుంది.

ప్రతి సంవత్సరమూ ఈ భూసార పరీక్షలను ప్రభుత్వమే నిర్వహిస్తోంది. సుమారు ఐదు లక్షల సాయిల్ శ్యాంపిల్స్‌ను టెస్ట్ చేసి సాయిల్ హెల్త్ కార్డుల ద్వారా రైతులకు వారు పండించే భూమిలో సత్తువ ఏ రకంగా వున్నది, ఏ పోషకాలను వాడాలి, ఎంత మోతాదులో వాడాలనే విషయాలను తెలియజేయడానికి కొన్ని కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. ప్రధానంగా పొలం బడి, రైతు బాట, రైతు చైతన్య యాత్రలు, రైతు సదస్సులలో ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపట్టిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Seed subsidy is the major input and quality and time are most important. As against one lakh quintals of seeds supplied in the year 2011, Twenty lakh seed sub sidy have been supplied to the farmers in the year 2011. Zero Percent interest is charged on crop loan.

అదే రకంగా ఈ సబ్సిడీ అన్నది 33 శాతం నుంచి 50 శాతం వరకు వేరియేషన్ వుంది. ఈ నకిలీ విత్తనాలను ఏరివేయాలని, మార్కెటులోకి రానీయకూడదనే సదుద్దేశంతో సుమారుగా 12 వేల శ్యాంపిల్స్‌ను తీసుకుని ఎగ్జామిన్ చేయడం జరుగుతోంది. సుమారుగా రూ.138 లక్షల విలువ గల విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సీడ్ విలేజ్ ప్రోగ్రామును 2004–05లో మొదలు పెట్టి సుమారు రూ.64కోట్లను వెచ్చించి రైతులకు మేలైన విత్తనాలను అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇకపోతే క్రెడిట్.. క్రాప్ లోన్స్‌కు సంబంధించి యావత్ భారతదేశంలోనే మన రాష్ట్రం అగ్రగామి. 2000 సంవత్సరంలో క్రాప్‌లోన్స్ క్రింద రూ. 4184 కోట్లు రైతులకు అందిస్తే, 2011లో రూ.31 వేల కోట్లను క్రాప్ లోన్ల రూపంలో రైతులకు అందజేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఇంట్రెస్ట్ రేటన్నది 2000 సంవత్సరంలో 14 తర్వాత నెమ్మదిగా తగ్గుకుంటూ 7శాతానికి వస్తే , పావలా వడ్డీ రూపంలో సుమారు రూ.200 కోట్లను రైతులకు చెల్లించడం జరిగింది. దాని తర్వాత ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి గారు జీరో ఇంట్రెస్ట్‌కు సంబంధించి ఒక ప్రకటన చేశారు. ఏ రైతులైతే క్రాప్ లోన్లు తీసుకుంటారో, వారు సగటున లక్ష రూపాయలను సకాలంలో చెల్లిస్తే వారికి సంబంధించి ఫ్రీ ఇంట్రెస్ట్ ఉంటుంది. సుమారు 95 లక్షల మంది రైతులకు ఇది లాభదాయకంగా ఉంటుంది. దీని వల్ల మన ఎక్స్‌చెక్కర్ మీద రూ.900 కోట్ల భారం పడుతుందనే విషయాన్ని సభకు మీద్వారా తెలియజేస్తున్నాను. నిన్ననే రెవెన్యూ మినిష్టర్ గారు లైసెన్స్డ్ కల్టివేటర్స్ సబ్జెక్టుపై ఒక బిల్లు ప్రవేశపెట్టి సభ ఆమోదం పొందడం జరిగింది. యావత్ భారతదేశంలోనే ఇలాంటి వినూత్న ఆలోచన చేసి, దానికి రూపకల్పన చేసి ఆచరణలోకి తీసుకొచ్చిన ప్రభుత్వం శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం . సుమారు 20 లక్షల మంది టెనెంట్ ఫార్మర్స్ వుంటే వారికి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు గానీ, రాయితీలు గానీ, బ్యాంకు రుణాలు గానీ, ఇన్‌పుట్ సబ్సిడీ గానీ, ఇన్సూరెన్స్ గానీ ఇవన్నీ వారికి వర్తించడం లేదనే ఉద్దేశంతో ఈ మహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టి సుమారు ఐదు లక్షల పై చిలుకు కార్డులు సప్లై చేసి 1.70 లక్షల మంది కల్టివేటర్స్‌కు రూ.350 కోట్ల క్రాప్ లోన్లను కూడా అందించడం జరిగిందనే విషయాన్ని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

సా.4.50

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఫెర్టిలైజర్సు గురించి ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరంలో రు.800 నుండి రు.1000 ల వరకు నాలుగుసార్లు రేట్సు పెరిగాయని అన్నారు. అది నిజము. ఎన్‌పికె, సూక్ష్మ పోషకాలైన కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, సల్ఫర్ పోషకాలున్న ఫెర్టిలైజర్సును ఎక్కువగా కొనుగోలు చేసి, భూమిలో ఎక్కువగా వేస్తున్నారు. మన రైతులు ఈ సూక్ష్మ పోషకాల సమతుల్యతను పాటించలేక పోతున్నారు. Andhra Pradesh is the State which consumes highest fertilizers in the entire Country and in the entire World, nearly 40% excess which is coming to about Rs. 1000/- to Rs. 1500/- per acre. సూక్ష్మ పోషకాల సమతుల్యతను పాటించినట్లయితే భూసారాన్ని కాపాడిన వాళ్లమవుతామని, ఎన్విరాన్‌మెంట్‌ను కాపాడిన వాళ్లం, బస్తా ఎరువు అంటే రు. 800 నుండి రు.1000లు ఆదా చేసిన వాళ్లమవుతాము. రైతులకు 73 లక్షల మెట్రిక్ టన్నుల ఫెర్టిలైజర్సును రైతులకు అందచేయడం జరిగింది. పోలీస్ స్టేషన్సు ద్వారా రైతులకు ఫెర్టిలైజర్సు ఇస్తున్నారని, సకాలంలో అందడం లేదనే అంశాన్ని పేపర్సు, మీడియా, ప్రజా ప్రతినిధులు అందరూ ప్రస్తావించారు.

ఈ మధ్య కాలంలో ప్రజాస్వామ్య పద్ధతిలో బంద్‌లు, రైల్ రోకోలు, సమ్మెలాంటి కొన్ని సంఘటనలు జరగడం వల్ల రైతులకు ఇబ్బంది కలిగిన మాట వాస్తవమే. కాని ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వాన్ని అడిగామో, ఆ కోటా సంపూర్ణంగా ఇచ్చిన విషయం మీకు తెలియ చేస్తున్నాను. The subsidy on the fertilizers which was Rs.2400 crores in the year 2000 has gone to Rs.8000 crore today and the consumption is Rs.73 lakh Metric Tonnes. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇస్తుంది, మనం ఇవ్వము. ఎవరు ఇచ్చినా వ్యవసాయ శాఖకు సంబంధించిన ప్రధాన నిర్ణయాలు చేసేది 70 శాతం కేంద్ర ప్రభుత్వమే. రాష్ట్ర ప్రభుత్వం రోల్ 30 శాతం మాత్రమే ఉంటుంది. అయినా గత ఏడున్నర సంవత్సరాల్లో

రాష్ట్రంలో, దేశంలో ఎవరూ చేయని విధంగా ప్రతి ఒక విషయంలో ఈ కేంద్ర ప్రభుత్వం స్పందించిన విషయాన్ని తమకు తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావుః ఏమి స్పందించారు?

SRI C.DAMODAR RAJANARASIMHA ః Yes, I am coming. My request to you is just have patience. కేంద్రం కాని, రాష్ట్రం కాని సిస్టమ్ ఈజ్ పర్మినెంట్, we are not permanent. 2005 – 2008లో ప్రతి ఒక జిల్లాల్లో, మండలంలో ఒక ప్రధానమైన పంట ఉంది. దానికి సంబంధించి గ్రామంలో ఆ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని, 23 జిల్లాలకు ఇన్స్యూరెన్సు పథకం వర్తింప చేసినది ఈ ప్రభుత్వమేనని స్పష్టంగా తెలియ చేస్తున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః తెలుగుదేశం ప్రభుత్వం చేసింది.

SRI C. DAMODAR RAJANARASIMHA: If somebody thinks that he is permanent, I really pity him. The Central Government formulated Insurance Scheme in the year1985 called Comprehensive Crop Insurance Scheme. It got modification in 1999 because of certain lacunae. రాష్ట్రంలో 1985లో తెలుగు దేశం ప్రభుత్వం క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ తీసుకు వచ్చింది.

s(అంతరాయం)

ఫార్మ్ మెకనైజేషన్‌కు సంబంధించి ఎంత చేసినా తక్కువనే. ప్రధానంగా రైతుకు ఏది అవసరం ఉందో, ఏ పరికరాలు అవసరం ఉన్నాయో, ఆ సబ్సిడీ రూపంలో , బ్యాంకుల ద్వారా రైతులకు అందిస్తే సుమారు ఎకరానికి రు. 1500 నుండి రు.2000 వరకు రైతుకు మనం నేరుగా సహాయం చేసిన వాళ్లమవుతాము. ఈ ఫార్మ్ మెకనైజేషన్‌లో 2002లో రు.5 కోట్లు అయితే, 2011లో కూడా రు.200 కోట్లు , రాబోయే రెండు సంవత్సరాలలో సుమారు 1000 కోట్లు వరకు కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం వెచ్చించ బోతుందని సభా ముఖంగా తెలియ చేస్తున్నాను.

దానికి తోడు 'శ్రీ కల్టివేషన్'కు సంబంధించి ఫార్మ్ మెకనైజేషన్‌లో సబ్సిడీ రు.10 వేల నుండి రు.35 లక్షల వరకు సబ్సిడీ ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర రైతాంగానికి సంబంధించి శ్రీ కల్టివేషన్‌కు, షుగర్‌కు సంబంధించిన పరికరాలు శ్రీ కల్టివేషన్‌కు సంబంధించి 110 మోడిఫైడ్ శ్రీ కల్టివేషన్ స్టేషన్సు ఏర్పాటు చేస్తున్నాము. 37 షుగర్ కేన్ స్టేషన్సు పరికరాలతో ఏర్పాటు చేస్తున్నామని మీకు తెలియ చేస్తున్నాను.

(అంతరాయం)

గత ఏడున్నర సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో 2003-04 సార్వత్రిక ఎన్నికలలో ఏ వాగ్దానాలైతే రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందో, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ఆ రోజు నుండి ఈ రోజు వరకు రు.4500 కోట్లు వెచ్చిస్తూ రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్న ఘనత మా ప్రభుత్వానిదే.

(టిడిపి పార్టీ సభ్యులు శ్రీ లింగారెడ్డి నుండి అంతరాయం)

లింగారెడ్డి గారూ, 1985లో మీరు క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకం తెచ్చారని చెప్పాను. ఆ విషయం అంగీకరించినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న డాక్యుమెంట్సు గురించి ఎందుకు అంగీకరించరు? ఇంకా రు.1300 కోట్లు బకాయిలు కరెంట్ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. పావలా వడ్డీ అనే వినూత్న పథకాన్ని చేపట్టి రైతులకు సంబంధించి రు.180 కోట్లు ఇంట్రస్టు రూపంలో రైతుకు చెల్లించింది. రు.300 కోట్లు సీడ్ సబ్సిడీ యావత్ భారత దేశంలో రు.63 వేల కోట్లు రైతు బకాయిలు మాఫీ చేస్తే, రాష్ట్రానికి సంబంధించి రు.12 వేల కోట్లు రైతు రుణాలు మాఫీ చేసిన ఘనత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని సభకు తెలియ చేస్తున్నాను.

సా. 5.00

దానికి తోడు ప్రోత్సాహకాలని చెప్పి ఇచ్చాము. సకాలంలో రుణాలు చెల్లించిన వారికి అయిదు వేల రూపాయలు చొప్పున పదహారు వందల కోట్ల రూపాయలను చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలియజేస్తున్నాను. ఈ రబీ నుంచి రైతు సుభిక్షంగా ఉంటేనే మనం సుభిక్షంగా ఉంటాము. ఏ ప్రభుత్వమైనా, ఎవరైనా, రైతుకు సంబంధించి సభలో కాని, బయట కాని తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడే అవసరం లేదు. లక్ష రూపాయల వరకూ క్రాప్‌లోన్ తీసుకున్న రైతులు ఆ రుణాన్ని తిరిగి చెల్లించినట్లయితే, వడ్డీ మాఫీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. ఆ రుణాలకు సంబంధించిన వడ్డీ రమారమీ తొమ్మిది వందల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం అవుతుంటే, ఆ బరువును మోయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. పోయిన సంవత్సరం మూడు సార్లు వరదలు వచ్చాయి. సుమారు పదిహేను వందల కోట్ల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీని చెల్లించాము. ఈ ఫిగర్స్, అంకెలు ఎవరు చూసినా, ఈ రైతాంగానికి తక్కువే. ఇలాంటి కరవు పరిస్థితులలో రైతుకు బాసటగా ఉండి, రైతును కాపాడి, రైతును ముందుకు తీసుకెళ్లి, మేమున్నామని భరోసా ఇచ్చే కార్యక్రమం చేపట్టాలి. ఈ ఎన్యూమరేషన్ కంప్లీట్ అయిన తరువాత త్వరగా ఇన్‌పుట్ సబ్సిడీని వారికి అందచేయాలి. దానికి తోడు బ్యాంక్ రీషెడ్యూల్‌మెంట్ అనే కార్యక్రమం చేపట్టాలి. తరువాత ఇన్సూరెన్స్ అమౌంట్ త్వరితగతిన వచ్చే విధంగా మనం కృషి చేయాలి. యాభై శాతం సబ్సిడీ మీద సీడ్‌ను రైతుకు అందించాలనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇన్ని కార్యక్రమాలు చేపట్టి, ఇన్ని వందల కోట్ల రూపాయలు రైతులకి సంబంధించి, వ్యవసాయానికి సంబంధించి వెచ్చించిన ఈ ప్రభుత్వం రైతుకు ఏదీ అవసరమైనా చేస్తామని, రైతుకు బాసటగా ఉంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, కరవు పైన రెవెన్యూ మంత్రి అయిన రఘువీరా రెడ్డి గారు .....

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఇ. దయాకర్ రావు "సార్ డాక్టర్ అనండి" అంటూ కామెంట్ చేశారు )

మిస్టర్ స్పీకర్ : ఇంత సీరియస్ ఇష్యూని మీరలా డైవర్ట్ చేయకండి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : డెప్యూటి చీఫ్ మినిస్టర్ శ్రీ దామోదర్ రాజనరసింహ గారు మాట్లాడారు కాబట్టి నేను మాట్లాడవలసిన అవసరం లేదనుకుంటున్నాను. కొన్ని అంశాలు మాత్రమే చెబుతాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి చే అంతరాయం )

చంద్రశేఖర రెడ్డి గారూ, ఈ డాక్టరేట్ విషయంలో you are the prime accused. మీరు సైలెంట్‌గా ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు. ఆయనకేదో గౌరవార్థం డాక్టరేట్ ఇచ్చారు. మీకిష్టం ఉంటే అప్రీషియేట్ చేయండి లేదంటే ఊరికే కూర్చోండి. మీకిష్టం లేకపోతే మామూలుగా ఉండండి. మన కొలీగ్ ఒకరికి డాక్టరేట్ వచ్చిందని అప్రీషియేట్ చేయండి, ఇష్టం లేకపోతే సైలెంట్‌గా ఉండండి. Please don't feel jealous.

అధ్యక్షా, కరవు చాలా తీవ్రంగా ఉందని మనం గ్రహించి, ఏ విధంగా రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలని ఆలోచించాలి. త్రాగునీటికి, పశుగ్రాసానికి సమస్య వచ్చే పరిస్థితులున్నాయి. వీటి విషయంలో మనం ఒక పద్ధతి ప్రకారం అధిగమించాలి. డిసెంబర్ లోపలే ఇటువంటి పరిస్థితి రావడం శోచనీయం. మిగతా అంశాలన్నీ ఇంతకు ముందే చెప్పారు. నేను రెండు, మూడు అంశాలు చెబుతాను. రైతుల గురించి, రైతులకిచ్చే ప్రోత్సాహాల గురించి మాతో పోల్చుకోకండి. పోల్చుకుంటే ఇబ్బంది పడతారు. పోల్చుకుంటే మేము అంతా చెప్పవలసి వస్తుంది. మీకూ చెప్పాలి, పబ్లిక్‌కీ చెప్పాలి. పబ్లిక్‌కి చెబితే మీరు బాధపడతారు. Comparison జోలికి పోకుండా ఉంటే బెటర్. ఫ్రీ పవర్ విషయంలో, ఇరవై ఏడు వేల కోట్ల రూపాయలను రైతులకి ఇచ్చాము. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఇచ్చారేమో తెలుసుకోండి. క్రాప్ లోన్స్ కి సంబంధించి పోలిక అవసరం లేదు. సంవత్సరానికి దగ్గర దగ్గర 98 లక్షల మంది క్రాప్ లోన్స్ తీసుకుంటున్నారు. ఈ సంవత్సరం 31 వేల కోట్ల రూపాయలను ఇవ్వాలని, ఈ రబీ నుండి మొదలు పెట్టాము. ఒక్క సంవత్సరంలో వారు తిరిగి చెల్లిస్తే, పూర్తిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డీ లేని రుణాలు వారికి ఇచ్చే విధంగా చేయడం జరుగుతోంది. లక్ష రూపాయల కంటే ఎక్కువ రుణాలు తీసుకునే పెద్ద రైతులకు, లక్ష రూపాయల వరకూ వడ్డీ లేకుండా చేసి, లక్ష రూపాయలు దాటిన తరువాత పావలా వడ్డీ మాత్రమే తీసుకోవడం జరుగుతోంది. 95 శాతం రైతులు లక్ష రూపాయల కంటే తక్కువ రుణమే తీసుకుంటున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి హెక్టార్‌కి పదిహేను వందల రూపాయలు ఇస్తున్నారు. వాళ్లు కేంద్రం ఇచ్చిన దానికంటే ఒక్క రూపాయైనా ఎక్కువ ఇచ్చారా? వారు కూడా పదిహేను వందల రూపాయలే ఇచ్చారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం హెక్టార్‌కి నాలుగు వేల రూపాయలు ఇస్తుంటే మేము ఆరు వేల రూపాయలిస్తున్నాము. రెండు వేల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి ఇస్తున్నాము. ఇది ఎక్కువ కాదు. రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో మేమిచ్చేది సరిపోదు, ఇంకా పెంచాలని, కనీసం పది వేల రూపాయలివ్వండి అని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నాము. నేను కూడా జాబు రాసాను. హుడా కమిటీ ఇచ్చిన రికమండేషన్స్‌ని అమలు చేయండని చెబుతున్నాము. మా చిత్తశుద్ధిని గమనించండి. కాంగ్రెస్ ప్రభుత్వమంటే రైతు ప్రభుత్వమని మేము గర్వంగా చెప్పుకుంటున్నాము. 9 సంవత్సరాలలో ఎప్పుడైనా రైతు ప్రభుత్వమని ధైర్యంగా చెప్పారా, మీరు రికార్డ్ చూడండి. ఎప్పుడూ చెప్పలేదు. వరికిచ్చే మద్దతు ధరను 590 రూపాయల నుండి 1110 రూపాయలకు పెంచాము. అది సరిపోవడం లేదు, ఇంకా పెంచాలని నేను జాబు రాసాను, ఎన్.డి.సి మీటింగ్‌లో చెప్పాము, నూట యాభై రూపాయల బోనస్ ఇవ్వండి అని కోరాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఇ. దయాకర్ రావుచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయాకర్ రావు గారు ప్లీజ్ ......

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి :దయాకర్ రావు గారిది తప్పులేదు. ఆ సీట్ అటువంటిది. అది హాట్ సీట్. వేడిగా ఉంటుంది. ఆ సీట్‌లో కూర్చున్న వారు అట్లా ప్రవర్తిస్తుంటారు. వరికి రూ. 520 /- ఎం.ఎస్.పి ఉండేది. 2004 సంవత్సరం వరకూ రూ. 590/- లు మాత్రమే చేశారు. అయిదు సంవత్సరాలలో కేవలం డెబ్బై రూపాయలు మాత్రమే పెంచారు. అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం ఉంది. 2004 సంవత్సరం తరువాత 88 శాతం పెంచడం జరిగింది. ఆ ఐదు సంవత్సరాలలో పెరిగింది పదిహేను శాతం మాత్రమే. ఇది కూడా సరిపోదని స్పష్టంగా, ధైర్యంగా ప్రధాన మంత్రితోనే నేను చెప్పాను.

సా.5.10

ఇంకా పెంచాల్సిన అవసరముందని జాబు రాశాం. ఎరువులకు సంబంధించి సబ్సిడీ పెరిగిన తర్వాత సుమారు పది వేల కోట్ల రూపాయల వరకు కేంద్రం నుంచి వస్తుంది. రైతుకు ఇబ్బందికరంగా ఉంది, వాస్తవమే. ఇపుడే వ్యవసాయ శాఖ చూస్తున్న ఉప ముఖ్యమంత్రి గారు వివరంగా చెప్పారు. ఎరువులను కొంచెం తక్కువగా వాడాలని టెక్నికల్‌గా కూడా చెప్పారు. I don't want get into that. ఒక పక్క కరవు వచ్చినపుడు వరదల మాదిరిగానే మనం సీరియస్‌గా తీసుకోవాలన్న ఉద్దేశంతో స్పెషలాఫీసర్లను వేసి వారితో ఎన్యుమరేషన్ సక్రమంగా త్వరగా చేయించండని చెప్పాం. దురదృష్టవశాత్తు తెలంగాణ ప్రాంతంలో జరిగిన సమ్మె వల్ల కొంచెం నిదానం అయింది. ఆ రిపోర్టులు కేంద్రానికి పంపించాం. వీలైనంతవరకు ఎక్కువ మంది రైతులకు ఎంత ఎక్కువగా నిధులు తీసుకురాగలుగుతామో చూసిన తర్వాత మనం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంత మొత్తం ఇవ్వగలుగుతామో చూసి రైతులకు ఉపయోగకరంగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వీటితోబాటు తాగునీటి కోసం ఇప్పటివరకు రూ.51 కోట్లు కేటాయించాం, దానిలో ఇప్పటివరకు రూ.18 కోట్లు ఖర్చు పెట్టాం, ఇంకా రూ.33 కోట్ల రూపాయలు ఉంది. అవసరమైతే ఇంకా ఎక్కువ ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నాం.

దీనితోబాటు ఉపాధి హామీ పథకం కింద కరవు మండలాలలో వంద రోజుల పని పూర్తి చేశారు. ఏ ఏ మండలాలలో వంద రోజులు పూర్తి చేసుకొన్నారో, అక్కడ 200 రోజులు పని దినాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వీటితోబాటు మనకు............

(ఉపాధి హామీ పథకంలో కూలీ మొత్తం పెంచాలని తెదేపా సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు)

కూలీ మొత్తం పెంచాలని దయాకర్ రావు గారు చెబుతున్నారు. ప్రస్తుతం 121 రూపాయలు ఉంది, రెయినీ సీజన్ అలవెన్స్ పది శాతం ఈ నెలాఖరుకు పెంచుతాం. వచ్చే సంవత్సరం జనవరి నాటికి మరో పది శాతం పెంచుతాం. ఆ విధంగా మొత్తం 20 శాతం రూ.121/-ల పైన పెరుగుతుంది. జనవరి నాటికి భూమి ఇంకా గట్టిగా అవుతుంది కాబట్టి డ్రై సీజనల్ అలవెన్స్ ఇవ్వడం జరుగుతుంది. అది కూడా పెద్దఎత్తున ఉపాధి పనులు చేసేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. వీటితోబాటు చెరకు ధర చెల్లింపులో సహకార చక్కెర కర్మాగారాలలో కొంచెం ఆందోళనగా ఉంది. చెరకు రైతులకు సరైన ధర లభించడం లేదు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి గత సంవత్సరం ఆయా కర్మాగారాలకు చెల్లించవలసిన రూ.40.97 కోట్ల రూపాయలు చెల్లించేందుకు 2010-11

సంవత్సరంలో కేటాయించాం. చిత్తూరు, వెంకటేశ్వర-కొవ్వూరు కర్మాగారాలకు రూ.18.48 కోట్లకు సంబంధించి రైతులకు టన్నుకు అదనంగా రెండు వందల రూపాయలు ఇచ్చే విధంగా ఒన్ టైం గ్రాంటుగా ప్రభుత్వం నుంచి ఇవ్వడం జరుగుతుంది. ఇది ప్రతి సారీ సహకార చక్కెర కర్మాగారాలకు చెల్లించడం జరుగుతుంది. నిన్ననే కన్సల్టేషన్‌కు పిలవడం జరిగింది. సహకార చక్కెర కర్మాగారాల విషయంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో, రైతుకు లాభం చేసేందుకు ఏమేమి చర్యలు తీసుకోవాలో తీసుకొనేందుకు ప్రయత్నం చేస్తున్నాం. దానిలో ఒక నిర్ణయానికి వచ్చిన తరవాత తగు చర్యలు తీసుకొంటాం. దీనితోబాటు ఇందిర జలప్రభ అనే కార్యక్రమం ..............

(ప్రైవేట్ చక్కెర కర్మాగారాల గురించి తెదేపా సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ప్రస్తావించారు)

ప్రైవేట్ కర్మాగారాలను ప్రభుత్వం మానిటర్ చేస్తున్నది. ఈ విషయంలో ఇప్పటికే మంత్రి గారు రెండు సార్లు సమావేశాలు నిర్వహించి తగు ఆదేశాలు ప్రభుత్వం నుంచి ఇవ్వడం జరుగుతుంది. దానిని మానిటర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. గత సంవత్సరం రైతులకు సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీ పథకం, బీమా పథకం, పావలా వడ్డీ పథకం కింద మూడు వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. మా కమిట్‌మెంట్ ప్రకారం రైతులకు సహాయం అందించేందుకు "సాగు రైతు రక్షణ హస్తం" తీసుకొచ్చాం. దానిలో కూడా కొన్ని లొసుగులున్నాయి, ఇంకా మెరుగుపరచాల్సిన అవసరముంది. ఒక్క రోజుతోనే పూర్తిగా చేయలేం. భూసంస్కరణల చట్టం తీసుకొచ్చి 30 సంవత్సరాలు అయినా ఇంకా లొసుగులున్నాయి. ఇంకా మీ సహకారం కూడా తీసుకొని "సాగు రైతుకు రక్షణ హస్తాన్ని" సక్రమంగా సాగు రైతులందరికీ ఉపయోగకరంగా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది.

వీటితోబాటు ఇందిర జలప్రభ కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ రైతులకు సంబంధించిన భూములను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. గత 40, 50 సంవత్సరాల క్రితం ఇచ్చిన భూములను వారు సాగుచేసుకొనే పరిస్థితి లేక, సాగునీరు లేక కేవలం వర్షంపై ఆధారపడి సాగు చేస్తున్నారు. వాటిలో పది లక్షల ఎకరాలలో మొదటి దశలో ఆరు లక్షల ఎకరాలను బ్లాక్స్‌గా తీసుకొని అన్ని జిల్లాలో రెండు సంవత్సరాలలో పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. మొదటి దశ పూర్తయితే రెండో దశ తీసుకొనే ప్రయత్నం కూడా చేయడం జరుగుతుంది. 1800 కోట్ల రూపాయలు నాబార్డ్ నుంచి రుణంగా తీసుకొని మోడల్ బ్లాక్స్‌గా నియోజకవర్గానికి ఒకటి చొప్పున ప్రారంభించాలని అనుకొన్నాం. కానీ సీమాంధ్ర ప్రాంతంలో పూర్తి చేశాం గానీ, తెలంగాణ ప్రాంతంలో జరిగిన సమ్మె వల్ల ప్రారంభం కాలేదు, ఇపుడు అక్కడ కూడా ప్రారంభమయ్యాయి.

ఇంకొక ప్రధానమైన సమస్య గోదాముల సమస్య. గత పంట కాలంలో మనకు చాలా ఇబ్బంది ఎదురైంది. గోదాముల్లో ధాన్యం నిల్వ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆ పరిస్థితులను అధిగమించడానికి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యంతో గోదాములు నిర్మించాలనే ఉద్దేశంతో ప్రారంభించాం. వీటిలో 2012 ఏప్రిల్ నాటికి 10 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేయగల గోదాములు పూర్తి చేస్తాం. 2012 డిసెంబర్ నాటికి మిగిలిన 15 మెట్రిక్ టన్నుల గోదాములు కూడా పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. గత సంవత్సరం గోదాములు లేకపోవడంవల్ల రైతులకు గిట్టుబాటు ధర రాలేదు. అందుకని అన్ని కోణాల్లో పరిశీలించి మార్కెటింగ్ శాఖ, గిడ్డంగుల సంస్థతోబాటు ప్రైవేట్ వారితో సంప్రదించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంత పెద్దఎత్తున గోదాములు నిర్మించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఒక పక్క ఐకెపి

సంఘాలను కూడా ఇన్‌వాల్వ్ చేసి వారికి ఇచ్చే విధంగా చేయడం జరుగుతుంది. ఇంకొక పక్క ప్రైవేట్ వారిని ఇన్‌వాల్వ్ చేయడం జరుగుతుంది. ఇవన్నీ పూర్తి అయితే వీలైనంతవరకు మనం గోదాములు నిర్మించగలిగితే భవిష్యత్తులో రైతులకు ఇబ్బంది ఉండదనే ఉద్దేశంతో చేస్తున్నాం.

పశుగ్రాసానికి విత్తనాలను 75 శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుంది. దానిని కూడా త్వరగా..........

(అంతరాయం)

మీరు ఒక మాట అనగానే డైవర్ట్ అవుతాను. గోడౌన్లతోబాటు మనకు రేటు కూడా ముఖ్యం కాబట్టి, ఉత్పత్తి బాగా పెరిగింది కాబట్టి ఎగుమతి చేసుకోవడానికి అనుమతి కావాలని కోరడంతో ఓపెన్ జనరల్ లైసెన్స్‌లో పెట్టారు. రైతుకు కూడా గిట్టుబాటు ధర వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దీనిని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వంపైన వత్తిడి పెడుతున్నాం. ఇతర రాష్ట్రాలు వ్యతిరేకించినా మన రైతులకు మంచి రేటు వస్తుంది కాబట్టి మన రాష్ట్రంలోని ఓడరేవుల ద్వారా ఎగుమతయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి అనుమతి తీసుకోవడం జరిగింది. ఇది ఒక ప్రధానమైన అంశం. వీటితోబాటు ఎగుమతులు కూడా ఒకటి. రెండో ప్రధానమైన అంశం రైతుకు సంబంధించి అన్ని కార్యక్రమాలు కూడా పద్ధతి ప్రకారం చేసుకోవాలి. సకల జనుల సమ్మె వల్ల వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో మనకు విపరీతమైన ఇబ్బంది ఎదురైంది.

సా.5.20

పొలిటికల్ స్టేట్‌మెంట్స్ ఇవ్వడం వేరు. కానీ వాస్తవ పరిస్థితులను గమనించి సక్రమంగా పోవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. సమ్మె సమయంలో పవర్ గానీ, కోల్ గానీ, గ్యాస్ గానీ రూ.730 కోట్లతో అడిషనల్‌గా కొనుగోలు చేయవలసిన అవసరం వచ్చింది. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం నుంచి కరెంటు కొనుగోలు చేసాం. కోల్‌ను నార్త్ ఇండియా నుంచి తీసుకుని రావడం జరిగింది. వాళ్లు వేరే కోల్ ఫీల్డ్స్ నుంచి మనకు డైవర్ట్ చేశారు. గ్యాస్ కొనుగోలు చేసాం. పూర్తిగా మన రాష్ట్రమే కాదు, ఆరేడు రాష్ట్రాల మీద సమ్మె ప్రభావం పడటం జరిగింది. రెండు పవర్ ప్లాంట్లలో ఓవర్ హాలింగ్ జరుగుతున్నది కాబట్టి దాని వల్ల తాత్కాలికంగా మనకు పవర్ కట్ ఉన్నది. 15 రోజుల్లో ఆ పవర్ కట్ పోతుందని నేను ఆశిస్తున్నాను. సమ్మర్‌లో డిమాండ్, సప్లైకు మధ్య గ్యాప్ కేవలం 4 శాతం మాత్రమే ఉన్నది. గుజరాత్ రాష్ట్రానికి ఆరు శాతం ఉంది. కేంద్ర ప్రభుత్వానికి 8 శాతం ఉంది.

పవర్ కొనుగోలు చేయడంలో కరెక్ట్‌గా ప్లాన్ చేసి తక్కువ డెఫిసిట్ పవర్‌ను కేవలం మన రాష్ట్రంలోనే చేయగలిగాం. ఈ సంవత్సరం కూడా ప్లాన్ చేస్తున్నాం. దాన్ని సక్రమంగా చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేను ఈ సందర్భంగా మీ ద్వారా రైతాంగానికి చెబుతున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రం నుంచి పెద్ద యెత్తున పవర్ కొనుగోలు చేయడానికి, సహాయం కోరడానికి అన్ని అంచనాలు వేస్తున్నాం. సెషన్ తరువాత ఒకసారి ఢిల్లీకి వెళ్లి వాళ్ల పైన వత్తిడి పెట్టి ఇది సక్రమంగా మనకు చేరే విధంగా, రైతాంగానికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ ఇతర కాంపెన్సేషన్ ఇచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

జలయజ్ఞం గురించి కొందరు అడిగారు. దీన్ని ఒక సిస్టమేటిక్‌గా ఒక పద్ధతి ప్రకారం 49 ప్రాజెక్టులను ప్రయారిటైజ్ చేసి రాబోయే మూడు సంవత్సరాల్లో రూ.16 వేల కోట్లు ఖర్చు పెట్టి 32 లక్షల ఎకరాలను సాగు

లోకి తేవడానికి ఒక ప్రణాళిక ప్రకారం చేస్తున్నాం. అది వివిధ కారణాల వల్ల మనం ఇచ్చిన సమయానికి పూర్తి కాకపోతున్నా వత్తిడి పెట్టి పూర్తి చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాము. మరొకసారి కరువు అంశం ఇటువంటివి వచ్చినప్పుడు మనం అంతా కలిసికట్టుగా రైతాంగానికి ఒక భరోసా కల్పించాలి. వారికి ఈ సభ బాసటగా ఉంటుందని మనం అందరం కలిసికట్టుగా వారికి అప్పీల్ చేయవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. ఎటువంటి సమస్యలు వచ్చినా ఈ ప్రభుత్వం ఉన్నది, మనమంతా కలిసి వాళ్లను రక్షిస్తామని ఒక భరోసా ఇవ్వడానికి మీ అందరి సహకారం కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు): స్పీకర్ సార్, సుదీర్ఘమైన చర్చ జరిగిన తరువాత రఘువీరా రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి గార్ల సమాధానం విన్నాక చాలా ఆవేదన కలుగుతున్నది. ఎందుకంటే రైతులు చాలా కష్టాల్లో ఉన్నారు అని వాళ్లే చెబుతున్నారు. పంట కోల్పోయి నడి రోడ్డులో ఉన్న పరిస్థితుల్లో ఆత్మ స్థైర్యానికి నేనున్నాను అని ధైర్యం ఇవ్వవలసిన ప్రభుత్వం, ఈ ముగ్గురి మాటలు విన్న తరువాత మాటలు తప్పితే చేతల్లో నిధులు గానీ, డబ్బులు గానీ, ఏ విధంగా ఆదుకుంటారో ఒక స్పష్టమైన ప్రణాళిక గానీ చెప్పక పోవడం బాధాకరం.

అధ్యక్షా, రఘువీరారెడ్డి గారు చాలా చెప్పారు. "తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 134 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్‌గ్రెయిన్స్ మాత్రమే వచ్చాయి. మేము వచ్చిన తరువాత ఈ ఏడు సంవత్సరాల కాలంలో రూ.70 వేల కోట్లు జలయజ్ఞానికి పెట్టాము " అని చెప్పారు. మీ బడ్జెట్‌ను రూ.1 లక్ష 28 వేల కోట్లకు పెట్టి ఆదాయాలు పెరిగి వ్యవసాయం పెంచిన తరువాత.... ఇది నేను చెప్పడం లేదు, మీరు వేసిన ఎకనమిక్ సర్వే చెప్పింది. నేను ఒకసారి గుర్తు చేస్తున్నాను. నిజమే మా ప్రభుత్వ కాలంలో కరువు వచ్చిన మాట వాస్తవమే. అలాగే మా ప్రభుత్వం ఉన్నప్పుడు బ్రహ్మాండమైన వర్షాలు పడి పంటలు పండిన రోజు ఈ రాష్ట్రంలో ఫుడ్‌గ్రెయిన్స్ 160.27 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని సాధించాం. ఎవరన్నా కొత్త సభ్యుడు మాట్లాడారంటే నేను అర్థం చేసుకుంటాను. నాకు తెలిసీ రఘువీరా రెడ్డి గారు 1989 – 1994 మధ్య కాలంలో కూడా కేబినెట్ మంత్రిగా ఉన్నారు. అయ్యా, ఆ రోజు మీరు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు ఆ వివరాలు కూడా సభలో పెడితే ఖచ్చితంగా మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. తెలుగు దేశం ప్రభుత్వం రైతుల కోసం ఏమి చేసింది, మాకున్న పరిమితులకు లోబడి, మాకున్న ఆదాయాలు, మాకున్న బడ్జెట్‌కు లోబడి.... మీ అధికారులను రికార్డులు తీయమనండి. ఆ రోజు మిర్చికి ధర లేకపోతే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి గ్రామాలకు పంపించి మిర్చిని కొని పెట్టాం. పసుపు ధర పడిపోయిందంటే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి పసుపును కొనిపెట్టాం. పత్తి ధర పడిపోతే సిసిఐను రంగంలోకి దింపి పత్తిని కొనుగోలు చేయించాం.

ఇవాళ రాష్ట్రంలోని రైతాంగం పత్తికి ధర లేదని అల్లాడుతుంటే మీరు సిసిఐ ను రప్పించి పత్తి కొనుగోలు చేయించారా? మేము అధికారంలో ఉన్నప్పుడు ఫుడ్‌గ్రెయిన్ ఉన్న ఏరియా 76.73 లక్షల హెక్టార్లలో ఉంటే 2008-09 లో 74.42కు పడి పోయింది. రెండు లక్షల హెక్టార్లకు పైగా సాగు విస్తీర్ణం పడిపోయింది. రూ.70 వేలు ఖర్చు పెట్టిన మీ జలయజ్ఞం ఏమై పోయింది. దాని ఫలితాలు ఏమై పోయాయి? ఒక్క ఎకరా కూడా అదనంగా సాగులోకి ఎందుకు తేలేక పోయారో చెప్పవలసిన అవసరం ఉంది. రఘువీరా రెడ్డి గారు మేఘ మథనం గురించి చాలా చెప్పారు. అధ్యక్షా, సిగ్గుచేటైన విషయం ఏమిటంటే ఆ రోజు ఎంఎస్‌కె ప్రసాద్ అనే అధికారి దగ్గరకి అగ్ని ఏవియేషన్ కు సంబంధించిన అధికార్లు వెళ్లి అతనికి లంచం ఇస్తామని చెప్పిన మాటలు వాస్తవం కాదా? ఆ సీట్లో ఎంత మంది మారారు? మీ కోసం ఆర్.కె.గోనెల అనే అధికారి నెల రోజులు సెలవు

పెట్టి వెళ్లారని తెలిసింది. చెల్లప్ప అనే ఆఫీసరు మీ యొక్క మేఘ మథనం వద్దు ఫలితాలు రావడం లేదని రాస్తే ఆయన్ని మీరు ట్రాన్స్‌ఫర్ చేశారు. పూనం మాలకొండయ్య అనే ఆఫీసర్ అక్కడ ఉంటే మీ ఆటలు సాగవని ఆమెను అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేశారు. నిజంగా మీ మాటల్లో చిత్తశుద్ధి ఉంటే ఆ ఫైళ్లన్నీ సభాపతి గారి ముందు పెట్టండి. అందరం చూద్దాం, దానికి మీరు సిద్ధం కావాలని నేను అడుగుతున్నాను.

MR.SPEAKER : What is your clarification?

శ్రీ డి.నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు రెండు, మూడు అంశాలు చెప్పారు. రూ.590/-లు ఉన్న ఎంఎస్‌పి ఇవాళ రూ.1060/-ల దాకో, రూ.1080/- ల దాకో పెరిగిందని చెప్పారు. అధ్యక్షా, ఆ రోజు ఎరువుల ధర ఎంతుంది? నెల రోజుల క్రితం రూ.450/-లు ఉన్న డిఎపి ఇవాళ పేపర్‌లో వచ్చింది రూ.1175/-లకి పెరిగిందని. అంటే ఉన్న ధర మీద 300 నుంచి 400 శాతం దాకా పెరిగితే రైతు వ్యవసాయం ఎట్లా చేస్తాడు? ఇవాళ కాంప్లెక్స్ ఎరువులు రూ.400/- ల నుంచి రూ.775/- లకి పెరిగాయి. అధ్యక్షా, ఉదయం ఒక మిత్రుడు మాట్లాడుతూ పాస్ఫేట్ ఎరువుల ధర రాష్ట్రం లోనే పెరగలేదని చెప్పాడు. అంటే ఇది ఎట్లా సాధ్యపడుతుంది?

సా.5.30

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, క్లారిటీ విషయంలో ఒక బస్తా డిఏపి ఉత్పత్తి వ్యయం రూ.1950, సబ్సిడీ రూ.970, రైతులు చెల్లించే నికర ధర రూ.980. ఒక బస్తా కాంప్లెక్స్ ఎరువు ఉత్పత్తి వ్యయం రూ.1500, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రూ.720, రైతు చెల్లించేది రూ.780. ఒక బస్తా యూరియా ఉత్పత్తి వ్యయం రూ.500, సబ్సిడీ రూ.220, రైతు చెల్లించేది రూ.280. రైతుకు ఎక్కువ భారమవుతుందని, ఈ ఎరువుల ధరల తగ్గింపునకు సంబంధించి మేము కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాయడం జరిగింది. మన రాష్ట్రంలో ఉన్న పద్ధతులను బట్టి రైతులు ఎక్కువగా వాడుతున్నారు. ఆ విధంగా ఎక్కువ వాడటాన్ని తగ్గిస్తే తప్ప, ఉత్పత్తి వ్యయం తగ్గదు. దానికి సంబంధించి ఇప్పుడే వ్యవసాయ శాఖ మంత్రి గారు వివరించారు. ఈ రసాయనిక ఎరువులను తక్కువగా వాడే విధంగా మన రైతులను ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఉంది. అలాగే, సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించే విధంగా, మనం ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఐకెపి క్రింద ఆర్గానిక్ ఫార్మింగ్ ఎక్స్‌పరిమెంట్స్ సుమారుగా చేస్తున్నారు. సక్సెస్‌ఫుల్‌గా ప్రొడక్షన్ కూడా బాగా వస్తోంది. ఖర్చు కూడా తగ్గుతుంది. వ్యవసాయ శాఖ ద్వారా రైతులను మరింత ఎడ్యుకేట్ చేసి, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించే విధంగా మనందరం కృషి చేయాల్సిన అవసరం ఉంది.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని నేను అడిగేదేమంటే.. ఎరువుల మీద సబ్సిడీ అనేది మనతోనే వచ్చిందా? అది ఎప్పటి నుంచో ఉంది. ఆ రోజు వంద కోట్లుంటే.. ఈ రోజు రెండొందల కోట్లు ఉండొచ్చు.. ఆ రోజు మన రాష్ట్ర బడ్జెట్ రూ.25 వేల కోట్లు ఉంటే.. నేడు లక్షా ముప్పై వేల కోట్లకు పెరిగిన మాట వాస్తవం కాదా! ఒకప్పుడు కేంద్రంలో లక్ష కోట్లు ఉన్న బడ్జెటు, ఈ రోజు పన్నెండు లక్షల యాభై కోట్లకు పెరిగిన మాట వాస్తవం కదా? ముఖ్యమంత్రి గారు చాలా చెప్పారు. నేను ముఖ్యమంత్రి గారిని అడిగేదేమంటే.. ఇంత ప్రేమను వలకబోసే మీరు.. గతంలో రాష్ట్రంలో 4 శాతం ఉన్న వ్యాట్‌ను, ఎరువుల మీద 5 శాతం వరకు ఎందుకు పెంచారు? దాని వల్ల బస్తాకు రూ.25 నుండి రూ.30 అదనంగా పెరిగిన మాట వాస్తవం కదా! అంటే

కేంద్ర ప్రభుత్వం మరియు అక్కడ ఉండే వాళ్లు సబ్సిడీలను తగ్గించుకుంటూ ఎత్తేస్తారు.. మీరేమో.. ఎరువుల వాతను రైతులకు వేస్తూనే ఉంటారు. మరలా ఇక్కడకు వచ్చి.. మొసలి కన్నీళ్లు కారుస్తుంటారు. మమ్మల్ని చేతులు కట్టుకొని చూడమంటారు. ఇదేం పద్ధతి.

నిజంగా మీకు రైతుల మీద ప్రేమ ఉంటే, ఎరువుల మీద వ్యాట్ ఎత్తేయండి. ఏం.. మీకేమైయ్యింది? లక్షా ముప్పైవేల కోట్లు బడ్జెట్ వచ్చినప్పుడు.. ఈ రోజు ఉదయం ఒక ప్రశ్న వేసి మూడు వేల కోట్ల భారాన్ని రైతుల మీద వేశారే.. ఎరువుల ధరలు ఇంత విపరీతంగా పెరిగినప్పుడు, రైతుల మీద భారాన్ని ఎత్తేస్తున్నామని ముఖ్యమంత్రి గారు ఇప్పుడే చెప్పొచ్చు కదా! మూడు వేల కోట్లు ఇచ్చామంటున్నారు. మీ ఆదాయాలు పెరుగుతున్నప్పుడు, రైతుల మీద భారం పెరుగుతున్న నేపథ్యంలో, నిజంగా రైతు బ్రతకాలనే ఆలోచన మీకు ఉన్నట్లయితే .. రైతు మీద పడే భారాన్ని తగ్గించండి. ఎందుకు తగ్గించడం లేదు? ముఖ్యమంత్రి గారు మరో మాట మాట్లాడారు. ఎంఎస్పీ గురించి తెలుగుదేశం పార్టీ పరంగా నారా చంద్రబాబు నాయుడు గారి నేతృ త్వంలో ఎప్పటి నుంచో మేము ఆందోళనలు చేస్తున్నాం.

MR.SPEAKER : Are you going to clarification or going to hold discussion of the whole thing again?

శ్రీ డి.నరేంద్ర కుమార్ : డిమాండ్స్ చెబుతున్నాం సార్.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడేమి డిమాండ్స్ అండీ? డిమాండ్స్ అయిపోయిన తరువాత మళ్లా డిమాండ్స్ ఏమిటి?

శ్రీ డి.నరేంద్ర కుమార్ : అధ్యక్షా, గోధుమతో సమానంగా వరికి మద్దతు ధరను ఇవ్వాలి. రాష్ట్రంలో క్రాప్ హాలిడే వచ్చింది. ముఖ్యమంత్రి గారు మోహన్ కందా కమిటీ వేశారు. ఆ కమిటీ రెండు వందల రూపాయల బోనస్ని రైతులకు ఇవ్వండని రికమండ్ చేసింది. రాష్ట్రంలోని వరి రైతులకు రెండు వందల రూపాయల చొప్పున బోనస్ ఇస్తే మీకు ఎంత ఖర్చవుతుంది? నాలుగు వేల కోట్లు లేక అయిదు వేల కోట్లు ఖర్చవుతుంది. నిజమేనా... పొద్దున ఈ సభలోనే ఒక ప్రశ్నను ప్రవేశ పెట్టారు. షుగర్ మీద, వస్త్రాల మీద వ్యాట్ వేసినందుకు, అలాగే వ్యాట్ 12.5 నుంచి 14.5 శాతానికి పెంచినందుకు, ప్రభుత్వానికి మూడు వేల కోట్లు ఆదాయం వచ్చింది. మీకు ఆదాయం పెరుగుతున్నప్పుడు, మీరెందుకు రైతుకు సహాయం చేయడం లేదు అనేది మా ప్రశ్న.

అలాగే ఎక్స్పోర్ట్ గురించి చూస్తే, శ్రీధర్ బాబు గారు ఇక్కడే ఉన్నారు. అయ్యా.. వరి రైతు బ్రతకలేకపోతున్నాడు.. ఎక్స్పోర్టు చేయడానికి అవకాశం ఇయ్యండని తూర్పు గోదావరి నుంచి నెల్లూరు జిల్లా వరకు ఉన్న శాసన సభ్యులందరం ముఖ్యమంత్రి గారిని కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించాము. శ్రీధర్ బాబు గారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తే, మేము కూడా ఆ సమావేశానికి హాజరు కావడం జరిగింది. వారేమన్నారు.. మా ముఖ్యమంత్రి గారు లేఖ రాసారు.. ఎల్లుండి ఢిల్లీ వెళ్లుతున్నారు అన్నారు. ఎగుమతుల కోసం పర్మిషన్ ఎప్పుడు వచ్చింది అధ్యక్షా? పంట అయిపోయిన తరువాత, పంట వ్యాపారస్తుల దగ్గరకు వెళ్లిన తరువాత, నిన్నా మొన్నా 10 లక్షల మెట్రిక్ టన్నులను ఎగుమతి చేసుకునే విధంగా మీరు పర్మిషన్ తీసుకువస్తే,

రైతుకు లాభంచేకూరుతుందా? ఎన్ని సార్లు మేము ఈ సభలో ప్రస్తావించాము. పర్మిషన్‌ను ఎందుకు తీసుకురాలేక పోతున్నారు?

MR.SPEAKER: Narender garu.. where are we going ? క్లారిఫికేషన్స్ అడగటానికి మీకు సమయం కేటాయిస్తే, మీరు మరలా డిమాండ్స్‌లోకి వెళ్లితే ఎట్లా? ఏ విధంగా రెగ్యులేట్ చేస్తాం చెప్పండి?

శ్రీ డి.నరేంద్ర కుమార్ : ముఖ్యమంత్రి గారిని నేను అడుగేదేమంటే.. మీరు ఒక మాట చెప్పారు. డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి డబ్బులున్నాయి అంటున్నారు. ఏ జిల్లాలో డబ్బులు ఉన్నాయో ఒక్క జిల్లా గురించి చెప్పండి. రూ.51 కోట్లు ఉన్నాయంటున్నారు, రూ.14 కోట్లు ఖర్చు పెట్టామంటున్నారు, ఇంకా రూ.30 కోట్లు జిల్లాల్లో ఉన్నాయంటున్నారు. ఏ జిల్లాలో ఎన్ని డబ్బులు ఉన్నాయో చెబితే, ఇక్కడ మా ఎమ్మెల్యేలు ఒక్క బోరు వేసుకోవడానికి డబ్బులు లేవంటున్నారు.

(అంతరాయం)

డబ్బులు ఏ ఖజానాలో ఉన్నాయో, ఎక్కడ ఉన్నాయో మీరు చెప్పండి? ఒక్క మోటర్ గానీ ఒక మీటరు లేక ఒక్క పైపు వేయడానికి కూడా డబ్బులు లేవు.

(అంతరాయం)

గత సమావేశాలలో కూడా మనం సభలో చర్చించాం. అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ అనే ఒక కమిటీని, మేధావని సోమయాజులు అనే వ్యక్తిని వైస్ ఛైర్మన్ గానూ, ముఖ్యమంత్రి గారిని ఛైర్మన్ గానూ పెట్టి ఆ కమిటీ వేశారు. ఆ కమిటీ ఈ రాష్ట్రం యొక్క దశదిశలను మార్చేస్తుంది, ఏ ప్రాంతంలో ఏ పంటలు వేయాలి? ఆ పంటకు తగిన విధంగా ఏం చేయాలి? అనే మిషన్‌ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ మిషన్ ఎక్కడ ఉంది? ఆ మిషన్‌ను పెట్టి ఏమి సాధించారు? అరచేతిలో వైకుంఠం చూపించారు. వారి ఉద్యోగాలకు, జీతాలకు, పే బిల్లులకు కోటి రూపాయల వరకు ఖర్చు పెట్టారు. మీరేమో బ్రహ్మాండంగా, మీ రిహాబిలిటేషన్ కోసం కమిటీలు వేసుకున్నారు తప్ప, రైతుకు ఏమైనా లాభం చేకూరిందా?

MR.SPEAKER: You are taking too much time Narender garu..

శ్రీ డి.నరేంద్ర కుమార్ : ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, పవర్ కట్స్ గురించి చెప్పారు. మేము అధికారంలో ఉన్నప్పుడు కూడా పవర్ సబ్సిడీ ఇచ్చాం. ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. ఏడు సంవత్సరాలలో రూ.24 వేల కోట్లో లేక రూ.21 వేల కోట్లో ఇచ్చామని చెప్పారు. సభ ముందు నేను ముఖ్యమంత్రి గారిని అడిగేదేమంటే, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పవర్ సబ్సిడీ క్రింద ఎంత మొత్తం ఇచ్చామో కూడా చెప్పండి, మేము సంతోషిస్తాం.

(అంతరాయం)

అదే విధంగా నేను ముఖ్యమంత్రి గారిని అడిగేది... ఈ రోజు ఈ రాష్ట్రంలో మర్కంటెయిల్ పవర్ ప్రాజెక్ట్స్ క్రింద దాదాపు పది వేల నుండి పదిహేను వేల మెగావాట్ల వరకు ఈ రాష్ట్రంలో పర్మిషన్ ఇచ్చారు. మీ

ప్రభుత్వం వచ్చిన తరువాత కుడి చేత్తో ఎడమ చేత్తో పర్మిషన్లు ఇచ్చారు. ఇచ్చి 15 వేల మెగావాట్ల మర్కంటెయిల్ పవర్ ప్లాంట్లకు మీరు పర్మిషన్ ఇస్తే, ల్యాంకో టు అండ్ త్రీ కావచ్చు, జిఎంఆర్, జివికె-2 లేక ఇస్ట్ కోస్ట్ కావచ్చు. ఇటువంటివన్నీ కూడా మర్కంటెయిల్ పవర్ క్రింద వచ్చాయి. రైతులకు సంబంధించిన భూమిని, ప్రభుత్వ భూమిని మనం కేటాయిస్తున్నాం. నీరు మనం ఇస్తున్నాం. వారికి కావలసిన మౌలిక సదుపాయాలను కూడా మనమే కల్పిస్తున్నాం. అలాంటప్పుడు మీరెందుకు మర్కంటెయిల్ పవర్ క్రింద ఒక పాలసీని తీసుకొని రావడం లేదు. ఒరిస్సా ఒక చిన్న రాష్ట్రం..

మిస్టర్ స్పీకర్ : అది దీనికి ఏ విధంగా సంబంధమండి?

శ్రీ డి.నరేంద్ర కుమార్ : పవర్ షార్టేజ్ గురించి చెబుతున్నా అధ్యక్షా.. ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ లాంటివి చిన్న చిన్న రాష్ట్రాలు. ఒరిస్సా రాష్ట్రంలో మర్కంటెయిల్ పవర్ పాలసీ ఉంది. వాళ్లకి ఉన్న పవర్ ప్రొడక్షన్‌లో 7 శాతం పవర్‌ని నామినల్ రేటుకు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలి. మీకు నిజంగానే రాష్ట్రం పట్ల శ్రద్ధ ఉంటే.. 17 వేల మెగావాట్ల పవర్ ప్రాజెక్టులను ఇచ్చే సమయంలో, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఇప్పటి వరకు మర్కంటెయిల్ పవర్ పాలసీని ఎందుకు తీసుకురాలేదు? అటువంటి పాలసీని తీసుకువచ్చి రాష్ట్ర ప్రజలను ఆదుకొనుంటే ఈ రోజు ఈ పవర్ కట్స్ ఉండేవా.. మీరు దోచిపెట్టడానికి ఉన్నారు గానీ.. రాష్ట్రం గురించి ఆలోచించారా? 15 వేల మెగావాట్లలో 10 శాతం తీసుకున్నా.. 1500 మెగావాట్ల పవర్ మన రాష్ట్రానికి వచ్చుండేది. ఎందుకు ఆలోచన చేయలేదు?.. (మైక్ కట్ అయ్యింది)

సా.5.40

అధ్యక్షా, మేం రెండవ సారి ప్రతి పక్షంలో ఉన్నాం, మేం ప్రతి పక్షంలో ఉన్నందుకు మాకు బాధ లేదు. ఆ రోజు రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గారి సీట్లో కూర్చొని మాలాంటి వారికి ఎంతో మందికి చేతులు చూపెట్టి మీరు మళ్లీ ఎన్నికల తర్వాత ఎంత మంది తిరిగొస్తారో చూస్తానంటే, అప్పుడు 42 మంది సభ్యులుండే వాళ్లం ఇప్పుడు 92 మంది సభ్యులమయ్యాం. మమ్మల్ని గతంలోనూ తిట్టారు, ఇప్పుడూ తిడుతున్నారు, వాళ్లకు అధికారం ఉందన్న మాట మర్చిపోయినట్లున్నారు. అధికారంలో ఉండి ప్రజలకు చేయాల్సింది చేయక కష్టాలలో ఉన్న రైతులను ఆదుకోకుండా కేవలం మాటలతో మోసగించే ప్రయత్నం ఇంకా ఎంత కాలం చేస్తారు సార్. ఎన్ని రోజులు ఈ రకమైన మోసం చేస్తారో చెప్పండి.

MR.SPEAKER: Yes Mallesh Garu.

శ్రీ ఆర్. చంద్ర శేఖర్ రెడ్డి(మైకు లేకుండా) అధ్యక్షా, నేను రెండు క్లారిఫికేషన్స్ ఇవ్వాలి. నాకు మాట్లాడటానికి రెండు నిమిషాలు అవకాశమివ్వండి.

MR.SPEAKER: Your party has taken too much time. Please sit down. చంద్ర శేఖర్ రెడ్డి గారూ మీరు ఎట్లా ఇంటర్‌ఫియర్ అవుతారో చెప్పండి? క్లారిఫికేషన్ కోసం మీ పార్టీ తరపున మీకు అవకాశమిచ్చినప్పుడు..................

(శ్రీ ఆర్. చంద్ర శేఖర్ రెడ్డి గారి నుంచి అంతరాయం)

శ్రీ ఆర్. చంద్ర శేఖర్ రెడ్డిః నేను ప్రభుత్వాన్ని అడుతున్నదేమిటంటే మీరు రెండున్నర సంవత్సరాల క్రితం రైతులకు తొమ్మిది గంటల ఉచిత కరెంటునిస్తామన్నారు. అది ఎప్పటి నుంచి ఇస్తారనేది చెప్పాలి. (2) రోలింగ్ స్టాక్ సబ్ స్టేషన్‌లలో లేదు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే లిట్రల్‌గా పది, పదిహేను రోజుల సమయం పడుతున్నది. ఎప్పటి నుంచి రోలింగ్ స్టాక్ ఎంత పెట్టబోతున్నారనేది చెప్పి రైతాంగానికి ధైర్యాన్ని కల్పించండి.

డెప్యూటీ సి.ఎం గారు మాట్లాడేటప్పుడు భూసారం గురించి చెప్పారు, నాకు నచ్చింది. అయితే ఇదే సందర్భంలో సాయిల్ టెస్టింగ్ లేబరేటరీస్‌ను ఎప్పటిలోగా తెరిపిస్తారు? అదే విధంగా, రాష్ట్రంలో రైతు బజార్లన్నీ మూత బడ్డాయి. వాటినేమైనా తెరిపించే ఆలోచన ఉన్నదా? క్యాడర్‌కు సంబంధించి నిర్దిష్టమైన ప్రణాళిక ఏమైనా ఉన్నదా? మాకందిన CAG రిపోర్ట్ ప్రకారం రూ.27,140 కోట్లు కాస్ట్ ఓవర్ ఆన్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అని ఉన్నది. ఇది ఎవరి డబ్బు అనేది కూడా ఒకసారి ఆలోచన చేయాలి.

చివరగా నేను చెప్పేది గౌరవ మంత్రి గారైన రఘువీరా రెడ్డి గారి డాక్టరేట్ మీద నాకెలాంటి జలసీ లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నేను కష్టపడి ప్రిస్టేజియస్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి " లా " డిగ్రీ తెచ్చుకున్నాను. I am happy with that.

MR.SPEAKER: Leave it at that. I am glad, you are not jealous.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి)ః అధ్యక్షా, ఆరు నెలల కాలం శాసన సభ సమావేశాలు జరగకుండా చాలా రోజుల తర్వాత శాసన సభ జరుగుతున్నది. రాష్ట్రంలో ఉన్న ప్రజలంతా ఈ శాసన సభలో కష్ట జీవులకు సంబంధించిన సమస్యలు మాట్లాడతారని భావిస్తున్నాను. ఇవ్వాళ రాష్ట్రంలో కరవు విలయతాండవం చేస్తున్నదని ఇక్కడున్న సభ్యులందరం అంగీకరిస్తున్నాం, దాంట్లో ఎవరికీ అభ్యంతరం లేదు. అంకెల గారడీ ఎలాగున్నా చెప్పేటటువంటి పదజాలం పౌరుష పదజాలంతో మాట్లాడుకున్నా వాస్తవాలేమిటన్నది మనం ఆలోచించాల్సిన అవసరమున్నది. లేదంటే తమరి ద్వారా ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అడిగేదేమిటంటే పత్తి పండించే రైతు ఒక్క ఎకరాకు పది నుంచి పదిహేను వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తున్నది. మీరు హెక్టారుకు రూ.6 వేలు ఇస్తున్నామని చెబుతున్నారు. తమరి ద్వారా నేను మనవి చేసేదేమిటంటే హెక్టారుకు బదులు ఎకరానికి రూ. 6 వేలు చేయడం ద్వారా రైతాంగానికి మేలు చేసిన వారవుతారు. దీనికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా అని అడుగుతున్నాను.

అదే విధంగా, లక్షలాది మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజుల మాఫీ విషయంలో ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా అని అడుగుతున్నాను. ఇంకా బ్యాంకు అప్పులు, ఇతర అప్పుల మీద మారిటోరియం జరుగుతున్నదా? ధరలు బాగా పెరిగిపోయాయి, వాటిని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డిః అధ్యక్షా, రెండు రోజుల సభా సమయం వృథా అయిన తర్వాత మనం కరవు పైన చర్చ జరుపుకుంటున్నాం. ప్రతిపక్ష పార్టీల నుంచి కూడా అనేక సూచనలు, విషయాలు ప్రభుత్వానికి

తెలియజేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రులు కూడా మాట్లాడారు. కానీ కరవుకు గురైన ప్రజల గురించి గౌరవ ముఖ్యమంత్రి గార్కి మా విజ్ఞప్తి ఏమిటంటే కరవు సమస్యపైన మాట్లాడిన తర్వాత ఈ హౌస్ నుండే కరవుకు గురైన ప్రజలకు ఏదో ఒక రకమైన సహాయం వారికి అందించే క్రమంలో ఒక మెసేజ్ వెడుతుందని వారు ఎదురు చూస్తున్నారు. అందుకనే గౌరవ ముఖ్యమంత్రి గారు కరవు కిరణాలు ఏమైనా ఉంటే అవిక్కడ ప్రకటిస్తే బాగుంటుంది. ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగాన్ని మీరు ఏ రకంగా ఆదుకోదల్చుకున్నారు? అలాగే, చేతి వృత్తుల దారులను ఏ రకంగా ఈ కరవులో ఆదుకోదల్చుకున్నారు? ఈ హౌస్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారు కరవు నివారణ సహాయక చర్యలు కరవుకు గురైన ప్రజలను 1, 2, 3, 4, అనే విధంగా ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

రెండవది అతివృష్టి, అనావృష్టి వచ్చినా కూడా కరవు బారిన పడకుండా దానిని తట్టుకోవడానికి దూరదృష్టితో ఆలోచించి దానికొక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. రాష్ట్రంలో నాలుగైదు సంవత్సరాలు వర్షాలు లేకపోయినా తట్టుకొనే శక్తి ఉండే పద్ధతిలో జల విధానం ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ ఇ.లక్ష్మీనారాయణః అధ్యక్షా, ఇంట్రస్ట్ ఫ్రీ లోన్ అన్నారు. కౌలుదారులకిచ్చే అప్పులు కూడా దీని పరిధిలోకి వస్తున్నాయా? నలభై లక్షల మంది అనధికారికంగా ఉంటే ఇరవై ఆరు లక్షల మందినే గుర్తించారు. ఇప్పటి వరకు 5 లక్షల 86 వేల మందికే ఇంట్రస్ట్ ఫ్రీ లోన్‌లిచ్చారు. ఇది ఇంత వ్యత్యాసమెందుకున్నదో తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. జయ ప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, కరవు అనే మాటను మనం వాడుతున్నాం. కరవు అంటే అసలు పూర్తిగా ఆహారం లేకుండా ఉండటం. దీనికి సరైన ట్రాన్స్‌లేషన్ దుర్భిక్షం. లేదంటే వర్షాభావం. అందుచేత పదజాలం విషయంలో ప్రభుత్వం గాని సభ్యులు గాని సవరణ చేసుకోవాలి.

రెండవది, ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్‌ను ఇప్పటికైనా కనీసం 70, 80 శాతం డ్రౌట్ పీపుల్‌కి, అగ్రికల్చర్‌లో క్యాపిటల్ అస్సెసర్స్‌కి కేటాయించే విధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారా? ఆయిల్ పామ్స్‌కి డ్యూస్ ఇవ్వాల్సి ఉన్నది, వాటిని తగ్గిస్తారని నేను ఆశించాను. ఆ డ్యూస్‌ను తగ్గిస్తారా అని అడుగుతున్నాను. షుగర్ కేన్‌కు సంబంధించి SAP ప్రయత్నమేమైనా చేస్తారా లేదంటే చట్టమేమైనా మారుస్తారా? ఈ మూడు అంశాలకు సంబంధించి క్లారిఫికేషన్ కావాలి.

49.041211 - సా. 5.50.,
mms/asv.

డా.ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, ఎన్‌ఆర్‌ఈజిఎస్ విషయానికొస్తే, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి, ఇప్పటికే నిధులను హార్టికల్చర్ క్రింద కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టడానికి ఒప్పుకోవడం జరిగింది. అందుకోసమే ఈ రోజు "ఇందిర జల ప్రభ" కార్యక్రమం ద్వారా దాదాపు 1,800 కోట్ల రూపాయలు ఆ కార్యక్రమానికి ఖర్చు పెడతారు. అదే విధంగా వ్యవసాయానికి కూడా అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి గారు కూడా మొన్నటి రోజు మాట్లాడడం జరిగింది. వాళ్లు కూడా ఒక ప్రతిపాదన అడిగినారు. ఎందుకంటే ఒక అస్సెట్ క్రియేట్ చేయడం కొరకు రోడ్స్ వేయడం కూడా జరుగుతోంది.

డా.జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పిన మాట దుర్భిక్షం అనేది. నేను నా ప్రసంగంలో పదే, పదే వర్షాభావం మరియు దుర్భిక్షం అనే పదాలను ఎక్కువగా వాడాను. I totally agree with him Sir. సాగు రైతుకు కొరకు కూడా "రక్షణ హస్తం" అనేదేదైతే ఉందో, నిన్ననే చట్టం చేసుకున్నది, తద్వారా ఆ సాగు రైతుకు కూడా వడ్డీ లేని ఋణం వస్తుంది కాబట్టి వారికి కూడా ఇది వర్తిస్తుంది.

అధ్యక్షా, విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి మాట్లాడారు. కానీ, విద్యార్థుల నుండి ఎక్కడా ఫీజులు వసూలు చేయడం లేదు. ఇదేదో పాత కాలంలో ఉన్నటువంటి డైలాగు.

అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ రోలింగ్ స్టాక్ గురించి అడిగారు. ఈనాటికి కూడా 28,149 healthy transformers, rolling stockలో ఉన్నాయి.

ఫర్టిలైజర్స్ గురించి మాట్లాడారు. ఈ రోజు లక్ష కోట్లకు పైబడి, ఇంత ధరలు పెరిగినా కూడా ఆ విషయంలో భారత ప్రభుత్వం ఇంకా సబ్సిడీ ఇస్తున్నారనేటటు విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మరోసారి ఇదేదో మేఘమధనం అని మాట్లాడినారు. వాళ్లకేదో జ్వరం పట్టుకున్నట్లుంది. ఎందుకంటే, వాళ్లు పూర్తిగా సమాచారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించారు. అందుకు సంబంధించిన విషయం న్యాయ స్థానాల్లో ఉంది. అక్కడ మీరు ఫైట్ చేయండి. నేను కూడా పూర్తిగా సహకరిస్తాను. నేను ఖచ్చితంగా స్టే కొరకు ప్రయత్నించను. పూర్తిగా సహకరిస్తానని మరొకసారి తెలుపుతూ, ఏది ఏమైనప్పటికీ కూడా ఇప్పుడు ఉన్నటువంటి దుర్భిక్ష పరిస్థితులను సమర్ధవంతంగా వచ్చే ఆరు, ఏడు మాసాలు ఎదుర్కొవడానికి ప్రభుత్వం అన్ని విధాల సిద్ధంగా ఉంది. నిధుల ఇబ్బంది, కొరత అసలే లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకువచ్చే నిధులే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా నిధులను ఖర్చు చేసి ఆ పరిస్థితి నుంచి గట్టెక్కే యంత్రాంగం మన దగ్గర సిద్ధంగా ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దయచేసి మనమందరం అంతా కూడా కలిసికట్టుగా ఈ దుర్భిక్ష పరిస్థితుల నుంచి బయటపడడానికి, సమిష్టిగా పనిచేయడానికి మీరందరు కూడా ప్రభుత్వంతో సహకరించవలసిందిగా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, చేతి వృత్తిదారుల విషయాన్ని ప్రస్తావించారు. వివిధ చేతి వృత్తులు చేసుకుని జీవనం సాగిస్తున్న వారందరిని కూడా ప్రభుత్వం ఆదుకుంటుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: యస్. ఉప ముఖ్యమంత్రి గారు, సపోర్టింగ్ ప్రైస్ మీద రాథోడ్ గారు అడిగినట్లున్నారు. మాట్లాడండి.

శ్రీ సి.దామోదర రాజనర్సింహ: అధ్యక్షా, గౌరవ సభ్యులు, రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్ గురించి మాట్లాడారు.

(రెవెన్యూ మంత్రి, డా.ఎన్. రఘువీరా రెడ్డి గారి ప్రసంగంపై తెలుగు దేశం పార్టీ గౌరవ సభ్యులు సర్వ శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, ఇ.దయాకర్ రావు, డి. నరేంద్ర కుమార్, శ్రీమతి డి. అనసూయ, కె.ఇ.ప్రభాకర్ తదితరులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ తెలుగు దేశం పార్టీ సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ, సభకు అంతరాయం కల్గించారు).

శ్రీ సి.దామోదర రాజనర్సింహ: అధ్యక్షా, సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను యాక్టివ్ చేసే విషయలో ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికను సిద్ధం చేసింది. త్వరలోనే రాష్ట్రంలో ఎక్కడైతే defunctలో ఉన్నాయో, వాటన్నింటిని త్వరలో యాక్టివ్ చేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Muddu Krishanama Naidu garu, you were not present in the House. You were not even present in the House and you have no idea as to what happened in the House. Please sit down.

(ఆ సందర్భంలో తెలుగు దేశం పార్టీ గౌరవ సభ్యులు, శ్రీ ఇ. దయాకర్ రావు తన స్థానంలో నిల్చొని ప్రొటెస్ట్ చేస్తున్నట్టు మాట్లాడారు.)

MR.SPEAKER: Yes, register your protest and you can walkout. I am giving you only one opportunity. దయాకర్ రావు గారు మాట్లాడండి.

శ్రీ ఇ.దయాకర్ రావు: స్పీకర్ సార్. ఇప్పుడు మేము రెండు, మూడు అంశాల గురించి చాలా విశదంగా సభలో ప్రస్తావించాం. అందులో మొదటిదేమిటంటే, ఆదర్శ రైతుల గురించి చెబుతూ, వాళ్లను నియమించడం వల్ల రైతులకు తీరని నష్టం కల్గుతోందని, ఆదర్శ రైతులు అవినీతికి పాల్పడుతూ రైతులకు అన్యాయం చేస్తున్నారని చెప్పాం. కానీ, ఆ విషయమై ప్రభుత్వం నుండి వివరణ రాలేదు. ఎందుకంటే, రైతులకు ఋణం అందక ముందే ఈ ఆదర్శ రైతులు వాళ్ల దగ్గర డబ్బు వసూలు చేస్తున్నారు. తీరా ఋణం వచ్చిన తరువాత ఒక్కో చెక్కుకు ఇంతా అని చెప్పి పర్సంటేజీలు తీసుకుంటున్నారనే విషయం అందరికి తెలుసు. ఆ ఆదర్శ రైతుల గురించి రెవెన్యూ మంత్రి గారు ఎక్కడ కూడా ప్రస్తావించలేదు. అదే విషయమై, ప్రభుత్వం నుండి వివరణ ఇవ్వమని మేము వారికి కోరుతున్నాం. మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలనే ఆలోచన మాకు లేదు. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్స్ విషయం అడిగాం. ఆ విషయమై కూడా సరైన వివరణ ప్రభుత్వం నుండి రాలేదు. దయచేసి మా బాధ చెప్పుకోనీయండి సార్. డా. రఘువీరా రెడ్డి గారిని మేము విమర్శిస్తే, మీరు అభ్యంతరం వ్యక్తం చేయండి.

అధ్యక్షా, ఉచిత కరెంటు విషయానికొస్తే, సకల జనుల సమ్మె జరుగుతుందనే విషయాన్ని ప్రభుత్వోద్యోగులు, కార్మికులు మరియు ఇతరులు వారు ముందుగానే ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. నోటీసు ఇచ్చిన తరువాత అంటే నలభై రోజు తర్వాత మీకు కరెంటు ఏదో ఒక విధంగా తెచ్చుకుని రైతులకిచ్చి పంటలను కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది. నేను ఒకే విషయం చెబుతున్నాను. ఆ కరెంటు ఇవ్వక పోవడం వల్లే రైతు దెబ్బతిన్నాడు. రైతులను ఆదుకునే పరిస్థితి గానీ, ప్రణాళిక గానీ ఉంటే, తెలియజేయాలని మేము కోరాం. మంత్రి గారు అసంపూర్ణంగా సమాధానం చెప్పారు.

అధ్యక్షా, శ్రీరాం సాగర్ ప్రాజెక్టు క్రింద నీళ్లను సక్రమంగా పంటలకు అందించక పోవడం మూలాన ఆ ప్రాజెక్టు క్రింద ఉన్న మొత్తం పంటలన్నీ దెబ్బతిన్నాయి. ముఖ్యంగా నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో పంటలు నీరు అందని కారణంగా ఎండిపోయాయి.

రెండవ అంశమేమిటంటే, కరెంటు ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే, వాటిని 24 గంటల్లో మార్చాలి. కానీ 15, 20 రోజుల వ్యవధి పడుతోంది. మీరు రోలింగ్ స్టాక్‌ను ఏర్పాటు చేసైనా సరే 24 గంటల్లో కరెంటు ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఇవ్వగల్గుతారా, అదే విధంగా వరి పంటకు, పత్తి పంటకు జరిగిన నష్టానికి ఇచ్చే పరిహారాన్ని పెంచగల్గుతారా లేదా, అనే విషయమై క్లారిఫికేషన్ ఇవ్వాలి.

అదే విధంగా ఎఫ్.సి.ఐ.తో కూడా మాట్లాడి ఆ దిశగా చర్యలు చేపట్టాలి. మంత్రులు, ముఖ్యమంత్రి ఇంత మంది ఉన్నారు. కాబట్టి ఇప్పుడు చెప్పిన అంశాలపై వారి ద్వారా రిప్లై వస్తుందేమోననే ఆశ ఉంది. అదే విధంగా సి.సి.ఐ.తో మాట్లాడి పత్తి రేటు పూర్తిగా పడిపోయింది. కాబట్టి ఆ రైతులను ఆదుకునే ప్రయత్నం ఏమైనా చేస్తారా? అదే విధంగా మిర్చి మరియు పసుపు పంటలు కూడా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా పసుపు పంటకు రేటు పూర్తిగా పడిపోయింది. దయచేసి మేమడిగిన అంశాల్లో తప్పేమైనా ఉంటే చెప్పండి సార్.

చివరగా ఇంకో ముఖ్యమైన విషయం అధ్యక్షా. ఏమిటంటే, తెలంగాణ జిల్లాల్లో కోతుల బెడద విపరీతంగా ఉంది. రైతులు పండించిన పంటను కోతులకు పెట్టాల్సివస్తుంది. కోతులంటే మనం దేవునితో సమానంగా చూస్తాం. ప్రభుత్వం చొరవచూపి అటవీ శాఖాధికారులతో పట్టించే చర్యలు తీసుకుని పంటలను కోతుల భారీ నుండి కాపాడే ప్రయత్నం చేసి, రైతులను ఆదుకొనే ప్రయత్నం కూడా చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి చెప్పినటువంటి అంశాలపై సమాధానం కూడా చెప్పవలసిందిగా మిక్కలి కోరుతున్నాను. అలాగాకుండా మంత్రి గారు ఊక దంపుడు ఉపాన్యాసం దంచేసి, సోది చెబుతా, సోది చెబుతా అని తిరిగినట్లుంది వ్యవహారం.

MR.SPEAKER: Dayakar Rao garu leave it at that. It is not appropriate.

డా. ఎన్. రఘువీరా రెడ్డి: ఇది వరకే అన్ని విషయాలు చెప్పడం జరిగింది. ఈనాటికి కూడా 28,149 healthy transformers, rolling stockలో డిపార్టుమెంట్ వద్ద అందుబాటులో ఉన్నాయనే విషయాన్ని చెప్పడం జరిగింది. ఈ రోజు ఆదర్శ రైతుల గురించి మాట్లాడారు. ఎవరైనా సక్రమంగా విధులు నిర్వహించకపోతే, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లైతే వాళ్లందరిని కూడా మరొకసారి రివ్యూ చేయమని చెప్పడం కూడా జరిగింది. ఆ విషయంలో ఇప్పటికే వ్యవసాయ శాఖ నుండి ఆదేశాలు వెళ్లాయి. వ్యవసాయంతో సంబంధం లేనటువంటి వాళ్లు ఉన్నారనేటటువంటి సమాచారం ఏమైనా మీ వద్ద ఉంటే, ఆ విషయం జిల్లా కలెక్టర్లకు తెలియజేయండి. ఆదర్శ రైతులపై ఎటువంటి ఆరోపణలున్నా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవ్వరిని ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

పత్తి పంట మరే ఇతర పంటలను కూడా సి.సి.ఐ. ద్వారా గానీ, ఎఫ్.సి.ఐ. ద్వారా గానీ Minimum Support Price క్రింద కొనిపించడానికి, భారత ప్రభుత్వ సంస్థలు గానీ, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు గానీ పూర్తి సమాయత్తం చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మరొకసారి తెలియజేస్తున్నాను.

(తెలుగు దేశం సభ్యులు సర్వ శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, ఇ.దయాకర్ రావు, డి.నరేంద్ర కుమార్ తదితరులు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని, ప్రొటెస్ట్ అంటూ మైక్ లేకుండా మాట్లాడుతూ, సభకు అంతరాయం కల్గించసాగారు).

మిస్టర్ స్పీకర్: ఏంటండి ఇది. దయచేసి అంతటితో వదిలేయండి. మంత్రి గారు పూర్తిగా సమాచారం,ప్రభుత్వ చర్యల గురించి చెప్పారు క దా! మళ్లీ ముఖ్యమంత్రి గారు ఎందుకు చెప్పాలి? ప్రొటెస్ట్ చేస్తారా?

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: ప్రొటెస్ట్ సార్.

మిస్టర్ స్పీకర్: ముద్దు కృష్ణమ నాయుడు గారు, మీ ప్రొటెస్ట్ ఏమిటో చెప్పండి?

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: స్పీకర్ సార్, ఒకవైపు రాష్ట్రంలోని రైతాంగాన్నంతా కరువు పట్టి పీడిస్తుంటే, మొత్తం 22 జిల్లాల్లోని 826 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. దశల వారీగా, ఇప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపలేదు. ముఖ్యమంత్రి గారు త్రాగు నీటి సమస్యకు 50 కోట్ల రూపాయలు విడుదల చేసినట్టు చెప్పారు గానీ, మా సభ్యులు చెప్పినట్టు ఎక్కడ కూడా కనీసం బోర్ వేసే పరిస్థితి లేదు. భూ గర్భ జలాలు అడుగంటిపోయాయి. త్రాగు నీటి యెద్దడి విపరీతంగా ఉంది. పంచాయతీ సమితి క్రింద ఉన్న డబ్బును కూడా ఫ్రీజ్ చేశారు. కనీసం అక్కడ కరెంటు కూడా లేకుండా చేయడమే గాక, త్రాగునీటికి కూడా ఇబ్బందిగా ఉండేట్టు చేశారు.

రెండవ విషయమేమిటంటే, ఫాడర్, పశువులకు పశుగ్రాసం కూడా లేదు. ఫాడర్ గురించి మాట్లాడుతూ, విత్తనాల సబ్సిడీ ఇస్తామని చెప్పారు. పశుగ్రాస కేంద్రాల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం సుముఖంగా లేదు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేసి, ఫాడర్‌ను పంపిణీ చేయడం, రైతులకు బియ్యం ఇవ్వడం కూడా జరిగింది. ఈ ప్రభుత్వం ఆ పని కూడా చేయలేదు.

ఇంకో విషయమేమిటంటే, ఎరువుల ధరలు పెరిగాయి. పెట్రొల్, డీజిల్ ధరలు పెరిగినా కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు. ప్రధాన మంత్రే స్వయంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు తగ్గించుకోవాలని, వ్యాట్ తగ్గించుకోమని కోరినప్పటికీ, మన ప్రభుత్వం ససేమిరా వ్యాట్ తగ్గించడం లేదు. తగ్గించక పోగా మళ్లీ ఒక శాతం ఎరువులపైన పెంచి రైతుల నడ్డి విరగొట్టింది. ప్రభుత్వం రైతు బజార్లను నిర్వీర్యం చేయడం, కనీస మద్దతు ధర ఈ రోజున వరి పంటకు గానీ, పత్తి పంటకు గానీ, సోయాబిన్‌కు గానీ, చెరుకు పంటకు గానీ ఇవ్వక పోవడం జరుగుతోంది. పంట నష్ట పరిహారం విషయమై ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలు వ్రాసినట్టుగా చెప్పారు. ఉత్తరాలు వ్రాయడం వరకే పరిమితమౌతుందా? అంతటితో ముఖ్యమంత్రి గారి పని అయిపోతుందా, మీరే చెప్పండి? ఇదేదో ప్రేమ లేఖలు వ్రాసుకున్నట్టుగా, ప్రతి దానికి ఉత్తరం వ్రాసినట్టుగా చెబుతున్నారు. ఉత్తరాలు వ్రాయడం తప్ప, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను రాష్ట్ర ప్రభుత్వం సాధించుకోలేక పోవడం జరిగింది. కనీసం గోధుమలకు ఇస్తున్న కనీస మద్దతు ధరను కూడా పెంచక పోవడం, ప్రక్క రాష్ట్రాల ప్రభుత్వాలు రైతులకు బోనస్ ఇస్తుంటే, ఆ విధంగా

ఇవ్వాలని శ్రీ మోహన్ కందా గారు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ కూడా ఆ విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరం.

అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి జయతీ ఘోష్ కమీషన్‌ను వేశారు. ప్రభుత్వం అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ అనే దాన్ని ఏర్పాటు చేసింది. చివరకు వాటి నివేదికలను కూడా నిర్వీర్యం చేయడం, రైతు బజార్లను నిర్వీర్యం చేయడం, రైతుల యొక్క ఆత్మహత్యలను ఆపలేకపోవడం ఈ ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలు.

సా.6.00

2004వ సంవత్సరం మే నెల 16న వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత నుండి మాది రైతు సంక్షేమ ప్రభుత్వమని చెబుతున్నారు. ఒక్కరు కూడా ఆత్మహత్య చేసుకోరు, అలా చేసుకొనే విధంగా చేయము అని అన్నారు. ఇప్పటికి 9,900 మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారు. మేగ్జిమమ్ in the Country. రాష్ట్రంలో ఇంత మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకోవాలా? అప్పుడు చంద్ర బాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1500 మంది చనిపోతే సోనియా గాంధి గారు మొసలి కన్నీరు కార్చారు. మరచిపోయారా? ఇప్పుడు ఆమె ఏమయ్యారు?

( అంతరాయం )

క్రాప్ ఇన్సూరెన్స్ ఇన్‌పుట్ సబ్సిడి సకాలంలో ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. పావలా వడ్డీ వారికి సకాలంలో అందడం లేదు. వారు చెల్లించకుండా పోతున్నారు. కరువు ప్రాంతాలలో రైతులు ఎలా చెల్లిస్తారో అది కూడా ముఖ్య మంత్రి గారూ ఏమీ చెప్ప లేదు. ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. క్రాప్ హాలిడే ప్రకటించినా ముఖ్యమంత్రి గారు, వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ మంత్రి ఎక్కడా కూడా సందర్శించ లేదు.

కనీసం కరువు ప్రాంతాలను ఒక్క మంత్రి కూడా చూడ లేదు. ఇంత బాధ్యతారాహిత్య ప్రభుత్వాన్ని ఎక్కడా ఎప్పుడూ చూడలేదు. పవర్ కట్ గురించి ముఖ్య మంత్రి గారు చెప్పారు. రూ.12,000 కోట్లు డిస్ కామ్‌కు బకాయి పెట్టారు. సర్‌ఛార్జ్‌లు వేసి రైతుల మీద భారం మోపుతున్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామని చెప్పిన సబ్సిడీ రీఇంబర్స్‌మెంట్ చేయడం లేదు.

డిస్కామ్, జెన్కో, ట్రాన్స్‌కోలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. వీరు అధికారంలోకి వచ్చిన తరువాత మర్కెంటేల్ పవర్ ప్లాంట్స్ పెట్టి ఇతర రాష్ట్రాలకు అమ్ముకొనే విధంగా చేశారు. గ్యాస్ బేస్డ్ పవర్ ప్లాంట్స్ నాలుగు ఉంటే 20 శాతం పవర్ ప్రైవేట్‌కి ఇవ్వవచ్చునని 500 మెగా వాట్ల విద్యుచ్ఛక్తిని రోశయ్య గారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఇతర రాష్ట్రాలకు అమ్ముకోవడం జరిగింది. పవర్ కట్‌ని తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్ల పవర్ కట్ వచ్చింది. ఎంపిటిసి సింహాద్రి ఫేజ్ 1 అప్పుడు చంద్రబాబునాయుడు గారు తెచ్చారు. ఫేజ్ 2 కి సంబంధించి వారి ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. రైతులకు 9 గంటలు కరెంటు ఇస్తామని కనీసం 7 గంటలు కూడా ఇవ్వడం లేదు. రైతులు పాములు కరచి చనిపోతున్నారు.

ఎరువులు పోలీసు స్టేషన్ల నుండి తెచ్చుకుంటున్నారు. విత్తనాలు అందుబాటులో లేవు. వేరుశనగకి సంబంధించి పుచ్చు కాయలనే రెండు సంవత్సరాల నుండి ఇస్తున్నారు. మార్కెట్ రేటు కన్నా ఎక్కువ డబ్బులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. సబ్సిడి 33 శాతం ఎవరు తింటున్నారో అర్ధం కావడం లేదు. ఇంతటి అసమర్ధత ప్రభుత్వాన్ని, రైతుల మీద శ్రద్ధ లేని ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడ లేదు. ప్రభుత్వానికి ఎన్నో సార్లు విజ్ఞప్తి చేశాము. ఒక ఎకరానికి రూ.10,000 ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని చెప్పాము. కానీ ఈ విషయాన్ని ఈ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. వ్యవసాయదారులను పూర్తిగా పట్టించుకోవడం లేదు. రైతుల ఆత్మహత్యలను ఆపడం లేదు. రైతు ప్రభుత్వమని చెబుతూ, రైతుల నడ్డి విరుస్తోంది. వీరు చేసే వ్యవహార, విధానాలకుగాను మా పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగు దేశం పార్టీ గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ జి. మల్లేష్ : రైతాంగం అంశం మీద మంత్రి రఘువీరా రెడ్డి, ముఖ్య మంత్రి మాటల గారడీ చేశారు. బయట రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. దీనికి ఎవరూ సంతృప్తిపడే వాతావరణం లేదు. ఈ పరిస్థితిలో మేము క్లారిఫికేషన్ అడిగినా సరైన సమాధానం చెప్పే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. దానికి నిరసనగా సిపిఐ పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాను.

( సిపిఐ పార్టీ తరఫున గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ జులకంటి రంగా రెడ్డి: మేము అనేక విషయాలు అడిగాము. ఇప్పటి వరకూ ఆ విషయాలకు సంబంధించి ఏమి చేయబోతున్నారో, తక్షణం ఏ విధంగా ఆదుకొంటున్నారో చెప్పనందుకుగాను నిరసన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ (యం ) పార్టీ తరఫున గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ వై. లక్ష్మీ నారాయణ : కరవు ప్రకటించినా, ప్రభుత్వం చేపట్టిన చర్యలు హస్తిమశకాంతరంగా ఉన్నాయి. చేపట్టిన చర్యలు సహేతుకంగా లేవు. అందుకు నిరశిస్తూ మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాను.

( బిజెపి పార్టీ తరఫున గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

డా. ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, వారు మాట్లాడిన మాటలు, కథలకు నేను చెప్పాలంటే చాలా ఎక్కువగానే ఉంది. ఎక్కువ విషయాల్లోకి పోను. వారు రైతు పోరుబాట అనే కార్యక్రమం చేశారు. అప్పుడు నేను నిజంగా వీరికి రియలైజేషన్ వచ్చిందని అనుకొన్నాను. వారు పరిపాలనలో ఉన్నంత కాలం రైతులను వేధించారు. వారికి సహాయం చేయలేదు. వారి ఉసురు పోసుకున్నారు. 9 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా అధికారంలో ఉండి వారు అప్పుడు మా జిల్లాకు వస్తే, కనీసం ఎండి పోయిన పంటను చూడడానికి ముందుకు రాలేదు. వేరుశనగ మొక్కలు చూపించబోతే పోలీసుల చేత కొట్టించిన పరిస్థితి ఉంది. వారికి రైతులంటే ఇష్టం లేదు.

వారికి రియలైజేషన్ వచ్చిందని అనుకొన్నాను. ప్రతీ జిల్లాలో 15 కి.మీ.తిరిగారు. ఇప్పుడు వారేరి, సభలో కనబడడంలేదే, అడ్రస్ లేరు, ఆయన కనబడడం లేదు. ఎవరైతే పోరుబాటు అని విరగదీసారో వారు ఇప్పుడు సభలో కనబడడం లేదు. కరువు కోసం నేను జాతీయ స్థాయిలో పోరాడతానని, విరగదీస్తానని

అన్నారు, వారు ఇప్పుడు అడ్రస్ లేరు. ఎక్కడ విరగదీస్తున్నారో? ఇది వారి నిజాయితీ? ఇదా వారి చిత్తశుద్ధి? ఇదా వారి కమిట్‌మెంట్? ఈ రోజు వీరు పాఠాలు చెబుతున్నారు.

రెండు చేతులతో వారిని దండం పెట్టి అడిగేదేమంటే, రైతులను వదిలేయమనండి, మేము చూసుకుంటాము, వారి రాజకీయం అంతా కూడా కుర్చీ మీదనే ఉంది. అది అందని ద్రాక్ష. రైతులను అడ్డం పెట్టుకొని వారి క్యాడర్ జారి పోతోందని మరొకసారి నేను ఉన్నానని చెప్పడానికి రైతు పోరుబాటు అనే కార్యక్రమం పెట్టుకొని వెళ్లారు. రైతులను మాకు వదిలేయమని అంటున్నాను. రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా మేము బాధ్యత వహిస్తాము. వారు 9 సంవత్సరాలు ఉన్నా కనీసం ఇది రైతు ప్రభుత్వమని చెప్పే ధైర్యం కూడా చేయలేదు.

మేము 7,8 సంవత్సరాలుగా రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్నాము. రైతుకు ఎక్కడ నష్టం జరిగినా ఆ బాధ్యత మాదేనని చెప్పుకునే ధైర్య సాహసాలున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే. అది మాత్రమే కాదు. మేము అక్కడ జరిగిన నష్టానికి బాధ్యత తీసుకుంటాము. ఎంఎస్‌పి గురించి చెబుతున్నారు. మేము చేత కాని వారము. రూ.590 నుండి రూ.1,011 కి మాత్రమే పెంచాము. వారు 9 సంవత్సరాల అధికారంలో రూ.70 మాత్రమే పెంచారు. మేము ఏ ప్రయత్నమూ చేయలేదు. వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక ఉత్తరం అయినా రాసి ఉంటే చెప్పమనండి. ఎంఎస్‌పి పెంచమని కేంద్ర ప్రభుత్వానికి రాసిన ఒక్క ఉత్తరం అయినా చూపించమనండి. ఉత్తరాలు రాయకపోతే తప్పు, ఉత్తరాలు రాస్తే రాసారని అంటారు.

సా.6.10

ఈ రోజు మేము కరవుకి సంబంధించి అనేక రకాలైన ఇనీషియేటివ్‌లు తీసుకొన్నాం. సాగు నీటికి ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పాం. పశుగ్రాసానికి సంబంధించి, ఆరు వేల మెట్రిక్ టన్నులు 75% సబ్సిడీతో మేము ఫాడర్ సీడ్ ఇస్తున్నాం. అదే కాకుండా లక్షా 8 వేల మంది రైతులకు 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' క్రింద పెరినియల్ గ్రాస్ పెంచడానికి రూ. 123 కోట్లకు పైబడి ఖర్చు చేస్తున్నాం. ఉపాధికి సంబంధించి, ఏ ఒక్కరూ కూడా వలస వెళ్లకుండా 7 వేల కోట్ల రూపాయలతో 54 కోట్ల పని దినాలకు కావాల్సిన పనులు షెల్ఫ్ వర్క్స్ రెడీగా పెట్టాం అని చెప్పాను. మరి మేము ఇంకేం చెప్పలేదు. పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకి ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీనో కేంద్ర ప్రభుత్వం, మేము కలిసి ఇస్తుంటే, ఇంకేం చెప్పాలి. వంద రోజులు ఉన్నదాన్ని రెండు వందల రోజులుగా చేస్తున్నట్లు ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇంకా వీరికేం చెప్పాలి. సమ్మర్ అలవెన్స్ మామూలుగా ఫిబ్రవరీ, మార్చ్ మాసాల్లో, చేసేది డిసెంబరు నెలలోనే 10 శాతం జనవరిలో 20 శాతం, ఫిబ్రవరి నుండి 30 శాతం ఈ రోజు మేం సమ్మర్ అలవెన్స్‌గా ఇస్తామంటే మేమేమీ చేయడం లేదని వారంటే ఎట్లా? రాజకీయాల కోసమే వారు ఈ వేదికను ఉపయోగించుకొన్నారు. రైతుల గురించి మీరేమైనా మాట్లాడారా? రైతుల కోసం మేము చిత్తశుద్ధితో దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కోడానికి, వారు (ప్రతిపక్షాలు) సహకరించినా, సహకరించకపోయినా ఈ ప్రభుత్వం పూర్తి కమిట్‌మెంట్‌తో పనిచేస్తుంది. రాష్ట్రంలో ఉన్న దుర్భిక్ష పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటాం. దానికి కావాల్సిన ఎన్ని నిధులైనా మేము వెచ్చించడానికి తయారుగా ఉన్నామని మరోమారు ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : The House is now adjourned to meet again tomorrow at 09.00 AM.

(The House then adjourned at 06.12 PM to meet again at 09.00 AM on Mon day, the 5th December, 2011.)